


'స్వచ్ఛమైన రక్షిత జలాలను అందిస్తేనే గోండు, చెంచు, ఆదివాసి గిరిజనులు ఆరోగ్యంగా ఉంటారు.'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+4 వెల: ₹ 5.50

సంపుటి: 16
సంచిక: 228

బుధవారం 8-11-2023

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



మ్యాక్స్‌'వెల్‌డన్‌'

13లో

ఆస్ట్రేలియా విజయలక్ష్యం 292.. ఒకదశలో ఆ జట్టు 91/7.. దాంతో ఐదుసార్ల విశ్వవిజేతకు అఫ్గాన్‌ చేతిలో పరాభవం ఇక లాంఛనమేనని అందరూ అనుకుంటున్న దశలో.. కాలి కండరాల నొప్పితో కదల్లేకపోతున్నా.. నిల్చున్న చోటు నుంచే అసాధారణమైన షాట్లు ఆడుతూ.. వన్డే క్రికెట్‌ చరిత్రలోనే మరపురాని ఇన్నింగ్స్‌ ఆడి మ్యాక్స్‌వెల్‌(201 నాటౌట్‌) ఒంటి చేత్తో ఆస్ట్రేలియాను ప్రపంచకప్‌లో సెమీఫైనల్‌కు చేర్చాడు.



న్యూస్‌రీల్‌

విజయవంతంగా 'ప్రళయ్‌' క్షిపణి ప్రయోగం



తక్కువ శ్రేణి బాలిస్టిక్‌ క్షిపణి 'ప్రళయ్‌'ని ఒడిశా తీరంలోని అబ్దుల్‌ కలాం దీవి నుంచి విజయవంతంగా పరీక్షించినట్లు రక్షణ శాఖ తెలిపింది. ఈ క్షిపణి అన్ని నిర్దేశిత లక్ష్యాలను కచ్చితత్వంతో ఛేదించిందని వెల్లడించింది.

వివరాలు 6లో ▸

కనులవిందుగా పైడితల్లి తెప్పోత్సవం



ఉత్తరాంధ్రుల ఆరాధ్య దైవం, విజయనగరం పైడితల్లి అమ్మవారి తెప్పోత్సవం మంగళవారం పెద్దచెరువులో కనులవిందుగా సాగింది. తెప్పోత్సవంలో భాగంగా హంస వాహనంపై అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.

వివరాలు 9లో ▸

గాజాలో ఆగని వేట



ఇజ్రాయెల్‌–హమాస్‌ మిలిటెంట్ల మధ్య యుద్ధం నెల రోజులకు చేరుకుంది. దక్షిణ గాజాపై ఇజ్రాయెల్‌ సైన్యం వైమానిక దాడులు నిర్వహించింది. పదుల సంఖ్యలో జనం ప్రాణాలు కోల్పోయారు.

వివరాలు 6లో ▸

కొందరినే 'ఎంచు'కుంటోంది



ఉన్నత న్యాయస్థానాల్లో ఖాళీల భర్తీకి కొలీజియం సిఫార్సు చేసిన జాబితా నుంచి కొంతమందిని మాత్రమే న్యాయమూర్తులుగా కేంద్రం ఎంపిక చేసుకుంటోందని సుప్రీంకోర్టు ఆరోపించింది. కొలీజియం సిఫారసులన్నింటినీ పరిగణనలోకి తీసుకోవడం లేదని ఆక్షేపించింది.

వివరాలు 6లో ▸





ఎలాగూ గెలవమని అన్నన్ని హామీలిస్తే ఎలా సార్‌!



శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలో జరిగిన వైఎస్సార్‌ రైతు భరోసా కార్యక్రమానికి హాజరైన అశేష జనవాహినిలో ఓ భాగం

అన్నదాతలను ఆదుకున్నాం

మొత్తంగా రైతాంగానికి రూ.1.75 లక్షల కోట్ల లబ్ధి చేకూర్చాం

వైఎస్సార్‌ రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమంలో సీఎం వైఎస్‌ జగన్‌

11లో

- ఒక్క ఈ పథకం ద్వారానే రూ.33 వేల కోట్లకు పైగా సాయం.. ఆర్బీకేలతో ప్రతి దశలోనూ చేయి పట్టుకుని నడిపిస్తున్నాం
- 9 గంటల ఉచిత విద్యుత్‌కు రూ.45 వేల కోట్లు.. వ్యవసాయ ఫీడర్ల సామర్థ్యం పెంచేందుకు రూ.1,700 కోట్లు
- ఆక్వా జోన్లలో రూ.1.50కే యూనిట్‌ విద్యుత్‌
- పంటల బీమా కోసం మొత్తం ప్రీమియం ప్రభుత్వమే చెల్లింపు
- వైఎస్సార్‌ సున్నా వడ్డీ కింద రూ.1,834 కోట్లు.. ఉచిత పంటల బీమా కింద రూ.7,802 కోట్లు..
- ఇన్‌పుట్‌ సబ్సిడీ కింద రూ.1,976 కోట్లు
- విత్తన సబ్సిడీ కింద రూ.1,286 కోట్లు
- సమగ్ర భూ సర్వేతో వివాదాలకు చెక్‌
- అసైన్డ్‌ భూములపై హక్కుల ద్వారా 19.31 లక్షల కుటుంబాలకు మేలు
- సర్వీస్‌ ఈనాం రైతులకు 34.89 లక్షల ఎకరాలకు యాజమాన్య హక్కులు
- గత చంద్రబాబు పాలనలో దోచుకోవడం.. పంచుకోవడమే
- అప్పటికి, ఇప్పటికి తేడాను గమనించాలి



సభలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి

నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో సామాజిక సాధికార యాత్ర సభకు హాజరైన అశేష జనసందోహంలో ఓ భాగం



ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రాజకీయ పట్టం

సామాజిక సాధికార యాత్రలో వైఎస్సార్‌సీపీ నేతలు

'ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రాజకీయంగా సముచితస్థానం కల్పించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుంది. పార్టీలు చూడకుండా పేదలందరికీ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చారు. పేదలు, పెత్తందారులకు మధ్య జరిగే ఎన్నికల్లో ప్రజలంతా పేదల ప్రభుత్వమైన వైఎస్సార్‌సీపీ వైపు నిలబడాలని విజ్ఞప్తి చేస్తున్నా' అని నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ సామాజిక సాధికార సభలో డిప్యూటీ సీఎం అంజాద్‌ బాషా అన్నారు.

2లో

కేబినెట్‌లోనూ సామాజిక సాధికారత

'ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సీఎం జగన్‌ ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా పెద్దపీట వేశారు. రాష్ట్ర కేబినెట్‌లో 25కు గాను 17 మంత్రి పదవులను ఆయా వర్గాలకే కేటాయించారు. వారు అభివృద్ధి చెందేందుకు సంక్షేమ ఫలాలు అందించారు. మరోసారి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వస్తే ప్రజల భవిష్యత్‌కు ఢోకా ఉండదు' అని వినుకొండ సభలో మంత్రి విడదల రజిని అన్నారు.

ఇది బడుగుల ప్రభుత్వం

'గతంలోని టీడీపీ ప్రభుత్వం బలహీన వర్గాలను పట్టించుకోలేదు. అందుకే వారంతా తిరగబడి వైఎస్‌ జగన్‌ను తమ నాయకుడిగా ఎన్నుకున్నారు. సీఎం జగన్‌ కూడా వారిని అక్కున చేర్చుకున్నారు. అందుకే ఇది బడుగుల ప్రభుత్వం. సామాన్యుల సంక్షేమమే ఈ ప్రభుత్వ ధ్యేయం' అని శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస సభలో స్పీకర్‌ తమ్మినేని సీతారాం చెప్పారు.

ఛత్తీస్‌గఢ్‌లో 71% పోలింగ్‌

తొలి దశలో 20 నియోజకవర్గాల్లో ఓటు హక్కు వినియోగించుకున్న ప్రజలు

ఓటేసిన మాజీ సీఎం రమణ్‌ సింగ్, కాంగ్రెస్‌ చీఫ్‌ దీపక్‌

మిజోరంలో 77 శాతానికిపైగా పోలింగ్‌

- వివరాలు 6లో



ఛత్తీస్‌గఢ్‌ జగదల్‌పూర్‌లోని ఓ పోలింగ్‌ కేంద్రంలో ఓటేసేందుకు బారులు తీరిన ఓటర్లు



తప్పు చేసిన వారిని వదలం

- కాంగ్రెస్‌ అవినీతి, కుటుంబ పాలన మోడల్‌నే బీఆర్‌ఎస్‌ కొనసాగిస్తోంది
- ప్రజాధనాన్ని లూటీ చేసిన వారి నుంచి తిరిగి రాబడతాం.. అక్రమాలపై దర్యాప్తు చేపట్టగానే నాపై తిట్లు, విమర్శలు
- 30న జరిగే పోలింగ్‌లో బీఆర్‌ఎస్‌ సర్కారును సాగనంపాలి
- హైదరాబాద్‌లో బీసీ ఆత్మ గౌరవ సభలో ప్రధాని నరేంద్ర మోదీ

10లో





చంద్రబాబుపై తొందరపాటు చర్యలుండవు

మధ్యంతర బెయిల్‌ ఉద్దేశం నెరవేరే వరకు ముందుకెళ్లం

సీఐడీ తరఫున హైకోర్టుకు హామీ ఇచ్చిన ఏజీ శ్రీరామ్‌

ఇసుక స్కామ్‌లో బాబు ముందస్తు బెయిల్‌పై నేడు విచారణ

- వివరాలు 5లో



సభకు హాజరైన ప్రజలను ఉద్దేశించి వేదికపై ప్రసంగిస్తున్న సినీ నటుడు అలీ

కేబినెట్‌లోనూ సామాజిక సాధికారత

- 25 మంత్రి పదవులకు గాను 17 ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు కేటాయింపు
- వారికి ఆర్థిక, సామాజిక, రాజకీయంగా సీఎం జగన్ పెద్దపీట
- గత ప్రభుత్వ పాలనలో ఆయా వర్గాలను పట్టించుకోని చంద్రబాబు
- మరోసారి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వస్తే 20 ఏళ్లపాటు మన భవిష్యత్తుకు ఢోకా ఉండదు
- వినుకొండ సామాజిక సాధికార బస్సు యాత్రలో మంత్రులు విడదల రజిని, మేరుగ నాగార్జున, ఆదిమూలపు సురేష్ తదితరులు
- ఎంపీ విజయసాయిరెడ్డి, సినీ నటుడు అలీ, ఎమ్మెల్సీ కుంభా రవిబాబు, పోతుల సునీత, ఏసురత్నం, ఎంపీ లావు, విప్ పీఆర్కే, ఎమ్మెల్యే బొల్లా కూడా హాజరు



పల్నాడు జిల్లా వినుకొండ పట్టణం శివయ్య స్థూపం సెంటర్‌లో జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్రకు హాజరైన అశేష జనసందోహంలో ఓ భాగం

సాక్షి, నరసరావుపేట: రాష్ట్ర కేబినెట్‌లో 25 మంత్రులకుగాను 17 పదవులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు కేటాయించి, వారికి పెద్దపీట వేసిన జగనన్నకు అండగా నిలవాల్సిన ఆవశ్యకత తెలిపేందుకే ఈ బస్సు యాత్ర అని మంత్రి విడదల రజిని తెలిపారు. సామాజిక సాధికార బస్సు యాత్రలో భాగంగా మంగళవారం సాయంత్రం పల్నాడు జిల్లా వినుకొండ పట్టణం శివయ్య స్థూపం సెంటర్‌లో జరిగిన భారీ బహిరంగసభలో పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. నాలుగున్నరేళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళలకు ఎలా మేలు చేసిందో వారు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ.. ఎంపీ, ఎమ్మెల్సీ, కార్పొరేషన్, నామినేటెడ్ పదవుల్లో సైతం చరిత్రలో మరే సీఎం ఇవ్వని విధంగా పదవులు అందించిన ఘనత వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. ఈ ప్రభుత్వంలో నలుగురు బీసీ నేతలను రాజ్యసభకు పంపడం విశేషమన్నారు. బడుగు, బలహీన వర్గాలకు డీబీటీ ద్వారా సుమారు రూ.2.4 లక్షల కోట్లకు పైగా లబ్ధిచేకూర్చిన ప్రభుత్వం ఇదేనన్నారు. పథకాల అమలులో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. రాష్ట్రంలో 90 శాతం ఆడపడుచులకు ఏదో ఒక ప్రభుత్వ పథకం ద్వారా లబ్ధిచేకూరిందన్నారు. బీసీల తోకలు కత్తిరిస్తానన్న చంద్రబాబు తోకను రానున్న ఎన్నికల్లో బీసీలు తమ ఓటు ద్వారా కత్తిరించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఇంత చేస్తున్న ప్రభుత్వాన్ని మరోసారి అధికారంలోకి తెచ్చే బాధ్యత మనందరి మీద ఉందని రజిని పిలుపునిచ్చారు.



వినుకొండలో బస్సుయాత్రకు హాజరైన ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి రజిని

ఆచరణలో సామాజిక విప్లవం చూపిన జగన్..

మరో మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ.. దేశంలో ఎందరో మహనీయులు సామాజిక విప్లవం రావాలి, దేశం బాగుపడాలి, పేదవారు బాగుండాలని కోరుకున్నారని.. కానీ, దాన్ని ఆచరణలో చూపిన ఏకైక నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కితాబిచ్చారు. చంద్రబాబు పాలనలో అవమానాలు ఎదుర్కొన్నామని.. ఎస్సీ కులంలో పుట్టాలని ఎవరైనా కోరుకుంటారా అన్న చంద్రబాబు పాలనలో దళితులపై పెద్ద సంఖ్యలో దాడులు జరిగాయని గుర్తుచేశారు. జగనన్న మాత్రం అలా చూడలేదన్నారు. రాష్ట్రంలో పేదరికం 12 శాతం నుంచి 6 శాతానికి తెచ్చారంటే మన జీవన విధానం పెరిగిందా? తగ్గిందా? అన్నది ప్రతి ఒక్కరూ ఆలోచించాలన్నారు. సినీ నటుడు, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారు అలీ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలను ముందు వరుసలో నిలబెట్టిన ఘనత జగనన్నకు దక్కుతుందన్నారు. 'నువ్వు నాతో ఉండాలని జగనన్న అన్నారు. మీకోసం ఎంతదూరమైనా వెళ్తా అని నేను మాటిచ్చా'నన్నారు. మైనార్టీలు త్వరలోనే శుభవార్త వింటారని అలీ చెప్పారు.

ఆచరణలో గుర్రం జాషువా ఆశయాలు

బడుగు, బలహీన వర్గాలను ఉన్నత స్థాయివైపు చేయి పట్టుకుని తీసుకెళ్లిన ఘనత జగన్‌కే దక్కిందని మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. నిజమైన సామాజిక సాధికారత ఫలితాలెలా ఉంటాయో చేతల్లో చూపించింది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమన్నారు. సామాజిక సాధికారత ఏంటో ఈ సభావేదిక చూస్తే అర్థమవుతుందని.. మాలాంటి ఎంతోమందిని మంత్రులుగా, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలుగా చేసి చట్టసభల్లో మాకు సముచిత స్థానం కల్పించారన్నారు. గుర్రం జాషువా ఆశయాలు, ఆలోచనలను ఆచరణలో పెడుతున్న వ్యక్తి జగన్ అన్నారు. బడుగువర్గాలకు మేలు చేసే గట్టున ఉంటారా, పెత్తందార్ల గట్టున ఉంటారా అన్నది ప్రజలు నిర్ణయం తీసుకోవాలన్నారు. 2019లో ఇచ్చిన తీర్పు మరోసారి 2024లో సైతం ఇచ్చి జగనన్నను గెలిపించాలని కోరారు.

నా వాళ్లంటూ అక్కున చేర్చుకున్నారు

తరతరాలుగా ద్వితీయశ్రేణి మనుషులుగా బతుకుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను నా వాళ్లు అంటూ ఆప్యాయంగా పిలిచి రాజకీయ, ఆర్థిక, సామాజికంగా వారిని ఎంతో ప్రోత్సహిస్తున్న వ్యక్తి జగన్ అని ఎమ్మెల్సీ కుంభా రవిబాబు వ్యాఖ్యానించారు. చంద్రబాబు సీఎంగా ఉండగా ఎస్టీలకు ఒక్క మంత్రి పదవీ ఇవ్వలేదన్నారు. జగన్ మాత్రం డిప్యూటీ సీఎం ఇవ్వడంతోపాటు, ట్రైబల్ కమిషన్ ఏర్పాటు, ఎస్టీలకు ఎమ్మెల్సీ పదవీ ఇచ్చారన్నారు. అటవీ హక్కుల చట్టం ద్వారా రాష్ట్రంలో 3.26 లక్షల ఎకరాల భూమిని ఈ ప్రభుత్వం గిరిజనులకు అందజేసిందన్నారు.

సాధికారత యాత్రకు జేజేలు

స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు నేతృత్వంలో జరిగిన ఈ యాత్రకు జనం బ్రహ్మరథం పట్టారు. వేలాది మంది ప్రజలు, పార్టీ నేతలు యాత్రకు పూలవర్షం, గజమాలలతో స్వాగతం పలికారు. ముఖ్యంగా మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. నేతల ప్రసంగాల్లో జననేత జగనన్న పేరు వినగానే ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది. ముఖ్యంగా ''మా నమ్మకం నువ్వే జగన్''.. ''జగన్ రావాలి-జగనే కావాలి''.. ''వై నాట్ 175'' అంటూ జనం ప్రతిస్పందించారు. రాజ్యసభ సభ్యులు, వైఎస్సార్‌సీపీ రీజినల్ కో-ఆర్డినేటర్ వి. విజయసాయిరెడ్డి, ఎమ్మెల్సీలు చంద్రగిరి ఏసురత్నం, పోతుల సునీత, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి, ఇతర నేతలు పాదయాత్రలో పాల్గొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, జ్యోతిరావు పూలే, బాబు జగజ్జీవన్‌రామ్, కొమురం భీం, భారతరత్న అబ్దుల్ కలాం చిత్రపటాలు, మహానేత వైఎస్సార్ విగ్రహాన్ని ఉంచి నేతలు నివాళులు అర్పించారు.

17న 'వరికపూడిసెల' పనులు ప్రారంభం

నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో జగనన్న వినుకొండలో వరికపూడిసెల ప్రాజెక్టు నిర్మిస్తామని ఇచ్చిన హామీని అమలుచేస్తున్న ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈనెల 17న మాచర్లలో సీఎం పర్యటనలో పనులు ప్రారంభిస్తామన్నారు. ఈ ప్రభుత్వ హయాంలో పల్నాడుకు మెడికల్ కళాశాల, వరికపూడిసెల ప్రాజెక్టుకు అన్ని అనుమతులు, రూ.3 వేల కోట్లతో హైవేలు, జేజేఎం పనులు, కేంద్రీయ విద్యాలయాలు తెచ్చామని, మరోసారి అవకాశమిస్తే పల్నాడు రూపురేఖలే మారుస్తామన్నారు. గతంలో అధికారంలో ఉన్న వారు ఏమిచేయలేదని.. వినుకొండ అభివృద్ధి గురించి మాట్లాడే దమ్ము టీడీపీకి ఉంటే ముందుకు రావాలని 'లావు' సవాలు విసిరారు.





ప్రసంగిస్తున్న ఉపముఖ్యమంత్రి కె.నారాయణస్వామి

నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ నియోజకవర్గంలో జరిగిన బస్సు యాత్రకు హాజరైన జనసందోహంలో ఓ భాగం

- ఐదు ఉప ముఖ్యమంత్రి పదవుల్లో నాలుగు ఈ వర్గాలకే..
- మంత్రివర్గంలో దాదాపు 70 శాతం పదవులు బలహీనవర్గాలకే
- ఆళ్లగడ్డ సామాజిక సాధికార యాత్రలో డిప్యూటీ సీఎం అంజాద్ బాషా

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రాజకీయ పట్టం

సాక్షి, నంద్యాల: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రాజకీయంగా సముచితస్థానం ఇచ్చి, సామాజిక న్యాయం కల్పించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా అన్నారు. ఐదు ఉప ముఖ్యమంత్రి పదవుల్లో నాలుగు ఈ వర్గాలకే ఆయన కేటాయించారని చెప్పారు. అలాగే, మంత్రివర్గంలో దాదాపు 70 శాతం పదవులు బడుగు, బలహీన వర్గాలకే కేటాయించి రాజకీయంగా ఉన్నత శిఖరాలు అధిరోహించేలా చేసిన ఘనత జగన్‌దేనన్నారు. దేశంలోనే మైనార్టీల పక్షపాత ప్రభుత్వం జగనన్నదేనన్నారు. సామాజిక సాధికార యాత్రలో భాగంగా నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ఎమ్మెల్యే గంగుల బిజేంద్రరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో అంజాద్ బాషా మాట్లాడారు. నా పాలన చూడండి, నా పథకాలు చూసి ఓటు వేయండి అని అడిగే ధైర్యం 14 ఏళ్లు సీఎంగా చేసిన చంద్రబాబుకు లేదన్నారు. పేదలకు, పెత్తందార్లకు జరిగే మహా సంగ్రామంలో ప్రజలంతా పేదల ప్రభుత్వమైన వైఎస్సార్‌సీపీ వైపు నిలబడాలని విజ్ఞప్తి చేశారు. టీడీపీ ఐదేళ్ల పాలనలో నాలుగేళ్ల పాటు మైనార్టీలకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యమే కల్పించలేదని అంజాద్ బాషా గుర్తుచేశారు.

బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం..

స్వాతంత్య్రం వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు పాలించిన పార్టీలు బడుగు, బలహీన వర్గాలకు చెందిన ప్రజలను ఓటు బ్యాంకుగానే చూశాయని.. కానీ, మొట్టమొదటిసారి వీరందరికీ సంపూర్ణ రాజ్యాధికారం ఇచ్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందని డిప్యూటీ సీఎం నారాయణస్వామి కొనియాడారు. ఎస్సీలుగా పుట్టాలని ఎవరు కోరుకుంటారని చంద్రబాబు వ్యాఖ్యానిస్తే అదే వర్గానికి చెందిన వ్యక్తిని ఉప ముఖ్యమంత్రి పదవిలో కూర్చోబెట్టి సమున్నత స్థానం కల్పించిన ఘనత వైఎస్ జగన్‌కు దక్కుతుందన్నారు. నా అక్క, చెల్లెమ్మలు నా అన్నదమ్ములు అంటూ ఎస్సీలను తన కుటుంబ సభ్యులుగా వైఎస్ జగన్ భావిస్తున్నారని చెప్పారు. నవరత్నాల ద్వారా అర్హులైన ప్రతీ పేదవారు ఆర్థికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందేందుకు కృషిచేస్తున్నారని తెలిపారు. చంద్రబాబు, లోకేశ్, భువనేశ్వరి రాష్ట్రంలో ఉన్నప్పుడు వరుణ దేవుడు ఇటువైపు తొంగిచూసేందుకు కూడా భయపడ్డాడని, వారంతా హైదరాబాద్‌కు వెళ్లగానే మళ్లీ వర్షాలు పడుతున్నాయన్నారు.

బీసీల విలువ జగన్ పెంచుతున్నారు..

ఇక సామాజిక సాధికార యాత్రలో పాల్గొంటున్న బీసీ ప్రజాప్రతినిధులను టీడీపీ నాయకులు సున్నాతో పోలుస్తున్నారని మాజీమంత్రి, ఎమ్మెల్యే అనిల్ కుమార్ మండిపడ్డారు. టీడీపీ హయాంలో బీసీలంతా సున్నాగానే ఉండిపోయారని.. కానీ, వైఎస్ జగన్ సీఎం అయ్యాక సున్నా ముందు ఒకటి అనే సంఖ్య పెట్టి బీసీల విలువ పెంచుకుంటూ వెళ్తున్నారని తెలిపారు. టీడీపీ నాయకులు బీసీలను నీచంగా చూస్తున్నారని.. గొర్రెలు, బర్రెలు కాసుకునే వారికి పదవులు ఇచ్చారని అవమానకరంగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మీరు అవమానిస్తే సీఎం జగన్ మమ్మల్ని గుండెల్లో పెట్టుకుంటున్నారన్నారు. మీ తోకలు కట్ చేస్తానని నాయీ బ్రాహ్మణులను చంద్రబాబు అవమానిస్తే అదే వర్గానికి చెందిన వారిని పాలకమండళ్ల సభ్యునిగా చేసి సీఎం జగన్ గౌరవించారన్నారు. ఒళ్లు ఎలా ఉందని మత్స్యకారులను చంద్రబాబు బెదిరిస్తే అదేవర్గానికి చెందిన వ్యక్తిని రాజ్యసభ్యకు పంపి గౌరవించిన ఘనత జగన్‌కు దక్కుతుందని అనిల్ చెప్పారు. మంచికి చెడుకు మధ్య జరిగే యుద్ధంలో మనమంతా మంచి కోసం పోరాడుతున్న జగన్ వైపు నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలంతా ఏకమై జగన్‌ను సీఎం చేసుకోవాలన్నారు. 2019 ఎన్నికల్లో ఉమ్మడి కర్నూలు జిల్లాలో 14కి 14 అసెంబ్లీ స్థానాలు, 2 ఎంపీ స్థానాలు ఇచ్చి వైఎస్సార్‌సీపీకి అండగా నిలబడ్డారని.. 2024 ఎన్నికల్లో క్లీన్‌స్వీప్‌తో పాటు బంపర్ మెజార్టీలు ఇవ్వాలని అనిల్ అభ్యర్థించారు. విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ.. నవరత్నాల ద్వారా అర్హులైన ప్రతి పేదవాడికి సీఎం జగన్ న్యాయం చేస్తున్నారన్నారు. బీసీలకు రాజకీయంగా, ఆర్థికంగా చేయూతనిస్తున్న వైఎస్సార్‌సీపీకి ప్రజలంతా మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.

కార్యక్రమంలో ఉమ్మడి కర్నూలు జిల్లా వైఎస్సార్‌సీపీ కోఆర్డినేటర్ ఆకేపాటి అమరనాథ్ రెడ్డి, నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే గంగుల బిజేంద్రరెడ్డి, జలవనరుల శాఖ ప్రభుత్వ సలహాదారు ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

జోరు వానలోనూ ప్రభం'జనం'..

ఇక మంగళవారం నంద్యాల పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో నిర్వహించిన సామాజిక సాధికార బస్సు యాత్ర సూపర్ సక్సెస్ అయ్యింది. కనుచూపు మేర ఎటుచూసినా ప్రజలే కనిపించారు. ఇసుకేస్తే రాలనంత జనం సభకు తరలివచ్చారు. జై జగన్.. జైజై జగన్.. జోహార్ వైఎస్సార్ అంటూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. తమ అభ్యున్నతికి కృషిచేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వెంటే తామంతా నిలుస్తామని నినదించారు. మరోవైపు.. అట్టహాసంగా ప్రారంభమైన సభకు వరుణ దేవుడు స్వాగతం పలికాడు. నాయకులంతా సభా ప్రాంగణానికి ర్యాలీగా బయలుదేరే సమయంలో ఒక్కసారిగా ఉరుములు మెరుపులతో భారీ వర్షం ప్రారంభమైంది. గంటపాటు ఏకధాటిగా వర్షం కురిసింది. అంతటి వర్షంలోనూ కార్యకర్తలు, ప్రజలు నాయకుల కోసం నిరీక్షించారు. సభకు మహిళలు, యువకులు, వృద్ధులు పోటెత్తారు. వర్షంవల్ల సభ ఆలస్యమైనా ఓపికతో వారంతా ఎదురుచూశారు. తొలుత యువకులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.

ఇది బడుగుల ప్రభుత్వం..

- బలహీన వర్గాలను సీఎం జగన్ అక్కున చేర్చుకున్నారు
- సామాన్యుల సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయం
- సంక్షేమ పథకాల లబ్ధిదారుల్లో టీడీపీ బూత్ ఏజెంట్లు కూడా ఉన్నారు
- ఆమదాలవలస సామాజిక సాధికార బస్సు యాత్రలో స్పీకర్ తమ్మినేని
- విపక్షాలు విమర్శించడానికి వీల్లేకుండా రాష్ట్రంలో సంక్షేమ పాలన



వేదికపై ప్రసంగిస్తున్న శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం

సాక్షి ప్రతినిధి, శ్రీకాకుళం: గతంలోని టీడీపీ ప్రభుత్వం నిమ్న వర్గాలను పట్టించుకోలేదని, అందుకే వారంతా తిరగబడి వైఎస్ జగన్‌ను తమ నాయకుడిగా ఎన్నుకున్నారని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. అధికారంలోకి వచ్చాక బడుగు, బలహీన వర్గాలను సీఎం వైఎస్ జగన్ అక్కున చేర్చుకున్నారని.. అందుకే ఇది బడుగుల ప్రభుత్వమని ఆయన తెలిపారు. సామాన్యుల సంక్షేమమే ఈ ప్రభుత్వ ధ్యేయమని తమ్మినేని సీతారాంతో పాటు మంత్రులు ధర్మాన ప్రసాదరావు, సీదిరి అప్పలరాజు, ప్రభుత్వ సలహాదారు జూపూడి ప్రభాకరరావు తదితరులు పునరుద్ఘాటించారు. శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలసలో మంగళవారం సామాజిక సాధికార యాత్ర జరిగింది. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో తమ్మినేని సీతారాం మాట్లాడుతూ.. రాష్ట్రంలో 2.40 లక్షల కోట్ల నగదును సంక్షేమ పథకాల రూపంలో ముఖ్యమంత్రి జగన్ పేద ప్రజల ఖాతాల్లో జమచేశారని, ఈ లబ్ధిదారుల్లో టీడీపీ బూత్ ఏజెంట్లు కూడా ఉన్నారన్నారు. అందుకే తన వల్ల మంచి జరిగితేనే ఓటు వేయాలని సీఎం ధైర్యంగా అడుగుతున్నారని ఆయన తెలిపారు. పెత్తందారీ వ్యవస్థలో బడుగులకు విముక్తి కలిగించేందుకే ఆయన శ్రమిస్తున్నారని స్పష్టంచేశారు. ఒక్కసారి ఫ్యాన్ గుర్తుకు ఓటువేస్తేనే జగన్ ఇంతలా సంక్షేమ పథకాలు అమలుచేస్తుంటే మరోసారి ఎన్నుకుంటే ఇంకెంత మంచి చేస్తారో జనం ఆలోచించాలన్నారు.

అడుగడుగునా జననీరాజనం..

ఇక ఈ సామాజిక సాధికార యాత్రకు ప్రజలు తండోపతండాలుగా జనం తరలివచ్చారు. బస్సు యాత్రకు అడుగడుగునా నీరాజనాలు పలికారు. ఆమదాలవలస కోర్టు జంక్షన్ సమీపంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభకైతే కనీవినీ ఎరుగని రీతిలో బడుగు బలహీన వర్గాల వారు హాజరయ్యారు. అంతకుముందు.. వాకలవలసలో ప్రెస్‌మీట్‌తో ప్రారంభమైన యాత్ర మోటార్ బైక్‌ల ర్యాలీతో ముందుకు సాగింది. దారిపొడవునా జనం బారులు తీరి నిల్చున్నారు.

విపక్షాలు విమర్శించడానికి వీల్లేకుండా సంక్షేమం..

మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ.. దేశంలో 75 ఏళ్ల తర్వాత కూడా సామాజిక అంతరాలు, ప్రజల జీవన స్థితిగతులు నిర్లిప్తంగా పడిఉంటే జగన్ మాత్రమే వాటిని రూపుమాపడానికి కృషిచేశారన్నారు. ప్రతిపక్షాలు సైతం విమర్శలు చేయడానికి ఆస్కారం లేకుండా రాష్ట్రంలో సంక్షేమ పాలన అందించగలుగుతున్నామన్నారు. ఉద్యోగాల కోసం మాట్లాడుతున్న విపక్షాలు రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ 2 లక్షల సచివాలయ ఉద్యోగాలు ఇచ్చిన సంగతిని గుర్తుతెచ్చుకోవాలన్నారు. విశాఖను రాజధాని చేస్తానంటే టీడీపీ నేతలు ఎందుకు వద్దంటున్నారో చెప్పాలని ధర్మాన అన్నారు.

సామాన్యుల స్థితిగతుల్లో సమూల మార్పులు..

ఇక జగన్ సీఎం కాక మునుపు రాష్ట్రంలో సామాన్యుల జీవన పరిస్థితులు అధ్వానంగా ఉండేవని, ఇప్పుడు ఆయన వాటిని సమూలంగా మార్చివేశారని మంత్రి సీదిరి అప్పలరాజు కొనియాడారు. వెనుకబడిన కులాలకు జగన్‌మోహన్‌రెడ్డి ఒక అంబేడ్కర్ అని అభివర్ణించారు. బీసీల ఆత్మగౌరవాన్ని అవమానించిన చంద్రబాబు ఎక్కడ, రాజ్యాధికారం ఇచ్చి అన్ని అవకాశాలు కల్పించి, ఆత్మగౌరవాన్ని నిలిపిన సీఎం జగన్ ఎక్కడో ప్రజలు ఆలోచించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీలే అధికంగా చదువుతున్నారని, నాడు-నేడుతో ఆ బడులను సీఎం బాగుచేశారని మంత్రి అప్పలరాజు గుర్తుచేశారు. బడులు, ఆస్పత్రులను చంద్రబాబు నిర్లక్ష్యంచేస్తే జగన్ వాటిని ఆధునీకరించారన్నారు. ఆమదాలవలస గడ్డ వైఎస్సార్‌సీపీ అడ్డా అంటూ అప్పలరాజు ప్రజలతో కలిసి నినదించారు.



శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలసలో జరిగిన సామాజిక సాధికార యాత్ర సభకు భారీగా హాజరైన జనసందోహంలో ఓ భాగం

అంబేడ్కర్ రాజ్యాంగాన్ని అమలుచేస్తున్న జగన్..

ప్రభుత్వ సలహాదారులు జూపూడి ప్రభాకరరావు ప్రసంగిస్తూ.. చంద్రబాబు దొంగ దీక్షలను ప్రజలు నమ్మబోరన్నారు. ఆయన తన 40ఏళ్ల రాజకీయ జీవితంలో రాష్ట్రానికి ఏం చేశారని ప్రశ్నించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను బాబు కనీసం పట్టించుకోలేదని, వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తరువాతే సామాజిక న్యాయం జరిగిందన్నారు.

సామాజిక న్యాయం వైఎస్ జగన్‌తోనే సాధ్యం

వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ.. ప్రజలకు సామాజిక న్యాయం జరగాలంటే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని స్పష్టంచేశారు. మంత్రివర్గ కూర్పు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్లు, ట్రస్టు చైర్మన్లు, మార్కెట్ యార్డులు.. ఇలా అన్నింటా సామాజిక న్యాయం పాటిస్తూ సీఎం జగన్ పదవులు అందించారని గుర్తుచేశారు. ఎన్ని పార్టీలు ఏకమైనా జగనన్న ఒక్కరే పోటీకి వస్తారని, మంచిచేసే పార్టీకి ప్రజలు న్యాయం చేస్తారని కృష్ణదాస్ ధీమా వ్యక్తంచేశారు. ఈ యాత్రలో వైఎస్సార్‌సీపీ రీజినల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, ఎమ్మెల్యేలు రెడ్డి శాంతి, గొర్లె కిరణ్‌కుమార్, విశ్వసరాయి కళావతి, కంబాల జోగులు, ఎమ్మెల్సీలు వరుదు కల్యాణి, పాలవలస విక్రాంత్, జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, కేంద్ర మాజీమంత్రి కిల్లి కృపారాణి, సామాజిక వర్గాల కార్పొరేషన్ చైర్మన్లు అంధవరపు సూరిబాబు, పేరాడ తిలక్, మామిడి శ్రీకాంత్ పాల్గొన్నారు.

వాటర్ స్పోర్ట్స్‌లో ఏపీకి రజతం

సాక్షి, అమరావతి: గోవాలోని 37వ జాతీయ క్రీడా పోటీల్లో ఆంధ్రప్రదేశ్‌కు వాటర్ స్పోర్ట్స్‌లో రజత పతకం దక్కింది. మంగళవారం మపుసా పట్టణంలోని కాపురా లేక్‌లో నిర్వహించిన పోటీల్లో మహిళల విభాగంలో కయాకింగ్ సింగిల్స్ (కే1) కానో స్లాలోమ్‌లో ఏపీ క్రీడాకారిణి నగిడి గాయత్రి అద్భుత ప్రదర్శనతో ద్వితీయ స్థానంలో నిలిచి రజతాన్ని కైవసం చేసుకుంది. జాతీయ క్రీడల్లో వాటర్ స్పోర్ట్స్‌లో ప్రాతినిధ్యం వహించిన తొలిసారే ఏపీకి పతకం రావడం విశేషం. మధ్యప్రదేశ్‌కు చెందిన భూమి బాగెల్ స్వర్ణం, మహారాష్ట్రకు చెందిన జాన్హవి రైక్వార్ కాంస్య పతకాలను గెలుపొందారు. ఏపీకి చెందిన మరో క్రీడాకారిణి నాగడి భార్గవి నాలుగో స్థానంతో సరిపెట్టుకుంది. క్రీడాకారులు, కోచ్‌లను



వాటర్ స్పోర్ట్స్‌లో రజత పతకం సాధించిన గాయత్రి

కెనోయింగ్, కయాకింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బలరామ్ నాయుడు అభినందించారు. ఇప్పటి వరకు 23 పతకాలతో ఆంధ్రప్రదేశ్ 17వ స్థానంలో కొనసాగుతోంది. ఇందులో 7 స్వర్ణాలు, 4 రజతాలు, 12 కాంస్య పతకాలున్నాయి. తెలంగాణ 20 పతకాలతో 23వ స్థానంలో ఉంది.

సముద్రంలో చమురు కాలుష్య నివారణకు కమిటీలు

- సీఎస్ జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ



సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు సూచన మేరకు సముద్రంలో చమురు కాలుష్యం నివారణ, నియంత్రణకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి, స్థానిక స్థాయి కమిటీలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. సముద్ర రవాణాలో నౌకల కదలిక, పదార్థాలను లోడ్ చేయడం, అన్‌లోడ్ చేయడం వంటి సందర్భాల్లో సముద్రంలోకి చమురు చిందడం కారణంగా వృక్షజాలం, జంతుజాలంతో పాటు తీర ప్రాంత వాతావరణంపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. ఒడ్డున ఉండే పక్షులకు మేత, గూడుకు ఇబ్బంది కలుగుతోంది. ఈ నేపథ్యంలో సముద్రంలో చమురు కాలుష్య నివారణ, నియంత్రణకు సీఎస్ జవహర్‌రెడ్డి అధ్యక్షతన వివిధ శాఖల ఉన్నతాధికారులతో రాష్ట్ర స్థాయి ఆయిల్ స్పిల్ క్రైసిస్ మేనేజ్‌మెంట్ గ్రూప్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ మేరకు మంగళవారం సీఎస్ ఉత్తర్వులిచ్చారు. కలెక్టర్ల అధ్యక్షతన జిల్లా స్థాయి ఆయిల్ స్పిల్ క్రైసిస్ మేనేజ్‌మెంట్ గ్రూప్, సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ అధ్యక్షతన స్థానిక స్థాయి ఆయిల్ స్పిల్ క్రైసిస్ మేనేజ్‌మెంట్ గ్రూప్‌ను ఏర్పాటు చేశారు. రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఈ గ్రూప్‌లు తరుచూ సమావేశమవుతుంటాయి.

ఏపీఈఏపీ సెట్ మూడోసారి మాన్యువల్ కౌన్సెలింగ్

గుంటూరు రూరల్: ఏపీఈఏపీ సెట్–2023 మూడోసారి మాన్యువల్ కౌన్సెలింగ్‌ను ఆచార్య ఎన్జీరంగా వర్సిటీ, లాంఫాం సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించారు. విద్యార్థుల సర్టిఫికెట్లను పరిశీలించి ర్యాంకుల ఆధారంగా బీఎస్సీ (హానర్స్) అగ్రికల్చర్, బీటెక్ ఫుడ్ టెక్నాలజీ కోర్సుల్లో అడ్మిషన్ పత్రాలను విశ్వవిద్యాలయం వీసీ డాక్టర్ ఆర్ శారదజయలక్ష్మి అందజేశారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ డీన్ డాక్టర్ పీ సుధాకర్, ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ ఏ మణి తదితరులు పాల్గొన్నారు.







WT.5655.2023TEL



చేసిందేమిటో నేను ఎప్పుడూ చూడను;
చేయాల్సిందేమిటో మాత్రమే చూస్తాను.
– బౌద్ధ ధర్మం

సాక్షి
బుధవారం, 8 నవంబర్ 2023

ఈ నగరానికి ఏమైంది?

ప్రభుత్వాల మధ్య ఆరోపణల పర్వం వింత కాకపోవచ్చు. కానీ, పర్యావరణ అంశాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నిందారోపణలు సాగడం విచిత్రమే. దేశ రాజధానిలోని వాయు కాలుష్యం వ్యవహారంలో ఇప్పుడు కేంద్రానికీ, ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వానికీ నడుమ చోటుచేసుకుంటున్నది అదే. ఢిల్లీ – ఎన్సీఆర్ (దేశ రాజధాని ప్రాంతం)లో మంగళవారం సైతం వాయునాణ్యత 'తీవ్ర ఆందోళన దశ'లో ఉన్న వేళ... చివరకు సర్వోన్నత న్యాయస్థానం సైతం జోక్యం చేసుకుంది. వాయు కాలుష్యాన్ని ఓ రాజకీయ పోరుగా మార్చరాదనీ, గాలి నాణ్యత ప్రజారోగ్యాన్ని హత్య చేస్తోందనీ న్యాయస్థానం చెప్పాల్సి వచ్చింది. పొరుగున పంజాబ్, హర్యానా, ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్‌లలో పంట వ్యర్థాలను తగలబెట్టడమే ఏటా చలికాలంలో ఢిల్లీ వాయు కాలుష్యానికి ప్రధాన కారణమని కోర్ట్ అభిప్రాయపడింది. రాష్ట్రాలన్నీ ఈ కొయ్యకాళ్ళ దహనాన్ని ఆపాలని ఆదేశించింది. ఢిల్లీలో కాలుష్యం తగ్గించడానికి సరి – బేసి వాహనాల ట్రాఫిక్ నియంత్రణ విధానాన్ని మళ్ళీ తేవాలన్న ఢిల్లీ ఆప్ సర్కార్ నిర్ణయం కంటితుడుపేనని కోర్ట్ కుండబద్దలు కొట్టడం పరాకాష్ఠ.

ఢిల్లీ పరిసరాల్లో వాయునాణ్యత తృప్తికరమైన దాని కన్నా నాలుగు రెట్లు క్షీణించి, మంగళవారం సైతం వాయు నాణ్యత సూచి దాదాపు 400 మార్కుకు దగ్గరగా నిలిచిందని కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డ్ మాట. ఏడేళ్ళ తర్వాత కాలుష్యం దెబ్బతో స్కూళ్ళు మూతబడ్డాయి. ఇప్పటికే ఆఫీసులకు వర్క్ ఫ్రమ్ హోమ్ పెట్టారు. దట్టమైన పొగ నిండిన రోడ్లతో, గాలి పీల్చుకోవడానికి ఇబ్బంది పడుతూ, ముక్కులకు మాస్కులు తగిలించుకొని సాహసించి జనం బయటకు రావాల్సిన పరిస్థితి. ఈ కాలుష్య బాధ నుంచి తప్పించుకోవడానికి ఇప్పటికే పెద్ద సంఖ్యలో పర్యాటకులు హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాలకు తరలిపోయిన దృశ్యాలు సోషల్ మీడియాలో తిరిగాయి. మనుషులే కాదు మూగజీవాలైన పక్షులూ పెద్దయెత్తున అనారోగ్యం పాలవుతున్న పరిస్థితి. ఉన్నంతలో వాహన కాలుష్యాన్ని తగ్గించాలని ఈ నెల 13 నుంచి సరి – బేసి విధానం పాటిస్తామని ఢిల్లీ సర్కార్ ప్రకటించింది. 2019 తర్వాత ఢిల్లీలో మళ్ళీ ఈ పద్ధతిని తేవడం ఇదే తొలిసారి. పరిస్థితి తీవ్రతకు ఇది ప్రతీక.

ఢిల్లీలో వాయు కాలుష్యం స్థాయి ఒక్కసారిగా పెరిగిపోవడం, పరిసర రాష్ట్రాల్లో కొయ్యకాళ్ళను కాల్చడం లాంటివి కనీసం పదేళ్ళుగా చూస్తున్నాం. కొన్నేళ్ళుగా ఇది రాజకీయ అంశమూ అయింది. పంట వ్యర్థాలను తగలబెడుతున్నవారిపై చర్యలు తీసుకోవడంలో పొరుగున ప్రత్యర్థి పార్టీలు అధికారంలో ఉన్న పంజాబ్, హర్యానాలు విఫలమవుతున్నాయని ఢిల్లీ ఆప్ సర్కార్ గతంలో ఆరోపిస్తూ వచ్చింది. ఇప్పుడు పంజాబ్‌లో సొంత సర్కారే ఉన్నా, పరిస్థితిలో మార్పు లేదు. విడ్డూరమేమంటంటే, పర్యావరణ అంశాలకు వచ్చేసరికి సుప్రీమ్ కోర్టే ప్రతిసారీ జోక్యం చేసుకోవాల్సి రావడం! 'పర్యావరణ పరిరక్షణ కోర్టు బాధ్యత అనుకోవడం తప్పు. వాయు, శబ్ద కాలుష్య నియంత్రణ బాధ్యత ప్రతి ఒక్కరిదీ' అని సుప్రీమ్ మరో కేసులోనూ హితవు పలకాల్సొచ్చింది. టపాసుల్లో నిర్ణీత రసాయనాల వాడకంపై నిషేధం ఢిల్లీకే కాక, అన్ని రాష్ట్రాలకూ వర్తిస్తుందని కుండబద్దలు కొట్టాల్సి వచ్చింది.

రాజధానిలో ఇంత రచ్చ జరుగుతున్నా, పంజాబ్ లాంటి చోట్ల ఇప్పటికీ యథేచ్ఛగా మోళ్ళ కాల్చివేత కొనసాగుతూనే ఉంది. ఇటీవల పంజాబ్‌లో ఈ దహనాలు 740 శాతం మేర హెచ్చాయి. ఒకే రోజు వెయ్యి నుంచి 3 వేల పైగా అలాంటి ఘటనలు రికార్డవుతున్నాయి. ఫలితంగా ఏటా నవంబర్, జనవరి మధ్యన ఢిల్లీ వాయునాణ్యత దారుణంగా పడిపోవడం రివాజైంది. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వాలు తప్పును పక్కవారి మీదకు నెట్టివేస్తే లాభం లేదు. ఢిల్లీలోని ఈ వాయు కాలుష్యాన్ని జాతీయ ఆరోగ్య అత్యవసర పరిస్థితిగా ప్రకటించాలి. స్థానిక అవసరాలు, దీర్ఘకాలిక సంప్రదాయాలను దృష్టిలో పెట్టుకొంటూనే మోళ్ళను కాల్చడాన్ని నిషేధిస్తూ, కేంద్ర స్థాయిలో చట్టం తీసుకురావచ్చు. దశాబ్దాల క్రితమే అమెరికా లాంటి చోట్ల తెచ్చిన కఠినమైన చట్టాలు ఫలితాన్నిచ్చాయి. అయితే, పంజాబ్ లాంటి చోట్ల మోళ్ళ కాల్చివేతను నిషేధిస్తూ, చట్టమున్నా అమలు శూన్యం. అందుకే, వట్టి చట్టం చేయడం కన్నా అందరూ పాటించే ఆచరణాత్మక మార్గం చూడడం ఉత్తమం.

నిజానికి, ఖరీఫ్‌లోని పంట కోత తర్వాత, రబీ సీజన్‌కు 10 నుంచి 14 రోజుల్లో రైతులు త్వరితగతిన పొలాల్ని సిద్ధం చేయాలి. అందుకు వరి మోళ్ళను తగులబెట్టడమే మార్గమని వారి భావన. ఈ పరిస్థితుల్లో హానికారక కాలుష్యంపై చైతన్యం పెంచాలి. పంట వ్యర్థాలను వదిలించుకొనేందుకు ఆధునిక ప్రత్యామ్నాయ మార్గాలు చూపాలి. దాదాపు 3.3 కోట్ల జనాభాకు నివాసమైన దేశ రాజధాని ఇవాళ ప్రపంచంలోనే అత్యంత కాలుష్యభరిత నగరం. ఈ గాలి పీల్చడం వల్ల ఢిల్లీ వాసులకు శ్వాసకోశ వ్యాధులు రావడమే కాదు, సగటు ఆయుర్దాయం దాదాపు 11.9 ఏళ్ళు తగ్గుతోందని చికాగో విశ్వవిద్యాలయ అధ్యయనం. గతంలో బీజింగ్, లండన్ లాంటివీ ఈ సమస్యను ఎదుర్కొని బయటపడ్డవే. వారి అనుభవాల నుంచి పాఠాలు నేర్వాలి.

ఢిల్లీలో స్మోక్ టవర్ల ఏర్పాటును పెంచాలి. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరిగేలా సబ్సిడీలతో ప్రోత్సహించాలి. కేంద్రం సైతం వాయుకాలుష్య పరిష్కారం తన బాధ్యత కాదని చేతులు దులుపుకోలేదు. ముందుకొచ్చి, నిర్ణీత బడ్జెట్ కేటాయింపుతో సమస్య తీవ్రత ఉన్న ఢిల్లీ లాంటి రాష్ట్రాలకు అండగా నిలవాలి. ఢిల్లీ లాంటి చోట్ల బయో డీకంపోజర్లను తెస్తామంటూ భారీ వాగ్దానాలు, ప్రచారం చేసి ఇప్పుడా ఊసే ఎత్తని పాలకపక్షాలు సమన్వయంతో సమగ్ర కార్యాచరణకు దిగితేనే సత్ఫలితాలు వస్తాయి. లేదంటే, ప్రతి ఏటా ఇదే వాయు కాలుష్యం మాట వినాల్సి వస్తుంది.

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు,
ఆశ్వయుజ మాసం, తిథి: బ.దశమి ఉ.7.28 వరకు
తదుపరి ఏకాదశి, నక్షత్రం: పుబ్బ రా.7.21 వరకు
తదుపరి ఉత్తర, వర్జ్యం: రా.3.14 నుండి 5.02 వరకు,
దుర్ముహూర్తం: ప.11.22 నుండి 12.18 వరకు,
అమృత ఘడియలు: ప.12.14 నుండి 2.02 వరకు.

సూర్యోదయం : 6.05
సూర్యాస్తమయం: 5.24
రాహుకాలం : ప.12.00 నుండి 1.30 వరకు
యమగండం : ఉ.7.30 నుండి 9.00 వరకు

పాక్‌లోనూ ఎన్నికల హడావిడి

విశ్లేషణ



జి. పార్థసారథి

పాకిస్తాన్ వార్షిక వృద్ధిరేటు అసాధారణంగా అత్యంత తక్కువగా మైనస్ 0.5 శాతం దగ్గర ఉంది. ఐఎమ్ఎఫ్ నుండి అందే బెయిల్ అవుట్‌లు, స్నేహపూర్వక అరబ్ దేశాల నుండి, ముఖ్యంగా సౌదీ అరేబియా, యూఏఈ నుండి కాలానుగుణంగా అందుతున్న ఆర్థిక సహాయాల మీదే పాక్ నిరంతరం ఆధారపడుతోంది. ఈ నేపథ్యంలో అక్కడ 2024 జనవరిలో పార్లమెంట్ ఎన్నికలు జరగనున్నాయి. పోటీ నుండి తప్పించబడినప్పటికీ, ఇమ్రాన్ ఖాన్ ప్రభావాన్ని విస్మరించలేము. నవాజ్ షరీఫ్ స్వయంగా విధించుకున్న ప్రవాసం నుండి తిరిగి రావడం ఆయన మద్దతుదారులను ఉత్సాహపరిచింది. అయినప్పటికీ, సైన్యం వల్ల ప్రభావితమయ్యే నాయకులతో కూడిన మరో సంకీర్ణ ప్రభుత్వమే అక్కడ ఏర్పడనుందనడంలో ఏ సందేహమూ లేదు.

ప్రస్తుతం జరుగుతున్న వన్డే క్రికెట్ ప్రపంచ కప్‌లో అఫ్గానిస్తాన్ చేతిలో పాకిస్తాన్ పొందిన ఘోర పరాజయం ఆ దేశ ప్రజలకు తీవ్ర నిరాశను కలిగించింది. సహజంగానే క్రికెట్‌లో తమ విజయాల రికార్డ్ గురించి పాకిస్తానీలు ఎంతో గర్వపడతారు. అసలే పాకిస్తాన్ ఆర్థికంగా కష్టాల్లో ఉన్న సమయంలో వారికి ఈ నిరాశ ఎదురైంది. వార్షిక వృద్ధిరేటు అసాధారణంగా అత్యంత తక్కువగా మైనస్ 0.5 శాతం దగ్గర ఉంది. ద్రవ్యోల్బణం పెరుగుతోంది. దీనిని ప్రస్తుతం 29.6 శాతంగా అంచనా వేశారు. ఇప్పుడు 22 శాతంగా అంచనా వేస్తున్న వడ్డీ రేట్లు, దేశంలోని వ్యాపార కార్యకలాపాలను ధ్వంసం చేస్తున్నాయి. కేవలం కొన్ని వారాల క్రితం, విదేశీ మారక ద్రవ్య వనరులు 4.19 బిలియన్ డాలర్లకు క్షీణించాయని పాకిస్తాన్ సెంట్రల్ బ్యాంక్ ప్రకటించింది. ఇవి ఒక నెల కఠినంగా క్రమబద్ధీకరించిన దిగుమతులకు మాత్రమే సరిపోతాయి. ఇది ఆర్థికవేత్తలకు మాత్రమే కాకుండా, సాధారణ ప్రజలకు కూడా ఒక పీడకలగా మారింది. దీనికితోడు గత సంవత్సరం కురిసిన కుండపోత వర్షాలు, కనీవినీ ఎరుగని వరదలు దేశవ్యాప్తంగా 3.3 కోట్ల మంది ప్రజలపై ప్రభావం చూపాయి. వరదల ఫలితంగా సుమారు 10,000 మంది ప్రాణాలు కోల్పోయారు. 10 బిలియన్ డాలర్ల ఆర్థిక నష్టం వాటిల్లినట్టుగా అంచనా వేశారు.



ఇమ్రాన్ వర్సెస్ మునీర్

ఈ ఆర్థిక ఒడుదొడుకులు ఇమ్రాన్ ఖాన్ ప్రభుత్వాన్ని తొలగించడానికి దారితీసిన రాజకీయ పరిణామాలతో జతకూడి ఉన్నాయి. పంజాబ్‌లో విజయవంతమైన ముఖ్యమంత్రిగా పనిచేసిన షెహబాజ్ షరీఫ్ ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వానికి ప్రధానిగా నాయకత్వం వహించారు. ఆయన ఆర్థిక గందరగోళాన్ని, దేశవ్యాప్తంగా పెరుగుతున్న రాజకీయ విభజనను ఎదుర్కోవలసి వచ్చింది. అనివార్యమైన ఐఎమ్ఎఫ్(అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ) కఠిన షరతులను షెహబాజ్ అంగీకరించడానికి చాలా తీవ్రమైన చర్చలు జరిగాయి. భారీ విదేశీ సహాయం కోసం తలుపులు తట్టాలంటే, పాకిస్తాన్‌కు ఐఎమ్ఎఫ్ వెన్నుదన్ను అనేది కనీసం అవసరం. ఐఎమ్ఎఫ్ నుండి అందే బెయిల్ అవుట్‌లు, స్నేహపూర్వక అరబ్ దేశాల నుండి, ముఖ్యంగా సౌదీ అరేబియా, యూఏఈ నుండి కాలనుగుణంగా అందుతున్న ఆర్థిక సహాయాల మీదే పాకిస్తాన్ నిరంతరం ఆధారపడుతోంది.

ఈలోగా, తనకు ముందటివాడు, గురువు అయిన జనరల్ కమర్ జావేద్ బాజ్వాకు ఎంతో ఇష్టుడైన జనరల్ సయ్యద్ అసీమ్ మునీర్ ఆర్మీ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టారు. ఇమ్రాన్ తనను ఐఎస్ఐ చీఫ్ పదవి నుంచి తొలగించి, రొటీన్ పనులు, అప్రధానమైన అసైన్‌మెంట్‌లు ఇచ్చిన రోజుల గురించి జనరల్ మునీర్‌కు సంతోషకరమైన జ్ఞాపకాలు ఉండే అవకాశం లేదు.

ఈ పరిణామాలు ఇమ్రాన్, జనరల్ మునీర్ నేతృత్వంలోని సాయుధ దళాల మధ్య నిష్ఫలమైన పోరాటానికి దారితీశాయి. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కాజీ ఫైజ్ ఇసా మద్దతును పొందుతున్న ఇమ్రాన్‌పై అనేక కేసులు నమోదయ్యాయి. కానీ ప్రధాన న్యాయమూర్తి ఇసాకు ఇప్పుడు తన మార్గం అంత తేలిక కాదు. ఎందుకంటే ఆయన జూనియర్ సహోద్యోగులు ఆయన పదవీ విరమణ అనంతర పరిస్థితులను ఊహిస్తున్నారు. వారు ఇమ్రాన్‌ను రక్షించడంలో ఆయన ఉత్సాహాన్ని ఇప్పుడు పంచుకోవడం లేదు. పైగా ఈ ప్రక్రియలో, ఇప్పుడు కూడా విస్తారమైన అధికారాలను, ప్రభావాన్ని కలిగి ఉన్న సాయుధ దళాల ఆగ్రహానికి గురవుతారు. ఇదే సమయంలో, దేశం ఎన్నికల ప్రక్రియ కోసం సమాయత్తమవుతోంది. 2024 జనవరిలో పార్లమెంట్ ఎన్నికలు జరగనున్నాయి. సైన్యం నుండి తగిన మద్దతుతో, పాకిస్తాన్ ఎన్నికల యంత్రాంగం, శాంతి భద్రతల యంత్రాంగం విజయవంతంగా ఎన్నికలు నిర్వహించడానికి అవసరమైన పరిస్థితులను కల్పిస్తాయని ఎవరైనా ఆశించవచ్చు. అయితే, సైన్యం కష్టాలు కూడా కొనసాగుతున్నాయి. జనరల్ బాజ్వాకు జనరల్ మునీర్ ఇష్టమైనవాడు అయినప్పటికీ, పదవి నుండి తొలగించబడిన ఏడాదిన్నర తర్వాత కూడా మంచి ప్రజాకర్షణ కలిగిన ఇమ్రాన్‌తో ఆయనకు తీవ్రమైన విభేదాలు ఉన్నాయి. అదే సమయంలో ఇమ్రాన్ కూడా తన అహంకారపూరితమైన, దుర్మార్గపు ప్రవర్తన వల్ల రాజకీయ వర్గాల్లో చాలామంది స్నేహితులను కోల్పోయారు. ముఖ్యంగా, తన పార్టీ ఎన్నికల ఓటమిని నిర్ధారించడానికి సిద్ధంగా ఉన్న ఆర్మీ నాయకత్వంలోని మిత్రులకు దూరమయ్యారు.

భారత్‌తో ఎలా వ్యవహరిస్తారు?

ఇమ్రాన్‌లా కాకుండా, జనరల్ బాజ్వా స్వాభావికంగా భారత్ వ్యతిరేకి కాదు. భారత్‌తో సంబంధాలను మెరుగుపరచుకునేందుకు ఆయన సిద్ధమయ్యారు. ఆయన అమెరికాకు సన్నిహితుడు. అమెరికా ఆదేశాల మేరకు ఉక్రెయిన్ కు పాకిస్తాన్ ఆయుధాల అమ్మకాలను కూడా ఆమోదించారు. ఈ చర్య కచ్చితంగా ఐఎమ్ఎఫ్ సహాయం కోసం అమెరికా సహకారాన్ని పొందడంలో, దివాళా తీయకుండా కాపాడటంలో పాకిస్తాన్‌కు సహాయపడింది.

జనరల్ బాజ్వా అనుసరించిన వాస్తవిక దృష్టిని జనరల్ మునీర్ చూపించగలడా, 1971లో జనరల్ యాహ్యా ఖాన్ అనుసరించిన వినాశకరమైన మార్గాన్ని ఇష్టపడతాడా అనేది చూడాలి.

జనరల్ ముషారఫ్ హయాంలో జరిగినట్టుగా జమ్మూ కశ్మీర్ సమస్యను పరిష్కరించడంలోని పురోగతిలోనే భారతదేశంతో సంబంధాలలో శాంతి నెలకొల్పవచ్చని ఆయన గుర్తుంచుకోవాలి. తాను నాయకత్వం వహించిన కార్గిల్ విపత్తు తర్వాత, భారత దేశంతో వివాదాన్ని ప్రోత్సహించడం లేదా రెచ్చగొట్టడం లోని నిష్ప్రయోజకత్వం గురించి, దాంట్లో ఉన్న ప్రమాదాలను గురించి ముషారఫ్ పాఠాలు నేర్చుకున్నారు. జనరల్ మునీర్ భారతదేశంపై గట్టి ప్రకటనలు జారీ చేయడంలో ఖ్యాతిని సంపాదించుకున్నట్లు కనిపిస్తోంది. ఇటీవల నియంత్రణ రేఖ వెంబడి, అంతర్జాతీయ సరిహద్దు వెంబడి కాల్పులు, చొరబాట్లు కూడా జరిగాయి.

పాకిస్తాన్ ఆర్థిక అవసరాలు, పరిమితుల గురించి జనరల్ మునీర్ వాస్తవిక దృక్పథాన్ని తీసుకుంటారని అందరూ ఆశిస్తున్నారు. వచ్చే ఏడాది భారత్, పాకిస్తాన్‌లలో పార్లమెంట్ ఎన్నికలు జరగనున్నాయి. విదేశాంగ, భద్రతా విధానాల సమస్యలపై భారతదేశంలో ఉన్న విస్తృత జాతీయ ఏకాభిప్రాయంలా కాకుండా, సైన్యం ఆధిపత్యం కొనసాగడం వల్ల కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పాకిస్తాన్ ఏ దిశలో నడుస్తుందో విశ్లేషించడం కష్టతరం అవుతోంది. మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ స్వయంగా విధించుకున్న ప్రవాసం నుండి తిరిగి రావడం పాకిస్తాన్ ముస్లిం లీగ్‌లోని ఆయన మద్దతుదారులను ఉత్సాహపరిచింది. అయినప్పటికీ, సైన్యం వల్ల ప్రభావితమయ్యే నాయకులతో కూడిన మరో సంకీర్ణ ప్రభుత్వమే పాకిస్తాన్‌లో ఏర్పడుతుందనడంలో ఏ సందేహమూ లేదు. పోటీ నుండి తప్పించబడినప్పటికీ, ప్రజా జీవితంలో ఇమ్రాన్ ప్రభావాన్ని కూడా విస్మరించలేము.

వ్యాసకర్త జమ్మూ సెంట్రల్ యూనివర్సిటీ ఛాన్స్‌లర్, పాకిస్తాన్‌లో భారత మాజీ హైకమిషనర్
('ద ట్రిబ్యూన్' సౌజన్యంతో)

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!



సోషల్ మీడియా

మరో ఢిల్లీ?



బెంగళూరు గాలి నాణ్యత కూడా క్షీణించిందనీ, మరో ఢిల్లీ కావడానికి దగ్గరలో ఉందనీ ఇంకెవరికైనా అనిపిస్తోందా? కొయ్యకాళ్లను కాల్చడం వల్ల ఢిల్లీ ఉక్కిరిబిక్కిరి అవుతుంటే, చెత్తను కాల్చడం వల్ల బెంగళూరు ఇబ్బంది పడుతోంది.

– సాయి స్వరూప, అసిస్టెంట్ ప్రొఫెసర్

ఎందుకు గెలవకూడదు?



ఒకవేళ క్రికెట్ ప్రపంచ కప్‌ను అఫ్గానిస్తాన్ గెలిస్తే? ఉన్నట్టుండి అదేమీ అసాధ్యం అనిపించడం లేదు. ఎంత అద్భుతమైన ఆటగాళ్లతో కూడిన జట్టు అది!

– సుశాంత్ సరీన్, సీనియర్ ఫెలో

మంచి రోజులే...



ఫోర్బ్స్(ఇండియా) ప్రకారం, నరేంద్ర మోదీ హయాంలో భారతదేశంలో నిరుద్యోగం స్థిరంగా 5.3 శాతం నుంచి 8.4 శాతానికి పెరుగుతోంది.

– సుబ్రమణియన్ స్వామి, కేంద్ర మాజీ మంత్రి

శుభాకాంక్షలు



హ్యాపీ బర్త్ డే (నవంబర్ 7) డియర్ (కమల్ హాసన్) సర్! వ్యక్తిగతంగా, వృత్తిపరంగా కూడా మీకు సూపర్ సక్సెస్‌ఫుల్ సంవత్సరం ముందుండాలని కోరుకుంటున్నాను.

– మమ్ముట్టి, నటుడు


ముందే తెలిసుంటే...



క్రికెట్‌లో ఒక బ్యాట్స్‌మన్ 'టైమ్డ్ అవుట్' అవడం ఎంత అరుదు అంటే, ఆఖరికి 'లగాన్' (సినిమా) రచయిత కూడా తన స్క్రిప్టులో దాన్ని వాడలేదు. (శ్రీలంక క్రికెటర్ ఏంజెలో మాథ్యూస్ రెండు నిమిషాల్లో ఆటను ప్రారంభించలేకపోవడంతో బంగ్లాదేశ్ వివాదాస్పదంగా అవుట్ అయిన నేపథ్యంలో.)

– రమేశ్ శ్రీవత్స్, వ్యంగ్య వ్యాఖ్యాత

ఊహించిన భయం



ఐదు, పదేళ్ల కిందటే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ – కృత్రిమ మేధ) కలిగించనున్న భయాల గురించి నేను రాయడం, మాట్లాడడం మొదలు పెట్టినప్పుడు ఎవరూ సీరియస్‌గా తీసుకోలేదు. ఇండియాలో జరిగిన చాలా టెక్ కాన్ఫరెన్సులు సెన్సేషనలిజంగా, కుట్ర సిద్ధాంతంగా భావించి నా 'వర్క్'ను బహిష్కరించాయి. ('డీప్‌ఫేక్ ఏఐ'తో మార్ఫింగ్ చేసిన నటి రష్మికా మందన్న వీడియో వైరల్ అయిన నేపథ్యంలో.)

– రాజీవ్ మల్హోత్రా, పరిశోధకుడు

ప్రాధాన్యాలు



ఆన్‌లైన్‌లో చంపేస్తామన్న బెదిరింపులు వచ్చేది ఒక ధనవంతుడికి అయితే, పోలీసులు ఎల్లప్పుడూ ఆ 'ట్రోల్'ను పట్టుకుంటారు. అదే ఆన్‌లైన్‌లో ఒక మహిళకు అత్యాచార బెదిరింపులు వస్తే, పోలీసులు ఎప్పుడూ ఆ ట్రోల్ ఎవరో తేల్చలేరు.

– దేవ్‌దత్ పట్నాయక్, రచయిత

సాక్షి ఎడిటోరియల్ పేజీకి వ్యాసాలను, అభిప్రాయాలను యూనికోడ్‌లో పంపాలి. ఎక్కడా పరిశీలనలో లేనట్టు హామీపత్రం జతచేయాలి. ఈ–మెయిల్: editpage@sakshi.com

ఇన్ బాక్స్

తేలిక ప్రశ్నలు – లోతైన జవాబులు

మీరేమిటోల్లు రా?
దళితులమయ్యా!
అంటే, ఎందులో వస్తారూ?
మీ తిట్లల్ల ఒస్తం
మురికి కాలవల్ల ఒస్తం
విడిగా పెట్టిన కంచంల ఒస్తమయ్య.
అంటే – హిందువులు కారా?
ఎందుకు కాం దొర – అయితం –
మీ ఎలక్షన్ లెక్కలల్ల అయితం!

ఏం తింటార్రా మీరూ?
దళితులు తినేవన్నీ తింటం నాయిన.
అవే, ఏమేం తింటరు?
మీతో దెబ్బలు తింటం
అప్పుల బాధలు తింటం
మీ తొక్కిసలాటల, మేం తన్నులు తింటం,
ఎప్పుడన్న మీరేసిన తొక్కు దింటం – బాంచెన్!
కోళ్ళు తింటరేమో ననుకున్నారా?
తింటాం గద దొర! మీ ఎలక్షన్ టయిముల –

ఏమేం తాగుతర్రా మీరూ?
దళితులు తాగేవే తాగుతమయ్య.
అవే – ఏమిటవి?
అంటరాని నీల్లు తాగుతం
ఇరిగిన కోర్కెల ఇషం తాగుతం
రేపనేది లేని చీకటి తాగుతం
బీరు – బ్రాంది తాగుతారేమోననుకున్నారా?
తాగుతం కద నాయిన – మీ ఎలక్షన్లప్పుడు –

మీకేం దొరుకుతయిరా?
దళితులకు దొరికేవన్నీ దొరుక్తయి దొర.
అంటే – అదే ఏమేం దొరుకుతయ్?
మీరు ఒదిలేసి చివరికి
అందుకున్న కొన ప్రాణాలు ఉరికి
అదేమిటీ? ఆశలేవీ దొరకవా?
దొరుక్తయి కద దొర – మీ ఎలక్షన్లప్పుడు –

ఇంతకీ మీరు చేసిన పనేంట్రా?
దళితులు చేసే పనులన్నీ చేశినం దొర.
అదే – ఏమేం చేశారు?
వంద రోజులు చెరువు పని చేశినం
మా చెమటల్తో దాన్ని నింపేశినం
పగలంత పనిచేసి, దాన్నే రాత్రి చేసినం
రాత్రంత పనిచేసి, దాంతోనే
పొద్దు పొడిపించినం

అవునా? ఇంకేమేం చేశార్రా?
ఆ దారిన ఒచ్చిపోయే మీ దొరలందరికి
దండాలు పెట్టం కాదు నాయిన?
అంతేనా? ఇంకా ఏదో పెద్ద పని
చేశారనుకున్నానే?
చేశినం కద దొర – మీ ఎలక్షన్ ప్రచారం!
అంతకుమించి మాకు,
మరో పెద్ద పనేముంటదయ్యా?
బాంచెన్ నీ కాల్ మొక్త –

హిందీ మూలం: బచ్చాలాల్ ఉన్మేష్
తెలుగు సేత : డాక్టర్ దేవరాజు మహారాజు

పేదల పాలిట అపూర్వ పథకం

అభిప్రాయం



చలాది పూర్ణచంద్ర రావు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న 'జగనన్న ఆరోగ్య సురక్ష' శిబిరాలలో ఈనెల 5వ తేదీ వరకు 85 వేలమంది పేషెంట్లను మెరుగైన చికిత్స కోసం నెట్‌వర్క్ ఆస్పత్రి, టీచింగ్ ఆస్పత్రులకు వైద్యులు రిఫర్ చేశారు. పెద్ద పెద్ద కార్పొరేట్ ఆసుపత్రుల్లో, పట్టణాలలో మాత్రమే లభ్యమయ్యే వైద్య సేవలు, ఈ శిబిరాల నిర్వహణ వల్ల పేద, మధ్యతరగతి గ్రామీణులకు కూడా అందుబాటులోకి రావడం ముదావహం.

ఖరీదైన వైద్యం చేయించుకోలేని నిస్సహాయ స్థితిలో వున్న వారికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రవేశపెట్టిన ఈ 'జగనన్న ఆరోగ్య సురక్ష' కింద నిర్వహిస్తున్న వైద్య శిబిరాలు సాధారణ వైద్య శిబిరాలు కావు. పేషెంట్ల జబ్బు నయం అయ్యేదాకా పూర్తిస్థాయిలో చేయూత నివ్వడమే వీటి లక్ష్యం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ముఖ్యమైన ఆరోగ్య సంబంధిత పథకాల్లో ఈ సురక్ష పథకం ఒకటి. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 10,032 గ్రామ సచివాలయాల్లో దాదాపు 98 శాతం, వార్డు సచివాలయాల్లో 77 శాతం శిబిరాల నిర్వహణ పూర్తయ్యింది. బృహత్తరమైన ఈ కార్యక్రమంలో ప్రతి ఇంటికీ వెళ్లి కుటుంబ సభ్యులు అందరికీ పరీక్షలు నిర్వహించటం మొదటి అడుగు. పట్టణ ప్రాంతాల్లో 91 శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 94 శాతం స్క్రీనింగ్ ఇప్పటికే పూర్తయ్యింది. మరో వారంలో నూరు శాతం పూర్తి అవుతుందని ప్రభుత్వ గణాంకాలు తెలియ చేస్తున్నాయి.

రాష్ట్ర స్థాయిలో ఇప్పటివరకు స్క్రీనింగ్ జరిగిన 1.44 కోట్ల కుటుంబాల్లోని వారికి 6.4 కోట్ల ర్యాపిడ్ పరీక్షలు నిర్వహించటం కని విని ఎరుగని విషయం. ఇలా స్క్రీనింగ్ చేసిన



వారిని మొబైల్ యాప్ ద్వారా ట్రాక్‌చేసి, వారిని ఆ యా ఆస్పత్రులకు మ్యాప్ చేస్తారు. ఆ తర్వాత విలేజ్ క్లినిక్‌కు, ఫ్యామిలీ డాక్టర్‌కు, గ్రామ సచివాలయంలోని వైద్య ఆరోగ్య సిబ్బందితో అనుసంధానం చేయించి, వారి ద్వారా రోగులకు నయం అయ్యేంతవరకూ తగిన విధంగా సహాయ చర్యలు తీసుకొంటారు. ఇప్పటికే వేలాది మందిని మెరుగైన వైద్యం కోసం రిఫరల్ ఆస్పత్రులకు పంపిన ప్రభుత్వం మిగిలిన వారిని కూడా ఆస్పత్రులకు పంపించడానికి తగిన చర్యలు తీసుకొంటోంది. వారికి కావాల్సిన మందులు ఉచితంగా ఇవ్వటంతోపాటు ఆరోగ్యం బాగయ్యే వరకూ తగిన విధంగా వారికి ప్రభుత్వం చేయూత ఇస్తోంది.

పేదలపాలిట 'సంజీవని'గా ఉన్న ఈ పథకం ఇప్పటికే అందరి మన్ననలూ పొందుతోంది. కొన్ని నెట్‌వర్క్, కార్పొరేట్ ఆస్పత్రుల్లో జరుగుతున్న మెడికల్ మాఫియా అక్రమాలు అరికట్టేందుకు మెడికల్ టాస్క్‌ఫోర్స్ బృందాలను ప్రభుత్వం నియమించింది. దీంతో అక్రమాలకు పాల్పడుతున్న ఆస్పత్రులకు చెక్ పెట్టడం సాధ్యమయ్యింది.


ఈ విధంగా జగన్ ప్రభుత్వం సాధారణ ప్రజానీకం ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధతో వైద్యాన్ని అందించడంతో 'ఆరోగ్యాంధ్రప్రదేశ్' సాకారానికి దారి ఏర్పడింది. ప్రజలు వైద్యానికి అయ్యే ఖర్చులు మిగుల్చుకొని పిల్లల భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవడానికి ఆ డబ్బును ఉపయోగించుకొనే అవకాశం ఏర్పడింది. అందుకే జనం జగన్ పాలన మళ్లీ రావాలని కోరుకొంటున్నారు.

వ్యాసకర్త సీనియర్ జర్నలిస్ట్
మొబైల్ : 94915 45699

జ్ఞాన వృద్ధులు

జ్ఞానానికి వయసుతో సంబంధం లేదు. కొన్ని సందర్భాలలో పెద్దవారైన వారు తీర్చలేని సందేహాలను వారి కంటే చిన్నవారు అవలీలగా తీర్చగలుగుతారు. దీనికి వారి జ్ఞానార్జన, ప్రతిభలే కారణం. వయసులో చిన్నవారై, అపారమైన జ్ఞానం ఉన్నవారిని జ్ఞానవృద్ధులంటాం.

శ్వేత కేతునితో కలిసి బాలుడైన అష్టావక్రుడు జనక మహారాజు చేస్తున్న యజ్ఞానికి వెళ్లాడు. ద్వార పాలకుడు వారిని లోపలకి వెళ్ళనివ్వలేదు. 'మహానుభావులైన వృద్ధ విద్వాంసులూ, అనుభవజ్ఞులైన ఋత్విజులు మాత్రమే ఈ యజ్ఞ వాటికలో ప్రవేశించటానికి అర్హులు. మీరు చిన్నవారు. ఈ యజ్ఞ సభలో ప్రవేశించటానికి మీకు అర్హత లేదు' అంటాడు. అప్పుడు అష్టావక్రుడు 'చాలా సంవత్సరాలు జీవించటం, వెంట్రుకలు తెల్లబడటం వృద్ధాప్యానికి చిహ్నాలా? జ్ఞానం కలవాడైతే బాలుడైనా వృద్ధుడే. చక్కగా చదువుకుని ఆ చదువు నిత్య జీవితంలో ప్రతిఫలించేట్లు తన ప్రవర్తనను తీర్చి దిద్దుకునే మనిషి, వయసులో చిన్నవాడైనా, అందరూ మన్నించదగిన వాడవుతాడు. మమ్మల్ని వయసులో చిన్నవారని తక్కువగా చూడకండి. మేం జనక మహారాజు గారి సభలోని వేద విదులతో చర్చించటానికి వచ్చాము' అంటాడు. అప్పుడు ద్వార పాలకుడు రాజు అనుమతితో వారిని సభలోకి ప్రవేశపెట్టాడు.



జ్యోతిర్మయం

జనకుడు అడిగిన చిక్కు ప్రశ్నలన్నింటికీ అష్టావక్రుడు చక్కగా సమాధానాలు చెబుతాడు. రాజకొలువులో పండితుల మధ్య నున్న 'వంది'తో వాదించి, అతనిని ఓడించి, అంతకు ముందు వందితో వాదించి ఓడిపోయిన పండితులను, తన తండ్రిని అష్టావక్రుడు బంధ విముక్తులను చేస్తాడు. జనక మహారాజు చేత బాల అష్టావక్రుడు సన్మానా లందుకుంటాడు. పండితుల ప్రశంసలు పొంది తన తండ్రి ఏకపాదునితో ఆశ్రమానికి చేరుకుంటాడు. అష్టావక్రుడు జనకుడికి చేసిన బోధలే 'అష్టావక్ర గీతలు'గా ప్రసిద్ధి పొందాయి.

– డా॥ చెంగల్వ రామలక్ష్మి

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ. 7.00 గం.ల నుండి రా. 8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
టోల్ ఫ్రీ నం: 1800 425 9899

చురుగ్గా స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలు

- విద్యార్థులకు 'రాజ్య పురస్కార్' సర్టిఫికెట్ల ప్రదానం



గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో విద్యార్థులు

సాక్షి, అమరావతి: భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఐదుగురు విద్యార్థులు, ఇద్దరు గైడ్స్‌కు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర అధ్యక్షుడు, గవర్నర్ అబ్దుల్ నజీర్ రాష్ట్రస్థాయి ఉన్నత సర్టిఫికెట్ 'రాజ్య పురస్కార్' ప్రదానం చేశారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్.సురేష్‌కుమార్ నేతృత్వంలో విద్యార్థులు, విద్యాశాఖ అధికారులు విజయవాడలోని గవర్నర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం స్కౌట్స్ అండ్ గైడ్స్ ద్వారా రాష్ట్రంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలను వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 20,800 మంది విద్యార్థుల సమష్టి నమోదుతో 650 క్రియాశీల భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్లు ఉన్నాయని తెలిపారు. 'రాజ్య పురస్కార్' శిక్షణలో విద్యార్థులు అక్షరాస్యత, నీటి, ఆరోగ్య సంరక్షణ, పర్యావరణ స్థిరత్వం వంటి కీలకమైన అంశాలపై కార్యకలాపాలు నిర్వహిస్తూ సుస్థిరాభివృద్ధి లక్ష్య సాధనకు దోహదపడుతున్నట్టు కమిషనర్ వివరించారు. గుంటూరు జిల్లాలో నిర్వహించిన రీజనల్ లెవల్ పెట్రోల్ లీడర్స్ జాంబోరెట్ కార్యక్రమంలో 231మంది స్కౌట్స్ అండ్ గైడ్స్ చురుగ్గా పాల్గొన్నట్టు గవర్నర్ దృష్టికి తీసుకువచ్చారు. పాఠశాల విద్యాశాఖ కోఆర్డినేషన్ డైరెక్టర్ పి.పార్వతి, రాష్ట్ర కార్యదర్శి జి.భానుమూర్తి రాజు, కోశాధికారి ఎన్.శ్రీనివాసరావు, ఎస్‌ఓసీ పి.శ్రీనివాసరావు, రజియా బేగం, శిక్షణ నిర్వాహకులు మోహన్‌రావు, ఉమాదేవి ఉన్నారు.

ఏపీలో నకిలీ ఓట్లపై పిటిషన్

ధర్మాసనం నుంచి తప్పుకున్న జస్టిస్ పీకే మిశ్రా

సాక్షి, న్యూఢిల్లీ: ఏపీలో నకిలీ ఓట్ల నమోదు అంటూ దాఖలైన పిటిషన్ విచారణ ధర్మాసనం నుంచి జస్టిస్ పీకే మిశ్రా తప్పుకున్నారు. ఏపీలో లక్షలాది నకిలీ ఓట్లు నమోదవుతున్నాయంటూ సిటిజన్ ఫర్ డెమోక్రసీ కార్యదర్శి నిమ్మగడ్డ రమేష్‌కుమార్ పిటిషన్ దాఖలు చేశారు. సోమవారం జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రాతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. విచారణ సమయంలో జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా జోక్యం చేసుకుని విచారణకు విముఖత చూపారు. దీంతో జస్టిస్ పీకే మిశ్రా లేని ధర్మాసనం ముందు ఈ పిటిషన్ జాబితా చేయాలని జస్టిస్ బీఆర్ గవాయి రిజిస్ట్రార్‌కు సూచించారు.

జగనన్న ఆరోగ్య సురక్ష

జగనన్న ఆరోగ్య సురక్ష — 29 వ రోజు

నిర్వహించిన మొత్తం శిబిరాలు	12,138
నమోదైన ఓపీలు	58,81,326
నిర్వహించిన వైద్య పరీక్షలు	6,43,15,093
మెరుగైన వైద్యం కోసం ఆస్పత్రులకు రెఫర్ చేసినవారి సంఖ్య	85,773



పల్నాడు జిల్లా దొండపాడులో రోగులకు మందులు అందజేస్తున్న వైద్య సిబ్బంది



గ్రేటర్ విశాఖ శ్రీకృష్ణాపురంలో మహిళలకు రక్త పరీక్షలు చేస్తున్న ఆరోగ్య సిబ్బంది



తూర్పు గోదావరి జిల్లా జి.యర్రంపాలెంలో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ప్రజలు



చిత్తూరు జిల్లా గంగుపల్లిలో వైద్యసేవలు పొందుతున్న స్థానికులు



విజయవాడ కేదారేశ్వరపేటలో నిర్వహించిన వైద్య శిబిరంలో కంటి పరీక్షలు చేస్తున్న సిబ్బంది



ఏలూరులో నిర్వహించిన వైద్య శిబిరంలో వృద్ధురాలికి మందులు అందజేస్తున్న సిబ్బంది

22న ఏపీపీఎస్సీలో సర్టిఫికెట్ల పరిశీలన

సాక్షి, అమరావతి: ఇటీవల పరీక్షలు పూర్తయిన రెండు విభాగాల ఉద్యోగాలకు అర్హత సాధించిన అభ్యర్థుల సర్టిఫికెట్లను ఈ నెల 22న పరిశీలించనున్నట్టు ఏపీపీఎస్సీ కార్యదర్శి ప్రదీప్ కుమార్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఏపీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్, పబ్లిక్ హెల్త్ ల్యాబ్స్ అండ్ ఫుడ్ (హెల్త్) అడ్మినిస్ట్రేషన్ సబ్ సర్వీస్‌లో శాంపిల్ టేకర్ పోస్టులకు, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ శాఖలోని టౌన్ ప్లానింగ్ అండ్ బిల్డింగ్ ఓవర్‌సీర్ (పర్యవేక్షకుడు) పోస్టులకు ఇటీవల పరీక్షలు ముగిశాయి. ఆయా పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థుల సర్టిఫికెట్లను సర్వీస్ కమిషన్ కార్యాలయంలో పరిశీలించనున్నారు. అర్హత సాధించిన అభ్యర్థుల వివరాలు కమిషన్ వెబ్‌సైట్‌లో ఉంచామని, ఈ నెల 22న ఉదయం 10 గంటలకు విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం ఎదురుగా ఉన్న సర్వీస్ కమిషన్ కార్యాలయంలో హాజరు కావాలని కోరారు. పూర్తి వివరాలకు ఈ https://psc. ap.gov.in వెబ్‌సైట్‌లో చూడాలని విజ్ఞప్తి చేశారు.

చంద్రబాబుపై తొందరపాటు చర్యలుండవు

- మధ్యంతర బెయిల్ ఉద్దేశం నెరవేరే వరకు ముందుకెళ్లం
- సీఐడీ తరఫున హైకోర్టుకు నివేదించిన ఏజీ శ్రీరామ్



సాక్షి, అమరావతి: అస్మదీయుల కోసం ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్‌లో మార్పులు, క్విడ్ ప్రోకో ఆరోపణలపై నమోదు చేసిన కేసులో నిందితుడైన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు విషయంలో ప్రస్తుతానికి ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోబోమని సీఐడీ తరఫున అడ్వొకేట్ జనరల్ (ఏజీ) ఎస్.శ్రీరామ్ మంగళవారం హైకోర్టుకు నివేదించారు. ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్‌లో మార్పులు చేయడంతో పాటు క్విడ్ ప్రోకోకు పాల్పడినందుకు సీఐడీ కేసు నమోదు చేసిన విషయం విదితమే. ఈ కేసులో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు, అప్పటి మంత్రులు నారాయణ, లోకేశ్ తదితరులను నిందితులుగా చేర్చింది. ఈ నేపథ్యంలో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ చంద్రబాబు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యాజ్యంపై జస్టిస్ మల్లికార్జునరావు మంగళవారం విచారణ జరిపారు. ఈ సందర్భంగా సీఐడీ తరఫున ఏజీ శ్రీరామ్ వాదనలు వినిపిస్తూ.. చంద్రబాబు మధ్యంతర బెయిల్‌పై ఉన్న నేపథ్యంలో ఆ బెయిల్ ఇచ్చిన ఉద్దేశం నెరవేరేంత వరకు ఆయన విషయంలో ఎలాంటి తొందరపాటు చర్యలు ఉండవని తెలిపారు. మద్యం కుంభకోణం కేసులోనూ ఇలాంటి హామీనే ఇచ్చానని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఇప్పుడు సైతం అదే హామీ ఇస్తున్నానని తెలిపారు. కంటిశస్త్ర చికిత్స నిమిత్తం చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన నేపథ్యంలో ఆయనకు వ్యతిరేకంగా ముందుకెళ్లే ఉద్దేశం తమకు లేదన్నారు. అడ్వొకేట్ జనరల్ ఇచ్చిన హామీని నమోదు చేసిన హైకోర్టు తదుపరి విచారణను ఈ నెల 21వ తేదీకి వాయిదా వేసింది. ఈ కేసులో ఏ రకంగానూ ముందుకెళ్లొద్దంటూ ఏసీబీ ప్రత్యేక కోర్టును ఆదేశిస్తూ గతంలో తానిచ్చిన ఉత్తర్వులను ఈ నెల 28 వరకు హైకోర్టు పొడిగించింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ తల్లాప్రగడ మల్లికార్జునరావు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

ఇసుక కుంభకోణం.. ముందస్తు బెయిల్‌పై నేడు విచారణ

ఉచిత ఇసుక విధానం పేరుతో ఖజానాకు రూ.వేల కోట్ల నష్టం కలిగించినందుకు సీఐడీ నమోదు చేసిన కేసులో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలంటూ అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు హైకోర్టులో మంగళవారం పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యాజ్యంపై న్యాయమూర్తి జస్టిస్ తల్లాప్రగడ మల్లికార్జునరావు బుధవారం విచారణ జరపనున్నారు. తనను రాజకీయ కార్యకలాపాలకు దూరంగా ఉంచాలన్న ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం తనపై కేసుల మీద కేసులు పెడుతోందన్నారు. వేధింపులకు గురి చేయాలన్న ఏకైక లక్ష్యంతోనే ఈ కేసు నమోదు చేసిందన్నారు. తాను ఏ అంశంపై ప్రశ్నిస్తే ఆ అంశానికి సంబంధించి కేసు నమోదు చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ అక్రమాలపై గళం విప్పకుండా చేసేందుకే ప్రభుత్వం తనపై తప్పుడు కేసు నమోదు చేసిందని పిటిషన్‌లో పేర్కొన్నారు.

మానవ తప్పిదంతోనే బస్సు ప్రమాదం

- డ్రైవర్, ట్రాఫిక్ సూపర్‌వైజర్ల సస్పెన్షన్‌కు సిఫార్సు
- డిపో మేనేజర్‌కు మెమో
- విజయవాడ బస్టాండ్‌లో బస్సు ప్రమాదంపై విచారణ కమిటీ నివేదిక

సాక్షి, అమరావతి: విజయవాడ ఆర్టీసీ బస్టాండ్‌లో ముగ్గురిని బలిగొన్న బస్సు ప్రమాదానికి మానవ తప్పిదమే కారణమని విచారణ కమిటీ నిర్ధారించింది. అందుకు బాధ్యులను చేస్తూ బస్సు డ్రైవర్ ప్రకాశం, ట్రాఫిక్ సూపర్‌వైజర్ వి.వి.లక్ష్మిలను సస్పెండ్ చేయాలని సూచించింది. అలాగే డిపో మేనేజర్ ప్రవీణ్ కుమార్‌కు మెమో జారీ చేయాలని సిఫార్సు చేసింది. బస్సును వెనక్కి తీసేందుకు రివర్స్ గేర్ వేయడానికి బదులు డ్రైవర్ ప్రకాశం డ్రైవ్ మోడ్ (మొదటి గేర్)లో ఉంచి యాక్సలరేటర్ తొక్కడంతోనే బస్సు ఎదురుగా ఉన్న ప్రయాణికుల పైకి దూసుకుపోయినట్టు విచారణలో వెల్లడైంది. ఆటోమేటెడ్ బస్సు డ్రైవింగ్‌పై డ్రైవర్‌కు పూర్తి అవగాహన లేదని తెలిపింది. అతడు తొందరపాటుతో రివర్స్ గేర్ వేయడానికి బదులు 'డ్రైవ్ మోడ్'లో ఉంచి యాక్సలరేటర్ తొక్కినట్టు విచారణ కమిటీ తేల్చింది. ఆటోమేటెడ్ డ్రైవింగ్‌పై డ్రైవర్‌కు పూర్తి శిక్షణ ఇచ్చారా, లేదా అనేది సరిగా పరిశీలించకపోవడంతో ట్రాఫిక్ సూపర్‌వైజర్‌ను బాధ్యుడిగా చేసింది. విచారణ కమిటీ సిఫార్సుల మేరకు డ్రైవర్ ప్రకాశం, ట్రాఫిక్ సూపర్‌వైజర్ లక్ష్మిలను సస్పెండ్ చేయాలని ఆర్టీసీ ఉన్నతాధికారులు నిర్ణయించారు. విధుల కేటాయింపులో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు డిపో మేనేజర్ ప్రవీణ్ కుమార్‌కు మెమో జారీ చేయనున్నారు.

చిన్నారిపై అత్యాచారం చేసిన యువకుడికి 20 ఏళ్ల జైలు

విశాఖ లీగల్: ముక్కుపచ్చలారని మూడేళ్ల చిన్నారిపై అకృత్యానికి పాల్పడిన యువకుడికి 20 ఏళ్ల జైలు శిక్ష, రూ.5000 జరిమానా విధిస్తూ నగరంలోని పోక్సో నేరాల ప్రత్యేక న్యాయస్థానం న్యాయమూర్తి నందిని తీర్పు చెప్పారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా ఏడాది సాధారణ జైలు శిక్ష అనుభవించాలని న్యాయమూర్తి తీర్పులో పేర్కొన్నారు. ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ కరణం కృష్ణ అందించిన వివరాల ప్రకారం... నిందితుడు శరగడం సాయి(27) మల్కాపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో శ్రీహరిపురం దగ్గర బర్మా కాలనీలో ఉంటున్నాడు. ఓ షాపులో ప్రైవేట్‌గా ఉద్యోగం చేస్తున్నాడు. 2021 అక్టోబరు 24వ తేదీన తన ఇంటి పక్కనే ఉన్న మూడేళ్ల చిన్నారికి చాక్లెట్లు ఇస్తానని తన ఇంటికి తీసుకెళ్లి అతి క్రూరంగా ప్రవర్తించాడు. బాలిక కోసం ఎదురు చూస్తున్న తల్లిదండ్రులు స్థానికంగా వెతికి, చివరకు నిందితుని ఇంట్లో గుర్తించారు. బాలిక అందించిన సమాచారం మేరకు మల్కాపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసును అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ దర్యాప్తు చేసి నిందితునిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి నేరాభియోగ పత్రాన్ని దాఖలు చేశారు. నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి పై విధంగా తీర్పునిచ్చారు. అలాగే బాధిత బాలికకు ప్రభుత్వం తరఫున రూ.5 లక్షలు ఇవ్వాలని కూడా న్యాయమూర్తి తమ తీర్పులో స్పష్టం చేశారు.



Honda Motorcycle & Scooter India Pvt. Ltd., Registered Office: Plot No. 1, Sector - 03, IMT Manesar, Distt. Gurugram, (Haryana) - 122050, India; Website: www.honda2wheelersindia.com; Customer Care: customercare@honda2wheelersindia.com

Honda Exclusive Authorized Dealerships: VIJAYAWADA: Sri Santosh Honda - 7207333222 / 8662544979; Anvita Honda - 9225922599, 0866-6628333; Vihari Honda- 9703247365, 9703218817; ONE TOWN (VIJAYAWADA): Anvita Honda - 8142941414; GUDIVADA: Pruthvi Honda - 8297642888 / 9491803888; JAGGAIAHPET: Sri Santosh Honda - 9703123445; MYLAVARAM: Vihari Honda - 9703218817; KAANURU: Sri Santosh Honda - 7207235566 / 9908824249; GANNAVARAM: Sri Santosh Honda - 9912195558, 9391935558; VISSANNAPETA: Aishwarya Honda - 08673-272722, 9000866319; TIRUVURU: Sri VenkataSatya Honda - 08673-295446, 8977836666; KAIKALURU: Pruthvi Honda - 9642854888 / 8297681888; MACHILIPATNAM: Nagasai Honda - 9676945616; KANCHIKACHERLA: Sri Spandana Honda - 08678-273066, 8523034242; NANDIGAMA: Apple Honda - 7660867722; CHALLAPALLI: Annapurna Honda - 8499900065; NUZIVIDU: Srishivani Honda - 7893194444; VUYYURU: Pruthvi Honda - 8142026888 / 8297895888; IBRAHIMPATNAM: Leo Honda - 9348686966; KANKIPADU: Sri Santosh Honda - 9949422233; HANUMAN JUNCTION: Anvita Honda - 9515028062 / 9985775959; BHAVANIPURAM: Vihari Honda - 9703218820.

For Bulk/Institutional enquiries, please write us at: institutionalsales@honda2wheelersindia.com

క్లుప్తంగా...

విజయవంతంగా 'ప్రళయ్' క్షిపణి ప్రయోగం

బాలాసోర్: తక్కువ శ్రేణి బాలిస్టిక్ క్షిపణి(ఎస్ఆర్‌బీఎం) 'ప్రళయ్'ని మంగళవారం ఒడిశా తీరంలోని అబ్దుల్ కలాం దీవి నుంచి విజయవంతంగా పరీక్షించినట్లు రక్షణశాఖ తెలిపింది. పృథ్వీ డిఫెన్స్ వెహికల్ మీది నుంచి ఉదయం 9.30 గంటల సమయంలో ప్రయోగించిన ఈ క్షిపణి అన్ని నిర్దేశిత లక్ష్యాలను కచ్చితత్వంతో ఛేదించిందని వెల్లడించింది. భూమిపై నుంచి భూమిపై ప్రయోగించే వీలున్న ప్రళయ్‌కి 350 నుంచి 500 కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఛేదించే సత్తా ఉందని తెలిపింది. ఘన రూప ఇంధనాన్ని ఇది ఉపయోగించుకుంటూ 500 నుంచి 1,000 కిలోల వరకు పేలోడ్‌ను మోసుకెళ్లగలదు. సరిహద్దుల్లో చైనా, పాకిస్తాన్‌ల నుంచి ఎదురవుతున్న సవాళ్లను తిప్పికొట్టే లక్ష్యంతో రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ(డీఆర్‌డీఓ) ఈ క్షిపణికి రూపకల్పన చేసిందని పేర్కొంది.

ఆ పథకం ఐదేళ్ల పొడిగింపు కోడ్ ఉల్లంఘనే

కాంగ్రెస్ పార్టీ ఆరోపణ

న్యూఢిల్లీ: ఛత్తీస్‌గఢ్‌లో ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్న వేళ ప్రధాన్‌మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన(పీఎంజీకేవై) పథకాన్ని మోదీ సర్కార్ మరో ఐదేళ్లు పొడిగించడం ఎన్నికల కోడ్ నిబంధనల ఉల్లంఘన కిందకు వస్తుందని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. ఈ మేరకు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ తన సామాజిక మాధ్యమ 'ఎక్స్' ఖాతాలో మంగళవారం ఒక పోస్ట్‌చేశారు. 'ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికల మధ్యలో ఇలా పథకాన్ని పొడిగిస్తున్నట్లు ప్రధాని ప్రకటించడం ముమ్మాటికీ ఎన్నికల నిబంధనావళిని అతిక్రమించడమే. ఈ అంశాన్ని కేంద్ర ఎన్నికల సంఘం తీవ్రంగా పరిగణించి చర్యలు తీసుకోవాలి. పీఎంజీకేవై పథకం తప్పనిసరి అంటున్న ఇదే మోదీ 2013లో గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నపుడు పథకాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు' అని రమేశ్ ట్వీట్‌చేశారు.

ఈడీ.. బీజేపీ స్టార్ క్యాంపెయినర్: ఖర్గే

గ్వాలియర్: ఎన్నికల ప్రచారంలో బీజేపీ పార్టీ అభ్యర్థుల తరఫున ప్రధాని మోదీతోపాటు ఈడీ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలూ స్టార్ క్యాంపెయినర్(ముఖ్య ప్రచారకర్త)లుగా మారిపోయాయని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. మంగళవారం మధ్య ప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో కాంగ్రెస్ ప్రచార సభలో ఖర్గే ప్రసంగించారు. 'ఒక్కో నియోజ వర్గంలో కాంగ్రెస్ ఒక్క అభ్యర్థినే బరిలో నిలుపుతోంది. కానీ బీజేపీ నలుగురిని రంగంలోకి దింపుతోంది. ఆ నలుగురిలో భౌతికంగా కనిపించేది ఒక్కడే. అతనే అక్కడి పార్టీ అభ్యర్థి. ఇక రెండో వ్యక్తి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్. మూడో వ్యక్తి సీబీఐ. నాలుగో వ్యక్తి ఇన్‌కమ్ ట్యాక్స్. ఈడీ, సీబీఐ, ఐటీ విభాగాలేకాక మోదీ, మధ్యప్రదేశ్ సీఎం శివరాజ్ చౌహాన్ కలిసి మమ్మల్ని ఓడించాలని చూస్తున్నారు' అని ఖర్గే వ్యాఖ్యానించారు.

సోషలిస్టు సిద్ధాంతం నశించాలన్నదే కాంగ్రెస్ కోరిక

భోపాల్: సోషలిస్టు సిద్ధాంతం నశించాలని కాంగ్రెస్ పార్టీ కోరుకుంటోందని సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ ఆరోపించారు. కాంగ్రెస్ సిద్ధాంతం, తమ పార్టీ సిద్ధాంతం వేర్వేరు అని చెప్పారు. అందుకే మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తు లేకుండా విడిగా పోటీ చేస్తున్నామని తెలిపారు. మధ్యప్రదేశ్ రాష్ట్రం నివారీ జిల్లా ఓర్చా పట్టణంలోని రామ్‌రాజా ఆలయంలో అఖిలేష్ మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. కొన్ని పరిస్థితుల వల్ల కాంగ్రెస్‌తో జట్టు కట్టాల్సి వచ్చిందని అన్నారు. కానీ, సోషలిస్టుల అవసరం లేదని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారని ఆక్షేపించారు.

కెన్యా, సోమాలియాల్లో వరదలు.. 40 మంది మృతి

నైరోబీ: కెన్యా, సోమాలియాల్లో భారీ వర్షాలు, ఆకస్మిక వరదల కారణంగా 40 మంది మృతి చెందగా వేలాదిమంది నిరాశ్రయులయ్యారు. సోమాలియాలో సోమవారం సంభవించిన వర్షాలు, వరదల సంబంధిత ఘటనల్లో 25 మంది చనిపోయారు. జుబల్యాండ్ రాష్ట్రంలోని లూక్ జిల్లాలో 2,400 మంది వరదనీటిలో చిక్కుకుపోయారు. ఎగువనున్న ఇథియోపియా నుంచి వచ్చే వరదతో పరిస్థితి విషమించే ప్రమాదముందని భావిస్తున్నారు. దీంతో, ప్రభుత్వం అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. వరుసగా నాలుగేళ్లుగా దేశంలో వర్షాభావ పరిస్థితులు కొనసాగుతుండగా, ఇప్పుడు భారీ వర్షాలు కురుస్తున్నాయి. అదేవిధంగా, పొరుగునున్న కెన్యాలో శుక్రవారం నుంచి కురుస్తున్న భారీ వర్షాలతో 15 మంది చనిపోయారు.

కేదార్‌నాథ్‌లో వరుణ్, రాహుల్

న్యూఢిల్లీ: ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్‌లో మంగళవారం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తన బాబాయి కొడుకు వరుణ్ గాంధీని కలుసుకున్నారు. ఇద్దరూ కొద్దిసేపు ముచ్చటించుకున్నారు. తర్వాత ఆలయంలో పూజల్లో పాల్గొన్నారు. సంజయ్, మేనకా గాంధీల కొడుకు, బీజేపీ ఎంపీ అయిన వరుణ్ గాంధీ కొంతకాలంగా కాషాయ పార్టీలో అంటీముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. గత ఏడాది వివాదాస్పద వ్యవసాయ బిల్లులపై ఆందోళనలు కొనసాగుతున్న సమయంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆయన వ్యాఖ్యలు చేశారు. తాజాగా, అన్నదమ్ముల కొడుకులిద్దరూ బహిరంగంగా ఒకే చోట కనిపించడం రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీసింది.





ఛత్తీస్‌గఢ్‌లోని జగదల్‌పూర్ పోలింగ్ బూత్ వద్ద క్యూలో నిలబడి గుర్తింపు కార్డులు చూపిస్తున్న ఓటర్లు, క్వార్ధాలో ఓటేసిన ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం రమణ్ సింగ్

ఛత్తీస్‌గఢ్‌లో 71% పోలింగ్

తొలి దశలో 20 నియోజకవర్గాల్లో పోలింగ్ | ఓటేసిన మాజీ సీఎం రమణ్ సింగ్, కాంగ్రెస్ చీఫ్ దీపక్

రాయ్‌పూర్/చర్ల: సార్వత్రిక ఎన్నికలకు సెమీ ఫైనల్స్‌గా భావించే ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో తొలి అంకానికి మంగళవారం ఛత్తీస్‌గఢ్, మిజోరం రాష్ట్రాలు శ్రీకారం చుట్టాయి. ఛత్తీస్‌గఢ్‌లో మొత్తం 90 స్థానాలకుగాను తొలి విడతలో 20 నియోజకవర్గాలకు మంగళవారం పోలింగ్ జరిగింది. సాయంత్రం ఐదింటికి అందిన సమాచారం మేరకు 71.48శాతం పోలింగ్ నమోదైంది. ఎన్నికలను నక్సల్స్ నిషేధించడం, కొన్ని ప్రాంతాల్లో ఉద్రిక్తత వంటి సమస్యలున్నా పోలింగ్ 70 శాతాన్ని మించడం విశేషం. మావోయిస్టు ప్రభావిత బస్తర్ ప్రాంతంలో మావోయిస్టులు ఎన్నికలను బహిష్కరించడంతో ముందుజాగ్రత్తగా మధ్యాహ్నం మూడింటి వరకే పోలింగ్‌ను అనుమతించారు. వేరే పోలింగ్ కేంద్రాల వద్ద జనం బారులు తీరి ఉండటంతో పోలింగ్ శాతం పెరిగే అవకాశాలున్నాయి. తొలి దశలో 20 నియోజకవర్గాల్లో 25 మంది మహిళలు సహా 223 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. 16 నియోజకవర్గాల్లో పురుషుల కంటే మహిళా ఓటర్ల సంఖ్యే ఎక్కువ. మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ నేత రమణ్ సింగ్, ఛత్తీస్‌గఢ్ కాంగ్రెస్ చీఫ్ దీపక్, ముగ్గురు రాష్ట్ర మంత్రుల పోటీచేస్తున్న స్థానాల్లోనూ పోలింగ్ జరిగింది. రాజ్‌నంద్‌గావ్ నుంచి బరిలో నిల్చిన రమణ్ సింగ్ తన స్వస్థలం కవర్ధాలో ఓటేశారు. 'ఈరోజు పోలింగ్ జరిగిన 20 స్థానాలకు 14 చోట్ల బీజేపీదే విజయం' అని రమణ్‌సింగ్ అన్నారు. బస్తర్ డివిజన్‌లో ఏడు జిల్లాల పరిధిలోని 126 గ్రామాల్లో స్వాతంత్ర్యం వచ్చాక మొట్టమొదటిసారిగా ఆయా గ్రామాల్లో ఏర్పాటైన పోలింగ్‌కేంద్రాల్లో గ్రామస్తులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఒకప్పుడు నక్సలైట్ జీవితం గడుపుతూ అమ్‌దాయ్ ఏరియా కమాండర్‌గా ఉన్న మాజీ మహిళా నక్సలైట్ సుమిత్రా సాహూ తొలిసారిగా ఓటేశారు. 34 ఏళ్ల సుమిత్రా నక్సలిజం వీడి 2019లో పోలీసు శాఖలో చేరి కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. రాజ్‌నంద్‌గావ్ పరిధిలోని రామ్‌నగర్ పోలింగ్ స్టేషన్‌లో ఒక ఈవీఎం మొరాయించింది. దీంతో ఓటర్లు భారీ క్యూలో చాలా సేపు వేచి ఉండాల్సి వచ్చింది.

దేశంలో తొలిసారిగా..

అంతాగఢ్ నియోజకవర్గంలో ట్రాన్స్‌జెండర్ ఓటర్ల కోసం ప్రత్యేకంగా ఏడువర్ణాల్లో 'రెయిన్‌బో' మోడల్ పోలింగ్ స్టేషన్లను ఏర్పాటుచేశారు. రెయిన్‌బో పోలింగ్‌బూత్‌లు ఏర్పాటుచేయడం దేశంలోనే తొలిసారి. ఇక్కడ భద్రత కోసం నలుగురు ట్రాన్స్‌జెండర్ పోలీస్ సిబ్బందిని నియమించడం విశేషం. పూర్తిగా మహిళా సిబ్బందితో 200 'సంఘ్‌వారీ' పోలింగ్ స్టేషన్లను ఏర్పాటుచేశారు. 20 పోలింగ్ కేంద్రాలను దివ్యాంగులైన సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర గవర్నర్, మాజీ బీజేపీ నేత కంభంపాటి హరిబాబు ఐజ్వాల్ సౌత్–2 నియోజకవర్గంలోని పోలింగ్‌కేంద్రంలో ఓటు వేశారు.



నారాయణ్‌పూర్‌లో పోలింగ్ బూత్ వద్ద ఓటేసిన గుర్తు చూపిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ సుమిత్రా సాహూ. మొట్ట మొదటిసారిగా ఓటు హక్కు వినియోగించుకున్న ఈమె మాజీ మావోయిస్టు.

దద్దరిల్లిన బస్తర్

ఛత్తీస్‌గఢ్‌లో మొదటి విడత పోలింగ్ సందర్భంగా మావోయిస్టులు రెచ్చిపోయారు. నాలుగుచోట్ల భద్రతాబలగాలతో ఎదురుకాల్పులకు దిగారు. ఒక మందుపాతర పేల్చారు. సుక్మా జిల్లా తొండామర్కా క్యాంపు సమీపంలోని ఎల్మగుండ వద్ద మావోలు అమర్చిన మందుపాతరపై పొరపాటున కాలుమోపిన సీఆర్‌పీఎఫ్ కోబ్రా కమాండో శ్రీకాంత్ గాయపడ్డారు. కాగా, చింతగుఫ పోలీస్ స్టేషన్ పరిధిలో మావోయిస్టులతో జరిగిన ఎదురుకాల్పుల్లో నలుగురు భద్రతా సిబ్బంది గాయపడ్డారు. కాంకేర్ జిల్లా బందే పోలీస్‌స్టేషన్ పరిధిలోని పనావర్ గ్రామం సమీపంలో ఎదురుకాల్పులు జరిగాయి. ఘటనాస్థలి నుంచి ఒక ఏకే–47 రైఫిల్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తప్పించుకుపోయిన మావోయిస్టుల కోసం పోలీసులు గాలింపు ముమ్మరం చేశారు. బిజాపూర్, సుక్మా జిల్లా బందా, నారాయణ్‌పూర్ జిల్లా ఓర్చా పోలీస్‌స్టేషన్ పరిధిలో మావోయిస్టులు, బలగాలకు మధ్య స్వల్ప ఎదురుకాల్పుల ఘటనలు చోటుచేసుకున్నాయని పోలీసులు తెలిపారు.

మిజోరంలో 77 శాతానికి పైగా పోలింగ్

తొలి 'ప్రయత్నం'లో ఓటు వేయలేకపోయిన ముఖ్యమంత్రి

ఐజ్వాల్: అధికార మిజో నేషనల్ ఫ్రంట్(ఎంఎస్ఎఫ్), విపక్ష జోరమ్ పీపుల్స్ మూవ్‌మెంట్(జెడ్‌పీఎం), కాంగ్రెస్ మధ్య తీవ్రపోటీకి వేదికగా నిలిచిన మిజోరం శాసనసభ ఎన్నికలు మంగళవారం ప్రశాంతంగా ముగిశాయి. మొత్తం 40 స్థానాలకూ ఒకే దఫాలో పోలింగ్ నిర్వహించారు. మంగళవారం సాయంత్రం ఆరు గంటలకు అందిన సమాచారం మేరకు 77.39 శాతం పోలింగ్ నమోదైందని అదనపు చీఫ్ ఎలక్టోరల్ అధికారి హెచ్.లియాంజెలా చెప్పారు. సవరించిన తుది ఫలితాలు బుధవారం వచ్చేసరికి పోలింగ్ శాతం 80 శాతాన్ని తాకొచ్చు. 18 మంది మహిళలు సహా మొత్తంగా 174 మంది అభ్యర్థులు ఈసారి బరిలో నిలిచారు. రాష్ట్రంలోని 8.57 లక్షల ఓటర్లు ఉన్నారు. సెర్చిప్ జిల్లాలో అత్యధికంగా 84.49 శాతం, ఐజ్వాల్ జిల్లాలో అత్యల్పంగా 73.09 శాతం పోలింగ్ నమోదైంది. ఎన్నికలు స్వేచ్ఛగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు 7,200 భద్రతా సిబ్బందిని నియోగించారు. పోలింగ్ కోసం రాష్ట్రవ్యాప్తంగా 1,276 పోలింగ్‌కేంద్రాలను ఏర్పాటుచేశారు.

ముఖ్యమంత్రి ఓటేయబోతే మొరాయించింది

ఐజ్వాల్‌లోని ఒక ఈవీఎం ఏకంగా ముఖ్యమంత్రినే రెండోసారి పోలింగ్‌కేంద్రానికి రప్పించింది. మొదటిసారి మొరాయించడమే ఇందుకు కారణం. ర్యామ్‌హ్యాన్ వెంగ్లాయ్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రంలో ఓటేసేందుకు ఉదయాన్ని ముఖ్యమంత్రి జోరామ్‌థంగా విచ్చేశారు. అప్పుడే ఈవీఎం మొరాయించింది. చేసేదేం లేక ఇంటికి వెనుతిరిగారు. మళ్లీ 9.40 గంటలకు వచ్చి ఓటేశారు. 'ఈసారి కనీసం 25 చోట్ల గెలుస్తాం' అని సీఎం వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు లాల్‌సావ్‌తా ఐజ్వాల్ వెస్ట్–3 నియోజకవర్గంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. 96 ఏళ్ల అంధుడు పూ జదావ్లా పోస్టల్ బ్యాలెట్‌ను కాదని స్వయంగా పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటేశారు. పోలింగ్ నేపథ్యంలో మయన్మార్, బంగ్లాదేశ్ సరిహద్దులను మూసేశారు. రాకపోకలను ఆపేశారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఇక్కడ ఏకంగా 81.61 శాతం పోలింగ్ నమోదవడం విశేషం. డిసెంబర్ మూడో తేదీన ఓట్లలెక్కింపు ఉంటుంది. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఎన్ఎఫ్ 26 చోట్ల గెలిచి అధికారాన్ని కైవసం చేసుకుంది. ఉపఎన్నికల్లో మరో రెండు చోట్ల గెలిచింది. విపక్ష జెడ్‌పీఎం ఎనిమిది చోట్ల గెలిచింది. బీజేపీ కేవలం ఒక్క స్థానంలో, కాంగ్రెస్ ఐదు చోట్ల విజయబావుటా ఎగరేశాయి. 'ఈసారి పట్టణప్రాంతాల్లో జెడ్‌పీఎం, గ్రామీణ ప్రాంతాల్లో ఎంఎన్ఎఫ్ ఎక్కువ సీట్లు గెలవొచ్చు' అన్న విశ్లేషణలు వినిపించాయి.



మిజోరంలోని మమిట్ జిల్లాలో ఓటేసి వేలికున్న సిరాను చూపిస్తున్న వృద్ధ ఓటర్లు



ఐజ్వాల్‌లో ఓటేస్తున్న సీఎం జోరామ్‌థంగా



ఐజ్వాల్‌లో ఓటేసిన అనంతరం వేలికున్న సిరాను చూపిస్తున్న మిజోరం కాంగ్రెస్ చీఫ్ లాల్‌సావ్తా



మిజోరంలోని చంఫాయ్(దక్షిణ) నియోజకవర్గంలో ఓటేసేందుకు వచ్చిన 101 ఏళ్ల పు రువాల్‌హను దాలా దంపతులు

65 శాతానికి రిజర్వేషన్లు

- బిహార్ కేబినెట్ ఆమోదం
- ఈ నెల 9న అసెంబ్లీలో బిల్లు
- ప్రకటించిన సీఎం నితీశ్ కుమార్

పట్నా: బిహార్‌లో కుల రిజర్వేషన్లను 65 శాతానికి పెంచాలన్న సీఎం నితీశ్ కుమార్ ప్రతిపాదనకు మంగళవారం రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీని ఫలితంగా ఇతర వెనుకబడిన కులాలు, షెడ్యూల్డ్ కులాలు, తెగలకు రిజర్వేషన్ల వాటా ప్రస్తుతమున్న 50 శాతం నుంచి 65 శాతానికి పెరగనుంది. ఈ మేరకు తమ ప్రభుత్వం ప్రస్తుత సెషన్‌లోనే ఈ నెల 9వ తేదీన బిల్లును ప్రవేశపెట్టనుందని సీఎం నితీశ్ అసెంబ్లీలో తెలిపారు. అంతకుముందు, రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పూర్తి చేసిన వివాదాస్పద కులగణన సర్వే నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. వివిధ వర్గాల ఆర్థిక పరిస్థితులను సర్వే ప్రస్తావించింది. ఈ సందర్భంగా జరిగిన చర్చలో సీఎం మాట్లాడుతూ.. సంబంధిత వర్గాలతో సంప్రదింపుల తర్వాత కోటాను ఖరారు చేస్తామని, ఈ సెషన్‌లోనే ఆ మేరకు మార్పులు చేపడతామని ప్రకటించారు.

ప్రతిపాదిత రిజర్వేషన్లు ఇలా..

ఎస్సీల రిజర్వేషన్లు..	20%,
ఎస్టీ రిజర్వేషన్లు..	2%,
ఓబీసీలు, ఈబీసీ కోటా	43%

ప్రస్తుతం రిజర్వేషన్లు ఇవీ..

ఈబీసీలకు 18 శాతం రిజర్వేషన్లు, ఓబీసీలకు 12%, ఎస్సీలకు 16%, ఎస్టీలకు 1%, వెనుకబడిన కులాల మహిళలకు 3% రిజర్వేషన్ల కోటా ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యావకాశాల్లో అమలవుతోంది. బిహార్ సీఎం నితీశ్ ప్రతిపాదనలతో కేంద్రం కల్పించిన ఆర్థికంగా బలహీన వర్గాల(ఈడబ్ల్యూఎస్)కు 10% రిజర్వేషన్లు కూడా కలిపితే మొత్తం రిజర్వేషన్లు 75 శాతానికి చేరుకుంటాయి. సుప్రీంకోర్టు కులాల ఆధారిత రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి విధించిన విషయం తెలిసిందే.

ఇండియా ఎల్లప్పుడూ హిందూ దేశమే: హొసబళె

భుజ్: హిందూ దేశంగా ఖ్యాతికెక్కిన మన దేశాన్ని మళ్లీ కొత్తగా 'హిందూ దేశం'గా అధికారికంగా ప్రకటించాల్సిన పనిలేదని ఆర్ఎస్ఎస్ జాతీయ కార్యదర్శి దత్తాత్రేయ హొసబళె వ్యాఖ్యానించారు. గుజరాత్‌లోని భుజ్‌లో మూడ్రోజులుగా జరుగుతున్న ఆర్ఎస్ఎస్ అఖిల భారత కార్యనిర్వాహకుల సంఘం సమావేశాల సందర్భంగా హొసబళె మంగళవారం మీడియాతో మాట్లాడారు. ''ఇండియా ప్రస్తుత హిందూ దేశమే. భవిష్యత్తులోనూ భారత్ ఇలాగే కొనసాగుతుంది' అని అన్నారు.

జడ్జీలను 'ఎంచు'కుంటోంది

- వారి పేర్లనే ఆమోదిస్తోంది
- కేంద్రంపై సుప్రీం మండిపాటు
- తామే నిర్ణయం తీసుకునేలా చేయొద్దని హితవు

న్యూఢిల్లీ: ఉన్నత న్యాయస్థానాల్లో ఖాళీల భర్తీకి కొలీజియం సిఫార్సు చేసిన జాబితా నుంచి కొంత మందిని మాత్రమే న్యాయమూర్తులుగా కేంద్రం ఎంపిక చేసుకుంటోందని సుప్రీంకోర్టు ఆరోపించింది. కొలీజియం సిఫారసులన్నింటినీ పరిగణనలోకి తీసుకోవడం లేదని ఆక్షేపించింది. ఈ విషయంలో కేంద్రం వ్యవహార శైలి చాలా ఇబ్బందికరంగా ఉందంటూ తీవ్ర అసహనం వెలిబుచ్చింది. న్యాయమూర్తులు జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ సుధాన్షు ధూలియా ధర్మాసనం మంగళవారం ఈ మేరకు పేర్కొంది. ఒక హైకోర్టు నుంచి మరో హైకోర్టుకు న్యాయమూర్తుల బదిలీకి కొలీజియం చేసిన



పలు సిఫార్సులను కూడా పెండింగ్‌లో పెట్టడం ఆందోళనకరమని వ్యాఖ్యానించింది. ''ఈ పరిస్థితి చివరికి సర్వోన్నత న్యాయస్థానమో, కొలీజియమో దీనిపై కేంద్రానికి రుచించని నిర్ణయం తీసుకునేందుకు దారి తీయదనే మేం ఆశిస్తున్నాం'' అంటూ సుతిమెత్తగా హెచ్చరించింది. న్యాయమూర్తుల నియామకం, బదిలీలకు సంబంధించి కొలీజియం చేసిన సిఫార్సుల ఆమోదంలో కేంద్రం ఆలస్యం చేస్తోందంటూ దాఖలైన పిటిషన్లపై ధర్మాసనం విచారణ జరిపింది. కేంద్రం ఈ తీరుగా చేయడం చాలా సమస్యలకు దారి తీస్తోందని జస్టిస్ కౌల్ ఆందోళన వెలిబుచ్చారు. ''ఇది పదేపదే సమస్యగా మారుతోంది. దీన్ని మేం గతంలోనూ అటార్నీ జనరల్ దృష్టికి తీసుకొచ్చాం. కొన్ని సిఫార్సులను ఆమోదించి మరికొన్నింటిని పెండింగ్‌లో పెట్టడం న్యాయమూర్తుల సీనియారిటీ తదితర కీలక విషయాల్లో అనవసర సమస్యలకు తావిస్తోంది'' అంటూ ఆయన మండిపడ్డారు. కేంద్రం వ్యవహార శైలిని చూసి సీనియర్ న్యాయవాదులు న్యాయమూర్తులుగా బాధ్యతలు తీసుకునేందుకు ఇష్టపడటం కూడా లేదన్నారు. ''కొన్ని సిఫార్సులను కేంద్రం వెంటనే ఆమోదిస్తోంది. అది అభినందనీయమే. కానీ చాలాసార్లు కొలీజియం సిఫార్సుల్లో కొన్నింటిని మాత్రమే ఎంచుకుని ఆమోదిస్తుండటం ఆందోళనకరం. దయచేసి దీనికి అడ్డుకట్ట వేయండి'' అని అటార్నీ జనరల్ వెంకట రమణికి సూచించారు. ఏ న్యాయమూర్తి ఏ హైకోర్టులో పని చేయాలన్నది న్యాయవ్యవస్థ నిర్ణయానికే వదిలేయడం సబబన్నారు. ఈ అంశంపై కేంద్రం తీరుపై సుప్రీంకోర్టు ఇప్పటికే ఎంతో సహనంతో వ్యవహరించిందని పిటిషనర్ తరఫున వాదించిన ప్రశాంత్ భూషణ్ అన్నారు. ఇక దీనిపై కోర్టే కేంద్రాన్ని ఆదేశించాల్సిన సమయం వచ్చిందన్నారు. లేదంటే తామేం చేసినా చెల్లుతుందని అలుసుగా తీసుకునే ఆస్కారముందని చెప్పారు. దీనిపై గతంలోనే ఏజీని హెచ్చరించామని, కేంద్రం దృష్టికి తీసుకెళ్లానని ఆయన హామీ ఇచ్చారని జస్టిస్ కౌల్ గుర్తు చేశారు. కేంద్రంతో లోతైన చర్చలకు మరింత సమయం కోరారన్నారు. కానీ ఆ తర్వాత కూడా కొలీజియం చేసిన ఇటీవలి సిఫార్సుల నుంచి కూడా కేంద్రం కొన్ని పేర్లనే ఎంచుకుని ఆమోదించిందంటూ అభ్యంతరం వెలిబుచ్చారు. దీనిపై విచారణను నవంబర్ 20కి ధర్మాసనం వాయిదా వేసింది.

గాజాలో ఆగని వేట

నెల రోజులకు చేరిన ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం | దక్షిణ గాజాలో రాత్రి నుంచి ఉధృతంగా దాడులు

గాజా స్ట్రిప్/జెరూసలేం: ఇజ్రాయెల్–హమాస్ మిలిటెంట్ల మధ్య యుద్ధం మంగళవారం నెల రోజులకు చేరుకుంది. సోమవారం రాత్రి నుంచి ఇజ్రాయెల్ సైన్యం దక్షిణ గాజాపై వైమానిక దాడులు నిర్వహించింది. ఖాన్ యూనిస్, రఫా, డెయిర్ అల్–బలా నగరాల్లో పదుల సంఖ్యలో జనం ప్రాణాలు కోల్పోయారు. ఉత్తర గాజాలోని గాజీ సిటీలోకి ఇజ్రాయెల్ సేనలు అడుగుపెట్టినట్లు తెలిసింది. యుద్ధంలో ఇప్పటిదాకా గాజాలో 4,100 మంది చిన్నారులు సహా 10,328 మంది, ఇజ్రాయెల్‌లో 1,400 మందికిపైగా జనం మరణించారు. గాజాలో హమాస్‌ను అధికారం నుంచి కూలదోయడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ ప్రభుత్వం వ్యూహాలకు పదును పెడుతోంది. మిలిటెంట్ల కోసం ఇజ్రాయెల్ సైన్యం వేట కొనసాగిస్తోంది. ఉత్తర గాజాపై దృష్టి పెట్టింది. గాజా జనాభా 23 లక్షలు కాగా, యుద్ధం మొదలైన తర్వాత 70 శాతం మంది నిరాశ్రయులయ్యారు. ఆహారం, నీరు, ఔషధాలు, నిత్యావసరాలు లేక క్షణమొక యుగంగా కాలం గడుపుతున్నారు.

మరో ఐదుగురు బందీల విడుదల

ఇప్పటికే నలుగురు బందీలను విడుదల చేసిన హమాస్ మిలిటెంట్లు మరో ఐదుగురికి విముక్తి కలిగించారు. అక్టోబర్ 7న ఇజ్రాయెల్ దాడిచేసిన మిలిటెంట్లు దాదాపు 240 మందిని బందీలుగా గాజాకు తరలించడం తెల్సిందే.

గాజా రక్షణ బాధ్యత మాదే: నెతన్యాహూ

హమాస్ మిలిటెంట్లపై యుద్ధం ముగిసిన తర్వాత గాజా స్ట్రిప్ రక్షణ బాధ్యతను నిరవధికంగా ఇజ్రాయెల్ తీసుకుంటుందని ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహూ చెప్పారు. తద్వారా గాజా స్ట్రిప్ మొత్తం ఇజ్రాయెల్ నియంత్రణ కిందికి వస్తుందని సంకేతాలిచ్చారు. గాజాను తమఅధీనంలోకి తీసుకొచ్చేందుకు ఇజ్రాయెల్ ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. ఓ వార్తా సంస్థ ఇంటర్వ్యూలో నెతన్యాహూ మాట్లాడారు. గాజాలోకి మానవతా సాయాన్ని చేరవేయడానికి లేదా హమాస్ చెరలో ఉన్న 240 మంది బందీలను విడిపించడానికి వీలుగా మిలిటెంట్లపై యుద్ధానికి స్వల్పంగా విరామం ఇచ్చేందుకు అంగీకరించారు. అయితే, బందీలను హమాస్ విడిచిపెట్టేదాకా గాజాలో కాల్పుల విరమణ పాటించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.



రఫా పట్టణంలో ఇజ్రాయెల్ దాడి తర్వాత స్థానికుల ఆక్రందన

పెట్రోల్, డీజిల్ నిల్వలు ఖాళీ!

గాజాలోకి పెట్రోల్, డీజిల్ సరఫరాకు ఇజ్రాయెల్ అనుమతి ఇవ్వడం లేదు. గాజాలో ఇంధనం నిల్వలు పూర్తిగా నిండుకున్నట్లు సమాచారం. ఇంధనం లేక పరిస్థితి మరింత దిగజారుతోందని స్థానిక అధికారులు ఆందోళన చెందుతున్నారు. గాజాలో 35 ఆసుపత్రులు ఉండగా, వీటిలో 15 ఆసుపత్రుల్లో వైద్య సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. ఇజ్రాయెల్ దాడులతోపాటు ఇంధనం లేకపోవడమే ఇందుకు కారణం. మిగిలిన ఆసుపత్రులు పాక్షికంగానే పని చేస్తున్నాయి.

సమస్య పరిష్కారంలో భద్రతా మండలి విఫలం

నెల రోజులుగా కొనసాగుతున్న ఇజ్రాయెల్–హమాస్ యుద్ధానికి పరిష్కారం సాధించడంలో ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి మరోసారి విఫలమైంది. తాజాగా మండలిలో రెండు గంటలకుపైగా చర్చ జరిగింది. సభ్యదేశాలు భిన్న వాదనలు వినిపించాయి. ఏకాభిప్రాయానికి రాకపోవడంతో తీర్మానం ఆమోదం పొందలేదు. మానవతా సాయాన్ని గాజాకు చేరవేయడానికి అవకాశం కల్పించాలని ఇజ్రాయెల్‌కు అమెరికా సూచించింది.

స్త్రీలు చదువుకుంటే... భర్తలను కంట్రోల్‌లో పెట్టి జనాభాను తగ్గిస్తారు

నితీశ్ వ్యాఖ్య, సర్వత్రా దుమారం

పట్నా: మహిళలు విద్యావంతులైతే కలయిక వేళ భర్తలను అదుపులో పెడతారని, తద్వారా జనాభా తగ్గుతుందని బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. మహిళలు విద్యావంతులు అవుతున్నందువల్లే ఒకప్పుడు 4.3గా ఉన్న జననాల రేటు ప్రస్తుతం 2.9కు తగ్గిందని, త్వరలోనే 2కు చేరుతుందని నితీశ్ అసెంబ్లీలో అన్నారు. జాతీయ మహిళా కమిషన్ నితీశ్ వ్యాఖ్యలను ఖండించింది. 'అసెంబ్లీలో ఒక ముఖ్యమంత్రి దిగజారుడు వ్యాఖ్యలు చేయడం దారుణమని కమిషన్ చైర్ పర్సన్ రేఖ దుయ్యబట్టారు. 'ఒక ప్రజాస్వామ్య దేశంలో సీఎం స్థాయి నేతలే బాహాటంగా ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ఇక ఆ రాష్ట్రం పరిస్థితేంటో ఊహించవచ్చు' అని ఆమె అన్నారు.

కేజ్రీవాల్ జైలునుంచే పాలించాలా...?

దేశవ్యాప్త రిఫరెండం: ఆప్

న్యూఢిల్లీ: మద్యం విధానం కుంభకోణం కేసులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అరెస్టు చేస్తే ఆయన రాజీనామా చేయాలా, లేక జైలునుంచే పాలన కొనసాగించాలా అన్నదానిపై దేశవ్యాప్త రిఫరెండం నిర్వహిస్తామని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రకటించింది. మంగళవారం పార్టీ కౌన్సిలర్లతో కేజ్రీవాల్ జరిపిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. రిఫరెండం ఎప్పుడు జరపబోయేది మాత్రం ప్రకటించలేదు. అరెస్టయినా రాజీనామా మాత్రం చేయొద్దని భేటీలో కౌన్సిలర్లంతా కేజ్రీవాల్‌ను ముక్త కంఠంతో కోరినట్టు సమాచారం.

సత్యదేవుని దేవేరికీ వజ్ర కిరీటం


కిరీటం నమూనా

అన్నవరం: కాకినాడ జిల్లాలోని అన్నవరంలో శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామివారి దేవేరి అయిన అనంత లక్ష్మీ సత్యవతీదేవి అమ్మవారు కూడా త్వరలో వజ్రకిరీట ధారిగా భక్తులకు దర్శనమివ్వనున్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్త, పెద్దాపురం శ్రీ లలితా రైస్ ఇండస్ట్రీ అధినేతల్లో ఒకరైన మట్టే సత్యప్రసాద్, సత్యకమల దంపతులు గతేడాది సత్యదేవునికి రూ.2 కోట్లతో వజ్రకిరీటం చేయించారు. వీరే అమ్మవారికి కూడా రూ.1.50 కోట్లతో వజ్రకిరీటం చేయించేందుకు ముందుకు వచ్చారు. దీనికి దేవస్థానం ఈవో ఎస్ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ మంగళవారం లిఖితపూర్వకంగా అనుమతిచ్చారు. సాధ్యమైనంత త్వరగా వజ్రకిరీటం తయారు చేయించి అమ్మవారికి అలంకరించాలని కోరారు.కాగా, కార్తీక మాసంలోనే కిరీటం సమర్పించేందుకు ప్రయత్నిస్తానని దాత మట్టే సత్యప్రసాద్ చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నిట్ నం.634-669/టి.ఓ./2023-24, తేది: 06.11.2023
గ్రా.నీ.స & పారిశుద్ధ్య డివిజన్, గుంటూరు వారి కార్యాలయ పరిధిలో జలజీవన్ మిషన్ ద్వారా గ్రామ గ్రాగునీటి సౌకర్యాలు కల్పనా జగనన్న కాలనీలకు ఇంటింటికి కుళాయిల నిర్మాణం పనులకు & ఇతర పనులకు సంబంధించి 36 పనులకు అంచనా విలువ: రూ.835.61 లక్షలకు www.apeprocurement.gov.in ద్వారా టెండర్లు కోరబడుచున్నవి. టెండరు డాక్యుమెంట్లు తేది: 08.11.2023 నుండి అందుబాటులో ఉండును.
సం/- కార్యపాలక ఇంజనీరు, గ్రా.నీ.స & పారిశుద్ధ్య డివిజన్, గుంటూరు
DIPR RO No.11545/CL/Advt/1/1/2021-22, Dt. 07.11.2023

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ
నిట్ నెం. 343-420/GNT/23-24, **ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు** తేది:04.11.2023
గుంటూరు పరిధిలో వివిధ గ్రామముల యందు జలజీవన్ మిషన్ పథకము నందు 100% ఎఫ్‌హెచ్‌టిసిలు ద్వారా త్రాగునీటి వసతి ఏర్పాటు కొరకు 78 పనులకు అంచనా విలువ: 5637.76 లక్షలతో ఆన్‌లైన్ టెండర్లు కోరడమైనది. ఇ-సైటు నందు టెండరు డాక్యుమెంట్లు తేది: 08.11.2023 నుండి 15.11.2023 వరకు అందుబాటులో ఉండును. ఇతర సమాచారము కొరకు ఫోన్: 9100121425.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, RWS & S సర్కిల్, గుంటూరు
DIPR RO No.11552/CL/ADVT/1/1/2021-22, Dt: 07/11/2023

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ
నిట్ నెం.21/ఎటిఓ/2023-24, **ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన** తేది:01-11-2023
ఏలూరు జిల్లాలోని గ్రాంట్ నందు ఒక పనికి గాను అంచనా విలువ: రూ.414.45 లక్షలు చేపట్టుటకు ప్లాట్‌ఫారం ద్వారా టెండర్లు కోరబడుచున్నవి. టెండరు డాక్యుమెంట్ల లభ్యత, స్వీకరణ తేది: 06-11-2023 నుండి 20-11-2023 మ.3.00 గం.ల వరకు. తదుపరి వివరాలను https://pmgsytenders.gov.in/nicgep/app వెబ్‌సైట్ నుండి పొందవచ్చును.
సం/- పర్యవేక్షక ఇంజనీర్, పంచాయతీరాజ్ సర్కిల్, ఏలూరు
DIPR RO No.11541/CL/Advt/1/1/2021-22, Dt: 07.11.2023

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా & పారిశుద్ధ్య శాఖ
నిట్ నెం.303-342/GNT/23-24 **ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు** తేది:30-10-2023
గుంటూరు పరిధిలో వివిధ గ్రామముల యందు జలజీవన్ మిషన్ పథకము నందు 100% ఎఫ్‌హెచ్‌టిసిలు ద్వారా త్రాగునీటి వసతి ఏర్పాటు కొరకు 40 పనులకు అంచనా విలువ: రూ.2630.08 లక్షలతో ఆన్‌లైన్ టెండర్లు కోరడమైనది. ఇ-సైటు నందు టెండరు డాక్యుమెంట్లు తేది.06-11-2023 నుండి 13-11-2023 వరకు అందుబాటులో ఉండును. ఇతర సమాచారము కొరకు ఫోన్: 9100121425.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, RWS&S సర్కిల్, గుంటూరు
DIPR RO No.11542/CL/Advt/1/1/2021-22, Dt: 07.11.2023

JAWAHARLAL NEHRU TECHNOLOGICAL UNIVERSITY KAKINADA
KAKINADA - 533 003, Andhra Pradesh, India
X CONVOCATION Date: 08-11-2023
The X Convocation of Jawaharlal Nehru Technological University Kakinada, Kakinada is tentatively scheduled to be held in the month of February 2024 for the students who have completed degree programmes in the academic year 2022-23. The date and venue of Convocation, Gold Medalist details, fee and other details can be viewed from www.jntuk.edu.in or www.od.jntuk.online The application can be submitted **ONLINE** from **08.11.2023** through the web link www.jntuk.edu.in or www.od.jntuk.online The last date for the submission of online application is **31.12.2023**.
Sd/- Registrar

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి
I.T. డిపార్ట్‌మెంట్
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
Adv. No.10/TTD-11021(91)/1/2023-IT-TTD, తేది: 06-11-2023
దిగువ NIT నంబర్లతో గల పనుల కోసం ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారంపై ఆన్‌లైన్ ఓపెన్ టెండర్లు కోరబడుచున్నవి.
NIT No.30 to 34/EDPM/TTD/TPT/2023-24
టెండరు ప్రకటన కోసం http://www.tirumala.org ని దర్శించండి. ఇ-టెండర్‌లో పాల్గొనుటకు https://tender.apeprocurement.gov.inకు లాగిన్ అవ్వండి లేదా https://www.apeprocurement.gov.inకు లాగిన్ అవ్వండి.
Roc No.PR4/13960/Adv.No.251/PRO/2023, Dt:07.11.2023 ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

GOVERNMENT OF INDIA
DEPARTMENT OF SPACE
CMG, SDSC - SHAR SRIHARIKOTA - 524124
Brief E-TENDER NOTICE : CORRIGENDUM-II
No: e-Tender Notice No.CMG/C/CON 238736-(II) Dt:06.11.2023
Refer to Tender No CMG/C/CON 238736 dated 29.09.2023 Name of work: **"Ultrasonic Burn rate (UBR) Test Facility for Solid Propellant Burn rate Evaluation at SDSC SHAR (Civil & PH works)"** (Est. cost ₹ 734 Lakhs). **Sale period extended upto 16.11.2023.** Interested tenderers may visit www.isro.gov.in or www.tenderwizard.com/ISRO for details.
Sd/- GROUP HEAD, CMG/SDSC SHAR

GOVERNMENT OF ANDHRA PRADESH
EDUCATION & WELFARE INFRASTRUCTURE DEVELOPMENT CORPORATION, VIJAYAWADA
e-procurement Tender Notice
NIT No. : 121/MD/APEWIDC/VJA/2023-24, Dated: 07-11-2023
NIT No: 121 downloading commencement on 09.11.2023 andclosing date may be viewed in e-procurement.gov.in
Tenders are invited for Supply of Furniture Items to Govt. Polytechnic College (Block - C) at Krosuru (V&M) in Guntur District under NABARD - XXIII. **Estimate Cost Rs. 50.00 Lakhs.**
Further details may be viewed at http://tender.apeprocurement.gov.in Contact No. 08645295758. Note: 1. Changes / amendment, if any will only be communicated through above e-procurement platform.
Sd/- Managing Director, APEWIDC, Vijayawada.

Andhra Pradesh Food Processing Society
Government of Andhra Pradesh
NOTICE INVITING TENDER (NIT)
Andhra Pradesh Food Processing Society (APFPS) through this Notice Inviting Tender (NIT) is inviting Bids from interested agency(s) for the following work:
1. Package-I CONSTRUCTION of (4) Primary Processing Centers under Operation Greens project.
2. Package-II CONSTRUCTION of (4) Primary Processing Centers under Operation Greens project.
Interested agencies are requested to access the tender documents individually at the below mentioned link and submit the bids on or before the due date as mentioned in the respective RFP document.
The NIT document along with the Project Information can be accessed from https://tender.apeprocurement.gov.in from 08-11-2023, 4.00 PM
For queries, please write to: fps-ap@nic.in, apfps@yahoo.com
Contact: 9701663262, Ph: 0866-2972223
Sd/- Chief Executive Officer, APFPS

నవోదయ విద్యాలయ సమితి
విద్యా మంత్రిత్వ శాఖ పరిధిలోని స్వయంప్రతిపత్తి గల సంస్థ,
పాఠశాల విద్యా & అక్షరాస్యత శాఖ, భారత ప్రభుత్వం
తేదీ పొడిగింపు కోసం ప్రకటన
2024-25 సెషన్ కోసం జవహర్ నవోదయ విద్యాలయాలలో లేటరల్ ఎంట్రీ సెలెక్షన్ టెస్ట్ ద్వారా IX & XI తరగతులలో ప్రవేశానికి ఆన్‌లైన్ దరఖాస్తు దాఖలుకు చివరి తేది 15 నవంబర్, 2023 వరకు తదుపరిగా పొడిగించడమైనదని సంబంధితులందరికీ నోటీసు ఇవ్వడమైనది. అభ్యర్థులు వెబ్‌సైట్ **www.navodaya.gov.in** వెబ్‌సైట్‌ను దర్శించడం ద్వారా ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చును. కొన్ని ముఖ్యమైన ఫీల్డ్‌లలో ఆన్‌లైన్ కరెక్షన్ విండో 16 & 17 నవంబర్, 2023న తెరిచి ఉండును.
నవోదయ విద్యాలయ సమితిచే జారీ చేయబడింది

Dr. YSR UNIVERSITY OF HEALTH SCIENCES
A.P.: VIJAYAWADA - 520008
NOTIFICATION
Separate applications are invited through online from the candidates who fulfilled the eligibility criteria for admission into M.Sc(N) & MPT Courses, available under competent authority quota in Government & Private colleges affiliated to Dr. YSR UHS, Vijayawada for the academic year 2023-24.
Please visit the following URLs for filling up the online application form and for uploading of scanned original certificates:

Schedule for Registration of Online Application and Uploading of Scanned Certificates:	from 11.00 A.M on 08.11.2023 upto 06.00 P.M on 15.11.2023.
Application form for M.Sc(N) courses available:	https://pgmsc.ysruhs.com/
Application form for MPT courses available:	https://pgmpt.ysruhs.com

Visit University website https://drysr.uhsap.in for detailed Notification/ Prospectus/Regulations.
VIJAYAWADA
Date:07.11.2023.
Sd/- Dr. V. RADHIKA REDDY
REGISTRAR

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

ఆర్.సి జి2/2458/2022 తేదీ:07-11-2023

ఫారము - 7

(విభాగం 19(1) మరియు నియమము 25 (1) మేరకు) (భూసేకరణలో న్యాయమైన పరిహారం, పారదర్శకత, పునరావాసం మరియు పునఃస్థాపన చట్టం 2013 (నెం: 30/2013)

డిక్లరేషను

ఈ క్రింద షెడ్యూల్ లో నిర్దిష్ట పరచిన శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, గుడ్లూరు మండలము చేవూరు గ్రామములో వున్న భూముల విస్తీర్ణము ఎ.196.455 సెంట్లు భూమి ప్రజాహిత కార్యాలకు అనగా ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు, కాకినాడ వారు గుడ్లూరు మండలము చేవూరుగ్రామము నందు పారిశ్రామిక కూడలి/ పరిశ్రమలు స్థాపించుట కొరకు భూములు అవసరమై వున్నవని, శ్రీయుత జిల్లా కలెక్టర్, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, వారు భావించివున్నారు. భూములు ప్రజా ప్రయోజనార్థం సేకరించుటలో ఆసక్తిగల వ్యక్తుల ఆక్షేపణలు మరియు వాటిని చట్టం 13 విభాగం 15 ప్రకారం విచారించిన పిమ్మట ఈ క్రింది షెడ్యూల్ లోని భూములు సేకరించుటకు జిల్లా కలెక్టరు వారు తృప్తిచెందివున్నారు. ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు, కాకినాడ వారు భూసేకరణ కు కావలసిన మొత్తమును డిపాజిట్ చేసివున్నందున, న్యాయమైన పరిహారం, పారదర్శకత, పునరావాసం మరియు పునఃస్థాపన చట్టం 2013 లోని విభాగము 19 (1) మేరకు ఈ క్రింది డిక్లరేషను చేయుచున్నారు.

డిక్లరేషను

ఈ క్రింది షెడ్యూలు నందు కనబరచిన విస్తీర్ణంఎ.196.455సెంట్లుగల భూములను, అంతియే గాని, కొంచెం తక్కువ ఎక్కువ గాని, ప్రజాహిత కార్యాలకు అంటే అనగా ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు, కాకినాడ వారు గుడ్లూరు మండలము చేవూరుగ్రామము నందు పారిశ్రామిక కూడలి/పరిశ్రమలు స్థాపించుట నిమిత్తము అవసరమైనట్లు న్యాయమైన పరిహారం, పారదర్శకత, పునరావాసం మరియు పునఃస్థాపన చట్టం 2013 లోని విభాగము 19 (1) మేరకు శ్రీయుత జిల్లా కలెక్టర్, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లావారు ప్రకటించుచున్నారు. సదరు భూములకు సంబంధించిన ప్లానును శ్రీ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు, ఆంధ్ర ప్రదేశ్ మారిటైమ్ బోర్డు వారి కార్యాలయములో ఉంచడమైనది. దానిని కార్యాలయ పనివేళలలో, పనిదినములలో తనిఖీ చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా : శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు మండలము : గుడ్లూరు గ్రామము : చేవూరు

క్రమ సం.	సర్వే నెం. / సబ్ డివిజన్ నం.	పూర్తి విస్తీర్ణం	అర్జించిన పరిధిలో (ఎకరాల్లో)	భూమి రకం	సంబంధిత ఆసామి పేరు మరియు పట్టాదారు చిరునామా	సరిహద్దులు				చెట్లు, కట్టడములు మరియు ఇతర మూల వివరములు
						ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	
1	2	3	4	5	6	7	8	9	10	11
1	2	7.66	6.14	పట్టా	తమ్మినేని సీతయ్య (పోలయ్య)	3	399	1	11	బావి-1
2					బొజ్జా వెంకట రమణమ్మ (వెంకయ్య)	3	399	1	11	
3					గొల్లపోలు మాల్యాద్రి (సుబ్బరామయ్య)	3	399	1	11	
4					గొల్లపోలు చెంచు రామయ్య (సుబ్బ రామయ్య)	3	399	1	11	
5					అవుల పోలమ్మ (రాఘవులు)	3	399	1	11	
6					కొండూరి ప్రసాద్ (అగ్గియ్య)	3	399	1	11	
7					అవుల సుబ్బమ్మ (గోవిందు)	3	399	1	11	
8					అవుల బుజ్జయ్య (నాగూర్)	3	399	1	11	
9					ఇతరులు	3	399	1	11	
10	'3'	2.25	1.55	పట్టా	వాయిల శ్రీనివాసులు (మస్తాన్)	260	140	2	4	-
11					గొల్లపోలు మాల్యాద్రి (సుబ్బరామయ్య)	260	140	2	4	
12					ఇతరులు	260	140	2	4	
13					అట్లనాగరాజు (రామ్మూర్తి)	260	140	2	4	
14	4	6.30	3.495	పట్టా	రాయసిబక్కయ్య (సుబ్బయ్య)	11,7,5	3	1	12	బావి-1
15					గొల్లపోలు మాల్యాద్రి (సుబ్బరామయ్య)	11,7,5	3	1	12	
16					గొల్లపోలు చెంచురామయ్య (సుబ్బరామయ్య)	11,7,5	3	1	12	
17					గొల్లపోలునాగేశ్వరరావు (సుబ్బరామయ్య)	11,7,5	3	1	12	
18					ప్రళయకావేరిపార్వతయ్య (యద్ర పోలయ్య)	11,7,5	3	1	12	
19					మద్దూరివెంకట శివయ్య (సుబ్బయ్య)	11,7,5	3	1	12	
20					పత్రివెంకటేశ్వర్లు (మల్లయ్య)	11,7,5	3	1	12	
21					తమ్మిశెట్టిప్రసాద్ (సీతయ్య)	11,7,5	3	1	12	
22					ప్రళయకావేరి సుబ్బయ్య	11,7,6	3	1	12	
23					ఇతరులు	11,7,7	3	1	12	
24	11	5.60	3.43	పట్టా	అవులశ్రీనివాసులు (పెద తోటయ్య)	9	399	2	13,12, 10	-
25					కట్టబోయినబాలయ్య (యలమందయ్య)	9	399	2	13,12, 10	
26					పోలగంగువారికోటయ్య (సుబ్బయ్య)	9	399	2	13,12, 10	
27					కాటంగారి వెంకటేశ్వర్లు (పోలయ్య)	9	399	2	13,12, 10	
28					ఇతరులు	9	399	2	13,12, 10	
29					యన్నాబత్తిన సుబ్బారావు (నరసింహ)	9	399	2	13,12, 10	
30	'12'	7.98	7.82	పట్టా	మిరియం వెంకటేశ్వర్లు (వెంకట సుబ్బయ్య)	10	13	11	14,15	బావి-1
31					మిరియంవెంకటేశ్వర్లు (వెంకట సుబ్బయ్య)	10	13	11	14,15	
32					మిరియం రమణయ్య (వెంకట సుబ్బయ్య)	10	13	11	14,15	
33					నక్కలశ్రీనివాసులు (వెంకయ్య)	10	13	11	14,15	
34					బొజ్జాసుధాకర్ (రత్నం)	10	13	11	14,15	
35					ప్రళయకావేరి పార్వతయ్య (యద్ర పోలయ్య)	10	13	11	14,15	
36					కట్టబోయినబాలయ్య (యలమందయ్య)	10	13	11	14,15	
37					మిరియంశేషయ్య (రమణయ్య)	10	13	11	14,15	
38					మిరియంవెంకటేశ్వర్లు (రమణయ్య)	10	13	11	14,15	
39					మిరియంకోటేశ్వరరావు (రమణయ్య)	10	13	11	14,15	
40					అవులబాబు (తిరుపాలు)	10	13	11	14,15	
41					మిరియం మహాలక్ష్మి (రమణయ్య)	10	13	11	14,15	
42					మిరియం వెంకటేశ్వర్లు (కామయ్య)	10	13	11	14,15	
43					మిరియం శేషగిరి (కామయ్య)	10	13	11	14,15	
44					మిరియం శ్రీనివాసులు (రమణయ్య)	10	13	11	14,15	
45					దేవళ్ళ మాల్యాద్రి (కొండయ్య)	10	13	11	14,15	
46					ఇతరులు	10	13	11	14,15	
47	'13'	1.68	1.14	పట్టా	మిరియంవెంకటేశ్వర్లు (వెంకట సుబ్బయ్య)	12	399	11	14	బావి-1
48					మిరియంరమణయ్య (వెంకట సుబ్బయ్య)	12	399	11	14	
49					మిరియంశేషయ్య (రమణయ్య)	12	399	11	14	
50					మిరియంవెంకటేశ్వర్లు (రమణయ్య)	12	399	11	14	
51					మిరియంకోటేశ్వరరావు (రమణయ్య)	12	399	11	14	
52					అవులబాబు (తిరుపాలు)	12	399	11	14	
53					దేవళ్ళమాల్యాద్రి (కొండయ్య)	12	399	11	14	
54					ఇతరులు	12	399	11	14	
55	'15'	2.53	2.53	పట్టా	మిరియం వెంకట సుబ్బమ్మ (వెంకటేశ్వర్లు)	21	14	12	16	-
56					వేల్పుల కోటయ్య (సిదరామయ్య)	21	14	12	16	
57					బొజ్జాపుల్లమ్మ(రత్తయ్య)	21	14	12	16	
58					ఇతరులు	21	14	12	16	
59					మిరియంవెంకటసుబ్బమ్మ (వెంకటేశ్వర్లు)	21	14	12	16	
60	'69'	1.31	1.310	పట్టా	కమతం మల్లికార్జునరావు (శ్రీనివాసులు)	70,66	68	67	71	-
61					కమతం మల్లికార్జునరావు (శ్రీనివాసులు)	70,67	68	67	71	
62					ఇతరులు	70,68	68	67	71	
63					ఇతరులు	70,66	68	67	71	
64	147'	0.85	0.85	పట్టా	కొమరగిరి మధన్ కుమార్ (మాల్యాద్రి)	149	146	148	176	-
65					కొమరగిరిమనోహర్ (మాల్యాద్రి)	149	146	148	176	
66					ఇతరులు	149	146	148	176	
67					కొమరగిరిమనోహర్ (మాల్యాద్రి)	149	146	148	176	
68	164'	64.72	9.32	పట్టా	యాకసిరి కోటేశ్వరరావు (లక్ష్మయ్య)	165, 960	191, 192	166	196	మామిడి
69					యాకసిరి కోటేశ్వరరావు (లక్ష్మయ్య)	165, 960	191, 192	166	196	
70					ఇతరులు	165, 960	191, 192	166	196	
71					ఇతరులు	165, 960	191, 192	166	196	
72	'178 -1'	0.50	0.48	పట్టా	మానంసుసీత(పిచ్చయ్య)	Canal	Canal	136	184	
73	'199'	1.49	1.49	పట్టా	తోటేటిశ్రీరాములు (నారయ్య)	201	203	198	200	-
74					తోటేటిహరిబాబు(వెంకటేశ్వర్లు)	201	203	198	200	
75					ఇతరులు	201	203	198	200	
76	'278'	4.00	4.00	పట్టా	మాచేపల్లి సతీష్ కుమార్ (వెంచయ్య)	282	273	279, 281	275, Canal	బోరు బావి-1, బావి-1 చిన్న గది
77					మాచేపల్లి కోటేశ్వరమ్మ (వెంచయ్య)	282	273	279, 281	275, Canal	
78					మాచేపల్లిమాల్యాద్రి (నారాయణ)	282	273	279, 281	275, Canal	
79					మాచేపల్లిరామచంద్రయ్య (వెంకయ్య)	282	273	279, 281	275, Canal	
80					మాచేపల్లిరామయ్య (వెంకయ్య)	282	273	279, 281	275, Canal	
81					ఇతరులు	282	273	279, 281	275, Canal	
82					ఇతరులు	282	273	279, 281	275, Canal	
83					పలకీర్తిచిన్న కలగయ్య (మల్లయ్య)	282	273	279, 281	275, Canal	
84	'279'	2.99	1.87	పట్టా	నూతలపాటి కోటయ నాయుడు (కొండయ్య)	281	241	280	278	-
85					మాచేపల్లిహరిబాబు (చిన కొండయ్య)	281	241	280	278	
86	'281-1'	2.10	1.63	పట్టా	నూతలపాటిశ్రీకృష్ణ (వెంకటసుబ్బయ్య)	282	279	339	278	-
87					నూతలపాటివెంకటసాయి శివప్రసాద్ (వెంకటసుబ్బయ్య)	282	279	339	278	
88					నూతలపాటిరవి కుమార్ (వెంకటసుబ్బయ్య)	282	279	339	278	
89	'282 -1'	4.03	4.03	పట్టా	మందలపుహరిబాబు (కోటయ్య)	331	281	335	283	-
90					ఉప్పుగోపాలరాజు (పెద వెంకయ్య)	331	281	335	283	
91					ఇతరులు	331	281	335	283	
92	'282 -2'	4.54	3.15	పట్టా	మాచేపల్లిమాల్యాద్రి (నారాయణ)	331	281	335	283	-
93					మాచేపల్లికృష్ణారావు (కొండయ్య)	331	281	335	283	
94					మాచేపల్లిరామయ్య (వెంకయ్య)	331	281	335	283	
95					మాచేపల్లి మల్లికార్జున (వెంకయ్య)	331	281	335	283	
96					ఇతరులు	331	281	335	283	
97	'319'	1.70	1.60	పట్టా	వంటేరుమధు సూదనరావు (వరసయ్య)	318	320	canal	316	
98					ఇతరులు	318	320	canal	316	
99	'320'	1.73	1.280	పట్టా	నక్కలవెంకటేశ్వర్లు (వెంకయ్య)	319	333	canal	321	
100					నంగర్లపరోజనమ్మ (వెంకటేశ్వర్లు)	319	333	canal	321	
101	332	2.35	2.25	పట్టా	మందలపుహరిబాబు (కోటయ్య)	canal	282	333	330, 331	-
102					మందలపుకోటేశ్వరరావు (అక్కయ్య)	canal	282	333	330, 331	
103	'333'	8.56	4.74	పట్టా	మందలపుహరిబాబు (కోటయ్య)	321	334	canal	332, 327	ఒక చిన్నషెడ్
104					మందలపునాగేశ్వరరావు (అక్కయ్య)	321	334	canal	332, 327	
105					మందలపుకోటేశ్వరరావు (అక్కయ్య)	321	334	canal	332, 327	
106					మందలపురమణమ్మ (కోటయ్య)	321	334	canal	332, 327	
107					ఉప్పుటేటి (సుబ్బారావు)	321	334	canal	332, 327	
108					దేవళ్ళభానమ్మ (వెంకయ్య)	321	334	canal	332, 327	
109					ఇతరులు	321	334	canal	332, 327	
110	'334'	2.36	1.25	పట్టా	మొగిలిశ్రీనివాసరావు (యానాదయ్య)	333	335	canal	339, 282	
111					మొగిలికోటేశ్వరరావు (యానాదయ్య)	334	336	canal	339	
112	335	11.06	6.08	ఇనాం	దేవండ్లచిన్నపిచ్చి (వెంకయ్య)	334	336	canal	339	-
113					మాచేపల్లిమాల్యాద్రి (నారాయణ)	334	336	canal	339	
114					దారంశేషమ్మ (శ్రీరాములు)	334	336	canal	339	
115					మొగిలియానాదయ్య (కోటయ్య)	334	336	canal	339	
116					మొగిలిశ్రీనివాసరావు (యానాదయ్య)	334	336	canal	339	
117					మొగిలికోటేశ్వరరావు (యానాదయ్య)	334	336	canal	339	
118					రాయసిచెంచు లక్ష్మమ్మ (వెంచయ్య)	334	336	canal	339	
119					దేవండ్లచిన్నపిచ్చి (వెంకయ్య)	334	336	canal	339	
120					రాయసిహనుమంతరావు (పాపారావు)	334	336	canal	339	
121					రాయసిశ్రీదేవి (వెంకటేశ్వర రావు)	334	336	canal	339	
122					యల్లంటిప్రసాద్(రాములు)	334	336	canal	339	
123	336'	2.25	0.83	పట్టా	యల్లంటివెంకటేశ్వర్లు (చిన కొండయ్య)	335	337	354	339	బావి-1
124					దేవండ్లచిన్నపిచ్చి (వెంకయ్య)	335	337	354	339	
125					రాయసివెంకటేశ్వరరావు (వెంచయ్య)	335	337	354	339	
126					రాయసిరమణయ్య (చిన సుబ్బయ్య)	335	337	354	339	
127	337	2.78	2.3	పట్టా	రాయసిసింగమ్మ(రమణయ్య)	336	351	353	338	-
128					గండికోటచిన్నయ్య (పెద కొండయ్య)	336	351	353	338	
129					రాయసిపిచ్చయ్య(చిన్నయ్య)	336	351	353	338	
130					నూతలపాటికోటయ నాయుడు(కొండయ్య)	336	351	353	338	
131					ఏల్చూరిబాలయోగి (బాలయ్య)	336	351	353	338	
132					దేవర్లమాధవరావు (పుల్లయ్య)	336	351	353	338	
133					కనుపర్తిసుజాత (జయరాజు)	336	351	353	338	
134					గండికోటభ్రమిల (మాలకొండయ్య)	336	351	353	338	
135	338	4.64	0.05	పట్టా	ఇతరులు	339,336	349,350	337	340	-
136	339-1	2.98	0.26	పట్టా	అలూరిసుబ్బారావు(వెంకయ్య)	282	335	338	280	-
137	'340'	6.40	1.49	పట్టా	రాయసిశ్రీదేవి (వెంకటేశ్వర రావు)	280, 339	348	338	342	-
138					రాయసివెంకమ్మ (పాపారావు)	280, 339	348	338	342	
139					శెట్టిపల్లిమరియమ్మ (వెంకటేశ్వర్లు)	280, 339	348	338	342	
140					రాయసిపిచ్చయ్య(చిన్నయ్య)	280, 339	348	338	342	
141					రాయసిపిచ్చయ్య (చిన సుబ్బయ్య)	280, 339	348	338	342	
142					రాయసిసుబ్బారావు (చిన సుబ్బయ్య)	280, 339	348	338	342	
143					రాయసిపద్మ(శేషయ్య)	280, 339	348	338	342	
144					రాయసిసుబ్బారావు(పాపయ్య)	280, 339	348	338	342	
145					రాయసిసుబ్బమ్మ (వెంకటేశ్వర్లు)	280, 339	348	338	342	
146					రాయసివెంచయ్య (పాపయ్య)	280, 339	348	338	342	
147					రాయసిహనుమంతరావు (పాపారావు)	280, 339	348	338	342	
148					రాయసికోటేశ్వరి (సుబ్బారావు)	280, 339	348	338	342	
149	'343'	1.19	1.090	పట్టా	రాయసివెంకటేశ్వరరావు (వెంచయ్య)	342	Gunta	344	Gunta	-
150					యడవల్లిశేషమ్మ (సుబ్బారావు)	342	Gunta	344	Gunta	

తరువాయి భాగం 8వ పేజీలో...

జైలు శిక్ష లేదు.. భారీగా జరిమానా..

- కేంద్రం కీలక సవరణలు
- తూనికలు–కొలతలు శాఖ కంట్రోలర్ హెచ్.అరుణ్‌కుమార్

సాక్షి, అమరావతి: ఉల్లంఘనలకు పాల్పడిన వ్యాపారులు, వ్యాపార సంస్థలకు జైలుశిక్షను తొలగించి.. భారీగా జరిమానా విధించేలా కేంద్రం చట్ట సవరణలు చేసిందని పౌరసరఫరాల శాఖ కమిషనర్, తూనికలు–కొలతలు శాఖ కంట్రోలర్ హెచ్.అరుణ్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం జన్ విశ్వాస్ చట్టం ద్వారా తూనికలు, కొలతలు చట్టం 2009లోని ఏడు సెక్షన్లలో (25, 27, 28, 29, 31, 34, 35) కీలక సవరణలు చేసినట్లు ఆయన స్పష్టం చేశారు. మంగళవారం విజయవాడలో హోల్‌సేల్ డీలర్లు, రిటైల్ వ్యాపారులు, వర్తక సంఘాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అరుణ్‌కుమార్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఆయా సెక్షన్లలో ఉల్లంఘనలు ఎక్కువగా ఉండడం, పైగా అవి ఉద్దేశ పూర్వకంగా చేసే నేరాలు కావనే అభిప్రాయంతో ఈ సవరణలు తీసుకొచ్చిందన్నారు. ఇందులో జైలుశిక్షను తొలగించి జరిమానాలను భారీగా పెంచిందని చెప్పారు. ఈ జరిమానాలు ఎంత విధించాలనే నిర్ణయాధికారాన్ని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకే వదిలేసిందన్నారు. ఇందులో భాగంగా ఉల్లంఘనలకు పాల్పడిన వ్యాపారులు, సంస్థలకు నాలుగు స్లాబుల్లో జరిమానాలు విధిస్తున్నట్లు చెప్పారు. హాకర్లు, రిటైలర్లు, హోల్‌సేలర్స్, మాన్యుఫ్యాక్చర్లకు వేర్వేరుగా జరిమానాలు ఉంటాయన్నారు. కాగా, దీనిపై వ్యాపారుల నుంచి సూచనలు, సలహాలు స్వీకరించారు. సమావేశానికి రానివారు సైతం ఈమెయిల్ ద్వారా clm&ap@nic.inకి తమ అభిప్రాయాలు తెలపొచ్చని అరుణ్‌కుమార్ సూచించారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు



నాయిబ్రాహ్మణ సంఘం నేతకు పార్టీ కండువా కప్పుతున్న విజయానందరెడ్డి

చిత్తూరు రూరల్: చిత్తూరు నగరంలో మంగళవారం పెద్ద సంఖ్యలో టీడీపీ శ్రేణులు వైఎస్సార్‌సీపీలో చేరారు. ఏపీఎస్‌ఆర్టీసీ వైస్–చైర్మన్ ఎంసీ విజయానంద రెడ్డి ఆధ్వర్యంలో కొంగారెడ్డిపల్లెలోని నాయీ బ్రాహ్మణులు, దాదాపు 300 కుటుంబాలకు పైగా టీడీపీ శ్రేణులు వైఎస్సార్‌సీపీలో చేరారు. నాయిబ్రాహ్మణుల సంఘం చిత్తూరు అధ్యక్షుడు వెంకటేష్‌తో సహా పలువురికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం విజయానందరెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై వైఎస్సార్‌సీపీలోకి చేరినట్టు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో సిరిమా గణేష్, మురుగదాస్, వాసుకిరణ్, దేవరాజులు తదితర ముఖ్య నేతలున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్‌రెడ్డి, కో–ఆప్షన్ సభ్యులు ఆనూ, చందూరెడ్డి, వైఎస్సార్‌సీపీ నేతలున్నారు.

దక్షిణ మధ్య రైల్వే
మమ్మల్ని అనుసరించండి @SCRailwayIndia
ద.మ. రైల్వే టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inలో చూడవచ్చును

ఇ-టెండర్ కోరుతూ ప్రకటన
(http://ireps.gov.in ద్వారా)

దిగువ తెలిపిన పనుల కోసం భారత రాష్ట్రపతి తరఫున CE/C-II/SC కన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్, ద.మ.రైల్వే, సికింద్రాబాద్ వారు ఇ-టెండర్ కోరుతున్నారు.

క్ర.సం.: 01 **NIT No.:** 49-CAO-C-SC-2023 తేది: 01.11.2023 **పని పేరు:** SCR -కన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్- SC డివిజన్ - కాజీపేట్ - బల్లార్షా సెక్షన్ - బల్లార్షా - కాజీపేట్ – వరంగల్ స్టేషన్ల మధ్య ప్రతిపాదిత మూడవ లైన్ - యార్డ్‌తో సహా హసన్‌పర్తి రోడ్ (HSP) – కాజీపేట్ (KZJ) – వరంగల్ (WL) సెక్షన్ కోసం మెషిన్ క్రష్ క్లీన్ హార్డ్ యాంగ్యులర్ మరియు డ్యూరబుల్ ట్రాక్ స్టోన్ బల్లాస్ట్ సరఫరా మరియు పేర్చుట – సెక్షన్లలో పని చేయుటకు సంబంధించి ఆఖరిమైలు అనుసంధాన పనులు. **వివరాలు: అంచనా వ్యయం:** రూ. 4,33,21,200.00 **బయానా:** రూ. 3,66,600.00 **పూర్తి చేయు కాలము:** 02 (రెండు) నెలలు **ప్రారంభ తేదీ:** 23.11.2023న 15.00 గం.

1) బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాల కోసం **https://ireps.gov.in** కు లాగిన్ కావలెను. టెండరుదారులు తమ ఆఫర్లను టెండరు దాఖలు కాలంలో ఆన్‌లైన్‌లో దాఖలు చేయవలెను. ఇది టెండర్ ముగింపుకు పదిహేను రోజులు ముందు ఉంటుంది.
2) టెండరుదారులు ఏవేని సవరణల (ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేసినవి) కోసం టెండర్ దాఖలు కాలం ప్రారంభ తేదీ వరకు చూడవలెను.

చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, (కన్‌స్ట్రక్షన్), సికింద్రాబాద్

టెండర్ నోటీస్ నం. G/E.252/TRSO/DMM/20/2023-24 తేది: 03-11-2023

భారత రాష్ట్రపతి తరఫున వ్యవహరిస్తున్న సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/ TRSO/ గుంతకల్ వారు దిగువ తెలిపిన పనుల కోసం ఇ-టెండర్లు కోరుతున్నారు.

క్ర.సం.: 01 టెండర్ నం. & పని పేరు టెండర్ నం.: G/E.252/TRSO/DMM/20/2023-24 తేది: 03.11.2023 రెండు సంవత్సరాల (24 నెలలు) కాలానికి ధర్మవరం స్టేషన్‌లో IS 1987-2002 (లేదా ఇటీవలి) (గ్రేడ్ 850/425 ప్రకారం 20kg పాలిథీన్ బ్యాగులలో 20kg బ్యాగ్‌ల నది ఇసుక (జల్లించి & ఆరబెట్టిన) సరఫరా. **కాలము:** రెండు సంవత్స రాలు (24 నెలలు) **పని అంచనా విలువ:** రూ. 18,15,345/- **ముగింపు తేదీ మరియు సమయం:** 27.11.2023న 16.00 గం.

టెండర్‌కు బిడ్ వేయుట మరియు ఇతర వివరాల కోసం **http://www.ireps.gov.in** కు లాగిన్ కావలెను. టెండర్‌కు సవరణ ఏదైనా ఉంటే అది ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతుంది.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/ TRSO/గుంతకల్
A1680

తదుపరి టెండరు నిబంధనలు / వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం దర్శించండి వెబ్‌సైట్ www.ireps.gov.in లేదా http://www.scr.indianrailways.gov.in

అదనపు ప్రధాన ఎన్నికల అధికారిగా హరేంధిర ప్రసాద్

సాక్షి, అమరావతి: డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ట్రస్టు సీఈవోగా పనిచేస్తున్న ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్‌ను అదనపు ప్రధాన ఎన్నికల అధికారి, ఎక్స్ అఫీషియో డిప్యూటీ కార్యదర్శిగా రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.ఎస్.జవహర్ రెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులు వెంటనే అమల్లోకి వచ్చాయని తెలిపారు. ఏపీ వైద్య విధాన పరిషత్ కమిషనర్‌గా పనిచేస్తున్న డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్‌కు డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ట్రస్టు సీఈవోగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

కౌంటర్ ఐడీ కవచ్ పోటీల్లో ఏపీ ఆక్టోపస్‌కు ప్రథమస్థానం

సాక్షి, అమరావతి: హర్యానాలో నిర్వహించిన నేషనల్ కౌంటర్ ఐఈడీ జాయింట్ ఎక్సర్‌సైజెస్–వీఐఎస్ఎఫ్‌వోటీ కవచ్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ ఆక్టోపస్ బీడీ జట్టు ప్రథమస్థానం సాధించింది. రాష్ట్ర ఆక్టోపస్ జట్టులో సభ్యులైన ఇన్‌స్పెక్టర్లు ఎం.రవికుమార్, డి.వెంకటేశ్వరరావు, హెడ్ కానిస్టేబుళ్లు మధుసూదన్ నాయుడు, రాజేశ్ కుమార్, కానిస్టేబుళ్లు శివారెడ్డి, గోపిరెడ్డి, శోభన్‌రెడ్డి, శ్రీధర్, సన్ని ప్రతాప్, రామచంద్ర, సత్యారావు, సతీశ్, మంజునాథ, సుబ్బారాయుడు, సుబ్రహ్మణ్యం సభ్యులుగా ఉన్నారు. ప్రథమస్థానం సాధించిన ఆక్టోపస్ జట్టును ఆక్టోపస్ అదనపు డీజీ ఆర్‌కే మీనా, డీఐజీ రాజశేఖర బాబు మంగళవారం అభినందించారు.

రెండు కార్పొరేషన్లలో 'ప్రత్యేక' పాలన పొడిగింపు

సాక్షి, అమరావతి: మంగళగిరి–తాడేపల్లి, శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్లలో ప్రత్యేకాధికారుల పాలనను పొడిగించారు. ఈ రెండు యూఎల్బీల్లోనూ ప్రత్యేక పాలన గత నెలతో ముగిసింది. దీంతో మరో ఆరు నెలలు పొడిగిస్తూ పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

దక్షిణ మధ్య రైల్వే
మమ్మల్ని అనుసరించండి @SCRailwayindia ద.మ. రైల్వే టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.inలో చూడవచ్చును

No.B/C.79/Catg./E-Auction/2023 తేది:03.11.2023
ఇ-వేలం నోటీస్ నం. BZA-Catg-02-2023

విజయవాడ డివిజన్‌లోని స్పెషల్ మైనర్ యూనిట్స్ (SMUs) మరియు జనరల్ మైనర్ యూనిట్స్ (GMUs) యొక్క స్థాపన మరియు నిర్వహణ కోసం IREPS ఇ-వేలం లీజింగ్ మాడ్యూల్ www.ireps.gov.in ద్వారా ఇ-వేలం కోసం "కేటరింగ్ సర్వీసులు ఏర్పాటు" కోసం భారత రాష్ట్రపతి తరఫున సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ డివిజన్ వారు ఫుడ్ అండ్ కేటరింగ్ సర్వీస్ ప్రొవైడర్లను కోరుతున్నారు. ఇ-వేలం షెడ్యూల్ దిగువ విధంగా వివరించబడింది. వేలంలో ఆఫర్ చేయబడిన అస్తుల వివరాలు IREPS వెబ్‌సైట్‌లో చూడవచ్చును.

కాంట్రాక్ట్ రకము	వేలంలో ఆఫర్ చేయబడిన లాట్ల సంఖ్య	వేలం షెడ్యూల్ తేది మరియు ప్రారంభ సమయం
కేటరింగ్	GDR, NDO, BZA, RJY, YLM, BVRT మరియు SGKM రైల్వే స్టేషన్ల వద్ద స్పెషల్ మైనర్ యూనిట్లు (SMUs) (11 SMUs)	22.11.2023న 15.00 గం.
కేటరింగ్	AKVD & NLS రైల్వే స్టేషన్ల వద్ద జనరల్ మైనర్ యూనిట్స్ (GMUs) (02 GMUs)	22.11.2023న 15.00 గం.

1. ఇ-వేలంలలో పాల్గొనుట కోసం డిజిటల్ సిగ్నేచర్ పొందుట బిడ్డరు బాధ్యత.
2. బిడ్డరు SBI లో కరెంట్ అకౌంట్ కలిగి ఉండాలి మరియు ఇది IREPS లోని ఇ-వేలం లీజింగ్ మాడ్యూల్‌తో లింక్ చేయబడాలి.
3. ఇ-వేలంలో పాల్గొనుటకు వన్ టైమ్ ఆన్‌లైన్ సెల్ఫ్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి. భారతీయ రైల్వేలలోని ఏదేని డివిజన్‌లోని ఏదేని వేలంలో పాల్గొనుట కోసం భౌగోళిక నిబంధనలు లేవు
4. పైన తెలిపిన ఇ-వేలం తేదీలపై టైమ్ స్లాట్స్ IREPS దరఖాస్తు (www.ireps.gov.in) లో ఇ-వేలం లీజింగ్ మాడ్యూల్‌లో లభిస్తాయి. తదనుగుణంగా గమనించి వేలంలో పాల్గొనగలరు.

ఇ-వేలం సమయంలో IREPS పోర్టల్‌లో కారణమయ్యే ఏవేని అవాంతరాలకు రైల్వే అడ్మినిస్ట్రేషన్ బాధ్యత వహించదు. ఇ-వేలం విధానాన్ని అర్థం చేసుకొనుటకు మరియు పాల్గొనుటకు IREPS దరఖాస్తు (www.ireps.gov.in) లో హోమ్‌పేజీలోని లెఫ్ట్ నేవిగేషన్ బార్‌లో లభించే లెర్నింగ్ సెంటర్ లింక్ ద్వారా యూజర్ మాన్యువల్ ద్వారా చూడాలని బిడ్డర్లకు సూచించడమైనది.

A1688
సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, విజయవాడ

7వ పేజీ తరువాయి భాగం

151					ఇతరులు	342	Gunta	344	Gunta	
152	344	2.54	1.520	పట్టా	ఇతరులు	347	345	346	Gunta	-
153					రాయపనివెంకారావు (తిమ్మయ్య)	347	345	346	Gunta	
154					జక్కిలిగుంటరామయ్యార్ (రామయ్య)	347	345	346	Gunta	
155					నల్లగట్లవెంకటేశ్వర్లు (అచయ్య)	347	345	346	Gunta	
156					రాయపనింగమ్మ (రమణయ్య)	347	345	346	Gunta	
157	'345'	2.58	1.94	పట్టా	గోపిపాతలకోటేశ్వరమ్మ (దేవదాసు)	344	550	346	Gunta	-
158					పున్నేపల్లిలింగయ్య (కొండయ్య)	344	550	346	Gunta	
159					పున్నేపల్లిసుందరరావు (కొండయ్య)	344	550	346	Gunta	
160					ఇతరులు	344	550	346	Gunta	
161	'346'	1.85	1.270	పట్టా	గోపిపాతలమరియమ్మ (యోసేపు)	347	549	351	344, 345	ఒక చిన్నషెడ్
162					పున్నేపల్లిలక్ష్మమ్మ(పెద్దయ్య)	347	549	351	344, 345	
163					పున్నేపల్లిలింగయ్య (కొండయ్య)	347	549	351	344, 345	
164					ఇతరులు	347	549	351	344, 345	
165	'347'	2.58	0.61	పట్టా	చేపూరుచేనయ్య (కోటయ్య)	349	350	346	343	బావి-1
166					గోనుగుంటరమణమ్మ (కృష్ణయ్య)	349	350	346	343	
167					పున్నేపల్లిసుందరరావు (కొండయ్య)	349	350	346	343	
168					రాయపనివెంకటేశ్వరరావు (వెంచయ్య)	349	350	346	343	
169					దేవళ్ళలంకమ్మ (పరమేశ్వర రావు)	349	350	346	343	
170	'348'	0.78	0.22	పట్టా	రాయపనిలక్ష్మి నారాయణ(సుబ్బారావు)	340	347	349	342	-
171	'349'	3.12	0.42	పట్టా	గోనుగుంటరమణమ్మ (కృష్ణయ్య)	338	347	350	348	-
172					ఉప్పుటూరిరత్నమ్మ (శ్రీనివాసులు)	338	347	350	348	
173					ఉప్పుటూరివెంకటేశ్వర్లు (వెంకయ్య)	338	347	350	348	
174					ఉప్పుటూరిలక్ష్మమ్మ (వెంకటసుబ్బయ్య)	338	347	350	348	
175					ఇతరులు	338	347	350	348	
176	'350'	2.42	1.09	పట్టా	పత్తిపాగరత్నమ్మ (చిన వెంకయ్య)	338	346	351	349	బోరు బావి-1
177					శెట్టిపల్లినాగేశ్వరమ్మ (స్వామిదాసు)	338	346	351	349	
178					పత్తివెంకట శేషమ్మ (కోటేశ్వరరావు)	338	346	351	349	
179					పత్తికోటేశ్వరరావు (పెంటయ్య)	338	346	351	349	
180					ఇతరులు	338	346	351	349	
181	'368'	7.60	7.54	పట్టా	గద్దెపాటిఅయ సింహారావు(రంగయ్య)	369	367	canal	canal	
182					గాలివెంకటేశ్వర్లు (వెంకయ్య)	369	367	canal	canal	
183					లేళ్లపల్లి కోటమ్మ (చినకోటయ్య)	369	367	canal	canal	
184					రాయపనిసుబ్బారావు (చిన సుబ్బయ్య)	369	367	canal	canal	
185					రాయపనిరమణయ్య (చిన సుబ్బయ్య)	369	367	canal	canal	
186					రాయపనిపద్మ(శేషయ్య)	369	367	canal	canal	
187					నూతలపాటిక్రాంతి (కాకుమాని రాజేష్)	369	367	canal	canal	
188					ఇతరులు	369	367	canal	canal	
189					దర్నాసిరామకోటమ్మ (వెంకటేశ్వర్లు)	369	367	canal	canal	
190	369	6.49	5.52	పట్టా	మాశనబోయిన శ్రీనివాసులు (వెంకటేశ్వర్లు)	370	369	canal	canal	
191					నక్కలవరమ్మ (సుబ్బారావు)	370	369	canal	canal	
192					పులిరామయ్య (పెద వెంకయ్య)	370	369	canal	canal	
193					మాశనబోయినశేషయ్య (వెంకటేశ్వర్లు)	370	369	canal	canal	
194					పులిరమేష్ (నాగేశ్వరరావు)	370	369	canal	canal	
195					సూరిబోయిన చంద్రయ్య (యానాది)	370	369	canal	canal	
196					ఇతరులు	370	369	canal	canal	
197					మాశనబోయినజయ లక్ష్మమ్మ(వెంకట సుబ్బయ్య)	370	369	canal	canal	
198					మాశనబోయినవెంకట ప్రసాద్ (వెంకట సుబ్బయ్య)	370	369	canal	canal	
199					నక్కలశివయ్య (వెంకట సుబ్బయ్య)	370	369	canal	canal	
200					నక్కలమల్లికార్జున (వెంకట సుబ్బయ్య)	370	369	canal	canal	
201					నక్కలరామకృష్ణ (వెంకట సుబ్బయ్య)	370	369	canal	canal	
202	'370'	3.07	1.12	పట్టా	మారుబోయిన రామయ్య (అదెయ్య)	371	369	canal	canal	బోరు బావి-1
203					మారుబోయిన తిరుపతి (అదెయ్య)	371	369	canal	canal	
204					సూరిబోయినచంద్రయ్య (యానాది)	371	369	canal	canal	
205					ఇతరులు	371	369	canal	canal	
206	'371'	3.21	2.84	పట్టా	దాసరిశేషమ్మ(కోటయ్య)	372	370	canal	canal	
207					నక్కలశేషయ్య (సుబ్బారావు)	372	370	canal	canal	
208					నక్కలకోటేశ్వరరావు (సుబ్బారావు)	372	370	canal	canal	
209					ఇతరులు	372	370	canal	canal	
210	'373'	0.62	0.22	పట్టా	ఇతరులు	canal	370	371, 372	canal	-
211	384	5.53	4.12	పట్టా	సమాధిరమణయ్య (మునలయ్య)	canal	canal	388	383	-
212					పండిళ్ళసునీత (రవి)	canal	canal	388	383	
213					ఈమనిలక్ష్మీజ్యోతి(రమేష్)	canal	canal	388	383	
214					పాలగిరిసుబ్బారావు (కోటయ్య)	canal	canal	388	383	
215					పాలగిరిసుబ్బారావు (కోటయ్య)	canal	canal	388	383	
216					తోటకూరసుజాత (శ్రీనివాసులు)	canal	canal	388	383	
217					పండిళ్ళరమణయ్య (వెంకటేశ్వర్లు)	canal	canal	388	383	
218					పండిళ్ళసునీత (రవి)	canal	canal	388	383	
219					ఇతరులు	canal	canal	388	383	
220					తోటకూరసురేష్ (శేషయ్య)	canal	canal	388	383	
221					సమాధిసుబ్బారావు (వెంకట సుబ్బయ్య)	canal	canal	388	383	
222	'388'	7.69	4.98	పట్టా	చేపూరిపుల్లయ్య (వెంకయ్య)	397	canal	396, 395, 389	387, 386, 384	
223					ఒట్టూరివెంకటేశ్వర్లు (రామయ్య)	398	canal	396, 395, 390	387, 386, 385	
224					నక్కలశ్రీనివాసులు (వెంకయ్య)	399	canal	396, 395, 391	387, 386, 386	
225					నక్కలచిరంజీవి (రమణయ్య)	400	canal	396, 395, 392	387, 386, 387	
226					నక్కలశ్రీనివాసులు (రమణయ్య)	401	canal	396, 395, 393	387, 386, 388	
227					నక్కలరామకృష్ణ (రామయ్య)	402	canal	396, 395, 394	387, 386, 389	
228					చేపూరిపద్మ (పుల్లయ్య)	403	canal	396, 395, 395	387, 386, 390	
229	'389'	1.02	0.31	పట్టా	దాసరిమాల్యాద్రి (మాలకొండయ్య)	388	canal	canal	388	-
230	'393'	2.06	2.05	పట్టా	నక్కలచిరంజీవి (రమణయ్య)	394	392	411	canal	-
231					నక్కలశ్రీనివాసులు (రమణయ్య)	394	392	411	canal	
232					ఇతరులు	394	392	411	canal	
233	'394'	1.79	1.57	పట్టా	రాయపనిచిన్నయ్య(చిన్నయ్య)	395	393	411	canal	-
234					ఇతరులు	395	393	411	canal	
235	'395'	2.07	1.19	పట్టా	తెలికేపల్లివెంకట సుబ్బయ్య (వీరరాఘవయ్య)	396	395	408	canal	-
236					తెలికేపల్లిరాజగోపాల్ (వీరరాఘవయ్య)	396	395	408	canal	
237					చిట్టేలవెంకటేశ్వర్లు(పావయ్య)	396	395	408	canal	
238	'396'	2.17	0.82	పట్టా	దేవెండ్లశేషయ్య (వెంకయ్య)	397	395	405	388	-
239					ఇతరులు	397	395	405	388	
240	'397 -2'	5.86	3.28	పట్టా	నక్కలవెంకటేశ్వర్లు (నరసింహం)	canal	396	398, 405	canal	
241					నక్కలలక్ష్మి(వెంకటేశ్వర్లు)	canal	396	398, 405	canal	
242					నక్కలసుజాత(సుధాకర్)	canal	396	398, 405	canal	
243					నక్కలవినోద్ కుమార్ (భాస్కరరావు)	canal	396	398, 405	canal	
244					పొంకంప్రకాశ్ రావు(తిరుపాలు)	canal	396	398, 405	canal	
245					నక్కలచింహాద్రి (సుధాకర్)	canal	396	398, 405	canal	
246					నక్కలకిషోర్ (సుధాకర్)	canal	397	398, 406	canal	
247					ఇతరులు	canal	398	398, 407	canal	
248	'397 -3'	1.62	1.25	పట్టా	రాయపనితింగమ్మ (ఐక్కయ్య)	canal	396	398, 405	canal	
249					నక్కలశ్రీనివాసులు (వెంకయ్య)	canal	396	398, 405	canal	
250					మల్లాలమంగయ్య (రామయ్య)	canal	396	398, 405	canal	
251	'397 -4'	0.58	0.08	పట్టా	రాయపనితింగమ్మ (ఐక్కయ్య)	canal	396	398, 405	canal	
252					ఇతరులు	canal	397	398, 406	canal	
253	'400'	3.30	2.90	పట్టా	నక్కలవెంకటేశ్వర్లు(రాగయ్య)	canal	404	Ravur	398	
254					నక్కలశారద(హరిబాబు)	canal	404	Ravur	398	
255					పండిళ్ళప్రభాకర్ రావు (పెద కోటయ్య)	canal	404	Ravur	398	
256					పండిళ్ళ ఆదిలక్ష్మి (బాలకోటయ్య)	canal	404	Ravur	398	
257					పండిళ్ళలక్ష్మమ్మ (చిన్న కోటయ్య)	canal	404	Ravur	398	
258					ఇతరులు	canal	404	Ravur	398	
259	'404'	5.76	5.67	పట్టా	నక్కలశారద(హరిబాబు)	400	406	401	398	-
260					మర్రిబోయినవెంకట సుబ్బమ్మ(కోటయ్య)	400	406	401	398	
261					మర్రిబోయినశివ ప్రసాద్(కోటయ్య)	400	406	401	398	
262					నక్కలశోభన్ బాబు (అదెయ్య)	400	406	401	398	
263					నక్కలబాలకృష్ణయ్య (అదెయ్య)	400	406	401	398	
264					ఇతరులు	400	406	401	398	
265	'405'	4.92	4.91	పట్టా	దేవేండ్లవెంకయ్య (చిన్న ఐక్కయ్య)	398, 397	408	404, 406	396, 395	-
266					దేవెండ్లశేషయ్య (వెంకయ్య)	398, 397	408	404, 406	396, 395	
267					తోటకూరశ్రీనివాసులు (సంజీవయ్య)	398, 397	408	404, 406	396, 395	
268					పండిళ్ళప్రభాకర్ రావు (పెద కోటయ్య)	398, 397	408	404, 406	396, 395	
269					దల్లాశ్రీచందన(కిశోర్)	398, 397	408	404, 406	396, 395	
270					ఇతరులు	398, 398	409	404, 407	396, 396	
271	'423'	4.06	3.02	పట్టా	ఒట్టూరియల మందయ్య (ఆదెయ్య)	canal	447	421, 422	424, 426	-
272					ఉప్పుటెట్లఆదిశేషయ్య (సుబ్బరామయ్య)	canal	448	421, 423	424, 427	
273					చేపూరిరమణమ్మ (సుబ్రమణ్యం)	canal	449	421, 424	424, 428	
274					చిట్టేలవెంకటేశ్వర్లు (పావయ్య)	canal	450	421, 425	424, 429	
275					ఇతరులు	canal	451	421, 426	424, 430	
276					గోళ్ళమాధవ కుమార్ (పుల్లయ్య)	canal	452	421, 427	424, 431	
277	424	2.29	0.50	పట్టా	పొంకంబాలాజీ (సుబ్బారావు)	canal	423, 426	423	425	-
278					తెలికేపల్లిజనార్దనయ్య (రాజగోపాల్)	canal	423, 427	423	425	
279					దాసరిశ్రీనివాసులు (తిరుపాలు)	canal	423, 428	423	425	
280					తెలికేపల్లిజనార్దనయ్య (రాజగోపాల్)	canal	423, 429	423	425	
281	'426'	3.92	1.99	పట్టా	దాసరితిరుపాలు (చిన్న మల్లయ్య)	424,425	427	423	430	-
282					నక్కలహరనాథ్ (రమణయ్య)	424,426	427	423	430	
283					దాసరిరమణమ్మ (తిరుపాలు)	424,427	427	423	430	
284					నక్కలశేషయ్య (యలమందయ్య)	424,428	427	423	430	
285					నక్కలచిరంజీవి (రమణయ్య)	424,429	427	423	430	
286	427	2.42	1.08	పట్టా	దాసరివెంకట సుబ్బయ్య (చిన్న మల్లయ్య)	426	428, 429	447	430	-
287					దాసరిరత్నమ్మ (వెంకటేశ్వర్లు)	427	428, 430	447	430	
288					నక్కలహరిరత్నయ్య (వెంకటేశ్వర్లు)	428	428,431	447	430	
289	'428'	0.83	0.82	పట్టా	కాకునరసింహారావు (సుబ్బారాయుడు)	427	431	447	429	-
290					ఇతరులు	427	431	447	429	
291	'429'	1.65	0.83	పట్టా	నక్కలశ్రీనివాసులు (రమణయ్య)	427	431	428	430	-
292	'431'	1.70	1.51	పట్టా	నక్కలశ్రీనివాసులు (రమణయ్య)	433	435	435	433	-
293	439-2	1.82	1.52	పట్టా	చింతపబోయినకోటేశ్వర రావు(రామయ్య)	440,441	454, 456	451	437	-
294					పర్వినేనిసారథి(బ్రహ్మయ్య)	440,441	454, 456	451	437	
295					చేబ్రోలుశ్రీనివాసులు (తాతయ్య)	440,441	454, 456	451	437	
296					చేబ్రోలుమల్లిక (శ్రీరాములు)	440,441	454, 456	451	437	
297	442	2.68	2.68	పట్టా	ఇతరులు	443	450, 451	450	4,41, 443	-
298					మొగిలి సుబ్బులమ్మ (వెంకయ్య)	443	450, 451	450	4,41, 443	
299	'550'	1.63	1.62	పట్టా	రాయని హనుమంత రావు(పాపారావు)	419, 448, 449	439	451	441, 442, 443	
300					రాయనిశ్రీదేవి (వెంకటేశ్వర రావు)	419, 448, 449	439	451	441, 442, 443	
301					దేవళ్ళశ్రీనివాసులు (పెద్ద వెంకయ్య)	419, 448, 449	439	451	441, 442,443	
302					నారుబోయిన పున్నమ్మ(రమేష్)	419, 448,450	439	451	441, 442, 444	
303	'556'	0.70	0.69	పట్టా	పైనేడుసీతారావమ్మ (సుబ్బారావు)	canal	555	557	5,63, 564	
304					గోపిపాతల ఇస్సాక్ (రామయ్య)	canal	555	557	5,63, 564	
305	'558'	5.04	2.46	పట్టా	పైనేడిచిన్నయ్య(కొండయ్య)	559	553	553	canal	-
306					చేబ్రోలుయానాది నాయుడు (రామయ్య)	559	553	553	canal	
307					పైనేడుసీతారావమ్మ(సుబ్బారావు)	559	553	553	canal	
308					పైనేడుహరిబాబు(వెంకయ్య)	559	553	553	canal	
309	'559'	1.67	0.99	పట్టా	యండపల్లిమాల కొండయ్య (వెంకయ్య)	560	558	553	canal	బోరు బావి-1
310					మాచేపల్లినవీన్ కుమార్ (వెంచయ్య)	560	558	553	canal	
311	'560'	4.22	3.62	పట్టా	చేపూరియాకోబు (వెంకట సుబ్బయ్య)	270	559	553	canal	చిన్నషెడ్
312					మాచేపల్లిరావు చంద్రయ్య (వెంకయ్య)	270	559	553	canal	

తరువాయి భాగం 9వ పేజీలో...

కనులవిందుగా పైడితల్లి తెప్పోత్సవం

విజయనగరం టౌన్: ఉత్తరాంధ్రుల ఆరాధ్య దైవం, విజయనగరం పైడితల్లి అమ్మవారి తెప్పోత్సవం మంగళవారం పెద్దచెరువులో కనులవిందుగా సాగింది. సిరిమానోత్సవం తర్వాత మంగళవారం నిర్వహించే తెప్పోత్సవంలో అమ్మవారు హంసవాహనంపై ఊరేగారు. రైల్వేస్టేషన్ ఎదురుగా ఉన్న వనంగుడిలో అమ్మవారికి విశిష్ట పూజలు నిర్వహించారు. స్తపన మందిరంలో పంచామృతాలతో అభిషేకాలు చేశారు. భక్తుల జయజయధ్వానాల మధ్య అమ్మవారు హంసవాహనంపై పెద్దచెరువులో మూడు సార్లు విహరించారు. కార్యక్రమానికి హాజరైన డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి అమ్మవారి పల్లకిని మోశారు. సిరిమాను పూజారి బి.వెంకటరావు, ఈవో కేఎల్ సుధారాణి పాల్గొన్నారు.

8వ పేజీ తరువాయి భాగం

313					చేవూరుసింగమ్మ (మాలకొండయ్య)	270	559	553	canal	
314					అక్కిశెట్టిగుంటరాగమ్మ (బాలయ్య)	270	559	553	canal	
315					మాచేపల్లిసతీష్ కుమార్ (వెంచయ్య)	270	559	553	canal	
316	562	8.36	8.06	పట్టా	చేబ్రోలుశశిధ్ర (నాగేశ్వరరా రావు)	266,267, 268	563	canal	canal	బోరు బావి-1
317					జ్యోతివెంకమ్మ (రమణయ్య)	266,267, 269	564	canal	canal	
318					శెట్టిపల్లినాగేశ్వరమ్మ (స్వామిదాసు)	266,267, 270	565	canal	canal	
319					చేవూరిచిన కొండయ్య (మునలయ్య)	266,267, 271	566	canal	canal	
320					చేవూరియాకోబు (వెంకట సుబ్బయ్య)	266,267, 272	567	canal	canal	
321					గడ్డిపాటిజయసింహ రావు(రంగయ్య)	266,267, 273	568	canal	canal	
322					యల్లంటివాల కొండయ్య(వెంకయ్య)	266,267, 274	569	canal	canal	
323					చేవూరుచిన్నమ్మ(ఏసోబు)	266,267, 275	570	canal	canal	
324					గడ్డిపాటిఅమరనాథ్ (జయసింహరావు)	266,267, 276	571	canal	canal	
325					చేవూరుసింగమ్మ (మాలకొండయ్య)	266,267, 277	572	canal	canal	
326					గడ్డిపాటిమురళి (జయసింహ రావు)	266,267, 278	573	canal	canal	
327					ఇతరులు	266,267, 279	574	canal	canal	
328					శెట్టిపల్లినాగేశ్వరమ్మ (పోతయ్య)	266,267, 280	575	canal	canal	
329	563	6.94	1.97	పట్టా	చేవూరుదేవకుమారి (యేసేష్)	562	564	canal	565	బావి-1, బోరు బావి-1, సమాధి1
330					గోచిపాతలమోష (రామయ్య)	562	564	canal	567	
331					గడ్డిపాటిఅమరనాథ్ (జయసింహరావు)	562	564	canal	569	
332					గడ్డిపాటిఅమరనాథ్ (జయసింహరావు)	562	564	canal	571	
333					గోచిపాతలయోసేబు (రామయ్య)	562	564	canal	573	
334					పైనేడుహరిబాబు (వెంకయ్య)	564,565	569	555, 567	570	
335					చేవూరుఇస్సాకు (వెంకట సుబ్బయ్య)	564,566	570	555, 568	571	
336					చేబ్రోలు యానాది నాయుడు (రామయ్య)	564,567	571	555, 569	572	
337					దుగ్గినేనిబాబు (శ్రీనివాసులు)	564,568	572	555, 570	573	
338					చేవూరుసింగమ్మ (మాలకొండయ్య)	564,569	573	555, 571	574	
339					చేవూరిమరియమ్మ (చిన్న కొండయ్య)	564,570	574	555, 572	575	
340					ఇతరులు	564,571	575	555, 573	576	
341					చేబ్రోలువెంకటేశ్వర్లు (రామయ్య)	564,572	576	555, 574	577	
342					చేబ్రోలుశ్రీపద్మ (రామయ్య)	564,573	577	555, 575	578	
343	'666'	2.64	2.64	పట్టా	నల్లావులలక్ష్మీరాజ్యం(శేషయ్య)	667	664	665,668	657	-
344					కాకువెంకయ్య(కొండయ్య)	667	664	665,668	657	
345					కట్టుబోయినరామతులశమ్మ (వెంకట సుబ్బయ్య)	667	664	665,668	657	
346					మానంవెంకటేశ్వర్లు(పోతయ్య)	667	664	665,668	657	
347					మానంమల్లికార్జున(పోతయ్య)	667	664	665,668	657	
348					కాకుశ్రీనివాసులు(కామయ్య)	667	664	665,668	657	
349	697/1'	1.90	1.90	పట్టా	కాకువెంకటస్వామి (కొండయ్య)	691	695	692,693, 698	699	
350					కాకువెంకటస్వామి (కొండయ్య)	691	695	692,693, 699	699	
351					కాకువెంకటస్వామి (కొండయ్య)	691	695	692,693, 700	699	
352					కాకుకొండయ్య (వెంకటస్వామి)	691	695	692,693, 701	699	
353					కాకుసింహాద్రి (వెంకటస్వామి)	691	695	692,693, 702	699	
354	'789-3'	0.67	0.67	పట్టా	కాకువరమ్మ(వెంకటస్వామి)	671,793	812	788	811	
355					గుమ్మసుమలత(సుధాకర్)	671,793	812	788	811	
356	'826'	5.02	4.45	పట్టా	దేవనబోయినశంకరయ్య (పున్నయ్య)	825	835	824,827	837,890, 891	
357					నల్లావులపూర్ణచంద(రవికుమార్)	825	835	824,827	837,890, 891	
358					ఇతరులు	825	835	824,827	837,890, 891	
359					ఇతరులు	825	835	824,827	837,890, 891	
360	'828'	4.58	4.60	పట్టా	దేవనబోయినరమణమ్మ (బంగారయ్య)	944	941	870,942	829	
361					షేక్మబారక్ ఉస్నిషా (రహల్ సాహెబ్)	944	941	870,942	829	
362	'835'	7.84	7.84	పట్టా	వానపాలవెంకటరాజు(చిన్నిరాజు)	8,26,827	834	829	837,836, 936	
363					దేవనబోయినశంకరయ్య (పున్నయ్య)	8,26,827	834	829	837,836, 936	
364					ఇతరులు	8,26,827	834	829	837,836, 936	
365	'838'	5.10	5.10	పట్టా	దేవనబోయినకృష్ణమూర్తి (వెంకయ్య)	8,37,839	847,936	836	847	
366					దేవనబోయినశంకరయ్య (పున్నయ్య)	8,37,839	847,936	836	847	
367					దేవనబోయినసుబ్బారావు (వెంకయ్య)	8,37,839	847,936	836	847	
368					దేవనబోయినబంగారయ్య	8,37,839	847,936	836	847	
369					ఇతరులు	8,37,839	847,936	836	847	
370	840'	10.08	2.10	పట్టా	నల్లావులసూర్యనారాయణ (వెంకయ్య)	888,890	839	837	842	
371					ఐత్తులవిజయకుమార్ (నరసయ్య)	888,890	839	837	842	
372					ఐప్పురమేష్(సుబ్బారాయుడు)	888,890	839	837	842	
373					ఐప్పురమేష్(సుబ్బారాయుడు)	888,890	839	837	842	
374					మానంవెంకటేశ్వర్లు(పోతయ్య)	888,890	839	837	842	
375					మానంమల్లికార్జున(పోతయ్య)	888,890	839	837	842	
376					నల్లావులసూర్యనారాయణ (వెంకయ్య)	888,890	839	837	842	
377					ఐత్తులవిజయకుమార్ (నరసయ్య)	888,890	839	837	842	
378					నిట్టలసాయిప్రియ (వీరా స్వామి)	888,890	839	837	842	
379					ఇతరులు	888,890	839	837	842	
		మొత్తం	196.455							

2018 భూసేకరణ, పునరావాసము, పున: స్థాపనలో నిష్పాక్షిక నష్ట పరిహారము పొందే హక్కు పారదర్శకత చట్టం (2018 లోని 22 చట్టం) ద్వారా సవరించబడిన విధముగా 2013 భూసేకరణ, పునరావాసము, పున:స్థాపనలో నిష్పాక్షిక నష్ట పరిహారము పొందే హక్కు పారదర్శకత చట్టం (2013 లో 30 వ చట్టం) సెక్షన్ 10 (ఎ) ప్రకారము "గుడ్లూరు మండలము చేవూరు గ్రామము నందు పారిశ్రామిక కారిడార్/పరిశ్రమలు స్థాపించుట"సామాజిక ప్రభావ అంచనా ప్రకటనకు మినహాయింపు ఇవ్వబడ్డమైనది.

సదరు పై తెలిపిన భూ సేకరణకు సంబంధించిన భూముల యందు లభ్యమగు బొగ్గు గనులు, ఖనిజ ఖనిజం, పలక లేక ఇతర ఖనిజములు ఏవేని సదరు భూమి యందు జరుపు త్రవ్వకం సమయములో బయల్పడిన పక్షంలో సదరు భూమిని తీసుకున్న ఉద్దేశ్యము నెరవేరుటకు ఉపయోగాయుక్తమైనంత మేరకు మాత్రమే సదరు ఖనిజములను ఉపయోగించుకొనబడును.

సం/- హరి నారాయణన్.యం,
కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

తెలుగు రాష్ట్రాలకు గోదావరి జలాల పంపిణీకి..
ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయండి


కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి

- జీడబ్ల్యూడీటీ అవార్డు ప్రకారం ఉమ్మడి రాష్ట్ర పరిధిలో గోదావరిలో నీటి లభ్యతను తేల్చాలి
- ఆ అవార్డు, అప్పటి ఒప్పందాల ఆధారంగా ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయింపులు చేయాలి
- దిగువ ప్రాజెక్టుల ఆయకట్టు ప్రయోజనాలను పరిరక్షించేలా నియమావళి రూపొందించాలి
- తెలంగాణ చేపట్టిన కాళేశ్వరం సహా ఇతర ప్రాజెక్టులకు సీడబ్ల్యూసీ అనుమతులను పునఃసమీక్షించాలి
- తెలంగాణ అక్రమంగా చేపట్టిన ప్రాజెక్టులను నిలుపుదల చేసేలా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలి
- కేంద్ర జల్ శక్తి శాఖ కార్యదర్శికి రాష్ట్ర జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి లేఖ

సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్, తెలంగాణల మధ్య గోదావరి జలాల వాటాను తేల్చి, నీటిని పంపిణీ చేయడానికి ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయాలని కేంద్రప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు కేంద్ర జల్ శక్తి శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీకి మంగళవారం రాష్ట్ర జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్ లేఖ రాశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనపై న్యాయసలహా, తెలంగాణ సర్కార్ అభిప్రాయం తీసుకుని కొత్త గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్‌పై కేంద్రం తుది నిర్ణయం తీసుకోనుంది.

కేంద్రానికి రాసిన లేఖలో ప్రధానాంశాలు ఇవీ..

- గోదావరి బేసిన్‌లో మహారాష్ట్ర, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లు ఉన్నాయి. కానీ.. ప్రస్తుత జల వివాదం ఆంధ్రప్రదేశ్, తెలంగాణల మధ్య ఉత్పన్నమైంది. విభజన చట్టం ప్రకారం ఉమ్మడి రాష్ట్రానికి కేటాయించిన గోదావరి జలాలను రెండు రాష్ట్రాలకు పంపిణీ చేయాలి.
- అపెక్స్ కౌన్సిల్ రెండో సమావేశంలో రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు రెండు రాష్ట్రాల మధ్య నీటి కేటాయింపులకు ట్రిబ్యునల్ ఏర్పాటుకు అంగీకరించారు.
- గోదావరిలో 75 శాతం లభ్యత ఆధారంగా నీటి లభ్యతను తేల్చాలి.
- ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయింపులు చేసి.. రెండు రాష్ట్రాల వాటాలు తేల్చాలి. దిగువ రాష్ట్రంలోని ప్రాజెక్టుల ఆయకట్టు హక్కులను పరిరక్షించేలా ఎగువ ప్రాజెక్టుల నిర్వహణ నియమావళిని రూపొందించాలి.
- కాళేశ్వరం ఎత్తిపోతలతో తెలంగాణ చేపట్టిన ఇతర ప్రాజెక్టులకు సీడబ్ల్యూసీ ఇచ్చిన అనుమతులను పునఃసమీక్షించాలి.



- అక్రమంగా చేపట్టిన ప్రాజెక్టుల నిర్మాణాన్ని నిలుపుదల చేసేలా తెలంగాణను ఆదేశిస్తూ.. దిగువ రాష్ట్రం ప్రయోజనాలను పరిరక్షిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలి.
- ఉమ్మడి రాష్ట్ర పరిధిలో జీడబ్ల్యూడీటీ (గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్) అవార్డు ప్రకారం గోదావరిలో నీటి లభ్యతను నిర్ధారించి.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణల వాటాలు తేల్చడానికి ఐఎస్ఆర్‌డబ్ల్యూడీ (అంతర్రాష్ట్ర నదీ జల వివాదాలు) చట్టం -1956 సెక్షన్-4(1) ప్రకారం ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయాలి.
- జీడబ్ల్యూడీటీ అవార్డుతో పాటు విభజన చట్టాన్ని తుంగలో తొక్కి తెలంగాణ సర్కార్ 714.13 టీఎంసీలు వినియోగించుకోవడానికి అక్రమంగా ఏడు ప్రాజెక్టులను నిర్మిస్తుండటాన్ని అనేక సార్లు కేంద్ర జల్ శక్తి శాఖ దృష్టికి తీసుకెళ్లాం.
- ఆ ప్రాజెక్టుల డీపీఆర్‌లను గోదావరి బోర్డు, సీడబ్ల్యూసీ (కేంద్ర జలసంఘం) మదింపు చేసి.. అపెక్స్ కౌన్సిల్ ఆమోదించే వరకూ వాటిని నిలుపుదల చేయాలని కేంద్ర జల్ శక్తి శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ ఆదేశించినా తెలంగాణ సర్కార్ పట్టించుకోలేదు.
- తెలంగాణ ప్రాజెక్టులు పూర్తయితే.. ఆంధ్రప్రదేశ్‌లో ధవళేశ్వరం బ్యారేజ్, పోలవరం ప్రాజెక్టుల ఆయకట్టుపై తీవ్ర ప్రభావం పడుతుంది.
- రెండు రాష్ట్రాల మధ్య వివాదం ఉత్పన్నమైన నేపథ్యంలో విభజన చట్టం ప్రకారం.. 2020, అక్టోబర్ 6న అపెక్స్ కౌన్సిల్ రెండో సమావేశంలో రెండు రాష్ట్రాలు అంగీకరించిన మేరకు ఐఎస్ఆర్‌డబ్ల్యూడీ చట్టం-1956లో సెక్షన్-3 ప్రకారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు గోదావరి జలాలను పంపిణీ చేయాలి.
- జీడబ్ల్యూటీడీ అవార్డు ద్వారాగానీ విభజన చట్టం ద్వారాగానీ రెండు రాష్ట్రాలకు ఇప్పటిదాకా గోదావరి జలాలను ప్రత్యేకంగా కేటాయింపులు చేసిన దాఖలాలు లేవు. కానీ.. తెలంగాణ సర్కార్ విభజన చట్టాన్ని పట్టించుకోకుండా అక్రమంగా కాళేశ్వరం(450 టీఎంసీలు), దేవాదుల మూడో దశ (22 టీఎంసీలు), తుపాకులగూడెం బ్యారేజ్ (100 టీఎంసీలు), సీతారామ ఎత్తిపోతల (100 టీఎంసీలు), వాటర్ గ్రిడ్ (32.58 టీఎంసీలు), లోయర్ పెన్‌గంగపై బ్యారేజ్‌లు (6.55 టీఎంసీలు), రామప్ప లేక్ నుంచి పాకాల లేక్‌కు తరలింపు (3 టీఎంసీలు) ప్రాజెక్టులను చేపట్టింది.

నికర జలాల్లో మిగులు లేకుండానే..

- జీడబ్ల్యూడీటీ అవార్డు ప్రకారం.. రాష్ట్రాల మధ్య జరిగిన ఒప్పందాలను పరిగణనలోకి తీసుకుని.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పరిధిలో గోదావరిలో 70 టీఎంసీల పునరుత్పత్తి జలాలతో పాటు 75 శాతం లభ్యత ఆధారంగా (నికర జలాలు) 1,430 టీఎంసీల లభ్యత ఉంటుందని వ్యాప్కోస్ తేల్చింది.
- ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో ధవళేశ్వరం బ్యారేజ్, నిర్మాణంలో ఉన్న పోలవరం ప్రాజెక్టులకు 659.691 టీఎంసీల కేటాయింపు ఉంది. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు 116.20 టీఎంసీలు అవసరం. అంటే ఆంధ్రప్రదేశ్ డిమాండ్ 775.891 టీఎంసీలు. బేసిన్‌లో దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌కే వరద జలాలపై పూర్తి హక్కు ఉంటుంది.
- తెలంగాణలో ఇప్పటికే పూర్తయిన ప్రాజెక్టుల ద్వారా 471.686 టీఎంసీలను వినియోగించుకుంటున్నారు. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు 178.116 టీఎంసీలు అవసరం. అంటే.. తెలంగాణ డిమాండ్ 649.802 టీఎంసీలు. గోదావరిలో 1,430 టీఎంసీల నికర జలాలు ఉంటాయని వ్యాప్కోస్ అంచనా వేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ డిమాండ్‌లను పరిగణనలోకి తీసుకుంటే.. 1425.693 టీఎంసీలు అవసరం. దీన్ని పరిగణనలోకి తీసుకుంటే గోదావరిలో నికర జలాల్లో మిగులు లేదు.
- గోదావరి నికర జలాల్లో మిగులు లేకున్నా సరే.. 714.13 టీఎంసీలను తరలించేలా తెలంగాణ సర్కార్ ఏకపక్షంగా అక్రమంగా ఏడు ప్రాజెక్టులు చేపట్టింది. ఈ ప్రాజెక్టులు పూర్తయితే దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ హక్కులకు విఘాతం కలుగుతుంది.
- గోదావరి జలాల వినియోగం, పంపిణీపై రెండు రాష్ట్రాల మధ్య ఒప్పందం లేకపోయినా తెలంగాణ సర్కార్ కాళేశ్వరం ప్రాజెక్టును 2015లో చేపట్టింది. ఈ నేపథ్యంలో ఆ ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వొద్దని అనేకసార్లు కోరినా పెడచెవిన పెట్టి.. 2018, జూన్ 6న కాళేశ్వరం ప్రాజెక్టుకు సీడబ్ల్యూసీ అనుమతి ఇచ్చింది.
- అంతర్రాష్ట్ర జల వివాదం అంశాన్ని పరిగణనలోకి తీసుకున్నాకే ప్రాజెక్టు అథారిటీ ఆ ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వాలి. ఆంధ్రప్రదేశ్ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా కాళేశ్వరం ప్రాజెక్టుకు సీడబ్ల్యూసీ ఇచ్చిన అనుమతి చెల్లదు.

అభ్యంతరాలను అపోహలుగా తోసిపుచ్చలేం: సుప్రీంకోర్టు

కృష్ణా ట్రిబ్యునల్ టీవోఆర్‌పై స్టే విధించాలన్న ఏపీ పిటిషన్ వాయిదా

సాక్షి, న్యూఢిల్లీ: అభ్యంతరాలను అపోహలుగా తోసిపుచ్చలేమని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. కృష్ణా ట్రిబ్యునల్-2కు కొత్తగా నిర్దేశించిన విధి విధానాల (టీవోఆర్)ను వ్యతిరేకిస్తూ ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. కేంద్ర జల్ శక్తి శాఖ అక్టోబర్ 6న కృష్ణా ట్రిబ్యునల్-2కు కొత్తగా నిర్దేశించిన విధి విధానాలపై తదుపరి చర్యలు లేకుండా నిలుపుదల చేయాలంటూ ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ విచారణను సుప్రీంకోర్టు వాయిదా వేసింది. ఈ పిటిషన్ మంగళవారం జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం ముందుకొచ్చింది. తెలంగాణ తరఫు సీనియర్ న్యాయవాది సీఎస్ వైద్యనాథన్ వాదనలు వినిపిస్తూ.. జల వివాదాలపై నిర్ణయం తీసుకునే అధికారం జల వివాదాల ట్రిబ్యునల్‌కే ఉందని, ఏపీ ప్రభుత్వం పిటిషన్‌లో లేవనెత్తిన అంశాలు ఆర్టికల్ 262 పరిధిలోకి వస్తాయన్నారు. ఆర్టికల్ 32 కింద కాకుండా ఆర్టికల్ 131 ప్రకారం పిటిషన్ దాఖలు చేయాల్సిందని వైద్యనాథన్ పేర్కొన్నారు. పిటిషన్‌కు మెయింటైనబిలిటీ లేదంటూ అభ్యంతరాలను అపోహలుగా తోసిపుచ్చలేమని జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. ఈ పిటిషన్‌పై తెలంగాణ, కేంద్ర ప్రభుత్వాలు తమ తమ ప్రాథమిక అభ్యంతరాలను కౌంటర్ అఫిడవిట్‌లో పేర్కొనాలని జస్టిస్ సూర్యకాంత్ సూచించారు. ఏపీ ప్రభుత్వం తరఫు సీనియర్ న్యాయవాది జైదీప్ గుప్తా వాదనలు వినిపిస్తూ.. తెలంగాణ న్యాయవాది మెరిట్స్‌లోకి వెళ్తున్నారని, ఆ అవసరం లేదని, ట్రిబ్యునల్ టీవోఆర్‌పై స్టే విధించాలని కోరారు. ఈ సమయంలో కేంద్రం తరఫు న్యాయవాది వారం రోజులు గడువు ఇస్తే అభిప్రాయం చెబుతామని ధర్మాసనాన్ని కోరారు. మెరిట్స్‌పై వాదించడానికి సిద్ధంగా ఉన్నామని, స్టే విధించొద్దని వైద్యనాథన్ కోరగా.. అయితే తాము కూడా మెరిట్స్‌పై వాదనకు సిద్ధమేనని ఏపీ ప్రభుత్వం తరఫు సీనియర్ న్యాయవాది జైదీప్ గుప్తా పేర్కొన్నారు. అనంతరం తెలంగాణ, కేంద్రం కౌంటర్ దాఖలు చేయడానికి రెండు వారాలు గడువు ఇస్తూ ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. ట్రిబ్యునల్ కార్యకలాపాలు కొనసాగడం అనేది కోర్టు తుది తీర్పునకు లోబడి ఉండాలని స్పష్టం చేసింది. తదుపరి విచారణ ట్రిబ్యునల్ ఇప్పటికే దాఖలైన ఇతర పిటిషన్లతో కలిపి ఈ నెల 29న చేపడతామని ధర్మాసనం పేర్కొంది.

ఐఆర్‌సీటీసీ ఆధ్వర్యంలో 'సప్త జ్యోతిర్లింగ దర్శన్'

రైల్వేస్టేషన్ (విజయవాడ పశ్చిమ): ఐఆర్‌సీటీసీ ఆధ్వర్యంలో ఈ నెల 18న సప్త జ్యోతిర్లింగ దర్శన యాత్ర ప్రత్యేక పర్యాటక రైలు నడపనున్నారు. ఈ విషయాన్ని ఐఆర్‌సీటీసీ జేజీఎం డీఎస్‌జీపీ కిశోర్ మంగళవారం విజయవాడ రైల్వేస్టేషన్‌లోని ఐఆర్‌సీటీసీ కార్యాలయంలో విలేకరులకు చెప్పారు. ఈ యాత్రతో పాటు స్టాట్యూ ఆఫ్ యూనిటీ పేరుతో ఏపీ, తెలంగాణలోని యాత్రికుల కోసం ప్రత్యేక రైలు నడపనున్నట్లు తెలిపారు. విజయవాడ నుంచి బయలుదేరే ఈ రైలుకు ఖమ్మం, కాజీపేట, సికింద్రాబాద్, నిజామాబాద్, నాందేడ్, పూర్ణ స్టేషన్లలో ఆగనుంది. 12 రాత్రులు, 13 పగళ్లు సాగే ఈ యాత్రలో ఉజ్జయిని, మహాకాళేశ్వర దేవాలయం, ఓంకారేశ్వర జ్యోతిర్లింగ దర్శనం, స్టాట్యూ ఆఫ్ యూనిటీ, ద్వారకాదీస్ దేవాలయం, నాగేశ్వర్ జ్యోతిర్లింగం, సోమనాథ్ జ్యోతిర్లింగం, త్రయంబకేశ్వర్ జ్యోతిర్లింగం, నాసిక్, భీమశంకర్ జ్యోతిర్లింగం దర్శనం, గ్రిషినేశ్వర్ జ్యోతిర్లింగ దర్శనం తదితర పుణ్యక్షేత్రాలు, పర్యాటక, చారిత్రక ప్రదేశాలను దర్శించుకోవచ్చు. యాత్రలో ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజన సదుపాయం, పర్యాటక ప్రదేశాలను దర్శించుకునేందుకు రోడ్డు మార్గంలో రవాణా సదుపాయం, రాత్రుళ్లు బస ఏర్పాట్లు ఉంటాయి. 3 కేటగిరీల్లో ఉండే ఈ ప్యాకేజీలో ఒక్కొక్కరికి ఎకానమీ (స్లీపర్ క్లాస్) రూ. 21,000, స్టాండర్డ్ (3 ఏసీ) రూ.32,500, కంఫర్ట్ (2 ఏసీ) రూ. 42,500 ధరగా నిర్ణయించారు. ఆసక్తి ఉన్నవారు ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్ లేదా విజయవాడ కార్యాలయం 8287932312, 9281495848 నంబర్లకు సంప్రదించాలి.



దర్శన్ యాత్ర ప్యాకేజీ పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఐఆర్‌సీటీసీ జేజీఎం డీఎస్‌జీపీ కిశోర్ తదితరులు

ఎన్జీ రంగా వర్సిటీ అపరాల విభాగానికి అవార్డు

ముంబైలో ఏఐసీఆర్‌పీ వార్షిక సమావేశంలో ప్రదానం



శాస్త్రవేత్తలను అభినందిస్తున్న వీసీ శారదా జయలక్ష్మి

సాక్షి, అమరావతి: ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం అనుబంధంగా గుంటూరు లాంలో ఉన్న ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంలోని అపరాల విభాగానికి సర్టిఫికెట్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ అండ్ బెస్ట్ సెంటర్ అవార్డు వరించింది. ముంబైలో జరిగిన ఏఐసీఆర్‌పీ పల్సస్ వార్షిక గ్రూప్ మీటింగ్‌లో ఈ మేరకు అవార్డులను ప్రదానం చేశారు. గడచిన పదేళ్లలో మూడు మినుము రకాలు (ఎల్బీజీ 787, ఎల్బీజీ 884, ఎల్బీజీ 630), నాలుగు పెసర రకాలు (ఎల్బీజీ 574, ఎల్బీజీ 607, ఎల్బీజీ 600, ఎల్బీజీ 630) రకాలను అభివృద్ధి చేశారు. అధిక దిగుబడి, పల్లాకు తెగులును తట్టుకుని వరి తర్వాత అత్యధిక విస్తీర్ణంలో సాగు చేసే, మెట్ట సాగుకు అనుకూలమైన అపరాలుగా ఇవి గుర్తింపు పొందాయి. మినుములో 100 శాతం, పెసరలో 142 శాతం దిగుబడులు పెరగడానికి ఇవి ఎంతగానో దోహదపడ్డాయి. మరో వైపు పురుగులు, తెగుళ్ల యాజమాన్యం, డ్రోన్స్ సహాయంతో మందులను పిచికారీ చేయడం, కలుపును సమర్థంగా నియంత్రించడం, పైపాటుగా పోషకాలను అందించడం ఈ విభాగ శాస్త్రవేత్తల కృషి ఫలితంగా సాధించినవే. అపరాల విభాగానికి వచ్చిన అవార్డులతో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం అధిపతి డాక్టర్ జీఎంవీ ప్రసాదరావు, అపరాల విభాగం అధిపతి డాక్టర్ ఎంవీ రమణ ఇతర శాస్త్రవేత్తల బృందం మంగళవారం యూనివర్సిటీ వీసీ డాక్టర్ ఆర్ శారదా జయలక్ష్మిని కలిశారు. ఈ సందర్భంగా వారి కృషిని వీసీ శారదా జయలక్ష్మి అభినందించారు. భవిష్యత్‌లో కూడా ఇదే రీతిలో మరిన్ని కొత్త రకాలను అభివృద్ధి చేయడంతో పాటు రైతులకు ఉపయోగపడే రీతిలో పరిశోధనలు సాగించాలని ఆమె సూచించారు.

తెనాలి వైద్యురాలికి ప్రతిష్టాత్మక అవార్డు



డాక్టర్ విష్ణుదీప్తి

తెనాలి: తమిళనాడు రాష్ట్రం చెన్నైలోని మెడికల్ రీసెర్చ్ ఫౌండేషన్ బెస్ట్ ఔట్‌గోయింగ్ ఫెలో ఇన్ సబ్ స్పెషాలిటీ-2023గా ప్రతిష్టాత్మక 'జయాబెన్ చమన్‌లాల్‌షా ఎండోమెంట్ అవార్డు'కు గుంటూరు జిల్లా తెనాలికి చెందిన కంటి శస్త్రచికిత్స నిపుణురాలు డాక్టర్ విష్ణుదీప్తి నారాయణం ఎంపికయ్యారు. ఈ అవార్డును ఆమె చెన్నైలోని శంకర నేత్రాలయలోని వీడీ స్వామి ఆడిటోరియంలో ఈ నెల 18న జరిగే కార్యక్రమంలో అందుకోనున్నారు. విష్ణుదీప్తి కోనసీమ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో ఎంబీబీఎస్ (2005-11) చదివారు. ఎస్ఆర్ఎం వర్సిటీలో ఎంఎస్‌లో చేరి, ఆప్తమాలజీలో రెసిడెన్సీ చేశారు. పలు సబ్జెక్టుల్లో డిస్టింక్షన్ సాధించారు. శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రిలో మెడికల్ రెటీనాలో ఫెలోషిప్, శంకర నేత్రాలయలో యువెటిస్‌లో ఫెలోషిప్ పూర్తిచేశారు. ఎంఎస్‌లో ఉత్తమ పత్రసమర్పణ అవార్డునూ పొందారు. కాగా, విష్ణుదీప్తి భర్త విశాఖకు చెందిన గోరంట్ల సురేష్ కూడా వైద్యవృత్తిలోనే ఉన్నారు. విష్ణుదీప్తిని ఆమె తల్లి తెనాలిలోని ప్రముఖ వైద్యురాలు, శారద సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకురాలు డాక్టర్ డి.శారద తదితరులు అభినందించారు.

ఆ పార్టీలను భూస్థాపితం చేస్తాం..

1,136వ రోజు రిలే దీక్షల్లో బహుజన పరిరక్షణ సమితి నేతలు



రిలే దీక్షల్లో బహుజన పరిరక్షణ సమితి నేతలు

తాడికొండ : బహుజన హక్కులను హరించాలనుకున్న పార్టీలను భూస్థాపితం చేస్తామని బహుజన పరిరక్షణ సమితి నేతలు హెచ్చరించారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం తాళ్లాయపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు జంక్షన్‌లో మూడు రాజధానులకు మద్దతుగా బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో 1,136వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షల్లో మంగళవారం పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కొంతమంది కులవాదులు ఏపీలో బహుజనుల హక్కులను హరించడమే లక్ష్యంగా పెట్టుకుని తప్పుడు కేసులతో వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కుల వాదం ముసుగులో పేదలను ఆర్థికంగా బలోపేతం కాకుండా అణగదొక్కి అన్ని రంగాల్లో వారే ఆధిపత్యం చెలాయించేందుకు చేస్తున్న అరాచకాల కారణంగా బహుజనులు నేటికీ ఆర్థికంగా నిలదొక్కుకోలేని పరిస్థితి నెలకొందన్నారు. రాష్ట్రంలో దోపిడీ చేయడమే లక్ష్యంగా అధికారం కోసం పాకులాడుతున్న బాబు అండ్ కో.. వ్యవస్థలను సైతం మేనేజ్ చేస్తూ శిక్షల నుంచి తప్పించుకు తిరగాలనుకోవడం దుర్మార్గం కాదా అని ప్రశ్నించారు. సామాన్యుడికో న్యాయం బాబుకో న్యాయం ఉండకూడదని, తమ హక్కులను హరిస్తున్న వారికి ఓటుతో బుద్ధి చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బహుజన పరిరక్షణ సమితి నేతలు పులి దాసు, బేతపూడి సాంబయ్య, ఈపూరి ఆదాం, మాదిగాని గురునాథం, నూతక్కి జోషి తదితరులు పాల్గొన్నారు.

తిరుమల తరహాలో పద్మావతి అమ్మవారి వాహన సేవలు

టీటీడీ చైర్మన్ భూమన వెల్లడి



ఆలయ గోపురాన్ని నీటితో శుద్ధి చేస్తున్న భూమన తదితరులు

చంద్రగిరి: తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవ వాహన సేవల తరహాలో తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి వాహన సేవలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి చెప్పారు. తిరుపతి జిల్లా తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో మంగళవారం చేపట్టిన కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం (ఆలయ శుద్ధి)లో పాల్గొన్న అనంతరం భూమన మీడియాతో మాట్లాడారు. బ్రహ్మోత్సవాలకు ముందుగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కార్యక్రమాన్ని చేపట్టడం ఆనవాయితీ అని చెప్పారు. నవంబర్ 9న అంకురార్పణ, 10న ధ్వజారోహణంతో అమ్మవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని చెప్పారు. 14న గజవాహన సేవ, 18న పంచమీతీర్థం నిర్వహించనున్నట్లు చెప్పారు. కాగా, అమ్మవారి ఆలయానికి భూమన చేతుల మీదుగా భక్తులు 15 పరదాలను విరాళంగా అందించారు. హైదరాబాద్‌కు చెందిన స్వర్ణ కుమార్ రెడ్డి 11, గుంటూరుకు చెందిన అరుణ్ కుమార్, పద్మావతి, తిరుచానూరుకు చెందిన పవిత్ర, రజిని ఒక్కొక్కటి చొప్పున పరదాలను విరాళమిచ్చారు. టీటీడీ బోర్డు సభ్యులు యానాదయ్య, నాగసత్యం, సుబ్బరాజు, జేఈవో వీరబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

మరో 4 జిల్లాల్లో ప్రైమ్ రిజిస్ట్రేషన్లు

నంద్యాల, విశాఖ, అనకాపల్లి, తిరుపతి జిల్లాల్లో ప్రారంభం

ఇప్పటికే కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో విజయవంతంగా నిర్వహణ



సాక్షి, అమరావతి: తమ ఆస్తుల రిజిస్ట్రేషన్లను ప్రజలు సులభంగా చేసుకునేలా ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త విధానం కార్డ్ ప్రైమ్ మరో 4 జిల్లాల్లో ప్రారంభమైంది. నంద్యాల, విశాఖ, అనకాపల్లి, తిరుపతి జిల్లాల్లోని 51 సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో సోమవారం నుంచి ఈ విధానంలోనే రిజిస్ట్రేషన్లు నిర్వహిస్తున్నారు. గత రెండు నెలల నుంచి కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లోని 24 సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో ఈ విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారు. అక్కడ విజయవంతంగా రిజిస్ట్రేషన్లు జరుగుతుండటంతో దశల వారీగా మిగిలిన అన్ని జిల్లాల్లో ప్రారంభిస్తున్నారు. ఈ నెల 14న శ్రీకాకుళం, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు, వైఎస్సార్, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఈ విధానాన్ని అమలు చేయడం ప్రారంభించనున్నారు. దశల వారీగా ఈ నెలాఖరుకల్లా అన్ని జిల్లాల్లో కొత్త రిజిస్ట్రేషన్ల విధానాన్ని అమలు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

ఇకపై ఈ–సిగ్నేచర్‌తోనే..

ప్రస్తుతం డాక్యుమెంట్‌లో ఆస్తి యజమాని సంతకాలు పెట్టే విధానాన్ని కొనసాగిస్తున్నా త్వరలో ఈ–సిగ్నేచర్‌ను మాత్రమే అనుమతించనున్నారు. సబ్ రిజిస్ట్రార్ సంతకాలు ఇప్పటికే ఈ–సైన్ల ద్వారా జరుగుతున్నాయి. రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాత వ్యవసాయ భూములైతే ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకోవడానికి తహశీల్దార్ ఆఫీసుకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. రిజిస్ట్రేషన్ పూర్తవగానే ఆటోమేటిక్‌గా మ్యుటేషన్ కూడా కొత్త విధానంలో జరిగిపోతుంది. రిజిస్టర్ అయిన డాక్యుమెంట్లను సంబంధిత సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు, గ్రామ, వార్డు సచివాలయాలు, మీ–సేవా కేంద్రాలు, సీఎస్‌సీ కేంద్రాల్లో ఎక్కడైనా తీసుకోవచ్చు.

అవగాహన లేకే 'జిరాక్సుల' ప్రచారం

కొత్త రిజిస్ట్రేషన్ల విధానంలో ప్రజల డాక్యుమెంట్లను వారికివ్వకుండా జిరాక్సులు మాత్రం వారికిచ్చి, ఒరిజినల్ డాక్యుమెంట్లను సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లోనే ఉంచుతారనే ప్రచారంపై స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ కమిషనర్ అండ్ ఐజీ వి.రామకృష్ణ స్పందించారు. లక్షల డాక్యుమెంట్లను దాచిపెట్టేటన్ని బీరువాలు, కప్‌బోర్డులు తమ ఆఫీసుల్లో లేవన్నారు. జిరాక్సుల ప్రచారం అపోహ మాత్రమేనని, అవగాహన లేకుండా ఇలాంటి ప్రచారాలు చేయడం తగదన్నారు.

బీసీ విరోధి సర్కార్!

సాక్షి, హైదరాబాద్: తెలంగాణలో గత తొమ్మిదేళ్లలో బీసీ, ఎస్సీ, ఎస్టీల వ్యతిరేక పాలన సాగిందని.. నవంబర్ 30న ఈ బీసీ వ్యతిరేక సర్కారును ఊడబెరికే సువర్ణ అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. బీఆర్‌ఎస్ అధికారానికి రావడానికి పెద్ద పెద్దహామీలు ఇచ్చిందని.. రైతులకు రూ.లక్ష రుణ మాఫీ, డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామని చెప్పి పూర్తిస్థాయిలో అమలు చేయలేదని మండిపడ్డారు. తెలంగాణలోని అన్నివర్గాలు మార్పు కోరుతున్నాయని.. అది నెరవేరుతుందన్న విశ్వాసం తమకు ఉందని చెప్పారు. మంగళవారం ఎల్‌బీ స్టేడియంలో రాష్ట్ర బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'బీసీ ఆత్మగౌరవ సభ'లో ప్రధాని మోదీ మాట్లాడారు. తొలుత సమ్మక్క–సారలమ్మ, యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి వారిని స్మరించుకున్నారు. 'నా కుటుంబ సభ్యులారా..' అంటూ తెలుగులో ప్రసంగాన్ని ప్రారంభించి తర్వాత హిందీలో కొనసాగించారు. ''తెలంగాణ ఉద్యమం నీళ్లు, నిధులు, నియామకాల కోసమే జరిగింది. వీటి విషయంలో బీఆర్‌ఎస్ మోసం చేసింది. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఎందరో అమరులయ్యారు. కానీ వారి ఆకాంక్షలు నెరవేరలేదు. స్వరాష్ట్రంలో బీసీలను మోసం చేశారు. వారి ఆకాంక్షలను కేసీఆర్ సర్కార్ పట్టించుకోలేదు. తెలంగాణలో నిజమైన అభివృద్ధి కనిపించడం లేదు. ఇప్పుడు తెలంగాణలో మార్పు తుఫాను కనిపిస్తోంది.

యువతకు విశ్వాస ఘాతుకం చేశారు

తెలంగాణ ప్రభుత్వం యువత విషయంలో తీవ్రంగా విశ్వాస ఘాతుకానికి పాల్పడింది. టీఎస్‌పీఎస్సీ పరీక్షల కోసం తొమ్మిదేళ్లుగా కష్టపడుతున్న నిరుద్యోగ యువతను మధ్యపెట్టి మోసం చేసింది. పోటీ పరీక్షలకు సిద్ధమైన యువత జీవితాలను పేపర్ల లీకేజీతో దుర్భరం చేసింది. కనీసం నిరుద్యోగ భృతి హామీని అయినా అమలు చేయలేదు. అలాంటి బీఆర్‌ఎస్‌ను ఇంటికి పంపాలా.. వద్దా?

అవినీతిపై విచారణ జరుగుతుంది

తెలంగాణలో చోటుచేసుకున్న అవినీతిపై దర్యాప్తు సంస్థలు విచారణ జరిపి తీరుతాయి. ప్రజాధనాన్ని లూటీ చేసినవారి నుంచి దానిని తిరిగి రాబడతాం. ఢంకా భజాయించి మరీ చెప్తున్నా. ఇది మోదీ గ్యారంటీ. బీఆర్‌ఎస్ నేతల్లో అహంకారం చాలా పెరిగింది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో అహంకారి సీఎంకు ప్రజలు ఓట్లతో జవాబు చెప్పారు. దాంతో నాపై తిట్ల దండకం అందుకున్నారు. ఎన్నో విమర్శలు చేశారు. బీఆర్‌ఎస్ అవినీతి, అక్రమాల్లో ఢిల్లీ మద్యం కుంభకోణం కూడా ముడిపడి ఉంది. అవినీతి తారస్థాయికి చేరుకోవడంతో దర్యాప్తు సంస్థలు విచారణ ప్రారంభించాయి.

మీరు ఆశీర్వదిస్తే బీసీ సీఎం అవుతారు

2014లో ఇదే మైదానంలో జరిగిన నా సభకు టికెట్లు కొని మరీ ప్రజలు హాజరయ్యారు. మోదీ ప్రధాని అయ్యేందుకు ఎల్బీ స్టేడియం కీలకంగా మారింది. అప్పుడు మీ ఆశీర్వాదంతోనే ప్రధాని అయ్యాను. దేశాభివృద్ధికి గట్టి పునాది పడింది. ఈ సభకు వచ్చిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలను చూస్తుంటే కుటుంబ సభ్యుల మధ్య ఉన్నట్టు అనిపిస్తోంది. తెలంగాణ ప్రజలు బీజేపీపై విశ్వాసంతో ఉన్నారు. మీ ఆశీర్వాదంతో త్వరలో తెలంగాణలోనూ బీజేపీ బీసీ వ్యక్తి సీఎం అవుతారు. తెలంగాణ వేగంగా అభివృద్ధి చెందాలంటే యువత, రైతులు, తదితర అన్ని వర్గాలకు మేలు జరగాలంటే బీజేపీ డబుల్ ఇంజన్ సర్కారుతోనే సాధ్యం అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

చంద్రబాబు దళిత వ్యతిరేకి

- టీడీపీ పాలనలో దళితులపై ఎన్నో అరాచకాలకు పాల్పడ్డారు
- హోం మంత్రి తానేటి వనిత మండిపాటు



కొవ్వూరు: టీడీపీ అధినేత చంద్రబాబే పెద్ద దళిత వ్యతిరేకి అని హోం మంత్రి తానేటి వనిత అన్నారు. టీడీపీ హయాంలో దళితులపై ఎన్నో అరాచకాలు, దాడులు జరిగాయని.. కానీ చంద్రబాబు ఎలాంటి చర్యలు తీసుకోకుండా పంచాయితీలు చేశారని మండిపడ్డారు. ఇప్పుడు కంచికచర్ల ఘటనలో నిందితులను అరెస్టు చేసినా దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరులో మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడారు. ఎన్టీఆర్ జిల్లా కంచికచర్లకు చెందిన శ్యామ్‌కుమార్‌పై దాడికి పాల్పడిన ఆరుగురు నిందితులను 48 గంటల్లోనే అరెస్టు చేసి.. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామని చెప్పారు. అయినప్పటికీ టీడీపీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వంపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీ చేపట్టిన సామాజిక సాధికార యాత్రకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలతో పాటు ప్రజల నుంచి వస్తున్న విశేష స్పందన చూసి టీడీపీ నేతలు తట్టుకోలేకపోతున్నారని విమర్శించారు. విద్యార్థుల గొడవకు రాజకీయ రంగు పులిమి లబ్ధి పొందేందుకు టీడీపీ ప్రయత్నిస్తోందని దుయ్యబట్టారు. గతంలో సీఎం హోదాలో ఉన్న చంద్రబాబు దళితుల్లో ఎవరైనా పుట్టాలని కోరుకుంటారా అంటూ అవహేళన చేశారని గుర్తు చేశారు. ఈ వ్యాఖ్యలను దళిత జాతి ఎప్పటికీ మరచిపోదన్నారు. చంద్రబాబు పాలనలో దళితులపై ఎన్నో అరాచకాలు, దాడులు, అత్యాచారాలు జరిగాయని.. మహిళా ప్రజాప్రతినిధులపై దాడులకు ఒడిగట్టారని గుర్తు చేశారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు దళిత మహిళ కడుపుపై బూటు కాలుతో తన్నారని, అటువంటి నీచ సంస్కృతి టీడీపీదేనని విమర్శించారు. ఇప్పుడు రాజకీయ స్వప్రయోజనాల కోసం దళితులపై కపట ప్రేమ చూపిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకుని సీఎం జగన్‌పై బురద జల్లడం వంటి నీచ రాజకీయాలు మానుకోవాలని వనిత హితవు పలికారు.

లోకేశ్.. కన్ను, కాలు బాగోలేదంటేనే
నీ బాబుకు బెయిలొచ్చింది

- మీ పాపాలే మిమ్మల్ని వెంటాడుతున్నాయి
- కోర్టుల్లో నిజాయితీ నిరూపించుకోవడం మాని వీధుల్లో రంకెలెందుకు?
- గృహ నిర్మాణ మంత్రి జోగి రమేష్

సాక్షి, అమరావతి: కన్ను, కాలు బాగోలేదని చెప్పుకుంటే అవినీతి చంద్రబాబుకు బెయిల్ వచ్చిందనే విషయాన్ని ఆయన తనయుడు లోకేశ్ తెలుసుకుంటే మంచిదని గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ పేర్కొన్నారు. ఆయన మంగళవారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. జీరో లోకేశ్.. రియల్ హీరో సీఎం జగన్‌పై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. బాబు అరెస్టుపై ఆయన కుటుంబం వీధుల్లోకి వచ్చి రంకెలేయడం కంటే.. కోర్టుల్లో నిజాయితీని నిరూపించుకుంటే ప్రజలు హర్షిస్తారన్నారు. తన తండ్రి చంద్రబాబు చేసింది రూ.పదుల కోట్ల అవినీతి కాదని.. రూ.వేల కోట్ల అవినీతి అని తెలుసుకుంటే బాగుంటుందని అన్నారు.

లోకేశ్ ఏడుపు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు

నారా లోకేశ్ మంగళవారం రాజ్‌భవన్ దగ్గర గుక్కపట్టి ఏడుస్తూ కనిపించారని.. ఆయనతోపాటు టీడీపీలో తలపండి రాలిపోవడానికి సిద్ధంగా ఉన్న నాయకులూ ఏడ్చారని మంత్రి రమేష్ ఎద్దేవా చేశారు. 'నోట్లో వేలు పెడితే కొరకలేని చంద్రబాబును అన్యాయంగా అక్రమంగా అరెస్టు చేశారని.. జైలులో పెట్టి బెయిల్ రాకుండా చేస్తున్నారని లోకేశ్ మాపై పడి ఏడ్చారు. ఆయన మాటలు విని ప్రజలంతా నవ్వుకుంటున్నారు. నాడు అధికారంలో ఉన్నప్పుడు ఖూనీ చేసిన ప్రజాస్వామ్యం, రాజ్యాంగం విలువల గురించి వీళ్లు ఇప్పుడు మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు' అని మంత్రి పేర్కొన్నారు. నాడు అధికార మదంతో చేసిన పాపాలే నేడు బాబు కుటుంబాన్ని వెంటాడుతున్నాయనే విషయాన్ని లోకేశ్ తెలుసుకోవాలన్నారు.

తండ్రికి తిండి పెట్టని ఘనత పురందేశ్వరిది

వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ నేత విజయసాయిరెడ్డి



సాక్షి ,అమరావతి: ఎన్టీఆర్ ఇంటికి పది అడుగుల దూరంలో ఉండికూడా ఆయనకు ఏనాడు ఒక్క ముద్ద కూడా అన్నం పెట్టని ఘనత బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరిదని వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ నేత, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వేణుంబాక విజయసాయిరెడ్డి ఎద్దేవా చేశారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వయసు మీరిన సమయంలో అనారోగ్యంతో బాధపడుతున్న ఎన్టీఆర్ నుంచి చంద్రబాబుతో కలిసి అధికారాన్ని లాక్కున్న పురందేశ్వరి, ఆమె భర్త వెంకటేశ్వరరావు చివరకు ఆయనను నిర్దాక్షిణ్యంగా కిందకు లాగి పడేశారని ధ్వజమెత్తారు. శత్రువుకు కూడా ఇలాంటి కూతుళ్లు పుట్టాలని ఎవరూ కోరుకోరని వ్యాఖ్యానించారు.

కేంద్రమంత్రిగా చేసిందేమిటి!

ఎనిమిదేళ్లపాటు కేంద్ర మంత్రిగా పనిచేసిన పురందేశ్వరి డబ్బు వ్యామోహంతో వ్యవహరించడం తప్ప దేశానికి, రాష్ట్రానికి చేసిందేమీ లేదని విజయసాయిరెడ్డి విమర్శించారు. మానవ వనరుల, వాణిజ్య శాఖల సహాయ మంత్రిగా ప్రజలకు పనికొచ్చే ఏ చిన్న పని కూడా ఆమె చేయలేదన్నారు. ఆమె దృష్టంతా పైరవీలు, సంపాదనపైనే పెట్టారని పేర్కొన్నారు. పురందేశ్వరి ఎప్పుడూ కులం, కుటుంబం చుట్టే రాజకీయాలు చేస్తారన్నారు. నదులన్నీ సముద్రంలో కలిసినట్టు ఆమె ప్రతి కదలిక, ఆలోచన అంతా స్వార్థ ప్రయోజనాలే అని.. ఆమె అంతిమ లక్ష్యం కుల ఉద్ధరణేనని పేర్కొన్నారు. పురందేశ్వరికి సిద్ధాంతం, విధానం, ప్రవర్తన, వ్యక్తిత్వం, సమాజ హితం, మంచి, స్నేహం, ధర్మం, న్యాయం ఏవీ లేవని మండిపడ్డారు. పురందేశ్వరి ఒకసారి పోటీ చేసిన స్థానం నుంచి మళ్లీ బరిలోకి దిగరన్నారు. వైఎస్సార్ హవాలో కాంగ్రెస్ పార్టీ టికెట్‌పై బాపట్ల, విశాఖపట్నంలో బయటపడ్డారని, బీజేపీలో చేరాక రాజంపేట నుంచి పోటీ చేసి 1.75 లక్షల ఓట్ల తేడాతో చిత్తుగా ఓడిపోయారని ఆయన గుర్తు చేశారు.

జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము, నెల్లూరు

ఆర్.సి.జి2/2457/2022 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము తేది: 07-11-2023

ఫారము–7

(విభాగం 19(1) మరియు నియమము 25(1) మేరకు)

(భూసేకరణలో న్యాయపరమైన పరిహారం, పారదర్శకత, పునరావాసం మరియు పున: స్థాపన చట్టం 2013 (నెం: 30/2013)

దిక్లరేషను

ఈ క్రింద షెడ్యూల్ లో నిర్దిష్ట పరచిన శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, గుడ్లూరు మండలము, రావూరు గ్రామములో వున్న భూముల విస్తీర్ణము ఎ.76.73 సెంట్లు భూమి ప్రజాహిత కార్యాలకు అనగా ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు, కాకినాడ వారు గుడ్లూరు మండలము రావూరు గ్రామము నందు పారిశ్రామిక కూడలి/పరిశ్రమలు స్థాపించుట కొరకు భూములు అవసరమై వున్నవని, శ్రీయుత జిల్లా కలెక్టర్, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, వారు భావించివున్నారు. భూములు ప్రజా ప్రయోజనార్థం సేకరించుటలో ఆసక్తిగల వ్యక్తుల ఆక్షేపణలు మరియు వాటిని చట్టం 13 విభాగం 15 ప్రకారం విచారించిన పిమ్మట ఈ క్రింది షెడ్యూల్ లోని భూములు సేకరించుటకు జిల్లా కలెక్టరు వారు తృప్తి చెందివున్నారు. ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు, కాకినాడ వారు భూసేకరణ కు కావలసిన మొత్తమును డిపాజిట్ చేసివున్నందున, న్యాయమైన పరిహారం, పారదర్శకత, పునరావాసం మరియు పునఃస్థాపన చట్టం 2013 లోని విభాగము 19 (1) మేరకు ఈ క్రింది డిక్లరేషను చేయుచున్నారు.

దిక్లరేషను

ఈ క్రింది షెడ్యూలు నందు కనబరచిన విస్తీర్ణం 76.73 ఎకరములు గల భూములను, అంతియే గాని, కొంచెం తక్కువ ఎక్కువ గాని, ప్రజాహిత కార్యాలకు అంటే అనగా ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు, కాకినాడ వారు గుడ్లూరు మండలము రావూరు గ్రామము నందు పారిశ్రామిక కూడలి/పరిశ్రమలు స్థాపించుట నిమిత్తము అవసరమైనట్లు న్యాయమైన పరిహారం, పారదర్శకత, పునరావాసం మరియు పునఃస్థాపన చట్టం 2013 లోని విభాగము 19 (1) మేరకు శ్రీయుత జిల్లా కలెక్టర్, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లావారు ప్రకటించుచున్నారు. సదరు భూములకు సంబంధించిన ప్లానును శ్రీ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు, ఆంధ్ర ప్రదేశ్ మారిటైమ్ బోర్డు వారి కార్యాలయములో ఉంచడమైనది. దానిని కార్యాలయ పనివేళలలో, పనిదినములలో తనిఖీ చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా : శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు మండలము : గుడ్లూరు గ్రామము : రావూరు

క్ర. సం.	సర్వే నెం.	పూర్తి విస్తీర్ణం	సేకరించిన విస్తీర్ణం (ఎకరాలు)	భూమి రకం	సంబంధిత ఆసామి పేరు మరియు పట్టాదారు చిరునామా (పట్టాదారు / అనుభవదారు)	సరిహద్దులు ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు,కట్టడములు మరియు ఇతరములు వివరములు
1					చిట్టాబత్తిన వీరబాబు (కొండయ్య)	39	48	58	49	
2	50/1	8.83	8.23	పట్టా	ఇతరులు	39	48	58	49	రొయ్యల చెరువు
3					ముప్పరాజు మధుసూదనరావు (చిన వెంకటసుబ్బయ్య)	39	48	58	49	
4					ముప్పరాజు మధుసూదనరావు (చిన వెంకటసుబ్బయ్య)	50	59	57	48	
5					చాపల బాలాజీ (పెద రాఘవులు)	50	59	57	48	
6	58	4.48	4.07	పట్టా	యం.సురేష్ (మణి)	50	59	57	48	రొయ్యల చెరువు
7					చింతం సందీప్ (పద్మనాభరెడ్డి)	50	59	57	48	
8					ఇతరులు	50	59	57	48	
9					కొండూరు కనకలక్ష్మి (వెంకటేశ్వర్లు)	75	68	60	71,72	
10	73-1	9.02	7.12	పట్టా	ఇతరులు	75	68	60	71,72	రొయ్యల చెరువు
11					మద్రిశేషమ్మ (పోలయ్య)	75	68	60	71,72	
12					ఇతరులు	75	68	60	71,72	
13	107	2.08	2.08	పట్టా	పులి యానాదమ్మ (వెంకటసుబ్బయ్య)	75	68	60	71,72, 74	-
14					పులి యల్లమందయ్య (కోటయ్య)	75	68	60	71,72, 75	
15					పోలుగంగు శ్రీనివాసులు (యల్లమందయ్య)	221	చెరువు	212, 214,	217, 218	
16	216	8.26	3.00	పట్టా	పోలుగంగు వెంకటరమణయ్య (యల్లమందయ్య)	221	చెరువు	212, 214,	217, 218	మామిడి
17					కుట్టుబోయిన పద్మావతి (రత్తయ్య)	221	చెరువు	212, 214,	217, 218	
18					చింతనబోయిన సుజాత (బాలకోటయ్య)	221	చెరువు	212, 214,	217, 218	
19					పోలుగంగు వెంకట సుబ్బయ్య (కోటయ్య)	319	316,317, 311	310	284 , 319	
20	318	9.67	1.67	పట్టా	పోలుగంగు శ్రీనివాసులు (యల్లమందయ్య)	319	316, 317	310	284, 319	బోరుబావి-1
21					గొల్లపోలు లక్ష్మి నరసయ్య (సుబ్బరామయ్య)	319	316, 317	310	284, 319	
22					పోలుగంగు రమణమ్మ (వెంకట సుబ్బయ్య)	319	316, 317	310	284 , 319	
23					గొల్లమూడి బాలసరస్వతి (గోపాల్ రెడ్డి)	455	445	451	410,419	
24					మండే కోటయ్య (వెంకటేశ్వర ప్రసాద్)	455	445	451	410, 419	
25	450	5.15	5.15	పట్టా	మండే మురళీకృష్ణ (వెంకటేశ్వర ప్రసాద్)	455	445	451	410, 419	జామాయిల్
26					మండే పూర్ణచంద్ర రావు (అదేయ్య)	455	445	451	410, 419	
27					మండే. శేషగిరి (వెంకటసుబ్బయ్య)	455	445	451	410, 419	
28					మండే. వేణుగోపాల్రావు (శేషయ్య)	455	445	451	410,419	
29					ఇతరులు	455	445	451	410	
30	510	1.95	1.89	పట్టా	జాగర్లమూడి కమల (వెంకటసుబ్బారావు)	511	503	511	509	మామిడి
31					వల్లభనేని భవాని (గాలి ఉమామహేశ్వరరావు)	511	503	511	509	
32					పిల్లి రామకృష్ణా రెడ్డి (లక్ష్మి రెడ్డి)	514	491	48	515, 512	
33	513-2	3.90	1.62	పట్టా	రాయని రమణమ్మ (రమణయ్య)	514	491	48	515, 512	రొయ్యలచెరువు
34					చాపల ఆదిత్య పాల్ మై.గా.చాపల నాగమణి	514	491	48	515, 512	
35					చాపల కౌసల్య (ఏడుకొండలు)	514	491	48	515	
36					యోలూరు నాగేశ్వరరావు (సుబ్బారాయుడు)	520, 518	516	516	539, 540	
37					ఏలూరి శేషయ్య (పెంచలయ్య)	520, 518	516	516	539, 540	
38	519	3.31	2.04	పట్టా	ఇంద్రకంటి కొండయ్య (ప్రకాశం)	520, 518	516	516	539 , 540	జామాయిల్, చిన్నషెడ్
39					ఏలూరి లక్ష్మమ్మ (వెంకటరత్నం)	520, 518	516	516	539 , 540	
40					ఏలూరి సుశీలమ్మ(కోటేశ్వరరావు)	520, 518	516	516	539 , 540	
41					కిన్నెరా పీటర్ దేవ్ కుమార్ (సైమన్)	520 , 518	516	516	539 , 540	
42	524	1.88	1.28	పట్టా	కొమరిక తిరుపతమ్మ (నాగభూషణం)	526	523	48	525	మామిడి, బోరుబావి-1
43					గొల్ల సంధ్య (మాధవ కుమార్)	526	523	48	525	& సమాధి-1
44					జమ్ము వెంకట్రావు (వెంకటేశ్వర్లు)	534	536	520	561	-
45	535	2.63	2.54	పట్టా	జమ్ము కావమ్మ (శ్రీరాములు)	534	536	520	561	
46					ఇతరులు	534	536	520	561	
47					చల్లా విజయకుమార్ (చిన కోటయ్య)	536	543	538	561	
48	537	4.84	3.98	పట్టా	సల్లా ప్రమీల (కోటేశ్వరరావు)	536	543	538	561	-
49					చల్ల కోటేశ్వరరావు (చిన కోటయ్య)	536	543	538	561	
50					సల్ల వేముల స్వామి (చిన కోటయ్య)	536	543	538	561	
51					జమ్ము మాల్యాద్రి (పెద ఓబులు)	520	540, 541	519	538	
52					చల్ల విజయకుమార్ (చిన కోటయ్య)	520	540, 541	519	538	
53	539	8.12	6.41	పట్టా	సల్ల వేములస్వామి (చిన కోటయ్య)	520	540, 541	519	538	మామిడి, సమాధి-1
54					సల్ల ప్రమీల (కోటేశ్వరరావు)	520	540, 541	519	538	
55					జమ్ము మాల్యాద్రి (పెద ఓబులు)	521	540, 541	519	538	
56					కొమరిక కోటయ్య (రామయ్య)	521	540, 541	519	538	
57					జమ్ము నరశింహం (ఓబులు)	559	552	554	557	
58					జమ్ము కావమ్మ (శ్రీరాములు)	559	552	554	557	
59	555	2.42	1.55	పట్టా	జమ్ము సుధాకర్ (వెంకటేశ్వర్లు)	559	552	554	557	జామాయిల్
60					జమ్ము పుల్లమ్మ (ముత్యాలు)	559	552	554	557	
61					ఇతరులు	559	552	554	557	
62	557	5.03	3.04	పట్టా	ఉంగరాల సాయి అభినవ్ (శ్రీనివాసరావు)	558	556	555, 559	629	జామాయిల్
63					బుర్రి సుజాత (జనార్ధన రావు)	558	556	555, 560	630	
64	559-2	6.02	5.02	పట్టా	ఉంగరాల పుష్పావతి (కృష్ణయ్య)	560	554, 555	561	557, 558	బావి-1,
65					ఇతరులు	560	554, 555	561	557, 558	జామాయిల్
66	605	70.04	16.04	పట్టా	గట్టుపల్లి కళ్యాణి (మణిశర్మ)	రామయపట్నం	608	1	19, 606	రొయ్యల చెరువు

TOTAL 76.73

2018 భూసేకరణ , పునరావాసము, పున: స్థాపనలో నిష్పాక్షిక నష్ట పరిహారము పొందే హక్కు పారదర్శకత చట్టం (2018 లోని 22 చట్టం) ద్వారా సవరించబడిన విధముగా 2013 భూసేకరణ, పునరావాసము, పున:స్థాపనలో నిష్పాక్షిక నష్ట పరిహారము పొందే హక్కు పారదర్శకత చట్టం (2013 లో 30 వ చట్టం) సెక్షన్ 10 (ఎ) ప్రకారము "గుడ్లూరు మండలము రావూరు గ్రామము నందు పారిశ్రామిక కూడలి/పరిశ్రమలు స్థాపించుట "సామాజిక ప్రభావ అంచనా ప్రకటనకు మినహాయింపు ఇవ్వడమైనది.

సదరు పై తెలిపిన భూ సేకరణకు సంబంధించిన భూముల యందు లభ్యమగు బొగ్గు గనులు, యిసుప ఖనిజం, పలక లేక ఇతర ఖనిజములు ఏవేని సదరు భూమి యందు జరుపు త్రవ్వకం సమయములో బయల్పడిన పక్షంలో సదరు భూమిని తీసుకున్న ఉద్దేశ్యము నెరవేరుటకు ఉపయోగాయుక్తమైనంత మేరకు మాత్రమే సదరు ఖనిజములను ఉపయోగించుకొనబడును.

సం/– శ్రీ హరి నారాయణన్.యం, కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు.

పురందేశ్వరి మేక వన్నె పులి

- బీజేపీ అధ్యక్ష పదవిలో కూర్చుని టీడీపీని బతికించేందుకు పాట్లు
- ఏపీ చలన చిత్రాభివృద్ధి సంస్థ చైర్మన్ పోసాని కృష్ణమురళి



సాక్షి, అమరావతి: ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి మేక వన్నె పులి అని ఏపీ చలన చిత్రాభివృద్ధి సంస్థ చైర్మన్ పోసాని కృష్ణమురళి విమర్శించారు. బీజేపీ అధ్యక్ష పదవిలో కూర్చుని టీడీపీని బతికించుకోవడానికి పని చేయడం సిగ్గు చేటన్నారు. ఏపీలో మళ్లీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అధికారంలోకి వస్తారనే విషయం ఖాయమవడంతో పురందేశ్వరిలో భయం మొదలైందన్నారు. అందుకే సీఎం జగన్, ఎంపీ విజయసాయిరెడ్డి బెయిల్ రద్దు చేయాలంటూ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖలు రాశారన్నారు. మంగళవారం ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ.. 'పురందేశ్వరి నిజ స్వరూపం తెలిస్తే సీజేఐ కూడా నివ్వెరపోతారు. తన తమ్ముడు బాలకృష్ణ మహిళలను కుసంస్కారంతో మాట్లాడితే సంతోషిస్తుంది. ఇద్దరు వ్యక్తులపై తుపాకీతో హత్యాయత్నానికి పాల్పడితే చట్టాన్ని, న్యాయాన్ని తప్పుదోవ పట్టించి దొడ్డిదారిన కాపాడుతుంది. తెలంగాణ ప్రభుత్వాన్ని కూలదోయాలని చూసిన మరిది చంద్రబాబుకు మద్దతు పలుకుతుంది. అసలు పురందేశ్వరికి విలువలు లేవు' అని పేర్కొన్నారు. చంద్రబాబు కోసం సీఎం జగన్‌ను దెబ్బతీసేందుకు కుట్ర చేస్తున్న పురందేశ్వరి తన జీవితంలో ఏనాడైనా బీజేపీ కోసం పని చేశారా? ఒక్క ఊరిలో అయినా పర్యటించారా అని పోసాని నిలదీశారు. దుర్మార్గ రాజకీయాలు చేయడంలో చంద్రబాబు మగ వగలాడి అయితే పురందేశ్వరిని ఏమనాలో తనకు అర్థం కావట్లేదన్నారు. దేశంలో ఉన్న అన్ని పార్టీలతో పొత్తు పెట్టుకున్న ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. అందుకే చంద్రబాబు మళ్లీ గెలిస్తే.. తానూ ఎంపీగా గెలిచి కేంద్రంలో ఎవరున్నా కేంద్ర మంత్రి పదవి దక్కించుకోవచ్చనే దుర్బుద్ధితో కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో సీఎం జగన్‌పై అక్రమ కేసులు బనాయించి, కోర్టులను తప్పుదోవ పట్టించి అవినీతి ముద్ర వేశారన్నారు. చంద్రబాబులాగా అవినీతి చేసి పక్కా ఆధారాలతో దొరికిపోయి జైలుకు వెళ్లలేదన్నారు. అడ్డదారుల్లో లేఖలు రాస్తూ న్యాయ వ్యవస్థలను మలినం చేయొద్దని హితవు పలికారు. గతంలో పురందేశ్వరి, పవన్ కలిసి చంద్రబాబును అవినీతిపరుడని..ఇప్పుడు అంటకాగుతున్నారని విమర్శించారు.

భయం.. మా బయోడేటాలో లేదు: లోకేశ్



సాక్షి, అమరావతి: భయం.. తమ బయోడేటాలోనే లేదని టీడీపీ ప్రధాన కార్యదర్శి లోకేశ్ అన్నారు. పోరాడుతామని, అడ్డొస్తే తొక్కుకుంటూ పోతామన్నారు. విజయవాడ రాజ్‌భవన్‌లో మంగళవారం పలువురు నేతలతో కలిసి ఆయన గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబు అరెస్టుకు అనుమతి తీసుకోవాల్సి ఉన్నా తీసుకోలేదని గవర్నర్‌కు చెప్పామని, ఆయన వివరాలు తెప్పించుకుని పరిశీలిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఇప్పటివరకు తమ పార్టీకి చెందిన వారిపై ప్రభుత్వం 260 కేసులు పెట్టిందని, తమ సానుభూతిపరులపై 60 వేల కేసులు పెట్టారని, ఈ విషయాన్ని గవర్నర్‌కు వివరించామని తెలిపారు. ఇదే పరిస్థితి కొనసాగితే రాష్ట్రం మరో బీహార్‌లా మారుతుందన్నారు. ఓటరు జాబితాలపై బుధవారం ఎన్నికల కమిషన్‌ను కలుస్తామని చెప్పారు.

కుప్పంకు హంద్రీ–నీవా నీరెలా తరలిస్తారు?: పురందేశ్వరి



బుక్కరాయసముద్రం/అనంతపురం టవర్‌క్లాక్: ఉమ్మడి అనంతపురం జిల్లాలో కరువు ఛాయలు నెలకుంటే.. హంద్రీ–నీవా నీటిని కుప్పం, పుంగనూరుకు ఎలా తీసుకెళుతున్నారో ఈ ప్రాంత ప్రజలకు సీఎం వైఎస్ జగన్ సమాధానం చెప్పాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి డిమాండ్ చేశారు. మంగళవారం అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం మండల పరిధిలోని జంతలూరు వద్ద సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ ఏపీ భవనాలను ఆమె పరిశీలించారు. అలాగే నగరంలోని ఓ ఫంక్షన్ హాలులో బీజేపీ బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్‌చార్జ్‌ల సమావేశంలో పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ సెంట్రల్ యూనివర్సిటీ నిర్మాణానికి కేంద్రం రూ.711 కోట్లు కేటాయించగా.. అందులో మొదటి విడత రూ.299 కోట్లతో పనులు జరుగుతున్నాయన్నారు. కేంద్రం నిధులు ఇస్తోంటే ప్రభుత్వాలు వారి ఫొటోలు వేసుకుంటున్నాయని ఆరోపించారు. అభివృద్ధిపై జరిగే చర్చను దారి మళ్లించడానికే తనపై ఆరోపణలు చేస్తున్నారన్నారు.

అవినీతిపరుడు చంద్రబాబును సమర్థించడమా?

ప్రముఖ సినీ దర్శకుడు, నిర్మాత కేతిరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి

సాక్షి, సిటీబ్యూరో: ఆంధ్రప్రదేశ్‌లో భారీ ఎత్తున అవినీతికి పాల్పడిన చంద్రబాబుపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకుంటే ప్రభుత్వాన్ని అభినందించాల్సిన సినీ రంగానికి చెందిన ప్రముఖులు అందుకు విరుద్ధంగా చంద్రబాబును సమర్థిస్తూ మాట్లాడటం విడ్డూరంగా ఉందని ప్రముఖ సినీ దర్శకుడు, నిర్మాత కేతిరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. చంద్రబాబు వంటి అవినీతిపరులను అరెస్టు చేసి జైల్లో పెడితే వాళ్లకు ఎందుకు నొప్పి కలుగుతోందో అర్థం కావడం లేదన్నారు. తెలుగు సినీ పరిశ్రమలోకి రాజకీయాలను ప్రవేశపెట్టి చీలికలు తెస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. సినీ రంగానికి చెందిన కొంతమంది తీరుపై మంగళవారం ఆయన 'సాక్షి'తో మాట్లాడారు. రూ.వందలాది కోట్ల ప్రజాధనాన్ని స్వాహా చేసిన ఒక పెద్ద మనిషిని సినీ పరిశ్రమలోని కొందరు ఎందుకంతగా భుజాలపై కెత్తుకుంటున్నారో అర్థం కావడం లేదన్నారు. సినిమాలు, రాజకీయాలు, వ్యాపారాలు వేర్వేరని, ఒకదానితో మరొకటి ముడిపెట్టకూడదన్నారు.

అన్నదాతలను ఆదుకున్నాం

మొత్తంగా రైతాంగానికి రూ.1.75 లక్షల కోట్ల లబ్ధి

వైఎస్సార్ రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమంలో సీఎం వైఎస్ జగన్

"రైతులు, అవ్వాతాతలు, అక్కచెల్లెమ్మలు, చదువు కొనే పిల్లలు, నా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, నిరుపేద వర్గాల వారికి ఇచ్చిన మాట నిలబెట్టుకుంటే వారి గుండెల్లో ఎంతగా స్థానం ఇస్తారని చెప్పడానికి ఒక వైఎస్సార్, ఒక వైఎస్ జగన్‌ను చూస్తే అర్థం అవుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు జరుగుతున్న సామాజిక సాధికార యాత్రలను చూస్తే తెలుస్తుంది. ఆయా వర్గాల వారి నాయకత్వంలో జరుగుతున్న ఈ యాత్రలకు, మీటింగ్‌లకు తండోపతండాలుగా కదిలి వస్తున్న జనాలను చూస్తుంటే వారి గుండెల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థానం, మీ బిడ్డ జగన్ స్థానం ఏమిటో స్పష్టంగా కనిపిస్తోంది. ప్రతి అడుగులోనూ రైతన్నలకు, పేద వాడికి, నా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు మేలు జరగాలని.. వారి కుటుంబాలు బాగుండాలని, పిల్లలు బాగుండాలి, గొప్పగా చదవాలని, ఎదగాలని ఎంతో తపిస్తూ అడుగులు వేసిన ప్రభుత్వం మనది. రైతన్న బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని నమ్మిన ప్రభుత్వం. ఇలాంటి మన ప్రభుత్వానికి, గత ప్రభుత్వానికి మధ్య ఎంత తేడా ఉందనేది ప్రతి రైతన్న ఆలోచించాలి." - సీఎం వైఎస్ జగన్


శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి సభకు తరలివస్తున్న అశేష జనవాహినిలో ఓ భాగం

సాక్షి ప్రతినిధి, అనంతపురం : 'రాష్ట్రంలో నాలుగేళ్లు కరువనేది లేకపోయినా రైతులకు చేయాల్సిన సాయం చేశాం. రైతును చేయి పట్టుకుని నడిపిస్తున్న ప్రభుత్వమిది. గతంలో ఏ ప్రభుత్వమూ ఆలోచించని విధంగా ఆలోచించి అన్నదాతలకు మేలు చేశాం. గతంలో ఎప్పుడూ జరగని విధంగా వైఎస్సార్ రైతు భరోసా ద్వారా ఏటా 53 లక్షల మంది పైచిలుకు రైతులకు, వారితో పాటు నా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రైతులకు రూ.13,500 చొప్పున ఇచ్చిన ప్రభుత్వం మనదే. మీ అందరి ఆశీస్సులు, పుట్టపర్తి స్వర్గీయ బాబా దీవెనలు మెండుగా ఉన్నాయి. అందుకే రైతుల గుండెల్లో నిలిచాం. ఈ రోజు వరుసగా ఐదో ఏడాది రెండో విడత పెట్టుబడి సాయాన్ని కంప్యూటర్‌లో బటన్ నొక్కి రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నా' అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో వైఎస్సార్ రైతు భరోసా–పీఎం కిసాన్ పథకం కింద రైతులకు నిధులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో 53.53 లక్షల మంది రైతులకు, వారితోపాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రైతులకు, ఆర్వోఎఫ్‌ఆర్ రైతులకు లబ్ధి జరుగుతోందన్నారు. దాదాపు రూ.2,200 కోట్లలో రేపటికల్లా మన ప్రభుత్వం తరఫున ఇవ్వాల్సిన రూ.1,200 కోట్లు నేరుగా రైతుల ఖాతాలో జమ అవుతుందని చెప్పారు. తర్వాత పీఎం కిసాన్ కింద రావాల్సిన రూ.1,000 కోట్లు వాళ్లు ఇచ్చిన వెంటనే ప్రతి రైతన్న ఖాతాలో జమ అవుతుందన్నారు. ఇక్కడికి రాక ముందు కూడా తాను వాళ్లతో మాట్లాడానని, మీ డబ్బులు కూడా క్రోడీకరించాలని కోరానని.. ఈ నెలలో కచ్చితంగా ఇస్తామని చెప్పారని తెలిపారు. ఈ 53 నెలల్లో 53 లక్షల మంది పైచిలుకు రైతన్నలకు మన ప్రభుత్వం రూ.61,500 చొప్పున ఇచ్చిందన్నారు. ఈ ఏడాది ఈ విడత ఇచ్చే రూ.4,000 కలుపుకుంటే రూ.65,500 లబ్ధి కలిగినట్లవుతుందని చెప్పారు. ఈ ఒక్క పథకం ద్వారానే రైతులకు నేరుగా రూ.33,209.81 కోట్లు ఇచ్చామని స్పష్టం చేశారు. రైతులకు ఇలా మేలు చేయాలనే ఆలోచన 14 ఏళ్లు సీఎంగా పని చేసిన చంద్రబాబుకు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. ఈ సభలో సీఎం వైఎస్ జగన్ ఇంకా ఏమన్నారంటే..


వైఎస్సార్ రైతు భరోసా–పీఎం కిసాన్ చెక్కుతో సీఎం జగన్

ఇదివరకెన్నడూ లేని విధంగా రైతులకు లబ్ధి

- విత్తనం వేసినప్పటి నుంచి పంట అమ్మకం వరకు ప్రతి రైతన్నను చెయ్యి పట్టుకొని నడిపించేందుకు 10,778 రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశాం. ఈ క్రాప్ ద్వారా ప్రతి ఎకరా నమోదు చేస్తున్నాం. పంట పండించే ప్రతి రైతన్నకూ పారదర్శకంగా ప్రతి అడుగులోనూ చేయి పట్టుకుని నడిపిస్తూ మంచి చేస్తున్నాం.
- పగటిపూట 9 గంటలు ఉచిత విద్యుత్ ఇస్తున్నది మన ప్రభుత్వం మాత్రమే. గతంలో పగలూ రాత్రి రెండు సమయాల్లో కలిపినా కనీసం 7 గంటలు కూడా ఇవ్వలేకపోయారు. వ్యవసాయ ఫీడర్ల సామర్థ్యం పెంచేందుకు రూ.1,700 కోట్లు ఖర్చు చేశాం. పంటల బీమా కోసం రైతన్న ఒక్క రూపాయి కూడా కట్టకుండా తాను చెల్లించాల్సిన మొత్తం ప్రీమియం కూడా మనందరి ప్రభుత్వమే చెల్లిస్తోంది.
- వైఎస్సార్ సున్నా వడ్డీ కింద రూ.1,834 కోట్లు, ఉచిత పంటల బీమా కింద రూ.7,802 కోట్లు, ఇన్‌పుట్ సబ్సిడీ కింద రూ.1,976 కోట్లు, విత్తన సబ్సిడీ కింద రూ.1,286 కోట్లు, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కోసం రూ.45 వేల కోట్లు..చివరకు ఆక్వా జోన్లలో రూ.1.50కే యూనిట్ విద్యుత్ ఇస్తున్న ప్రభుత్వం ఇదే. రైతు కుటుంబాలకు మంచి జరిగేందుకు, రైతన్నకు తోడుగా ఉండేందుకు రూ.1.75 లక్షల కోట్లు రైతన్నలకు ఇచ్చిన ప్రభుత్వం మీ బిడ్డ ప్రభుత్వం. 62 శాతం జనాభా ఆధారపడిన వ్యవసాయం మీద ఇలాంటి పనులు చేయాలన్న ఆలోచన చంద్రబాబు ఎందుకు చేయలేదు?


సీఎం జగన్ మాస్క్‌ను ఆప్యాయంగా ముద్దాడుతున్న ఓ అవ్వ

కనీస మద్దతు ధర కల్పించాం

- గతంలో బాబు ఐదేళ్ల పాలనలో 17,94,000 మంది రైతన్నల వద్ద రూ.40,200 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలు చేశారు. మన ప్రభుత్వ పాలన నాలుగేళ్లలో దళారీ వ్యవస్థను నిర్మూలిస్తూ ఈ క్రాప్ తెచ్చి ఆర్బీకేల ద్వారా 33 లక్షల మంది రైతన్నల దగ్గర నుంచి రూ.60 వేల కోట్ల విలువైన ధాన్యం కొనుగోలు చేయగలిగాం. ఇతర పంటల కొనుగోలుకు కనీస మద్దతు ధర కేంద్రం చెప్పకపోయినా ఆర్బీకేల్లో జాబితాలు పెట్టి కనీస మద్దతు ధర ఇచ్చాం. రూ.8 వేల కోట్లు వెచ్చించి ఇతర పంటలూ కొనుగోలు చేశాం.
- సున్నా వడ్డీ పథకాన్ని చంద్రబాబు ఎలా నిర్వీర్యం చేశారో అందరం చూశాం. మనం ఆ పథకానికి నిజమైన అర్థం చెబుతూ పంట రుణాలు తీసుకుంటే ప్రభుత్వం తోడుగా ఉంటుందని భరోసా కల్పించాం. వ్యవసాయం ఒక్కటీ రైతన్నకు సరిపోదని అనుబంధ రంగాలపై దృష్టి పెట్టాం. పాడి రైతులకు మంచి చేశాం. గతంలో తక్కువ ధర చెల్లిస్తూ చంద్రబాబు తన హెరిటేజ్‌కు, మిత్రుల డెయిరీలకు మేలు చేశారు. మనం సహకార రంగంలో విప్లవాన్ని తీసుకొచ్చాం. పాడి రైతులకు పాల వెల్లువ ద్వారా లీటరుకు రూ.10 నుంచి రూ.22 వరకు అదనపు ఆదాయం వచ్చేలా చేశాం.

అప్పుడు స్కీములు లేవు.. స్కాములే

- చంద్రబాబు అధికారంలోకి రావాలనుకునేది ప్రజలకు మంచి చేయడానికి కాదు. కేవలం తాను, తనతోపాటు ఒక గజదొంగల ముఠా, ఒక ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5, వీరందరికీ తోడు ఒక దత్తపుత్రుడు.. వీళ్లకు మేలు చేయడానికే. రాష్ట్రాన్ని దోచేసేందుకు, దోచుకున్నది పంచుకొనేందుకు మాత్రమే.
- వాళ్ల హయాంలో ఒక్కటంటే ఒక్క మంచి స్కీముందా? కేవలం స్కాములు మాత్రమే జరిగాయి. స్కిల్ డెవలప్‌మెంట్, ఫైబర్ గ్రిడ్, మద్యం, ఇసుక, రాజధాని భూములు ఇలా ఎక్కడ చూసినా స్కాములే. ఇప్పుడూ అదే రాష్ట్రం, అదే బడ్జెట్. కేవలం మారిందల్లా ముఖ్యమంత్రి మాత్రమే. అప్పుల గ్రోత్ రేటు కూడా ఇప్పుడు తక్కువే. ఈ ప్రభుత్వ హయాంలో మీ బిడ్డ బటన్ నొక్కుతున్నాడు.. నేరుగా ఇప్పటికే 53 నెలల కాలంలోనే రూ.2.40 లక్షల కోట్లు అక్కచెల్లెమ్మల కుటుంబాల ఖాతాల్లోకి వెళ్లింది.
- చంద్రబాబు హయాంలో ఆయన ఎందుకు ఇవ్వలేకపోయాడు? ఆ డబ్బులన్నీ ఎవరి జేబులోకి వెళ్లాయి? ఈ నిజాల గురించి అందరూ ఆలోచించాలి. మీ బిడ్డ హయాంలో గవర్నమెంట్ స్కూళ్లు ఎందుకు మారుతున్నాయి? ఇంగ్లిషు మీడియం ఎందుకు వచ్చింది? 6వ తరగతి నుంచే డిజిటల్ బోధన కోసం ఐఎఫ్‌పీలు ఎందుకు పెడుతున్నారు? 8వ తరగతిలో ట్యాబులు ఎందుకు పెట్టగలుగుతున్నాం. టెక్స్ట్ బుక్‌లో ఒక పేజీ ఇంగ్లిషులో, మరో పేజీ తెలుగులోకి ఎందుకు మారింది? చంద్రబాబు 14 ఏళ్ల పాలనలో పిల్లల చదువులు, బడులు ఎందుకు మారలేదో ఆలోచించండి.
- గతంలో ఆరోగ్యశ్రీ కార్డు ఉన్నా ఆస్పత్రులకు వెళితే పక్కన పెట్టే పరిస్థితి. గతంలో 1,058 ప్రొసీజర్లు ఉండగా, నేడు 3,300 ప్రొసీజర్లకు పెంచి పథకం పరిధిని విస్తరించాం. 1,600 పైచిలుకు 104, 108 వాహనాలు కొనుగోలు చేశాం. 108కు ఫోన్ చేసినా, 104కు ఫోన్ చేసినా గ్రామాల్లోనే ఇంటికి వచ్చి.. వైద్యం అందిస్తున్నారు. పేదవాడు వైద్యం కోసం అప్పులపాలు కాకూడదని పరితపిస్తూ చేయి పట్టుకుని నడిపిస్తున్న ప్రభుత్వం ఇదే.
- వ్యవసాయం, చదువులు, ఆరోగ్య రంగం ఇలా ఏ రంగం తీసుకున్నా కనీవినీ ఎరుగని మార్పులు కనిపిస్తున్నాయి. అక్కచెల్లెమ్మల సాధికారత సాధించాం. దిశ యాప్ 1.24 కోట్ల మంది అక్కచెల్లెమ్మల ఫోన్లలో కనిపిస్తుంది. 10 నిమిషాల్లోనే పోలీసు సోదరుడు వచ్చి మీకు అండగా, తోడుగా నిలిచే గొప్ప వ్యవస్థ. గ్రామ స్థాయిలోనే మహిళా పోలీసులు కనిపిస్తున్నారు.
- పేదలకు సొంత ఇంటి కల ఉంటుంది. ఆ కలను నిజం చేశాం. 31 లక్షల ఇంటి స్థలాలు ఇచ్చి 22 లక్షల ఇళ్లు కడుతున్నాం. ఒక్కో ఇల్లు పూర్తయితే ప్రతి అక్కచెల్లెమ్మ చేతిలో రూ.5 లక్షల నుంచి రూ.15 లక్షల ఆస్తి పెట్టినట్లవుతుంది. ఇవన్నీ గతంలో ఎందుకు జరగలేదు? మీ బిడ్డ హయాంలో ఎందుకు జరుగుతున్నాయో ఆలోచించాలి.
- మీ బిడ్డకు అబద్ధాలు చెప్పడం, మోసాలు చేయడం చేతకాదు. ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ–5 మద్దతు ఉండదు. దత్తపుత్రుడి వద్దకు వెళ్లి సపోర్ట్ లేకపోతే నేను బతకలేనని చెప్పలేదు. మీ బిడ్డ నమ్ముకున్నది పైన దేవుడిని, మిమ్మల్ని మాత్రమే. రాబోయే రోజుల్లో చంద్రబాబు సైన్యం అబద్ధాలు, మోసాలు మరింతగా పెరుగుతాయి. ప్రతి ఇంటికీ కేజీ బంగారం, బెంజ్ కారిస్తామంటారు. ఆ అబద్ధాలు నమ్మకండి. మీకు మంచి జరిగిందా, లేదా అన్నది మాత్రమే చూడండి.

చంద్రబాబు హయాంలో వరుసగా కరువు

- గడిచిన 53 నెలల కాలంలో దేవుడి దయతో నాలుగేళ్లలో ఎక్కడా కరువు లేదు. చంద్రబాబు హయాంలో వరుసగా ఐదేళ్లూ కరువే. అయినా రైతుల తరఫున బీమా సొమ్ము ప్రభుత్వమే కట్టాలని, రైతన్నకు తోడుగా ఉండాలని, ప్రతి రైతుకూ బీమా అందాలనే ఆలోచన చేయలేదు. కరువు తాండవిస్తున్నా చంద్రబాబు.. రైతుల దగ్గర బీమా ప్రీమియం రూ.1,250 కోట్లు లాగేసుకున్నాడు.
- మన ప్రభుత్వం నాలుగేళ్ల పరిపాలనలో పుష్కలంగా వర్షాలు పడినా ఇన్స్యూరెన్స్ సొమ్ము కింద రూ.7,802 కోట్లు ఇచ్చింది. కరువు రావటం, రాకపోవటం మన చేతుల్లో లేకపోయినా, కరువు వస్తే ఆదుకోవడం మన చేతుల్లో ఉంటుంది. ఇది మనసున్న ప్రభుత్వానికి, మనసు లేని ప్రభుత్వానికి మధ్య ఉన్న తేడా.
- మన ప్రాంతానికి దుర్భిక్ష పరిస్థితులు, కష్టాలు కొత్త కాదు. ఈ ప్రభుత్వ హయాంలో నాలుగేళ్లుగా ఎక్కడా కరువు మండలంగా డిక్లేర్ చేయాల్సిన పరిస్థితి రాలేదు. ఈ సంవత్సరం మాత్రం కొన్ని మండలాల్లో వర్షాభావంతో రైతన్నలకు కాస్త ఇబ్బందులు కలిగాయి. ఏ సీజన్‌లో పంట నష్టం జరిగితే అదే సీజన్ ముగిసేలోపే మీ బిడ్డ ప్రభుత్వం పరిహారం ఇస్తోంది. గతంలో ఎప్పుడైనా ఇన్‌పుట్ సబ్సిడీ సమయానికి ఇచ్చారా? ఇవ్వాల్సిన వారందరికీ ఇచ్చారా? మీ బిడ్డ హయాంలో అంతా సక్రమంగా జరుగుతున్నప్పుడు.. నాటి పాలకులు ఎందుకు చేయలేకపోయారు?
- 2014లో చంద్రబాబు అధికారంలోకి రావడానికి రూ.87,612 కోట్ల వ్యవసాయ రుణాలు మాఫీ చేస్తానన్నాడు. బ్యాంకుల్లో పెట్టిన బంగారం ఇంటికి రావాలంటే బాబు ముఖ్యమంత్రి కావాలన్నాడు. బాబు మాటలు నమ్మి రైతులు ఓటేస్తే అధికారంలోకి వచ్చాక మోసం చేశాడు. ముష్టి వేసినట్లు రూ.15 వేల కోట్లు విదిల్చి చేతులు దులుపుకున్నారు. బ్యాంకుల్లో పెట్టిన బంగారం వేలం వేసేట్టుగా చేశాడు. అప్పటిదాకా ఇస్తున్న సున్నా వడ్డీ పథకాన్ని సైతం నీరుగార్చారు.

మిమ్మల్ని మా గుండెల్లో దాచుకుంటాం



గతంలో చంద్రబాబు రుణమాఫీ చేస్తానని మధ్యలో చేతులెత్తేశాడు. దాంతో అనేక మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. అందరి కష్టాలను కళ్లారా చూసిన మీరు (సీఎం వైఎస్ జగన్).. తండ్రిని మించిన తనయుడిగా ప్రజలను ఆదుకుంటున్నారు. రైతులకు అన్ని విధాలా అండగా నిలిచారు. నేను రైతు భరోసా, సున్నా వడ్డీ, ఉచిత పంటల బీమా ద్వారా లబ్ధి పొందాను. ఆర్బీకేల వల్ల ఎంతో మేలు జరుగుతోంది. కనీస మద్దతు ధర ఆదుకుంటోంది. పొలంబడి ద్వారా కొత్త విషయాలు తెలుస్తున్నాయి. వ్యవసాయాన్ని పండుగగా మార్చారు. మొత్తంగా మీ పథకాల వల్ల మా కుటుంబానికి రూ.2,52,000 లబ్ధి జరిగింది. మీ వల్ల మారుమూల ప్రాంతంలోని పేద విద్యార్థి ఐక్య రాజ్యసమితిలో కూర్చోగలిగాడు. మిమ్మల్ని మా గుండెల్లో పదిలంగా దాచుకుంటాం.

– రమేష్, రైతు, గాజులపల్లి, అమడగూరు మండలం

రాక్షస పాలనలోని చీకట్లను చీల్చిన నేత జగన్

రాష్ట్రంలో రాక్షస పాలనలో అలుముకున్న చీకట్లను చీల్చుకుంటూ అధికారం చేపట్టిన నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. రైతుల కోసం దివంగత వైఎస్సార్ ఉచిత విద్యుత్ పేరుతో ఒక అడుగు వేస్తే.. ఆయన తనయుడు వైఎస్ జగన్ రైతు భరోసా, పరిహారం, ఆర్బీకే ఇలా.. ఎన్నో అడుగులు ముందుకేసి అండగా నిలిచాడు. ఇది రైతు ప్రభుత్వం అని నిరూపించారు. గత టీడీపీ ప్రభుత్వంలో రెయిన్‌గన్‌ల పేరుతో రూ.450 కోట్లు దోచేశారు. చంద్రబాబు ఏనాడూ రైతు సమస్యల గురించి పట్టించుకోలేదు. ఏం చేశారో చెప్పుకోలేక స్థానిక టీడీపీ మాజీ ఎమ్మెల్యే (పల్లె రఘునాథరెడ్డి) కులం పేరుతో రెచ్చగొట్టి రాజకీయం చేస్తుండటం దౌర్భాగ్యం.

– దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే

సమగ్ర భూసర్వే ద్వారా కొత్త చరిత్ర

- వంద సంవత్సరాల క్రితం భూముల సర్వే జరిగింది. భూ రికార్డులు సరిగా లేక వివాదాలు వస్తున్నాయి. ఎన్ని సమస్యలు వచ్చినా గత ప్రభుత్వం పట్టించుకోలేదు. దీంతో విప్లవాత్మకంగా సమగ్ర భూసర్వే చేపట్టాం. తద్వారా భూముల రికార్డులు అప్‌డేట్ చేస్తున్నాం. భూ వివాదాలకు శాశ్వతంగా స్వస్తి పలుకుతూ రైతన్నకు మంచి చేస్తున్నాం.
- రాష్ట్రంలో గతంలో ఎవరూ ఎప్పుడూ చేయని రీతిలో 19.31 లక్షల కుటుంబాలకు మేలు చేస్తూ 20 సంవత్సరాలకు పైగా అసైన్డ్ భూములున్న వారికి హక్కులు కల్పిస్తున్నాం. 22ఏలో ఇరుక్కున్న చుక్కల భూములకు విముక్తి కల్పించాం. సర్వీస్ ఈనాం పట్టాలు ఉన్న కుల వృత్తుల రైతులకు సంబంధించి ఏకంగా 34.89 లక్షల ఎకరాలకు పూర్తి హక్కులతో యాజమాన్య హక్కులు కల్పిస్తున్న ఘనత ఈ ప్రభుత్వానిదే.
- గతంలో చంద్రబాబు ఐదేళ్ల పాలనలో పండిన ఆహార ధాన్యాలు సగటున ఏటా 154 లక్షల టన్నులు. ఈ ప్రభుత్వ హయాంలో అది 166 లక్షల టన్నులకు పెరిగింది.

సభా ప్రాంగణం నిండిపోవడంతో వెలుపల నిలిచిపోయిన అశేష జన వాహినిలో ఓ భాగం



సభాస్థలి నిండిపోవడంతో బయట నుంచే సీఎం జగన్ ప్రసంగాన్ని వింటున్న ప్రజలు



మనసున్న మారాజు సీఎం జగన్

ముఖ్యమంత్రికి తమ కష్టాలు చెప్పుకున్న వ్యాధిగ్రస్తులు

- ఏడుగురికి రూ.5.5 లక్షల తక్షణ సాయం
- గంటల వ్యవధిలో చెక్కులు అందజేసిన కలెక్టర్
- మెరుగైన వైద్యం కోసం చర్యలు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మనసున్న మహారాజు అని మరోమారు చాటుకున్నారు. వైఎస్సార్ రైతు భరోసా – పీఎం కిసాన్ నిధుల విడుదల కోసం మంగళవారం పుట్టపర్తికి విచ్చేసిన ఆయన్ను తిరుగు ప్రయాణంలో విమానాశ్రయం వద్ద పలువురు వ్యాధిగ్రస్తులు కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. వారందరి కష్టాన్ని ఓపికగా విని.. తక్షణమే పరిష్కారం చూపాలని కలెక్టర్ పి.అరుణ్‌బాబును ఆదేశించారు. సీఎం ఆదేశాల మేరకు కలెక్టర్ కొద్ది గంటల వ్యవధిలోనే వివిధ వ్యాధులతో బాధ పడుతున్న ఏడుగురికి తక్షణ సాయంగా రూ.5.5 లక్షలు చెక్కుల రూపంలో అందజేశారు. మెరుగైన వైద్యం కోసం చర్యలు తీసుకుంటామని చెప్పారు.

–పుట్టపర్తి అర్బన్ (శ్రీసత్యసాయి జిల్లా)


సీఎం జగన్‌కు తమ గోడు వెళ్లబోసుకుంటున్న బాధితులు రాజేశ్వరి,


విజయలక్ష్మి భర్త


కాకి శ్రీనివాసులు


అశోక్


రజని


అశ్వినీ


వెంకటభాస్కర్‌రెడ్డి కుమారుడు


బాధితులకు చెక్కులు అందిస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు..













సాక్షి బిజినెస్
బుధవారం
8-11-2023

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు		
సెన్సెక్స్ ▽	16	64,942
నిఫ్టీ ▽	5	19,407

మరిన్ని బిజినెస్ వార్తల కోసం 'సాక్షి ఫ్లస్' చూడండి

విదేశీ సూచీలు (సోమ రెండు రాత్రి 11.30 గంటలకు)		
నాస్‌డాక్	13,615	△ 93
డోజోన్స్	34,141	△ 45
ఎఫ్‌టీఎస్ఈ 100	7,410	▽ 8
డాక్స్	15,153	△ 17
షాంఘై	3,057	▽ 1
నికాయ్	32,708	▽ 448

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

బులియన్ (రూ.లలో) — ముంబై

బంగారం (99.9 స్వచ్ఛత)	60,579	▽ 474
బంగారం (99.5 స్వచ్ఛత)	60,336	▽ 472
వెండి (కిలో)	72,705	▽ 1,332

ఫారెక్స్ రేట్లు (రూ.లలో)

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఒకటి	82.48	84.15
£	బ్రిటన్ పౌండ్	ఒకటి	99.99	103.36
€	యూరో	ఒకటి	87.01	90.10
¥	జపాన్ ఎన్ (100)	ఒకటి	54.58	56.26
AUS	ఆస్ట్రేలియా డాలర్	ఒకటి	52.53	54.84
S$	సింగపూర్ డాలర్	ఒకటి	60.20	62.14
SAR	సౌదీ రియాల్	పదింటికి	21.19	22.82
UAE D	యూఏఈ దిర్హామ్	పదింటికి	21.65	23.49
¥	చైనా యువాన్	పదింటికి	10.29	12.38

స్వల్పంగా పెరిగిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ రుణ రేటు



ముంబై: హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ కొన్ని కాలపరిమితుల రుణాలపై వడ్డీ రేటును స్వల్పంగా 0.05 శాతం (ఐదు బేసిస్ పాయింట్లు) పెంచింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గడచిన ఐదు ద్వైమాసిక ద్రవ్య పరపతి విధాన సమీక్షల్లోనూ రెపో రేటు (బ్యాంకులకు తానిచ్చే రుణాలపై ఆర్‌బీఐ వసూలు చేసే వడ్డీరేటు– ప్రస్తుతం 6.5%) పెంపుపై ఎటువంటి నిర్ణయం తీసుకోనప్పటికీ, హెచ్‌డీఎఫ్‌సీ తాజా రేటు పెంపు నిర్ణయం తీసుకుంది. దీని ప్రకారం, ఓవర్‌నైట్ ఎంసీఎల్ఆర్ 8.65 శాతానికి పెరిగింది. మూడేళ్ల ఎంసీఎల్ఆర్ 9.30 శాతానికి ఎగసింది. కాగా, సాధారణంగా అధిక రుణాలకు ప్రాతిపదిక అయిన ఏడాది రుణ రేటు మాత్రం 9.20 శాతం వద్ద స్థిరంగా ఉంది.

హైదరాబాద్‌లో రిలయన్స్ స్వదేశ్



హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: రిటైల్ రంగ దిగ్గజం రిలయన్స్ రిటైల్ 'స్వదేశ్' తొలి ఔట్‌లెట్‌ను హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో ఏర్పాటు చేసింది. రిలయన్స్ ఫౌండేషన్ ఫౌండర్, చైర్‌పర్సన్ నీతా అంబానీ చేతుల మీదుగా నేడు (బుధవారం) ఈ స్టోర్ ప్రారంభం కానుంది. సుమారు 30,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇది కొలువుదీరింది. చేనేత వస్త్రాలు, హస్తకళలు, ఫర్నిచర్, బొమ్మలు, ఆభరణాలు, గృహాలంకరణ వస్తువులు, పెయింటింగ్స్, యాక్సెసరీస్‌తోపాటు వ్యవసాయ ఉత్పత్తులను ఇక్కడ విక్రయిస్తారు. దేశవ్యాప్తంగా చేతి వృత్తుల కళాకారులకు చెందిన గుర్తింపు ఉన్న సంఘాల నుంచి నేరుగా వీటిని సేకరిస్తారు. రూ.6 లక్షలకుపైగా ధర పలికే వస్తువులనూ విక్రయిస్తారు.

కోడిగుడ్లు (హోల్‌సేల్–నెక్/100కు రూ.లలో)

08-11-2023	
విశాఖ	530–00
చిత్తూరు	593–00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	525–00
విజయవాడ	525–00
రిటైల్ ధర (డజను)	72.00
07-11-2023 ఫామ్ ధర...	
హైదరాబాద్	515–00
వరంగల్	517–00
రిటైల్ ధర	5.75

వుయ్‌వర్క్ దివాలా!

- వ్యాపార పునర్‌వ్యవస్థీకరణపై దృష్టి
- లీజుల క్రమబద్ధీకరణకు కసరత్తు



న్యూయార్క్: ఆఫీస్ స్పేస్ విభాగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన అంతర్జాతీయ దిగ్గజం వుయ్‌వర్క్ దివాలా ప్రకటించింది. వ్యాపారాన్ని యథాప్రకారం కొనసాగిస్తూ, కార్యకలాపాలను పునర్‌వ్యవస్థీకరించుకునే దిశగా అమెరికాలో చాప్టర్ 11 దివాలా పిటిషన్ దాఖలు చేసింది. వ్యాపార పునర్నిర్మాణ ప్రక్రియ ప్రారంభించినట్లు కంపెనీ తెలిపింది. కమర్షియల్ ఆఫీస్ లీజుల పోర్ట్‌ఫోలియోను మరింత క్రమబద్ధీకరించుకోనున్నట్లు పేర్కొంది. రుణభారాన్ని గణనీయంగా తగ్గించుకునే దిశగా పునర్‌వ్యవస్థీకరణ విషయంలో తోడ్పాటు అందించేలా సంబంధిత వాటాదారులతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపింది. అమెరికా, కెనడా వెలుపలి దేశాల్లోని తమ కార్యకలాపాలపై ఈ పరిణామ ప్రభావం ఉండబోదని వుయ్‌వర్క్ వివరించింది. సమస్యలను పరిష్కరించుకుని, వ్యాపారాన్ని మెరుగుపర్చుకుంటూ ముందుకు సాగడంపై దృష్టి పెడుతున్నట్లు సంస్థ సీఈవో డేవిడ్ టోలీ ఒక ప్రకటనలో తెలిపారు. కంపెనీ ఈ ఏడాది ప్రథమార్ధంలో 696 మిలియన్ డాలర్ల నష్టం నమోదు చేసింది. జూన్ 30 నాటికి వుయ్‌వర్క్‌కు 39 దేశాల్లో 777 చోట్ల కార్యకలాపాలు ఉన్నాయి.

అప్పట్లో 50 బిలియన్ డాలర్ల వేల్యుయేషన్ ..


గతంలో దాదాపు 50 బిలియన్ డాలర్ల వేల్యుయేషన్‌తో వెలుగొందిన వుయ్‌వర్క్ దివాలా తీయడానికి అనేక కారణాలు ఉన్నాయి. అతి దూకుడుగా విస్తరించడం, వ్యవస్థాపకుడు ఆడమ్ న్యూమాన్ పోకడలు మొదలైనవి ఇందుకు దారితీశాయి. వాస్తవానికి కొన్నాళ్ల క్రితం నుంచే దివాలా సంకేతాలు కనిపించడం మొదలైంది. 2019లో తొలి పబ్లిక్ ఇష్యూ ప్రయత్నం ఘోరంగా విఫలం కాగా ఆ తర్వాత 2021లో ఐపీవోకి వచ్చినా వేల్యుయేషన్ అనేక రెట్లు తగ్గి 9 బిలియన్ డాలర్లకు పడిపోయింది. అంతకన్నా ముందే కంపెనీ, వ్యవస్థాపకుడి పనితీరుపై ఇన్వెస్టర్లలో తీవ్ర అసంతృప్తి నెలకొనడంతో.. న్యూమాన్ ఉద్వాసనకు గురయ్యారు. సంస్థలో మెజారిటీ వాటాలు తీసుకున్న జపాన్ దిగ్గజం సాఫ్ట్‌బ్యాంక్.. కంపెనీని నిలబెట్టేందుకు ప్రయత్నించింది. నిర్వహణ వ్యయాలను తగ్గించుకోవడం, ఆదాయాన్ని పెంచుకోవడం వంటి ప్రయత్నాలు జరిగినా పెద్దగా ఫలితం లేకపోయింది. వ్యాపారాన్ని కొనసాగించే సామర్థ్యాలు అంతంతమాత్రంగానే ఉన్నాయంటూ వుయ్‌వర్క్ ఆగస్టులోనే వెల్లడించింది. ఆ తర్వాత లీజులన్నింటినీ పునఃసమీక్షించుకునే యోచనలో ఉన్నట్లు సెప్టెంబర్‌లో ప్రకటించింది. నష్టాల్లో ఉన్న లొకేషన్ల నుంచి వైదొలగనున్నట్లు తెలిపింది.

భారత్‌లో ప్రభావం ఉండదు..

వుయ్‌వర్క్ గ్లోబల్ దివాలా ప్రభావం భారత విభాగంపై ఉండదని వుయ్‌వర్క్ ఇండియా సీఈవో కరణ్ విర్వాణి స్పష్టం చేశారు. దివాలా ప్రక్రియలో భారత వ్యాపారం భాగంగా లేదని తెలిపారు. వుయ్‌వర్క్ ఇండియాలో రియల్ ఎస్టేట్ సంస్థ ఎంబసీ గ్రూప్‌నకు 73 శాతం, వుయ్‌వర్క్ గ్లోబల్‌కు 27 శాతం వాటాలు ఉన్నాయి. భారత్‌లో ఏడు నగరాల్లో వుయ్‌వర్క్ ఇండియాకు 50 కేంద్రాలు ఉన్నాయి. 2021 జూన్‌లో వుయ్‌వర్క్ ఇండియాలో వుయ్‌వర్క్ గ్లోబల్ 100 మిలియన్ డాలర్లు ఇన్వెస్ట్ చేసింది.

బ్యాంకింగ్‌కు ప్రత్యామ్నాయంగా ఫిన్‌టెక్

'ఆర్‌బీఐ' నివేదిక



ముంబై: సమీప భవిష్యత్తులో సాంప్రదాయ బ్యాంకింగ్‌కు ఫిన్‌టెక్ రంగం ప్రత్యామ్నాయంగా ఎదిగే అవకాశాలు ఉన్నాయని సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ ఫైనాన్షియల్ రీసెర్చ్ అండ్ లెర్నింగ్ (కెఫ్రాల్) ఒక నివేదికలో పేర్కొంది. డిజిటలీకరణ వృద్ధికి, ఆర్థిక స్థిరత్వ సాధనకు ఎప్పటికప్పుడు తగు విధంగా మల్చుకోగలిగే నియంత్రణ విధానాలు అవసరమని తెలిపింది. ఇండియా ఫైనాన్స్ రిపోర్ట్ 2023 పేరిట కెఫ్రాల్ రూపొందించిన తొలి ప్రచురణను రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ శక్తికాంత దాస్ మంగళవారం విడుదల చేశారు. బ్యాంకింగ్, ఫైనాన్స్ రంగంలో పరిశోధనలను ప్రోత్సహించేందుకు 2011లో కెఫ్రాల్‌ను లాభాపేక్ష రహిత సంస్థగా ఆర్‌బీఐ ఏర్పాటు చేసింది. దేశీయంగా బ్యాంకిగేతర ఆర్థిక రంగ స్థితిగతులను అర్థం చేసుకోవడంలో నియంత్రణ సంస్థలు, విధాన నిర్ణేతలు సహా సంబంధిత వర్గాలకు సహాయకరంగా ఉండే అంశాలను తాజా నివేదికలో పొందుపర్చారు. దేశీ సాంకేతిక తోడ్పాటుతో భారత్‌లో డిజిటలీకరణ వేగవంతమవుతోందని, డిజిటల్ రుణాలు.. ముఖ్యంగా ఫిన్‌టెక్ రుణాలు గణనీయంగా పెరిగాయని నివేదిక పేర్కొంది.

పవర్ గ్రిడ్ లాభం అప్

క్యూ2లో రూ. 3,781 కోట్లు



న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగ దిగ్గజం పవర్ గ్రిడ్ కార్ప్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2023–24) రెండో త్రైమాసికంలో ఆసక్తికర ఫలితాలు సాధించింది. జూలై–సెప్టెంబర్(క్యూ2)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 4 శాతం వృద్ధితో రూ. 3,781 కోట్లను అధిగమించింది. గతేడాది(2022–23) ఇదే కాలంలో రూ. 3,650 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం సైతం రూ. 11,349 కోట్ల నుంచి రూ. 11,530 కోట్లకు ఎగసింది. కంపెనీ బోర్డు వాటాదారులకు షేరుకి రూ. 4 చొప్పున మధ్యంతర డివిడెండును ప్రకటించింది. డిసెంబర్ 6కల్లా చెల్లించనుంది.

ఫలితాల నేపథ్యంలో పవర్ గ్రిడ్ షేరు ఎన్ఎస్ఈలో దాదాపు యథాతథంగా రూ. 208 వద్ద ముగిసింది.

జోయాలుక్కాస్ దీపావళి క్యాష్‌బ్యాక్ ఆఫర్లు



హైదరాబాద్: దీపావళి సందర్భంగా జోయాలుక్కాస్ క్యాష్‌బ్యాక్ ఆఫర్లు ప్రకటించింది. రూ.50,000 విలువైన డైమండ్, అన్ కట్ డైమండ్స్–ప్రెషస్ జ్యువెలరీ కొనుగోలుపై రూ.2 వేల విలువైన క్యాష్‌బ్యాక్ గిఫ్ట్ వోచర్ పొందవచ్చు. అలాగే రూ.50 వేల విలువైన బంగారం ఆభరణాల కొనుగోలుపై రూ.1000 విలువైన క్యాష్‌బ్యాక్ గిఫ్ట్ వోచర్, రూ.10వేల విలువైన వెండి ఆభరణాలపై రూ.500 విలువైన గిఫ్ట్ వోచర్లు అందిస్తుంది. అడ్వాన్స్ బుకింగ్ స్కీమ్‌తో షాపింగ్ చేసే కస్టమర్లు ప్రోత్సాహక బహుమతి పొందొచ్చు. ఇప్పటికే ప్రారంభమైన ఆఫర్లు నవంబర్ 12 వరకు అమలులో ఉంటాయి. క్యాష్‌బ్యాక్ రూపంలో కస్టమర్లకు మేమిచ్చే బహుమతులు వారి దీపావళిని మరింత శోభాయమానం చేస్తాయని సంస్థ ఎండీ జాయ్ అలుక్కాస్ తెలిపారు.

3 రోజుల లాభాలకు బ్రేక్

- స్వల్ప నష్టాల ముగింపు
- విదేశీ ఇన్వెస్టర్ల వరుస విక్రయాల ప్రభావం



ముంబై: దేశీయ మార్కెట్లో విదేశీ ఇన్వెస్టర్ల విక్రయాలు కొనసాగడంతో స్టాక్ సూచీల 3 రోజుల వరుస లాభాలకు మంగళవారం బ్రేక్ పడింది. ఆసియా, యూరప్ మార్కెట్లలో నెలకొన్న బలహీన సంకేతాలు సెంటిమెంట్‌పై ప్రతికూల ప్రభావం చూపాయి. ఛత్తీస్‌గఢ్, మిజోరం అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ట్రేడర్లు ఆచితూచి వ్యవహరించారు. ట్రేడింగ్‌లో 383 పాయింట్ల రేంజ్‌లో కదలాడిన సెన్సెక్స్ చివరికి 16 పాయింట్ల స్వల్ప నష్టంతో 64,942 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 94 పాయింట్ల పరిధిలో కదలాడింది. ఆఖరికి ఐదు పాయింట్ల నష్టంతో 19,407 వద్ద నిలిచింది. చైనా అక్టోబర్ ఎగుమతులు భారీగా క్షీణించినట్లు డేటా వెల్లడికావడంతో ఆసియాలో ఒక్క తైవాన్ తప్ప మిగిలిన అన్ని దేశాల స్టాక్ సూచీలు 2% నష్టపోయాయి. కార్పొరేట్ క్యూ3 ఆర్థిక ఫలితాల ప్రకటన, ఇంధన షేర్ల పతనంతో యూరప్ మార్కెట్లు ఒకశాతం మేర పతనమయ్యాయి.

- హోనాసా కన్జూమర్ లిస్టింగ్ పర్వాలేదనిపించింది. బీఎస్ఈలో ఇష్యూ ధర(రూ.324) వద్దే లిస్టయ్యింది. చివరికి 4% లాభంతో రూ.337 వద్ద ముగిసింది. కంపెనీ మార్కెట్ విలువ రూ.10,848 కోట్లుగా నమోదైంది.
- ఈఎస్ఏఎఫ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఐపీఓ చివరిరోజు నాటికి 73.15 రెట్లు సబ్‌స్క్రయిబ్ అయ్యింది. 5.77 కోట్ల ఈక్విటీలను జారీ చేయగా 422 కోట్ల ఈక్విటీలకు బిడ్లు దాఖలయ్యాయి. క్యూఐబీ కోటా 173.52 రెట్లు, సంస్థాగతేతర ఇన్వెస్టర్ల కోటా 84.37 రెట్లు, రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 16.97 రెట్లు సబ్‌స్క్రయిబ్ అయ్యాయి.

మ్యాక్సివిజన్ బ్రాండ్ అంబాసిడర్‌గా ధోని



చెన్నై: కంటి సంరక్షణ సేవల సంస్థ మ్యాక్సివిజన్‌సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్స్ తాజాగా క్రికెటర్ మహేంద్ర సింగ్ ధోనిని తమ బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించుకుంది. అన్ని వర్గాలకు చిరపరిచితమైన ధోని వంటి దిగ్గజంతో జత కట్టడమనేది.. క్రమం తప్పకుండా కంటి చెకప్‌లు చేయించుకోవాల్సిన ఆవశ్యకతపై ప్రజల్లో అవగాహన పెంచడానికి దోహదపడగలదని సంస్థ సీఎండీ జీఎస్‌కే వేలు తెలిపారు. చౌకగా కంటి సంరక్షణ సేవలను అందరికీ అందుబాటులోకి తేవాలని తాము లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన చెప్పారు. తమ నెట్‌వర్క్‌లోని 40కిపైగా ఆస్పత్రుల్లో నిత్యం వేల కొద్దీ పేషెంట్లకు సర్వీసులు అందిస్తున్నామని సంస్థ సీఈవో సుధీర్ వీఎస్ తెలిపారు.

కాంగ్రెస్ దళిత, గిరిజన వ్యతిరేక పార్టీ



- సీఐసీ ఎంపిక సమావేశానికి హాజరు కాలేదు
- రాష్ట్రపతిగా ద్రౌపదీ ముర్ము అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించింది
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆగ్రహం
- మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లో ఎన్నికల ప్రచారం


సిద్ధి/సూరజ్‌పూర్: విపక్ష కాంగ్రెస్ పార్టీపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ దళిత, గిరిజన వ్యతిరేక పార్టీ అని ఆరోపించారు. నూతన ముఖ్య సమాచార కమిషనర్(సీఐసీ)గా హీరాలాల్ సమారియా ఎంపిక కోసం నిర్వహించిన సమావేశానికి కాంగ్రెస్ హాజరు కాలేదని ఆక్షేపించారు. ఆయన దళితుడు కావడమే ఇందుకు కారణమని అన్నారు. సీఐసీగా నియమితుడైన తొలి దళితుడు హీరాలాల్‌ను కాంగ్రెస్ నేతలు నిత్యం దూషిస్తున్నారని మోదీ విమర్శించారు. దేశంలో మొట్టమొదట గిరిజన మహిళా రాష్ట్రపతిగా ద్రౌపదీ ముర్ము అభ్యర్థిత్వాన్ని కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకించిందని గుర్తుచేశారు. ఆ పార్టీ మైండ్‌సెట్‌ను దీన్నిబట్టి అర్థం చేసుకోవచ్చని అన్నారు. మంగళవారం మధ్యప్రదేశ్‌లోని సిద్ధి జిల్లాలో, ఛత్తీస్‌గఢ్‌లోని సూరజ్‌పూర్ జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల ప్రచార సభల్లో ప్రధానమంత్రి ప్రసంగించారు. తనను రోజంతా తిట్టడమే పనిగా పెట్టుకున్నారని కాంగ్రెస్ నాయకులపై మండిపడ్డారు. కానీ, వారు ఓబీసీ వర్గాలను తిడుతున్నారని చెప్పారు. ప్రధాని మోదీ ఓబీసీ వర్గానికి చెందిన నాయకుడన్న సంగతి తెలిసిందే. దళితులు, గిరిజనులు, ఓబీసీల సంక్షేమం కోసం బీజేపీ నిరంతరం కృషి చేస్తోందని మోదీ ఉద్ఘాటించారు. ఆయా వర్గాల ఆకాంక్షలను గౌరవిస్తోందని తెలిపారు. 2014లో తాము కేంద్రంలో అధికారంలోకి వచ్చాక అన్ని రకాల కుంభకోణాలకు అడ్డుకట్ట వేశామన్నారు. అలా పొదుపు అయిన డబ్బుతో ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, 80 కోట్ల మంది పేదలకు ఉచితంగా రేషన్ సరుకులు ఇస్తున్నామని వివరించారు.

కాంగ్రెస్ పాలనలో నేరాలు, లూటీలు

కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పుడల్లా దేశంలో నక్సలైట్లు, ఉగ్రవాదులు బలం పుంజుకుంటున్నారని ప్రధాని నరేంద్ర మోదీ దుయ్యబట్టారు. కాంగ్రెస్ అధికారంలో ఉంటే, దేశమంతటా బాంబు పేలుళ్లు, హత్యల వార్తలు నిత్యం వస్తుంటాయని చెప్పారు. నేరాలు, లూటీలు విచ్చలవిడిగా జరుగుతుంటాయని పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం నక్సలిజాన్ని అరికట్టడంలో దారుణంగా విఫలమైందని అన్నారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాగానే మహాదేవ్ బెట్టింగ్ యాప్ బాగోతంపై విచారణ జరిపిస్తామని, దోషులను శిక్షిస్తామని ప్రకటించారు. ఈ కుంభకోణంలో ఎంతటి బడాబాబులున్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. భద్రత అనేది ప్రతి పౌరుడికి అవసరమని మోదీ చెప్పారు. ఛత్తీస్‌గఢ్‌లో ప్రజలు క్షేమంగా ఉండాలంటే కాంగ్రెస్‌ను ఓడించాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నామని, అయోధ్యలో రామమందిర నిర్మాణం మొదలైందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా 4 కోట్ల మంది పేదలకు ఇళ్లు నిర్మించి ఇచ్చామని ప్రధానమంత్రి తెలిపారు.

రాష్ట్రంలో శాంతి భద్రత, సంక్షేమం మాయం

- మేజీషియన్‌కు మాత్రమే ఇది సాధ్యం
- సీఎం గెహ్లోత్‌పై అమిత్ షా ఆరోపణలు



జైపూర్: 'రాజస్తాన్‌లో గత ప్రభుత్వ హయాంలో నెలకొన్న శాంతిభద్రతలు, కొనసాగిన సంక్షేమ పథకాలు ఇప్పుడు మాయమయ్యాయి. ఇలా మాయం చేసే సత్తా ఒక్క మేజీషియన్‌కు మాత్రమే ఉంది. అదే.. ఇప్పుడున్న అశోక్ గెహ్లోత్ సర్కార్'అంటూ బీజేపీ అగ్రనేత అమిత్ షా ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కుచమన్, మక్‌రానా పట్టణాల్లో బీజేపీ ర్యాలీల్లో అమిత్ షా మాట్లాడారు. 'గెహ్లోత్ నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కార్ అత్యంత అవినీతిమయంగా పేరుమోసింది. బుజ్జగింపు రాజకీయలను అత్యున్నత శిఖరాలకు తీసుకెళ్లింది. ఇలాంటి ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకలించండి'అని ఓటర్లకు విజ్ఞప్తిచేశారు. 'వసుంధర రాజే హయాంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు నెలకొన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువ గంటలు విద్యుత్‌సహా పలు సంక్షేమ పథకాలు పక్కాగా అమలయ్యేవి. ఇప్పుడున్న గెహ్లోత్ సర్కార్ మేజీషియన్‌లాగా అన్నింటినీ మాయంచేసింది'అని అమిత్ షా ఆరోపించారు. తన తండ్రి చేసే మేజిక్ షోలలో సహాయపడేవాడినని గతంలో గెహ్లోత్ చెప్పడం తెల్సిందే. 'కేంద్రంలో యూపీఏ ప్రభుత్వాలు ఉన్నప్పుడు రాజస్తాన్‌కు రూ.2 లక్షల కోట్లు కేటాయిస్తే మోదీ ప్రభుత్వం 2014–2023 కాలంలో ఏకంగా రూ.8.71 లక్షల కోట్లు కేటాయించింది. రాజస్తాన్‌లో మేం అధికారంలోకి వస్తే అన్ని కుటుంబాలకు కుళాయి నీటి సౌకర్యం కల్పిస్తాం'అని అమిత్ హామీ ఇచ్చారు.

రెడ్ డైరీలో ఏముందో బయటపెట్టాలి

'ఎరుపు అన్న పదం వినపడితేనే గెహ్లోత్‌కు కోపం వస్తోంది. పౌరులను ఓట్లు అడిగేముందు ఆ రెడ్ డైరీలో ఏఏ వివరాలు ఉన్నాయో గెహ్లోత్ బహిర్గతం చేయాలి. అవినీతి వివరాలు బట్టబయలుచేశారని మంత్రిని తొలగించారు. అసలు ఆ లావాదేవీలు చేసినందుకు నైతిక బాధ్యతగా సీఎం గెహ్లోత్ రాజీనామా చేయాలి'అని అమిత్ డిమాండ్‌చేశారు.

తృటిలో తప్పిన ప్రమాదం

జైపూర్: కేంద్ర హోం మంత్రి అమిత్ షా పెనుప్రమాదం నుంచి తృటిలో తప్పించుకున్నారు. రాజస్తాన్‌లోని నాగౌర్‌లో ఆయన ప్రయాణిస్తున్న వాహనం విద్యుత్ తీగను తాకింది. పర్బత్‌సర్ నుంచి బిడియాద్ గ్రామానికి ఎన్నికల ప్రచార ర్యాలీలో పాల్గొనేందుకు వెళ్తున్న సమయంలో ఘటన చోటుచేసుకుంది. మంత్రి ప్రయాణిస్తున్న ప్రచార రథం పైభాగానికి రహదారి పక్కనే ఉన్న విద్యుత్ తీగ తాకడంతో నిప్పు రవ్వలు చెలరేగాయి. దీంతో, ఆ వెనుకే వస్తున్న వాహన శ్రేణిని వెంటనే ఆపు చేయించారు. ఆ మార్గంలో విద్యుత్ సరఫరా నిలిపివేయించారు. మంత్రి అమిత్ షా వేరే వాహనంలో ముందుకు సాగారు. సీఎం అశోక్ గెహ్లోత్ ఈ ఘటనపై దర్యాప్తునకు ఆదేశించారు.

పంచతంత్రం

సొంత నియోజకవర్గం సర్దార్‌పురలో జనం కినుక

దశాబ్దాలైనా సమస్యలకు మోక్షం లేదని విమర్శలు

సర్దార్‌పురా. కాంగ్రెస్ పాలిత రాజస్థాన్‌లో ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో అందరి దృష్టినీ ఆకర్షిస్తున్న స్థానం. ముఖ్యమంత్రి అశోక్ గహ్లోత్ ప్రాతినిధ్యం వహిస్తున్న సర్దార్‌పురాలో ఎన్నెన్నో సమస్యలు సీఎంను చీకాకు పెడుతున్నట్టు వస్తున్న వార్తలు కాంగ్రెస్ పార్టీని కలవరపరిచేవే. వాటిని హైలైట్ చేస్తూ, సీఎం సెగ్మెంట్లోనే సమస్యల పరిష్కారానికి దిక్కు లేదంటూ బీజేపీ రాష్ట్రమంతటా ప్రచారాన్ని హోరెత్తిస్తోంది...

గహ్లోత్‌కు సొంతింట సమస్యలు

సర్దార్‌పురా.. సమస్యల చిట్టా...

రాజస్తాన్‌లోని అతి పెద్ద అసెంబ్లీ స్థానాల్లో సర్దార్‌పురా ఒకటి. స్వయానా సీఎం ప్రాతినిధ్యం వహిస్తున్న స్థానం. అయినా ఇక్కడ సమస్యలకు మాత్రం కొదవ లేదు...!

- అధ్వానమైన రోడ్లు
- దారుణమైన డ్రైనేజీ వ్యవస్థ
- తీవ్రమైన తాగునీటి సమస్య
- వాననీరు పోయే ఏర్పాట్ల లేమి
- ప్రతి సీజన్లోనూ నీట మునిగే కాలనీలు
- ఆరోగ్య సేవలు, వసతులకు తీవ్ర కొరత
- కలుషిత నీటితో పంటల సాగు

సర్దార్‌పురా అసెంబ్లీ స్థానం విశేషాలు..

జోధ్‌పూర్ జిల్లా నట్టనడుమ ఉన్న అసెంబ్లీ స్థానమిది. మహరాజు సర్దార్‌సింగ్ పేరిట దీనికి ఈ పేరొచ్చింది. ఇక్కడ ఆరు శతాబ్దాల నాటి మెహ్రాన్‌గఢ్ కోట ఉంది. దాని పక్కనే 300 ఏళ్ల కింద సర్దార్‌సింగ్ నిర్మించిన ఘంటా ఘర్ ఇప్పటికీ ఉంది. ఆ పక్కనే ఉన్న సర్దార్ మార్కెట్ కూడా ఆయన హయాంలో వచ్చినదే.

మొత్తం ఓటర్లు	2,54,572 మంది
పురుషులు	1,29,869 మంది
మొత్తం పోలింగ్ కేంద్రాలు	212
స్త్రీలు	1,24,703 మంది
తొలిసారి ఓటర్లు	8,295 మంది
పోలింగ్ తేదీ	నవంబర్ 25

– సాక్షి, నేషనల్ డెస్క్

సర్దార్‌పురా అసెంబ్లీ స్థానం రాజస్తాన్‌లో గత పాతికేళ్ల నుంచీ అందరి నోళ్లలోనూ నానుతూ వస్తోంది. సీఎం అశోక్ గెహ్లోత్ ఇక్కణ్నుంచి తొలిసారి 1998లో ఉప ఎన్నికలో నెగ్గారు. ఆ ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పీసీసీ చీఫ్‌గా ఆయన సారథ్యంలో కాంగ్రెస్ ఘనవిజయం సాధించింది. 200 అసెంబ్లీ స్థానాలకు గాను ఏకంగా 153 సీట్లు గెలుచుకుంది. దాంతో గెహ్లోత్ తొలిసారి సీఎం పీఠమెక్కారు. అప్పటినుంచీ ఇక్కడ వరుసగా ఆయనే గెలుపొందుతూ వస్తున్నారు. సర్దార్‌పురాలో కాంగ్రెస్ మొత్తమ్మీద 8సార్లు నెగ్గగా రెండుసార్లు బీజేపీ గెలిచింది. గెహ్లోత్ తొలిసారి నెగ్గేందుకు ముందు 1990, 1993ల్లో బీజేపీ తరఫున రాజేంద్ర గెహ్లోత్ ఇక్కడ రెండుసార్లు గెలిచారు. 1998 నుంచి అశోక్ గెహ్లోత్ హవాయే సాగుతూ వస్తోంది. 2008లో బీజేపీ నుంచి మరోసారి బరిలో దిగిన రాజేంద్ర గెహ్లోత్ 15 శాతానికి పైగా ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. ఇక 2013, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ శంభుసింగ్ ఖేత్సర్‌ను బరిలో దించినా లాభం లేకపోయింది. గెహ్లోత్ చేతిలో ఆయన వరుసగా 13 శాతం, 30 శాతానికి పైగా ఓట్ల తేడాతో ఓడారు.

అయినా...

స్వయంగా సీఎం ప్రాతినిధ్యం వహిస్తున్నా తమ సమస్యలకు మాత్రం ఎండ్ కార్డు పడటం లేదన్నది సర్దార్‌పురా వాసుల ఆవేదన. వానాకాలం వస్తే చాలు, ఎక్కడ చూసినా నీరు నిలిచిపోయి తమ బతుకు దుర్భరమవుతుందని శివ్‌సింగ్ రాథోడ్ అనే స్థానికుడు వాపోయాడు. ''రోడ్లు దారుణంగా ఉన్నాయి. డ్రైనేజీ అవ్యవస్థ గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది. ప్రతి వానాకాలంలోనూ డ్రైనేజీలు పొంగిపొర్లడం, రోడ్లన్నీ నీటితో నిండిపోవడం నియోజకవర్గంలో చాలాచోట్ల సాధారణ దృశ్యం. సీఎం సెగ్మెంట్‌లోనే ఇలాంటి సమస్యలకు దశాబ్దాలుగా మోక్షం దక్కకపోవడం నిజంగా దారుణం''అన్నాడాయన.

కాలనీలే మునిగాయి...!

2021 వర్షాకాలంలోనైతే డ్రైనేజీలు పొంగిపొర్లి సర్దార్‌పురా పట్టణంలో కాలనీలకు కాలనీలే నీట మునిగాయి! దాంతో సహాయక చర్యల కోసం ఏకంగా సైన్యాన్ని రంగంలోకి దించాల్సిన పరిస్థితి తలెత్తింది!! రెండేళ్లు గడిచిపోయినా సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ఒక్క చర్య కూడా తీసుకోలేదని గోపాల్‌సింగ్ అనే స్థానికుడు ఆవేదన వెలిబుచ్చాడు. నియోజకవర్గంలో చాలాచోట్ల డ్రైనేజీ నీళ్లతోనే కూరగాయలు పండిస్తున్నారంటూ రాథోడ్ ఆందోళన వెలిబుచ్చాడు. ఇది చాలా ఏళ్లుగా జరుగుతున్నా యంత్రాంగం పట్టించుకోవడం లేదన్నది స్థానికుల ఫిర్యాదు. గెహ్లోత్ కేవలం తన సామాజికవర్గం ఓట్లు ఎక్కువగా ఉన్న కొన్ని ప్రాంతాలకు మాత్రమే అభివృద్ధిని పరిమితం చేయడమే ఈ సమస్యకు మూల కారణమని బీజేపీ ఆరోపిస్తోంది.

మాలీలే ఎక్కువ...

సర్దార్‌పురాలో మాలీ సామాజికవర్గం వారి సంఖ్య చాలా ఎక్కువ. తర్వాతి స్థానంలో ఓబీసీలుంటారు. ఇక జాట్లు, మహాజన్‌లు, ఎస్సీ, మైనారిటీలూ ఎక్కువగానే ఉన్నారు.



సోమవారం సర్దార్‌పురా నియోజకవర్గంలో ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలను అందజేస్తున్న సీఎం అశోక్ గెహ్లోత్



సూపర్ స్వియాటెక్...

మహిళల టెన్నిస్ సీజన్ ముగింపు టోర్నీ డబ్ల్యూటీఏ ఫైనల్స్‌లో ప్రపంచ రెండో ర్యాంకర్ ఇగా స్వియాటెక్ (పోలాండ్) తొలిసారి విజేతగా నిలిచి మళ్లీ ప్రపంచ నంబర్‌వన్ ర్యాంక్‌ను సొంతం చేసుకుంది. మెక్సికోలో మంగళవారం జరిగిన ఫైనల్లో స్వియాటెక్ 6-1, 6-0తో ఐదో ర్యాంకర్ జెస్సికా పెగూలా (అమెరికా)ను ఓడించింది. స్వియాటెక్‌కు ట్రోఫీతోపాటు 30,78,000 డాలర్ల (రూ. 25 కోట్ల 62 లక్షలు) ప్రైజ్‌మనీ, రన్నరప్ పెగూలాకు 16,02,000 డాలర్ల (రూ. 13 కోట్ల 33 లక్షలు) ప్రైజ్‌మనీ దక్కింది.

ప్రిక్వార్టర్ ఫైనల్లో జ్యోతి సురేఖ



ఆసియా ఆర్చరీ చాంపియన్‌షిప్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ ఆర్చర్లు వెన్నం జ్యోతి సురేఖ, ధీరజ్ బొమ్మదేవర ప్రిక్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లారు. బ్యాంకాక్‌లో మంగళవారం జరిగిన మహిళల కాంపౌండ్ వ్యక్తిగత విభాగం రెండో రౌండ్‌లో సురేఖ 144-141తో ప్రతుమ్‌సువన్ (థాయ్‌లాండ్)పై గెలిచింది. పురుషుల రికర్వ్ వ్యక్తిగత విభాగం రెండో రౌండ్‌లో ధీరజ్ 6-4తో తై యు సువాన్ (చైనీస్ తైపీ)పై గెలిచాడు.

201 వన్డేల్లో ఆస్ట్రేలియా తరఫున తొలి డబుల్ సెంచరీతోపాటు అత్యధిక వ్యక్తిగత స్కోరు చేసిన ప్లేయర్‌గా మ్యాక్స్‌వెల్ నిలిచాడు. షేన్ వాట్సన్ (185 నాటౌట్; 2011లో బంగ్లాదేశ్‌పై మిర్పూర్‌లో) పేరిట ఉన్న రికార్డును మ్యాక్స్‌వెల్ బద్దలు కొట్టాడు.

3 ప్రపంచకప్ చరిత్రలో నమోదైన డబుల్ సెంచరీలు. గతంలో న్యూజిలాండ్‌కు చెందిన మార్టిన్ గప్టిల్ (237 నాటౌట్; వెస్టిండీస్‌పై 2015లో వెల్లింగ్టన్‌లో), వెస్టిండీస్ స్టార్ క్రిస్ గేల్ (215; జింబాబ్వేపై 2015లో కాన్‌బెర్రాలో) ఈ ఘనత సాధించారు.

2 వన్డేల్లో వేగవంతంగా డబుల్ సెంచరీ చేసిన రెండో ప్లేయర్‌గా మ్యాక్స్‌వెల్ (128 బంతుల్లో) నిలిచాడు. ఈ రికార్డు భారత ప్లేయర్ ఇషాన్ కిషన్ (126 బంతుల్లో; 2022లో బంగ్లాదేశ్‌పై చిట్టగాంగ్‌లో) పేరిట ఉంది.

1 వన్డేల్లో ఛేజింగ్ చేస్తూ అత్యధిక స్కోరు సాధించిన ప్లేయర్‌గా మ్యాక్స్‌వెల్ నిలిచాడు. పాకిస్తాన్ ప్లేయర్ ఫఖర్ జమాన్ (193; 2021లో దక్షిణాఫ్రికాపై జొహన్నెస్‌బర్గ్‌లో) పేరిట ఉన్న రికార్డును మ్యాక్స్‌వెల్ సవరించాడు.

2 ప్రపంచకప్ చరిత్రలో అత్యధిక సిక్స్‌లు కొట్టిన క్రికెటర్ల జాబితాలో మ్యాక్స్‌వెల్ (43) మూడో స్థానానికి చేరుకున్నాడు. క్రిస్ గేల్ (49), రోహిత్ శర్మ (45) వరుసగా తొలి రెండు స్థానాల్లో ఉన్నారు.

ప్రపంచకప్ పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	పా	నె.ర.రే.
భారత్	8	8	0	16	2.456
దక్షిణాఫ్రికా	8	6	2	12	1.376
ఆస్ట్రేలియా	8	6	2	12	0.861
న్యూజిలాండ్	8	4	4	8	0.398
పాకిస్తాన్	8	4	4	8	0.036
అఫ్గానిస్తాన్	8	4	4	8	-0.338
బంగ్లాదేశ్	8	2	6	4	-1.142
శ్రీలంక	8	2	6	4	-1.160
నెదర్లాండ్స్	7	2	5	4	-1.398
ఇంగ్లండ్	7	1	6	2	-1.504

నోట్: ఆ-ఆడినవి, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, పా-పాయింట్లు, నె.ర.రే-నెట్ రన్‌రేట్

ప్రపంచకప్‌లో నేడు

ఇంగ్లండ్ × నెదర్లాండ్స్
వేదిక: పుణే
మధ్యాహ్నం 2 గంటల నుంచి స్టార్ స్పోర్ట్స్, హాట్‌స్టార్ యాప్‌లో ప్రత్యక్ష ప్రసారం

ఒకే ఒక్కడు



ఆస్ట్రేలియా విజయలక్ష్యం 292... 18.3 ఓవర్ల వరకు ఆ జట్టు స్కోరు 91/7... ఇక ఐదుసార్లు విశ్వ విజేత ఆస్ట్రేలియాకు అఫ్గానిస్తాన్ చేతిలో ఘోర పరాభవం లాంఛనమేనని అందరూ భావించారు. కానీ గ్లెన్ మ్యాక్స్‌వెల్... కలిసొచ్చిన అదృష్టం (లైఫ్‌లు)... క్రీజులో కదల్లేకపోయిన దైన్యం... ఒకదాని తర్వాత ఒకటి వెంబడించినా... అదృష్టాన్ని అందిపుచ్చుకొని, కష్టాన్ని పంటిబిగువన భరించి ఈ ప్రపంచకప్‌కే అసాధారణ 'షో'కు తెచ్చాడు. అఫ్గాన్ చేతుల్లో పడిన సంచలనాన్ని మ్యాక్సీ ఒంటిచేత్తో లాక్కున్నాడు. ఆ ఒక్కడే ఆసీస్ సైన్యంగా మారి గెలిచేదాకా నిలిచాడు. కాళ్లు కదలనీయలేకపోయినా... ఉక్కు పిడికిలితో బ్యాట్ పట్టి కొండంత లక్ష్యాన్ని కరిగించాడు. డబుల్ సెంచరీతో ఈ ప్రపంచకప్‌కే వన్నె తెచ్చాడు.

ముంబై: నవంబర్ 19న వన్డే వరల్డ్‌కప్ ఫైనల్... టైటిల్ పోరు ఎవరి మధ్యయినా జరగొచ్చు... విజేత ఎవరైనా కావొచ్చు. కానీ ఈ ప్రపంచకప్ అంటే తప్పక గుర్తుండే క్రికెటర్ మాత్రం ఒక్కడే! అతడే మ్యాక్స్‌వెల్! ఛేదించలేని లక్ష్యం. కొండంత కష్టం కళ్లముందుంటే... కఠిన సవాల్ సైతం సలామ్ కొట్టేలా 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' మ్యాక్స్‌వెల్ (128 బంతుల్లో 201 నాటౌట్; 21 ఫోర్లు, 10 సిక్స్‌లు) అద్భుత ఇన్నింగ్స్ ఆడేశాడు. ఓటమి కోరల్లోంచి లాగి... మరో మ్యాచ్ మిగిలి ఉండగానే ఆస్ట్రేలియాను ఒంటిచేత్తో సెమీఫైనల్‌కు తీసుకెళ్లాడు. అందరూ ముఖమంత కళ్లు చేసుకొని చూసిన ఈ మ్యాచ్‌లో మ్యాక్స్‌వెల్ మహిమతో ఆస్ట్రేలియా 3 వికెట్ల తేడాతో అఫ్గానిస్తాన్‌పై గెలిచింది. మొదట టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న అఫ్గానిస్తాన్ 50 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 291 పరుగులు చేసింది. ఓపెనర్ ఇబ్రహీమ్ జద్రాన్ (143 బంతుల్లో 129 నాటౌట్; 8 ఫోర్లు, 3 సిక్స్‌లు) అజేయ సెంచరీ చేశాడు. ఆఖర్లో రషీద్ ఖాన్ (18 బంతుల్లో 35 నాటౌట్; 2 ఫోర్లు, 3 సిక్సర్లు) మెరిపించాడు. హాజల్‌వుడ్‌కు 2 వికెట్లు దక్కాయి. అనంతరం ఆస్ట్రేలియా 46.5 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 293 పరుగులు చేసి గెలిచింది. ఈ 293 పరుగుల్లో 201 మ్యాక్స్‌వెల్ ఒక్కడివే అంటేనే ఇంకెవరూ చెప్పుకోదగ్గ స్కోర్లే చేయలేదనేది ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. దీంతో అఫ్గాన్ బౌలర్లు నవీనుల్ (2/47), రషీద్ (2/44), ఒమర్జాయ్ (2/52) చిందించిన చెమట... పడగొట్టిన వికెట్లు వృథా అయ్యాయి.

పరుగులు	201 నాటౌట్
బంతులు	128
4×21; 6×10	
1×39; 2×9	
స్ట్రయిక్‌రేట్	157.03

జబర్దస్త్ జద్రాన్...



ఇబ్రహీమ్ జద్రాన్

ఓపెనర్లలో రహ్మనుల్లా గుర్బాజ్ (25 బంతుల్లో 21; 2 ఫోర్లు) నిష్క్రమించగా, ఇబ్రహీమ్ జద్రాన్ ఆద్యంతం ఇన్నింగ్స్‌కు వెన్నెముకగా నిలిచాడు. ఈ క్రమంలో జద్రాన్ 62 బంతుల్లో అర్ధసెంచరీ పూర్తి చేసుకున్నాడు. రహ్మత్ షా (44 బంతుల్లో 30; 1 ఫోర్) కుదురుగా ఆడగా అఫ్గాన్ 21వ ఓవర్లో 100 పరుగులు దాటింది. రెండో వికెట్‌కు ఇద్దరు కలిసి 83 పరుగులు జోడించారు. ఆ తర్వాత కెప్టెన్ హష్మతుల్లా (26; 2 ఫోర్లు) చేసింది తక్కువే అయినా మూడో వికెట్‌కు 52 పరుగుల భాగస్వామ్యం నమోదైంది. జద్రాన్‌కు జతయిన అజ్మతుల్లా ఒమర్జాయ్ (18 బంతుల్లో 22; 1 ఫోర్, 2 సిక్స్‌లు) ధాటిగా ఆడటంతో 41వ ఓవర్లో అఫ్గాన్ 200 స్కోరు చేరింది. జద్రాన్ 131 బంతుల్లో అఫ్గాన్ తరఫున తొలి శతకాన్ని లిఖించాడు.

ఒక్కడే అయినా... ఒంటరి కాదు విక్టరీ!

హెడ్ (0) ఖాతా తెరువలేదు. మిచెల్ మార్ష్ (24), వార్నర్ (18)లు గొప్పగా ఆడలేదు. ఇంగ్లిస్ (0), లబుషేన్ (14), స్టొయినిస్ (6)లు అంతే! అఫ్గాన్ బౌలర్లకు కలిసికట్టుగా దాసోహమయ్యారు. జట్టు స్కోరు 50కి ముందే (49/4) ఆసీస్ నలుగురు టాప్ బ్యాటర్లను... వందకు ముందు (91/7) మిగిలిపోయిన బ్యాటింగ్ అస్త్రాలను కోల్పోయింది. గెలుపు సంగతి దేవుడెరుగు! అసలు ప్రపంచకప్‌లలోనే ఫేవరెట్, ఐదుసార్లు ప్రపంచ చాంపియన్ పరువు సంగతి ఏంటి? ఎంత భారీతేడాతో ఓడుతుందనే కళ్లే మ్యాచ్‌ను చూశాయి.

మ్యాక్స్ 'వెల్‌డన్'

ఆస్ట్రేలియాను ఒంటిచేత్తో గెలిపించిన బ్యాటర్
క్లిష్ట పరిస్థితుల్లో అజేయ డబుల్ సెంచరీ
అఫ్గానిస్తాన్‌పై మూడు వికెట్లతో నెగ్గి సెమీస్ చేరిన ఆస్ట్రేలియా
ఇబ్రహీమ్ జద్రాన్ సెంచరీ వృథా

కలిసొచ్చిన రివ్యూలు, మిస్ క్యాచ్‌లు

ఒమర్జాయ్ 9వ ఓవర్ తొలి బంతికే వార్నర్, రెండో బంతికి ఇంగ్లిస్‌లను అవుట్ చేశాడు. జట్టుస్కోరు 49/4 వద్ద మ్యాక్స్‌వెల్ క్రీజులోకి వచ్చాడు. బౌలర్ 'హ్యాట్రిక్' కోసం ప్రయత్నించాడు. ఎల్బీకోసం రివ్యూకు సైతం వెళ్లాడు. కానీ బంతి మ్యాక్సీ బ్యాట్ అంచును తాకి కీపర్‌కు చాలా ముందుగా పడింది. దీంతో అఫ్గాన్‌కు ఫలితం దక్కలేదు. ఆ తర్వాత 22వ ఓవర్లో రెండుసార్లు... ఎల్బీగా అంపైర్ అవుటిస్తే రివ్యూతో బయటపడ్డాడు. అదే ఓవర్లో ముజీబ్ జారవిడిచిన క్యాచ్‌తో, కాసేపయ్యాక నబీ అందుకోలేకపోయిన క్యాచ్‌తో బతికి బయటపడ్డాక వెనుదిరిగి చూసుకోలేదు. అప్పటికీ మ్యాక్సీ కనీసం 35 పరుగులైనా చేయలేదు.

రాత మార్చిన ఘనుడు

మ్యాక్స్‌వెల్ భారీ హిట్టింగ్‌కు, మ్యాచ్ విన్నింగ్ షాట్లకు పెట్టింది పేరు. కానీ పెద్ద లక్ష్యం, అంతదూరం ఎలా పయనిస్తాడో అనుకుంటే... జతకూడిన కమిన్స్‌తో కలిసి జట్టు రాతను తన బ్యాట్‌తో మార్చేశాడు. 20 ఓవర్లదాకా మ్యాక్సీ సాధారణ ఆటే ఆడాడు. 51 బంతుల్లో ఫిఫ్టీ పూర్తిచేశాడు. నూర్ అహ్మద్ వేసిన 29వ ఓవర్లో 2 వరుస సిక్సర్లతో గేర్ మార్చాడు. స్పిన్నర్లపై దూకుడు పెంచి బౌండరీలు, సిక్సర్లతో శివమెత్తాడు. దీంతో ఛేదించాల్సిన రన్‌రేట్ తగ్గుతూ వచ్చింది. 76 బంతుల్లోనే శతక్కొట్టిన మ్యాక్సీ డబుల్ సెంచరీకి అవసరమైన బంతులు 128 మాత్రమే!

బతికించిన ముజీబ్ ఓవర్లోనే ముగించి...

సునాయాసమైన క్యాచ్‌ను నేలపాలుచేసిన ముజీబ్ 47వ ఓవర్ వేశాడు. అప్పటికీ 24 బంతుల్లో 21 పరుగులు కావాలి. అయితే మ్యాక్సీ 0, 6, 6, 4, 6లతో ఆ ఓవర్ కూడా పూర్తవకముందే లక్ష్యాన్ని, తన డబుల్ సెంచరీని ముగించాడు. మ్యాక్సీ, కమిన్స్‌లు అబేధ్యమైన 8వ వికెట్‌కు 202 పరుగుల భాగస్వామ్యం జోడించడంతో కొత్త ప్రపంచ రికార్డు నమోదైంది. 2006లో భారత్‌పై 8వ వికెట్‌కు దక్షిణాఫ్రికా బ్యాటర్స్ జస్టిన్ కెంప్, అండ్రూ హాల్ చేసిన 138 పరుగుల భాగస్వామ్యం కనుమరుగైంది.

స్కోరు వివరాలు

అఫ్గానిస్తాన్ ఇన్నింగ్స్: గుర్బాజ్ (సి) స్టార్క్ (బి) హాజల్‌వుడ్ 21; జద్రాన్ (నాటౌట్) 129; రహ్మత్ (సి) హాజల్‌వుడ్ (బి) మ్యాక్స్‌వెల్ 30; హష్మతుల్లా (బి) స్టార్క్ 26; ఒమర్జాయ్ (సి) మ్యాక్స్‌వెల్ (బి) జంపా 22; నబీ (బి) హాజల్‌వుడ్ 12; రషీద్ (నాటౌట్) 35; ఎక్స్‌ట్రాలు 16; **మొత్తం (50 ఓవర్లలో 5 వికెట్లకు) 291. వికెట్ల పతనం:** 1-38, 2-121, 3-173, 4-210, 5-233. **బౌలింగ్:** స్టార్క్ 9-0-70-1, హాజల్‌వుడ్ 9-0-39-2, మ్యాక్స్‌వెల్ 10-0- 55-1, కమిన్స్ 8-0-47-0, జంపా 10-0- 58-1, హెడ్ 3-0-15-0, స్టొయినిస్ 1-0- 2-0.

ఆస్ట్రేలియా ఇన్నింగ్స్: వార్నర్ (బి) ఒమర్జాయ్ 18; హెడ్ (సి) ఇక్రామ్ (బి) నవీనుల్ 0; మార్ష్ (ఎల్బీడబ్ల్యూ) (బి) నవీనుల్ 24; లబుషేన్ (రనౌట్) 14; ఇంగ్లిస్ (సి) జద్రాన్ (బి) ఒమర్జాయ్ 0; మ్యాక్స్‌వెల్ (నాటౌట్) 201; స్టొయినిస్ (ఎల్బీడబ్ల్యూ) (బి) రషీద్ 6; స్టార్క్ (సి) ఇక్రామ్ (బి) రషీద్ 3; కమిన్స్ (నాటౌట్) 12; ఎక్స్‌ట్రాలు 15; **మొత్తం (46.5 ఓవర్లలో 7 వికెట్లకు) 293. వికెట్ల పతనం:** 1-4, 2-43, 3-49, 4-49, 5-69, 6-87, 7-91. **బౌలింగ్:** ముజీబ్ 8.5-1-72-0, నవీనుల్ 9-0-47-2, ఒమర్జాయ్ 7-1-52-2, రషీద్ ఖాన్ 10-0-44-2, నూర్ అహ్మద్ 10-1-53-0, నబీ 2-0-20-0.



FOLLOW US ON: @tvsraiderofficial | TVS RAIDER | VISIT US AT: www.tvsmotor.com/tvs-raider
FOR ALL INSTITUTIONAL/BULK REQUIREMENTS PLEASE MAIL corporate.customersupport@tvsmotor.com సెంట్రల్ ఆంధ్ర అథరైజ్డ్ మెయిన్ డీలర్స్: గారపాటి టీవీఎస్, విజయవాడ: 9160493366, కాసా టీవీఎస్, విజయవాడ: 9100759111, కాసా టీవీఎస్, గుడివాడ: 9100759444, కాసా టీవీఎస్, కామారు: 9100759333, కాసా టీవీఎస్, మంచిపట్నం: 7995512444, కాసా టీవీఎస్ గన్నవరం: 9100759555, గారపాటి టీవీఎస్, భవానీపురం: 9866132600, ప్రతాప్ టీవీఎస్, జగ్గయ్యపేట: 9133563222, ప్రతాప్ టీవీఎస్, కంచికచర్ల: 9133565222, ప్రతాప్ టీవీఎస్, నందిగామ: 9133564222, వయుకర్ టీవీఎస్, గుంటూరు: 7095924466, వయుకర్ టీవీఎస్, అమరావతి రోడ్: 7095980088, వయుకర్ టీవీఎస్, అరోనగర్: 9603063388, వయుకర్ టీవీఎస్, తెనాలి: 6281964084, వయుకర్ టీవీఎస్, మారుతి నగర్: 7095924477, వయుకర్ టీవీఎస్, మంగళగిరి: 9849473456, యూనిటీ టీవీఎస్, నరసరావుపేట: 8712650849, యూనిటీ టీవీఎస్, చిలకలూరిపేట: 8712650855, యూనిటీ టీవీఎస్, వినుకొండ: 8712650825, విష్ణుప్రియ టీవీఎస్, ఒంగోలు: 7799121619, విష్ణు ప్రియ టీవీఎస్, చీరాల: 6281023626, లక్ష్మీప్రియ టీవీఎస్, నెల్లూరు: 9392746689, ప్రైమ్ టీవీఎస్, నెల్లూరు: 9032499968, ప్రైమ్ టీవీఎస్, గూడూరు: 7799789115, ప్రైమ్ టీవీఎస్, వెంకటగిరి: 9133335438, శ్రీ గోకుల్ టీవీఎస్, ఏలూరు: 9821377975, శ్రీ గోకుల్ టీవీఎస్, తాడేపల్లిగూడెం: 9063149036, వెంకట్ శ్రీ టీవీఎస్, భీమవరం: 9133322959, వెంకట్ శ్రీ టీవీఎస్, జంగారెడ్డిగూడెం: 9492733338, 8712650855, శ్రీ కృష్ణ టీవీఎస్, తణుకు: 7702511997, ఇందుజాల టీవీఎస్, పాలకొల్లు: 9010401003.
dentsu/sak ca/01/23





Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0866-2547436 Fax: No. 0866-2547433. RNI Reg No. APTEL/2008/23794. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

సాక్షి
విజయవాడ సిటీ
ఎన్టీఆర్ జిల్లా

బుధవారం ♦ 8 ♦ నవంబర్ ♦ 2023



మర్యాదపూర్వకంగా..
చిలకలపూడి: డీఆర్వో పెద్ది రోజా, ఆర్డీవో ఎం. వాణిలను ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలను అందజేశారు.



భావితరాలకు అందించాలి
ఆయుర్వేద వైద్యాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అన్నారు.
-IIలో▸



క్రీడలకూ ప్రాధాన్యం
విద్యార్థులు చదువుతో పాటుగా క్రీడలకూ ప్రాధాన్యం ఇవ్వాలని విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి సూచించారు.
-IIలో▸

న్యూస్‌రీల్

అనాథ పిల్లలకు పుట్టినరోజు వేడుకలు



చిలకలపూడి(మచిలీపట్నం): బందరు పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాలశౌరి ఔదార్యాన్ని చూపారు. కరోనా సమయంలో తల్లిదండ్రులను కోల్పోయిన ఇరువురు బాలికలకు జిల్లా పరిషత్ సమావేశపు హాలులో పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. గూడూరు మండలం పోలవరం గ్రామానికి చెందిన జుహితేశ్వరి మంగళవారం 7వ పుట్టినరోజును జరుపుకుంటోంది. ఈ విషయం తెలుసుకున్న ఎంపీ బాలశౌరి అమ్మమ్మ దగ్గర ఉంటున్న జుహితేశ్వరితోపాటు తన అక్క ఉష శ్రీసాయిని పిలిపించి కలెక్టర్ పి. రాజాబాబు తదితరుల సమక్షంలో కేక్ కట్ చేయించారు. అనంతరం బాలికలకు వస్త్రాలు, బహుమతులు అందజేశారు. వ్యవసాయ సలహా మండలి జిల్లా అధ్యక్షుడు జన్ను రాఘవరావు, సభ్యులు శ్రీకాకోళపు నాగేశ్వరరావు, కేడీసీసీబీ డైరెక్టర్ తలుపుల కృష్ణ పాల్గొన్నారు.

సౌత్ ఇండియా కబడ్డీ పోటీలకు ఏఎన్నార్ విద్యార్థి



గుడివాడ టౌన్: సౌత్ ఇండియా అంతర్ కళాశాలల కబడ్డీ పోటీలకు తమ కళాశాల విద్యార్థి ఎంపిక అవడం గర్వకారణమని అని కళాశాల ప్రిన్సిపాల్ పీజేఎస్ కుమార్ అన్నారు. మంగళవారం కళాశాల కార్యాలయంలో పోటీలకు ఎంపికైన ఎస్. ప్రవీణ్‌ను యాజమాన్యం అభినందించింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈనెల 4 నుంచి 6వ తేదీ వరకు విజయవాడ ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ కళాశాలలో జరిగిన అంతర్ కళాశాలల కబడ్డీ పోటీలలో కృష్ణా యూనివర్సిటీ తరఫున తమ విద్యార్థి ప్రవీణ్ ప్రతిభ కనబరిచి సౌత్ ఇండియా పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టులో ఆడేందుకు ఎంపికయ్యాడన్నారు. ఈనెల 9 నుంచి 12వ తేదీ వరకు కాకినాడ జేఎన్‌టీయూలో జరిగే సౌత్ ఇండియా కబడ్డీ పోటీలలో ప్రవీణ్ పాల్గొంటారన్నారు. ప్రవీణ్‌ను కళాశాల కరస్పాండెంట్ కేఎస్ అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ ఎం. శివనాథ్ తదితరులు అభినందించారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

కోనేరుసెంటర్(మచిలీపట్నం): దీపావళి పండుగను పురస్కరించుకుని జిల్లాలో వ్యాపారులు నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవని కృష్ణా జిల్లా ఎస్పీ పి. జాషువా హెచ్చరించారు. ఎవరైనా ఉల్లంఘనలకు పాల్పడి పట్టుబడితే పేలుడు పదార్థాల చట్టం కింద చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వ్యాపారులు నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలన్నారు. పేలుడు పదార్థాలను అక్రమంగా నిల్వ ఉంచినా, అనుమతులు లేకుండా గుట్టుగా విక్రయాలు జరిపినా చర్యలు తప్పవన్నారు. లైసెన్స్‌లు కలిగిన వ్యాపారులు మాత్రమే దీపావళి మందుగుండు సామగ్రిని విక్రయించాలన్నారు. వ్యాపారులు ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. జనావాసాలకు దూరంగా, విద్యాసంస్థలు, ఆస్పత్రులకు నిర్ణీత పరిధిలో మాత్రమే విక్రయాలు జరుపుకోవాలని చెప్పారు.

వాటర్ స్పోర్ట్స్‌లో నాగాయలంక క్రీడాకారిణుల సత్తా



నాగాయలంక: కెనోయింగ్ కయాకింగ్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ తరఫున 37వ కెనోయ్ స్లాలమ్ నేషనల్ గేమ్స్‌లో పాల్గొన్న నాగాయలంక క్రీడాకారిణులు సత్తా చాటారు. మంగళవారం జరిగిన ఫైనల్స్‌లో నాగాయలంక వాటర్ స్పోర్ట్స్ క్రీడాకారిణులు నాగిడి గాయత్రి రజత పతకం, నాగిడి భార్గవి నాలుగో స్థానం సాధించినట్లు కోచ్ ఎం.శ్రీనివాస్ ఫోన్ ద్వారా సమాచారం అందించారు. దేశవ్యాప్తంగా ఎనిమిది రాష్ట్రాల అథ్లెటిక్స్‌తో గోవాలో 1వ తేదీ నుంచి 7వరకు 37వ కెనోయ్ స్లాలమ్ నేషనల్ గేమ్స్ జరిగాయి. ఈ పోటీలలో కే1 మహిళా విభాగంలో ఆంధ్రప్రదేశ్ తరఫున అత్యంత ప్రతిభ చాటుకుని ఫైనల్స్‌కు చేరిన గాయత్రి వెండి పతకం గెలుచుకోగా, భార్గవి 4వ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా గాయత్రి, భార్గవిలను అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు, అసోసియేషన్ ప్రెసిడెంట్ బలరామ్ నాయుడు, అడ్వయిజర్ తిప్పిరెడ్డి శివారెడ్డి అభినందించారు.







మట్టి దీపమే మంగళకరం

దీపావళి అంటే దీపాల వరుస అని అర్థం. ఆ దీపాలు కూడా ఇటీవల కాలంలో సహజత్వాన్ని కోల్పోతున్నాయి. అంతా కృత్రిమత్వమే. దీంతో మట్టి ప్రమిద మిణుకుమిణుకుమంటూ అక్కడక్కడా కనిపిస్తోంది. అయితే ఇటీవల పర్యావరణహితంగా పండుగను జరుపుకోవాలనే తలంపుతోనే అందరూ మట్టి ప్రమిదల వైపు చూస్తున్నారు. దీంతో తరతరాలుగా కులవృత్తి చేస్తున్న వారికి కొత్త ఊపిరి వచ్చింది. పండుగ సమీపించడంతో వారు పెద్ద ఎత్తున మట్టి పాత్రలను తయారు చేస్తున్నారు. విజయవాడ రూరల్ కొత్తూరు తాడేపల్లిలో ప్రమిదలు తయారు చేస్తున్న కుమ్మరులను చిత్రాల్లో చూడొచ్చు. - సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

కోతల వెంటే కొనుగోళ్లు

దీపావళి తర్వాత నుంచి ధాన్యం సేకరణ

- సన్నాహాలు చేస్తున్న కృష్ణా జిల్లా అధికారులు
- 317 రైతు భరోసా కేంద్రాల్లో ఏర్పాట్లు
- రైతులకు ఇబ్బంది లేకుండా కసరత్తు
- పారదర్శకంగా కొనుగోళ్లు జరిగేలా చర్యలు



కంకిపాడులో కోతకు సిద్ధంగా ఉన్న వరిచేను

సాక్షిప్రతినిధి,విజయవాడ: కృష్ణా జిల్లాలో ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లు చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. పెనమలూరు, కంకిపాడు, పెడన, ఉయ్యూరు, తోట్లవల్లూరు, పమిడిముక్కల, గన్నవరం ప్రాంతాల్లో వరికోతలకు రైతన్నలు సిద్ధం చేసుకొంటున్నారు. అమావాస్య తర్వాత వరికోతలు ఊపందుకుంటాయని వ్యవసాయాధికారులు అంచనా వేస్తున్నారు. ఇందుకు అనుగుణంగా పౌరసరఫరా సంస్థ అధికారులు ఈనెల 14వ తేదీ నుంచి ధాన్యం కొనుగోలు చేయాలని తలపొస్తున్నారు. జిల్లాలో 317 రైతు భరోసా కేంద్రాల్లో ధాన్యం సేకరణకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు.

మొత్తం పంట సేకరణ..

రైతులు తాము పండించిన ధాన్యం మద్దతు ధర పొందుటకు పాటించవలసిన నాణ్యతా ప్రమాణాల గురించి రైతులకు ఇప్పటికే అవగాహన కల్పించారు. జిల్లాలో మొత్తం 3,92,565 ఎకరాల్లో ఈ-క్రాప్‌లో నమోదు చేశారు. ఈ డేటా ఇప్పటికే వ్యవసాయశాఖ నుంచి పౌరసరఫరాల సంస్థ అధికారులకు చేరింది. ఈ ఏడాది రైతులకు కనీస మద్దతు ధర గ్రేడ్ ఏ రకం క్వింటాకు రూ. 2,203, కామన్ రకం క్వింటా రూ. 2,183గా ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ఏడాది జిల్లాలో వాతావరణ పరిస్థితులు అనుకూలించడంతో వరి పంటకు సంబంధించి ఆశించిన మేర పంట దిగుబడులు వస్తాయని వ్యవసాయాధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది జిల్లా వ్యాప్తంగా 10,52,907 టన్నుల ధాన్యం దిగుబడులు వస్తాయని అంచనా వేస్తున్నారు. మొత్తం కొనుగోలు చేయాలని ప్రభుత్వం ఆదేశించడంతో ఆ దిశగా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ధాన్యం సేకరణ కోసం జిల్లా వ్యాప్తంగా 150 రైస్ మిల్లులను గుర్తించారు. ధాన్యం సేకరణకు 1,60,00,000 గోనె సంచులు అవసరవుతాయని, అందుకు అనుగుణంగా 10 కేంద్రాల్లో వాటిని నిల్వ చేశారు. ధాన్యం సేకరణకు సంబంధించి గ్రామాల్లో పోస్టర్లు, కరపత్రాల ద్వారా రైతులకు విస్తృత ప్రచారం కల్పిస్తున్నారు.

అన్ని ఏర్పాట్లు పూర్తి..

ధాన్యం సేకరణ కేంద్రంలో ఓ టెక్నికల్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్, ఇద్దరు సహాయకులను నియమించారు. ధాన్యం సేకరణకు సంబంధించి సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. తేమశాతం కొలిచే మీటర్లను సిద్ధంగా ఉంచారు. ధాన్యం తూకం వేసేందుకు 44 వేబ్రిడ్జిలను గుర్తించారు. ధాన్యం సేకరణ చేసే వాహనాలకు జీపీఎస్ పరికరాన్ని తప్పనిసరిగా అమర్చుతున్నారు. ధాన్యం రవాణాకు రైతులే రవాణా వాహనాలను సమకూర్చుకోవటం, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏజెన్సీ, ఇతర వాహనాల ద్వారా మూడు పద్ధతుల్లో ధాన్యం రవాణా చేసుకొనే వెసులుబాటు కల్పించారు. రవాణా చార్జీలను ప్రభుత్వమే చెల్లిస్తుంది. ధాన్యం విక్రయించిన రైతులకు 21 రోజుల్లోపే ఖాతాల్లో డబ్బులు జమ చేస్తారు.

సర్వ సన్నద్ధం..



ధాన్యం కొనుగోళ్లు పారదర్శకంగా జరిగే విధంగా ఏర్పాట్లు పూర్తి చేశాం. గోనె సంచుల కొరత లేకుండా ముందుగానే అవసరమైనన్ని సిద్ధం చేశాం. ధాన్యం రవాణా చేసే వాహనాలకు జీపీఎస్ పరికారాలు ఏర్పాటు చేస్తున్నాం. ఆర్‌బీకే- మిల్లుల వద్ద తేమ శాతంలో తేడాలు రాకుండా జాగ్రత్తలు తీసుకొంటున్నాం. ప్రతి మండలానికి మొబైల్ టెక్నికల్ టీం ఏర్పాటు చేస్తున్నాం. ఈ ఏడాది ధాన్యం సేకరణకు టార్గెట్ లేదు. గ్రామ సభలు ఏర్పాటు చేసి, రైతులకు ధాన్యం సేకరణపై అవగాహన కల్పిస్తున్నాం. రైతుల సమస్యల పరిష్కారం కోసం కంట్రోల్ రూం ఏర్పాటు చేస్తున్నాం.

– అపరాజితాసింగ్, జేసీ, కృష్ణా జిల్లా

తుది బృహత్ ప్రణాళిక దిశగా..

- కనకదుర్గమ్మ ఆలయ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): భక్తులు ప్రశాంతంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో అమ్మవారిని దర్శించుకునేలా దేవాలయ, రెవెన్యూ, పోలీస్ అధికారులు, ప్రజాప్రతినిధుల సూచనలతో తుది మాస్టర్ ప్లాన్‌ను రూపొందించాల్సిన అవసరం ఉందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు అన్నారు. దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి సమగ్ర అభివృద్ధికి డ్రాఫ్ట్ ప్లాన్‌ను మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ ఢిల్లీరావు.. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కనకదుర్గ అమ్మవారి ఆలయాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూ.200 కోట్లు కేటాయించారన్నారు. భక్తుల సౌకర్యాలే గీటురాయిగా ఆలయాన్ని అభివృద్ధి చేయాలని స్పష్టం చేశారు. ఆయా సందర్భాల్లో భక్తుల రద్దీకి అనుగుణంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధునాతన సౌకర్యాలు కల్పించేలా తుది ప్రణాళిక రూపొందించాలన్నారు. అనంతరం ప్రస్తుతం మాస్టర్ ప్లాన్ లో పొందు పరిచిన అంశాలను వివరించారు.

మాస్టర్ ప్లాన్‌లో ప్రతిపాదిత అంశాలివే..

- మహాద్వార రాజగోపురం నిర్మాణంతో పాటు కనకదుర్గానగర్ నుంచి మహామండపం వరకు నాలుగు లైన్ల సిమెంట్ రోడ్డు, సర్వీసు రోడ్ల నిర్మాణంతో పాటు ఫుట్‌పాత్ ఏర్పాటు, సెంట్రల్ లైటింగ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ల్యాండ్ స్కేపింగ్, హార్డ్ స్కేపింగ్ వంటి సౌకర్యాలుంటాయి.
- టోల్ ప్లాజా నుంచి అన్నదాన భవనం వరకు ఎలివేటెడ్ క్యూ కాంప్లెక్స్ ఏర్పాటు, అన్నదాన భవనం నిర్మాణం.
- అన్నదాన భవనం, టోల్ ప్లాజాల నుంచి మల్లికార్జున మహా మండపం టెర్రస్‌కు మెట్ల మార్గం.
- ప్రసాదాలు తయారు చేసేందుకు అవసరమైన లడ్డూ పోటు భవన నిర్మాణం, ప్రస్తుత మహామండపం భవనంలో క్యూ కాంప్లెక్స్ విస్తరణ, మరుగుదొడ్ల ఆధునీకరణతో పాటు క్యూలైన్లలో భక్తులకు అవసరమైన ప్రదేశాల్లో, అన్ని అంతస్తుల్లో అవసరమైన మరుగుదొడ్ల నిర్మాణం.
- పాత అరండాల్ సత్రం, హెడ్ వాటర్‌వర్క్స్‌కు ఎదురుగా కేశఖండన శాల నిర్మాణం.
- భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని డార్మెటరీ హాల్స్, రూమ్స్, సూట్లు నిర్మాణంతో పాటు పార్కింగ్ సౌకర్యాల ఏర్పాటు.
- కనకదుర్గా నగర్ వద్ద మల్టీ లెవెల్ కారు పార్కింగ్‌తో భక్తుల వాహనాలకు పార్కింగ్ సౌకర్యం.
- కేశఖండన శాల 22 గదులతో ఆరు డార్మెటరీల నిర్మాణం.
- ఈ డ్రాఫ్ట్ ప్లాన్‌పై అధికారుల అభిప్రాయాలు తీసుకుని ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా తుది బృహత్ ప్రణాళికను రూపొందించాలని కలెక్టర్ సూచించారు.

ఇవి కూడా అవసరమే..

ప్రత్యేకంగా ఇంద్రకీలాద్రికి విద్యుత్ సరఫరా నిమిత్తం సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. ఇందుకు సంబంధించి స్థలాన్ని పరిశీలించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. సమావేశంలో పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, మునిసిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, సబ్ కలెక్టర్ అదితిసింగ్, మేయర్ రాయన భాగ్యలక్ష్మి, తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జ్ దేవినేని అవినాష్, ఆలయ పాలకమండలి చైర్మన్ రాంబాబు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

బస్సు యాత్రను విజయవంతం చేద్దాం

- 9న పామర్రులో నిర్వహణ
- వివరాలు వెల్లడించిన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్



మాట్లాడుతున్న మర్రి రాజశేఖర్, పక్కనే అయోధ్య రామిరెడ్డి, అనిల్‌కుమార్, రమేష్‌బాబు

పామర్రు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 9వ తేదీన పామర్రు నియోజకవర్గ కేంద్రమైన పామర్రులో నిర్వహిస్తున్న సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ పిలుపునిచ్చారు. స్థానిక ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ కార్యాలయంలో రాజ్యసభ సభ్యుడు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పామర్రు, అవనిగడ్డ ఎమ్మెల్యేలు కైలే అనిల్‌కుమార్, సింహాద్రి రమేష్‌బాబుతో కలిసి మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన నాలుగు ఏళ్ల ఏడు నెలల్లో సీఎం జగన్ మంచి పాలన అందించారన్నారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ, అగ్రవర్ణ పేదలకు ఎక్కువగా లబ్ధి పొందే విధంగా అనేక పథకాలను అందించారని, వీటి వల్ల వారి ఆర్థిక స్థితిగతులు మెరుగు పడుతున్నాయని చెప్పారు. విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకున్న జగన్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావాలనే లక్ష్యంతో అందరం కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

అతిథులు వీరే..

రాజ్యసభ సభ్యుడు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి మాట్లాడుతూ సామాజిక సాధికార బస్సు యాత్రలో ముఖ్య అతిథులుగా మంత్రులు జోగిరమేష్, మేరుగ నాగార్జున, మాజీ మంత్రి పార్థసారథి, ఎంపీ నందిగం సురేష్, ఎమ్మెల్సీ ముస్తాఫా, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ హారిక, ముఖ్య పార్టీ నాయకులు పాల్గొంటారని అన్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరూ పాల్గొని బస్సు యాత్రను విజయవంతం చేయాలని కోరారు.

సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

బందరు ఎంపీ బాలశౌరి



సమస్యలు వింటున్న ఎంపీ బాలశౌరి

చిలకలపూడి(మచిలీపట్నం): సమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యం ఇస్తామని బందరు పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాలశౌరి అన్నారు. నగరంలోని ఆయన కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఆయన సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ముదినేపల్లి మండలం గురజ గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న తన తండ్రి కేఎస్ ఆంజనేయులు ఇటీవల మరణించారని, కారుణ్య నియామకం ద్వారా త్వరితగతిన తనకు ఉద్యోగం ఇప్పించాలని కె. సుజనశ్రీ ఎంపీ బాలశౌరి దృష్టికి తీసుకువచ్చారు. అవనిగడ్డ మండలం దక్షిణ చిరువోలులంక గ్రామంలోని పొలాలకు సాగునీరు అందక ఇబ్బందులు పడుతున్నామని 2021లో గ్రామంలో ఎత్తిపోతల పథకాన్ని నిర్మించారని ఈ పథకం ద్వారా సాగునీరు సక్రమంగా సరఫరా అయ్యేలా చేయాలని గ్రామస్తులు ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. ఘంటసాల గ్రామంలో ఇటీవల నిర్మించిన జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణం చేసుకుని జీవనం సాగిస్తున్నామని అయితే ఈ ఇళ్లలో వర్క్ షెడ్లు నిర్మాణం చేసుకునేందుకు ఆర్థిక సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ జ్ఞానోదయ చేనేత పారిశ్రామిక సహకార ఉత్పత్తి విక్రయ సంఘం సభ్యులు ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. వీటిపై సానుకూలంగా స్పందించిన ఎంపీ పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీనిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు రొండి కృష్ణ, మాదివాడ రాము, అంజత్‌పాషా పాల్గొన్నారు.

మెగా టికెట్ చెకింగ్ డ్రైవ్



విజయవాడ రైల్వే స్టేషన్‌లో తనిఖీలు చేస్తున్న సిబ్బంది

రైల్వేస్టేషన్(విజయవాడపశ్చిమ): దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ వ్యాప్తంగా మెగా టికెట్ చెకింగ్ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. సీనియర్ డీసీఎం వావిలపల్లి రాంబాబు పర్యవేక్షణలో సోమవారం 135 మంది టికెట్ చెక్కింగ్ సిబ్బందితో ఈ డ్రైవ్ సాగింది. విజయవాడ రైల్వే స్టేషన్‌తో పాటు డివిజన్ వ్యాప్తంగా 48 రైళ్లలో మంగళవారం తనిఖీలు నిర్వహించారు. టికెట్ లేకుండా ప్రయాణిస్తున్న 3,484 మందిపై కేసులు నమోదు చేసి, రూ. 24.5 లక్షల అపరాధ రుసుం వసూలు చేశారు. అందులో ఒక్క విజయవాడ రైల్వే స్టేషన్ లోనే మొత్తం 1,294 కేసులు నమోదు చేసి, రూ. 8.68 లక్షల అపరాధ రుసుం వసూలు చేశారు.

భరోసా.. రైతుకు దిలాసా

- ఎన్టీఆర్ జిల్లాలో 1.42లక్షల మంది రైతులకు రూ. 59.22 కోట్లు అందజేత
- జిల్లా స్థాయి కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ ఢిల్లీరావు



లబ్ధిదారులకు చెక్ అందజేస్తున్న కలెక్టర్ ఢిల్లీరావు

విజయవాడ రూరల్: రైతులు ఆనందంగా ఉంటే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందనే నమ్మకంతో ప్రభుత్వం అన్నదాతలకు అన్ని విధాలా అండగా ఉంటోందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అన్నారు. విజయవాడ రూరల్ మండలం కుందావారికండ్రికలో రైతుభరోసా పథకంలో భాగంగా నగదు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. తొలుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలో నిర్వహించిన కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతులతో కలిసి ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. అనంతరం వైఎస్సార్ రైతు భరోసా-పీఎం కిసాన్ పథకం కింద ఈ ఏడాది రెండో విడత చెక్కును లబ్ధిదారులకు అందజేశారు.

ఆర్థిక ఇబ్బందుల్లేకుండా..

ఈ సందర్భంగా కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ పెట్టుబడి సాయం అందించి రైతులకు ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించి అండగా నిలవాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తున్నారని కలెక్టర్ అన్నారు. నాలుగేళ్లుగా క్రమం తప్పకుండా సకాలంలో రైతులకు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నారన్నారు. విత్తనం నుంచి అమ్మకం వరకు రైతులకు అవసరమైన అన్ని సేవలను గడప వద్దకు తీసుకువెళ్లారన్నారు. రైతు భరోసా పథకంలో భాగంగా ఈ ఏడాది రెండో విడతగా జిల్లాలోని 1,41276మంది రైతులకు రూ. 59.22 కోట్లను అందించారన్నారు. తొలుత జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ ప్రదర్శనను కలెక్టర్ ఢిల్లీరావు, అధికారులు, రైతులతో కలిసి తిలకించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దామోదరరెడ్డి, డెప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, కార్పొరేషన్ చైర్మన్లు టి.శ్రీకాంత్, మనోజ్‌కోఠారి, జమల పూర్ణమ్మ, వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ ఎస్. నాగమణి, ఏపీఎంఐపీ పీడీ సుభానీ, జిల్లా ఉద్యాన శాఖ అధికారి కె.బాలాజీ, ఏపీసీఎస్ఎఫ్ పీడీ విజయకుమారి, వ్యవసాయశాఖ డీడీ మాధవీలత, వ్యవసాయ శాఖ అధికారులు ఏడీఎం.రత్నశ్రీ, ఏవీవీ అనిత భాను, బి.వెంకటేశ్వరరావు, రూరల్ ఏఈఓ బి.రంగనాథ్‌బాబు, తహసీల్దార్ కె.లక్ష్మి, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ బీఎల్‌వి శేషగిరిరావు, రైతులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌కు రుణపడి ఉంటా..



వైఎస్సార్ రైతు భరోసా కింద ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం బాగా ఉపయోగపడుతోంది. ఇబ్బందులు లేకుండా సాగు చేస్తుకుంటున్నా. నాలుగు సంవత్సరాలుగా భరోసా అందుతోంది. ఇప్పుడు కూడా రూ. 4వేలు అకౌంట్లో పడినట్లు మెసేజ్ వచ్చింది. సీఎం జగనన్నకు రుణపడి ఉంటా.

– భీమిరెడ్డి శివరామిరెడ్డి, విలేజి కండ్రిక రైతు

సాయం మరువలేనిది



రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేస్తున్న సాయం మరువలేనిది. ఆర్థికంగా ఇబ్బంది పడకుండా వైఎస్సార్ రైతు భరోసా నగదు పెట్టుబడి సాయంగా ఉపయోగపడుతోంది. విత్తనం నుంచి పంట అమ్మకం వరకు రైతు గ్రామంలో గడప వద్దనే సేవలు అందిస్తున్నారు. రైతులపై పైసా భారం లేకుండా పూర్తి ఖర్చు ప్రభుత్వమే భరించడం అభినందనీయం.

– బొమ్మారెడ్డి రాజశేఖర్‌రెడ్డి, విలేజి కండ్రిక

‘వై ఏపీ నీడ్స్ జగన్’కు సంసిద్ధం

కృష్ణా జిల్లా కలెక్టర్ రాజాబాబు



వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు

చిలకలపూడి(మచిలీపట్నం): ‘వై ఏపీ నీడ్స్ జగన్’ కార్యక్రమం నిర్వహణకు సిద్ధంగా ఉండాలని కృష్ణా కలెక్టర్ పి. రాజాబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం జిల్లా, మండలస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి వలంటీర్ పరిధిలో ఉన్న అన్ని గృహాలను సందర్శించి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ద్వారా పొందిన లబ్ధి వివరించాలన్నారు. జిల్లాలో నగరపాలక సంస్థ, మునిసిపాలిటీల్లో శానిటేషన్ సమస్యలు వస్తున్నాయని వీటిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఫొటో ఓటర్ల సంక్షిప్త సవరణ కార్యక్రమానికి సంబంధించి ఇటీవల నిర్వహించిన ప్రత్యేక క్యాంపులలో ఫారం-6, 7, 8 దరఖాస్తులను ప్రాసెస్ చేయాలన్నారు. ఈఆర్వో, ఏఈఆర్వోలు క్షేత్రస్థాయిలో బీఎల్‌వోలు డ్రాఫ్టురూల్స్ క్షుణ్ణంగా పరిశీలించి కచ్చితమైన జాబితాలు తయారుచేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జాయింట్ కలెక్టర్ అపరాజితాసింగ్ మాట్లాడుతూ రీ-సర్వే పురోగతిలో వెనుకబడ్డామని త్వరితగతిన పనులు వేగవంతం చేయాలని సూచించారు. వీడియోకాన్ఫరెన్స్‌లో డీఆర్వో పెద్ది రోజా, జెడ్పీ సీఈవో జ్యోతిబసు, డ్వామా పీడీ జీవీ సూర్యనారాయణ, డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ జి. గీతాబాయి పాల్గొన్నారు.

యార్డులో 31,690 బస్తాల మిర్చి అమ్మకాలు

కొరిటిపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు మంగళవారం 30,319 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వలతో కలిపి ఈ-నామ్ విధానం ద్వారా 31,690 బస్తాలు అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం 334, నంబర్-5, 273, 341, 4884, సూపర్-10 రకాల మిర్చి సగటు ధర రూ.8,000 నుంచి రూ.23,500 వరకు పలికింది. నాన్ ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగ, దేవనూరు డీలక్స్ రకాల మిర్చి సగటు ధర రూ.9,200 నుంచి 24,000 వరకు లభించింది. ఏసీ కామన్ రకం క్వింటాలుకు రూ.9,000 నుంచి రూ.23,200 వరకు పలికింది. ఏసీ ప్రత్యేక రకాల మిర్చికి రూ.9,000 నుంచి 24,400 వరకు లభించింది. తాలు రకం మిర్చికి రూ.6,000 నుంచి రూ.14,500 వరకు ధర పలికింది. అమ్మకాలు ముగిసే సమయానికి యార్డులో ఇంకా 11,166 బస్తాల మిర్చి నిల్వ ఉన్నట్లు యార్డు ఉన్నత శ్రేణి కార్యదర్శి ఐ.వెంకటేశ్వరరెడ్డి తెలిపారు.

ఆయుర్వేదాన్ని భావితరాలకు అందించాలి

- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు
- బీఆర్టీఎస్ రోడ్డులో రన్ ఫర్ ఆయుర్వేద

మధురానగర్(విజయవాడసెంట్రల్): ఆయుర్వేద జీవన విధానాన్ని ప్రతి ఒక్కరూ అలవరచుకోవాలని, ఈ వైద్యాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అన్నారు. ఎనిమిదో జాతీయ ఆయుర్వేద దినోత్సవ కార్యక్రమంలో భాగంగా స్థానిక సత్యనారాయణపురం బీఆర్టీఎస్ రోడ్డులో ఆయుష్ మంత్రిత్వ శాఖ సీసీఆర్ఏఎస్ ఆధ్వర్యంలో రాజీవ్‌నగర్ ప్రాంతీయ ఆయుర్వేద సంస్థ మంగళవారం రన్ ఫర్ ఆయుర్వేద కార్యక్రమం నిర్వహించింది. కలెక్టర్ ఢిల్లీరావు ముఖ్య అతిథిగా హాజరై ధన్వంతరికి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆయుర్వేదం మనం ఆచరించాల్సిన జీవనశైలిని, ఆహారపు అలవాట్లను తెలియజేస్తుందన్నారు. దీర్ఘకాలిక వ్యాధులకు ఎన్నో వైద్య విధానాలను ఆశ్రయించినా ఫలితం లేక చివరకు ఆయుర్వేదంలో మందు ఉందని తెలిసుకుంటున్నారని పేర్కొన్నారు. సైన్స్ పరంగా శరీరానికి ఆహారం, నీరు తీసుకుంటే శక్తి వస్తుందన్నారు. అయితే ఆయుర్వేదం పరంగా శరీరానికి ఆహారం, నీటితో పాటు, మానసిక ప్రశాంతత కూడా అవసరమన్నారు. ప్రశాంతమైన మనసు, ప్రాణాయామం (బ్రీత్ కంట్రోల్), యోగా శక్తిని అందజేస్తాయని తెలిపారు. పూర్వీకులు అందజేసిన ఆయుర్వేద వైద్య విధానాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యకర జీవనం సాగించాలని పిలుపునిచ్చారు. ప్రముఖ టెన్నిస్ క్రీడాకారుడు, అర్జున అవార్డు గ్రహీత మైనేని సాకేత్ మాట్లాడుతూ.. యువత జీవన శైలిలో క్రీడలు, శారీరక



రన్‌ఫర్ ఆయుర్వేద మారథాన్‌ను ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, మైనేని సాకేత్

వ్యాయామం కూడా ఒక భాగం కావాలన్నారు. ప్రతి ఒక్కరూ మానసిక ప్రశాంతత కోసం యోగ సాధన చేయాలని సూచించారు. ప్రాంతీయ ఆయుర్వేద పరిశోధన సంస్థ డైరెక్టర్ డాక్టర్ బి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఆయుర్వేద గొప్పదనాన్ని ప్రతి ఒక్కరికీ తెలియజేయటంతో పాటు, ఈ వైద్యం సేవలను మరింత విస్తృతం చేసేందుకు ఆయుర్వేద దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. నెల రోజులు జరిగే ఈ అవగాహన కార్యక్రమాలు ఈ నెల పదో తేదీ వరకు కొనసాగుతాయని తెలిపారు. కార్యక్రమ సమన్వయకర్త, రీసెర్చ్ ఆఫీసర్ డాక్టర్ ఎ.జె.వి.సాయిప్రసాద్ మాట్లాడుతూ.. ఆయుర్వేద దినోత్సవం ప్రాముఖ్యత, ఆయుర్వేద దినోత్సవ లక్ష్యాలను వివరించారు. ఇమీస్ ఫార్మాస్యూటికల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వి.నాగలక్ష్మి మాట్లాడుతూ.. ఆరోగ్యంగా ఉండడానికి ప్రతి ఒక్కరూ ఆయుర్వేద పద్ధతులు పాటించాలని సూచించారు. అనంతరం రన్ ఫర్ ఆయుర్వేదను కలెక్టర్ ఢిల్లీరావు జెండా, మైనేని సాకేత్ విజిల్ ఊది ప్రారంభించారు. రన్‌ఫర్ ఆయుర్వేదలో సుమారు 250 మంది పాల్గొన్నారు. తొలి మూడు స్థానాల్లో నిలచిన వారికి వరుసగా రూ.5 వేలు, రూ.3 వేలు, రూ.2 వేలు, మరో నలుగురికి ప్రోత్సాహక నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ ఆయుర్వేద సంస్థ అధికారులు, సిబ్బంది, డాక్టర్ ఆచంట లక్ష్మీపతి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ రాజరాజేశ్వరి, వైద్యసిబ్బంది, డాక్టర్ ఎన్ఆర్ఎస్ ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కోలా విజయకుమారి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

లైంగిక వేధింపుల కేసులో నిందితుడికి జైలు

చిలకలపూడి(మచిలీపట్నం): బాలికను లైంగికంగా వేధించిన కేసులో నిందితుడికి జైలు శిక్ష, జరిమానా విధిస్తూ పోక్సో కోర్టు న్యాయమూర్తి డాక్టర్ షేక్ మొహమ్మద్ ఫజులుల్లా మంగళవారం తీర్పు చెప్పారు. పామర్రు మండలం బల్లిపర్రు గ్రామానికి చెందిన బాలిక కళాశాలకు వెళ్లే సమయంలో అదే గ్రామానికి చెందిన కుందేటి మరియదాసు (మారుతి) వేధింపులకు గురిచేశాడు. ఈ విషయంపై బాలిక తండ్రి నిందితుడి ఇంటికి వెళ్లి అడిగేందుకు ప్రయత్నించాడు. బాలిక తండ్రిపై మరియదాసు, అతని తండ్రి కోటేశ్వరరావు దాడి చేసి గాయపరిచారు. లైంగిక వేధింపులు, దాడిపై 2017 అక్టోబర్ 27న పామర్రు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. కోర్టులో నేరం రుజువు కావడంతో మరియదాసుకు ఏడాది జైలు శిక్ష, రూ.1300 జరిమానా, అతని తండ్రి కోటేశ్వరరావుకు వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు ఇచ్చారు.

వసతి గృహాల్లో వసతులపై దృష్టి

చిలకలపూడి(మచిలీపట్నం): కృష్ణా జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఏపీ రెసిడెన్షియల్, వసతి గృహాల్లో విద్య, సంక్షేమం, పౌష్టికాహారంపై అధికారులు ప్రత్యేక దృష్టిసారించి పేద విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడాలని కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశించారు.. తన చాంబర్‌లో సంక్షేమ వసతిగృహాల్లో మౌలిక వసతులపై సంబంధిత అధికారులతో కలెక్టర్ మంగళవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. సంక్షేమ వసతిగృహాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు విద్యార్థులు హాయిగా చదువుకునేందుకు, ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పేద విద్యార్థుల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందన్నారు. నాడు - నేడు కార్యక్రమం ద్వారా సంక్షేమ వసతిగృహాల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. గతంలో స్వచ్ఛంద సేవా సంస్థలు సేవాభావంతో పేద విద్యార్థుల విద్యకు ఎంతో కృషి చేశాయని అదే స్ఫూర్తితో అధికారులు పనిచేయాలన్నారు. సంబంధిత అధికారులు తమ పరిధిలోని వసతిగృహాలను తరచుగా సందర్శించాలని ఆదేశించారు. విద్యార్థులు నిద్రించే గదులు, ఫ్యాన్ల పనితీరు, నీటి వసతి, భవనంలో వర్షపునీరు లీకేజీ, మరుగుదొడ్ల పరిశుభ్రతను పర్యవేక్షించి సమస్యలను పరిష్కరించాలన్నారు.

బాలికల హాస్టళ్లలో భద్రత ముఖ్యం

బాలికల వసతిగృహాలకు కాంపౌండ్‌వాల్, సెక్యూరిటీ, రిజిస్టర్ నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ రాజాబాబు సూచించారు. వసతిగృహాల్లో విద్యార్థులను ప్రతి 15 రోజులకు ఒకసారి విధిగా దగ్గరలోని హెల్త్ క్లినిక్‌కు తీసుకువెళ్లి వైద్యపరీక్షలు చేయించాలని సూచించారు. వసతి గృహాల్లోని విద్యార్థుల హక్కులకు ఎలాంటి భంగం కలిగినా, అవాంఛనీయ ఘటనలు జరిగినా సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలోని సంక్షేమ వసతిగృహాలను అధికారులు తప్పనిసరిగా సందర్శించాలన్నారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమశాఖ డీడీ షేక్ షాహిద్‌బాబు, జిల్లా గిరిజన సంక్షేమాధికారి ఎం ఫణిదూర్జటి తదితరులు పాల్గొన్నారు.





సౌత్ జోన్ క్యారమ్స్ టోర్నీ ప్రారంభం


క్యారమ్స్ ఆడుతున్న శివారెడ్డి

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): స్థానిక బందరురోడ్డులోని ఇండియన్ ఆడిట్ అండ్ అకౌంట్స్ డిపార్ట్‌మెంట్ (ఐఏఅండ్ఏడీ) సంస్థ ప్రధాన కార్యాలయంలో సౌత్ జోన్ క్యారమ్ టోర్నీ మంగళవారం ప్రారంభమైంది. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సీఈఓ ఎం.వి.శివారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై టోర్నీని ప్రారంభించి ప్రసంగించారు. క్రీడల వల్ల మానసికోల్లాసం కలుగుతుందన్నారు. ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ చంద్రమౌళి సింగ్ మాట్లాడుతూ.. ఈ టోర్నీలో తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ రాష్ట్రాలకు చెందిన 54 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారని తెలిపారు. బుధవారం సాయంత్రం విజేతలకు బహుమతుల ప్రదానోత్సవం జరుగుతుందన్నారు. ప్రిన్సిపల్ అకౌంట్స్ జనరల్ (ఆడిట్) ఇందు అగర్వాల్, సీనియర్ డెప్యూటీ అకౌంట్ జనరల్‌లు గౌతమ్ అల్లాడ, భాస్కర్, శ్యామ్, ఇతర అధికారులు రాకేష్ నాయక్, జె.ఎస్.శర్మ, కిషోర్‌రెడ్డి, నాగరాజు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలకూ ప్రాధాన్యం ఇవ్వాలి

విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి


ప్రసంగిస్తున్న మేయర్ రాయన భాగ్యలక్ష్మి

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకూ ప్రాధాన్యం ఇవ్వాలని విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి సూచించారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్–19 ఇంటర్ డిస్ట్రిక్ట్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను పీబీ సిద్ధార్థ కళాశాల ఆవరణలో ఆమె మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి మేయర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ.. కార్పొరేట్ విద్యాసంస్థల్లో క్రీడలను విస్మరించి మార్కులకే ప్రాముఖ్యత ఇస్తున్నారని, ఈ విధానం సరికాదని పేర్కొన్నారు. ప్రభుత్వ, మునిసిపల్ పాఠశాల్లో చదువుతో పాటు క్రీడలకూ అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని పేర్కొన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక రాష్ట్రంలో క్రీడా రంగాన్ని ఎంతగానో ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. రాష్ట్రానికి చెందిన క్రీడాకారులు ఎంతో మంది జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటడమే అందుకు నిదర్శనమన్నారు. పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ పార్వతి మాట్లాడుతూ.. సమగ్రశిక్ష అభియాన్‌లో భాగంగా రూ.7 కోట్లతో పాఠశాలలకు ఆట పరికరాలను కొనుగోలు చేసి అందజేశామన్నారు. ఏపీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి జి.భానుమూర్తి రాజు మాట్లాడుతూ.. 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్–19 ఇంటర్ డిస్ట్రిక్ట్ బ్యాడ్మింటన్ టోర్నీని విజయవాడలో నిర్వహించడంతో చాలా ఆనందంగా ఉందన్నారు. పటమటలోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో బుధ, గురువారాల్లో పోటీలు జరుగుతాయని తెలిపారు. ఈ పోటీల్లో క్రీడాకారుల ఆట తీరును పరిశీలించి రాష్ట్ర జట్టును ఎంపిక చేస్తామన్నారు. ఏపీ బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ పి.అంకమ్మచౌదరి, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి వి.రవికాంత, సిద్ధార్థ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.రమేష్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

కృష్ణలంక(విజయవాడతూర్పు): అప్పులబాధతో ఓ వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం ఈ ఘటన జరిగింది. పోలీసుల కథనం మేరకు.. పెనమలూరు మండలం, కానూరులోని మురళీ నగర్, బల్లెంవారి వీధిలో బొంగు మధుబాబు (35) కుటుంబంతో కలిసి నివసిస్తున్నాడు. అతనికి భార్య ఝాన్సీ, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మధుబాబు గతంలో ఒక హోటల్‌లో పనిచేశాడు. సొంత వ్యాపారం చేయాలని ఎనిమిది నెలల క్రితం బందరురోడ్డులోని టెంపుల్ స్ట్రీట్‌లో షాపు అద్దెకు తీసుకుని మధు బిర్యానీ పేరుతో హోటల్ నడుపుతున్నాడు. అతనికి అతని భార్య ఝాన్సీ చేదోడు వాదోడుగా ఉంటోంది. ఇటీవల హోటల్ సరిగ్గా సాగకపోవడంతో అప్పులు ఎక్కువయ్యాయని మధుబాబు బాధపడేవాడు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం 9.30 గంటలకు హోటల్‌కు వెళ్తున్నానని, ఇంటి పనులు పూర్తి చేసుకుని త్వరగా రావాలని భార్యకు చెప్పి వెళ్లాడు. ఝాన్సీ 11.30 గంటలకు రెస్టారెంట్‌కు వెళ్లగా తలుపు వేసి ఉంది. లోపలకు వెళ్లి చూడగా ఫ్యాన్ కొక్కానికి తాడుతో ఉరేసుకుని మధుబాబు కనిపించాడు. చుట్టుపక్కల వారి సాయంతో మధుబాబును కిందకు దించి 108కు సమాచారం అందించారు. 108 సిబ్బంది వచ్చి అతనిని పరీక్షించి చూసి మృతి చెందినట్లు నిర్ధారించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి మృతదేహాన్ని ప్రభుత్వం ఆసుపత్రికి తరలించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

బస్సు ప్రమాద ఘటన దురదృష్టకరం

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఆసియాలోనే అతిపెద్దదైన పండిట్ నెహ్రూ బస్టాండ్‌లో సోమవారం ఓ బస్సు ప్లాట్‌ఫాంపైకి దూసుకెళ్లి ముగ్గురి ప్రాణాలు బలిగొన్న ఘటన దురదృష్టకరమని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అన్నారు. మూడు దశాబ్దాల కాలంలో ఏ నాడూ ఇంటువంటి దుర్ఘటన జరగలేదని పేర్కొన్నారు. బస్టాండ్‌లో ప్రమాదం జరిగిన స్థలాన్ని ఆర్టీసీ అధికారులతో కలిసి కలెక్టర్ ఢిల్లీరావు మంగళవారం పరిశీలించారు. ఈ తరహా ప్రమాదాల నియంత్రణకు తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై అధికారులతో చర్చించారు. ప్రధానంగా ప్లాట్‌ఫామ్ ఎత్తు పెంచడం, బస్సుల్లో నైపుణ్యం కలిగిన డ్రైవర్లను నియమించే విషయంలో జాగ్రత్తలు పాటించడం, ప్రతి బస్సూ కండిషన్‌లో ఉండేలా చూడటం, బస్సుల మరమ్మతుల విభాగాన్ని పటిష్ట పరచడం వంటి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు చెప్పారు. బస్సు ప్రమాద ఘటన కారణాలపై దర్యాప్తునకు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశించారన్నారు. ప్రమాద ఘటన జరిగిన వెంటనే ప్రభుత్వం వేగంగా నిర్ణయం తీసుకుని మృతుల కుటుంబాలకు నష్ట పరిహారం అందించిందని పేర్కొన్నారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన వారిలో ఆర్ఎం ఉన్నారు.


పీఎన్‌బీఎస్‌లో ఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ ఢిల్లీరావు

సరిహద్దు గ్రామాల్లో విస్తృత తనిఖీలు



సమన్వయ సమీక్ష సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ ఢిల్లీరావు, డీసీపీ అజిత వేజండ్ల, తెలంగాణ రాష్ట్ర అధికారులు

సత్యనారాయణపురం(విజయవాడసెంట్రల్): తెలంగాణ ఎన్నికల నేపథ్యంలో రెండు తెలుగు రాష్ట్రాల సరిహద్దు గ్రామాల్లో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నామని డీసీపీ అజిత వేజండ్ల తెలిపారు. అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలను నియంత్రించే చర్యల్లో భాగంగా తెలంగాణలోని సత్తుపల్లి, సూర్యాపేటలో మంగళవారం జరిగిన ఇంటర్ స్టేట్ మల్టీ డిపార్ట్‌మెంటల్ కోఆర్డినేటింగ్ మీటింగ్ (సమన్వయ సమీక్ష సమావేశం)లలో డీసీపీ అజిత వేజండ్ల, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు పాల్గొన్నారు. ఎన్నికల సమయంలో తీసుకోవాల్సిన చర్యలు, మార్గదర్శకాలపై రెండు రాష్ట్రాల అధికారులు చర్చించారు. ఈ సందర్భంగా డీసీపీ అజిత వేజండ్ల మాట్లాడుతూ.. ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ టి.కె.రాణా ఆదేశాల మేరకు లా అండ్ ఆర్డర్, ఎస్ఈబీ పోలీసులు 14 రోజులుగా సరిహద్దు గ్రామాల్లో 12 చెక్ పోస్టలను ఏర్పాటు చేసి ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే 96 ప్రాంతాల్లో కార్డన్ సెర్చ్ నిర్వహించామన్నారు. అసాంఘిక కార్యకలాపాల్లో పాల్గొంటున్న వారిపై 350 కేసులు నమోదు చేసి 360 మందిని అరెస్ట్ చేసి, 13 వాహనాలు, 4,848 మద్యం బాటిళ్లు, 104.5 లీటర్ల సారా, 255 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నామని వివరించారు. చెడు నడత కలిగిన 848 మంది వ్యక్తులను బైండోవర్ చేయడంతోపాటు, 133 అనుమతి కలిగిన వ్యక్తిగత ఆయుధాలను డిపాజిట్ చేయించుకున్నామని తెలిపారు.

ఉత్కంఠగా బ్యాడ్మింటన్ టోర్నీ


ఉత్సాహంగా సాగుతున్న క్వార్టర్ ఫైనల్ మ్యాచ్

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): ఏపీ సీఎం జగన్ ఆల్ ఇండియా జూనియర్ ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నీ ఉత్సాహంగా కొనసాగుతోంది. మెయిన్ డ్రా పోటీల్లో భాగంగా మంగళవారం నిర్వహించిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లు ఉత్కంఠగా సాగాయి. ఈ మ్యాచ్‌లు బందరు రోడ్డులోని దండమూడి రాజగోపాలరావు మునిసిపల్ ఇండోర్ స్టేడియం, పటమటలోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియం, గురునానక్ నగర్‌లోని సాయి సందీప్ అకాడమీలో జరిగాయి.

- అండర్–15 బాయ్స్ సింగిల్స్ విభాగంలో కర్ణాటకు చెందిన ప్రతీక్ కౌండిల్య, మధ్యప్రదేశ్‌కు చెందిన సుశాంత్, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అఖిల్ రెడ్డి, కర్ణాటకకు చెందిన ప్రవీణ్ క్వార్టర్ ఫైనల్స్‌లో విజయం సాధించారు.
- అండర్–15 బాలికల సింగిల్స్ విభాగంలో తమిళనాడుకు చెందిన దీక్ష, కర్ణాటకకు చెందిన హితాశ్రీ, తమిళనాడుకు చెందిన మోక్షిత, ఒడిశాకు చెందిన తాన్వి పాత్రి క్వార్టర్ ఫైనల్స్‌లో విజయం సాధించారు.
- అండర్–17 బాయ్స్ సింగిల్స్ విభాగంలో తమిళనాడుకు చెందిన సుగి సాయి, కర్ణాటకకు చెందిన అభినవ్ గార్గ్ క్వార్టర్ ఫైనల్‌లో విజయం సాధించి తదుపరి రౌండ్‌లోకి ప్రవేశించారు.
- అండర్–17 బాలికల సింగిల్స్ విభాగంలో కర్ణాటకకు చెందిన జాది అనిలా , ఒడిశాకు చెందిన తవ్వి పాత్రి, హర్యానాకు చెందిన గార్మి కుందు, తమిళనాడుకు చెందిన దీక్షాలు క్వార్టర్ ఫైనల్స్‌లో విజయం సాధించారు.
- అండర్–17 బాయ్స్ డబుల్స్ విభాగంలో పాండిచ్చేరికి చెందిన మిథిలేష్, హర్ష రాఘవేంద్రన్, రాజస్థాన్‌కు చెందిన జగజ్జీత్ సింగ్, అర్నవ్ శర్మ, తమిళనాడుకు చెందిన నవనీత్, మనికంఠారెడ్డి, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన బాలా ప్రణవ్, ప్రణీత్ క్వార్టర్ ఫైనల్‌లో గెలిచారు.
- అండర్–17 బాలికల డబుల్స్ విభాగంలో మహారాష్ట్రకు చెందిన నైషా కౌర్, దుర్గా ఇషా, ఢిల్లీకి చెందిన అయాన్ బిషత్, ఇషాత్ నాగి, కర్ణాటకకు చెందిన అన్లీ, దివ్య, ఉత్తరప్రదేశ్‌కు చెందిన రిద్ధి భరద్వాజ్, అక్షిత క్వార్టర్ ఫైనల్‌లో విజయం సాధించారు.

రోలర్ స్కేటింగ్‌లో నలంద విద్యార్థుల ప్రతిభ


రోలర్ స్కేటింగ్‌లో బంగారు పతకాలు సాధించిన విద్యార్థులతో హెచ్‌ఎం మాదల పద్మజ

లబ్బీపేట(విజయవాడతూర్పు): ఆంధ్రప్రదేశ్ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన 35వ ఏపీ స్టేట్ (ఇంటర్ డిస్ట్రిక్ట్) రోలర్ స్కేటింగ్ చాంపియన్ షిప్–2023లో నలంద విద్యానికేతన్ విద్యార్థులు మొత్తం 42 బంగారు పతకాలతో సత్తా చాటారు. ఈ నెల ఒకటి నుంచి నాలుగో తేదీ వరకు తణుకులోని మాంటిస్సోరి స్కూల్‌లో జరిగిన ఈ పోటీల్లో రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి 360 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. క్యాడెట్స్ బాలురు విభాగంలో నలంద విద్యానికేతన్ విద్యార్థులు మహమ్మద్ అయాన్, మోక్షిత్ నిత్యమ్ సరిదె, డి.ఆదిష్, జె.అతుల్‌కుమార్, ఎల్.యోగేష్, బాలికల విభాగంలో వి.కె.నియతి, ఎస్.నిరల్య, సన వి.ఎస్.తన్విక, ఇషిక కాశ్యప్, మోయిత్రిదాస్, పి.లాస్య, పి.నిత్యమీనల్, వి.లౌక్య, షేక్ ఆర్షియా, వి.శ్రావ్య, ఎం.నందిని, షేక్ అన్న, డి.మాన్వి బంగారు పతకాలు సాధించారు. సబ్ జూనియర్స్ బాయ్స్ విభాగంలో ఎం.యోక్షిత్‌రెడ్డి, ఎస్.కవిన్, యు.ప్రణవ్, బి.వి.ఎస్.సిద్ధార్థ్, పి.శ్రీ కనిష్క, ఎస్.యషస్ శరణ్, వి.కిరణ్‌కుమార్, ఎం.గోపాల్ కౌశిక్, ఎం.బాంధవ్, ఎ.వి.జితేష్, సీహెచ్.చేతన్‌సాయి, వై.అశుతోష్ రామ్, వై.చరిత్, ఎం.మోక్షిత్‌రెడ్డి బంగారు పతకాలు సాధించారు. జూనియర్స్ విభాగంలో ఎం.అఖిల్‌చౌదరి, పి.సాయి అక్షత్, ఎస్.వి.హేమంత్, పి.మణికంఠ, ఐ.తేజ్‌రోహన్‌రాజు, వి.మోహన్ శ్రీరామ్‌వర్మ, కె.శ్రీకార్తిక్, యల వివేక్, అనుదీప్, బి.ఎస్.ఎస్.అక్షిత్, ఎం.వి.ఎస్.వంశీ బంగారు పతకాలు సాధించిన వారిలో ఉన్నారు. విద్యార్థుల ప్రతిభ, అంకిత భావంతో ఇన్ని బంగారు పతకాలు సాధించారని స్కూల్ ప్రిన్సిపాల్ మాదల పద్మజ కొనియాడారు. ఈ సందర్భంగా విజేతలకు స్కూల్ కరస్పాండెంట్ ఎ.విజయబాబు అభినందనలు తెలిపారు.

ఇద్దరి ప్రాణాలు బలిగొన్న రక్షణ కంచె

విద్యుదాఘాతంతో రైతు, కూలీ మృతి


విజయాంబ (ఫైల్)


చిరంజీవి (ఫైల్)


ఘటనాస్థలంలో విజయాంబ, చిరంజీవి మృతదేహాలు

తోట్లవల్లూరు(పామర్రు): పొలానికి రక్షణగా ఉంటుందని వేసుకున్న ఇనుప కంచె మహిళా రైతు, వ్యవసాయ కూలీ ప్రాణాలు తీసింది. తోట్లవల్లూరు మండలం, పాములలంక గ్రామంలో జరిగిన ఈ దుర్ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. గ్రామస్తుల కథనం మేరకు.. రైతు పాముల విజయాంబ(58), వ్యవసాయ కూలీ పాముల చిరంజీవి(38) పసుపు పొలానికి ఎరువు వేయటానికి సోమవారం మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో వెళ్లారు. చిరంజీవి ఒక పొలంలో ఎరువు వేస్తుండగా, విజయాంబ పక్కపొలంలోకి వెళ్లేందుకు ఇనుప కంచెను చేతితో తాకింది. ఆమె పొలంలోని విద్యుత్ మోటారు కనెక్షన్ సర్వీసు వైరు కంచెపై పడి విద్యుత్ సరఫరా అవుతోంది. ఆ విషయం తెలియని ఆమె కంచెను చేతితో తాకిన వెంటనే విద్యుదాఘాతానికి గురై కేకలు వేస్తూ కుప్పకూలిపోయింది. ఆమె కేకలు విని పసుపులో ఎరువు వేసే పనిలో ఉన్న చిరంజీవి వెంటనే పరుగెత్తికెళ్లి విజయాంబను రక్షించే ప్రయత్నంలో అతను కూడా విద్యుదాఘాతానికి గురయ్యాడు. ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందాడు. విజయాంబ ఒంటరిగా నివసిస్తుండటంతో ఆమె ఆరా ఎవరికీ లేకుండా పోయింది. రాత్రి తొమ్మిది గంటలకు కూడా చిరంజీవి ఇంటికి రాకపోవటం, ఫోన్ చేసినా స్పందించకపోవటంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురై పొలాల్లో వెతకటం ప్రారంభించారు. అర్ధరాత్రి వేళ పొలాల్లో విజయాంబ, చిరంజీవి విగతజీవులుగా పడి ఉండటాన్ని గుర్తించారు. విజయాంబ కుమారుడు పాముల కాటయ్య మస్కట్‌లో ఉంటున్నారు. చిరంజీవికి భార్య స్వరూప, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఘటనాస్థలాన్ని ఎస్ఐ పి.విశ్వనాథ్, ట్రాన్స్‌కో, రెవెన్యూ అధికారులు సందర్శించి వివరాలను నమోదు చేసుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉయ్యూరులోని ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

లాడ్జి గదిలో వ్యక్తి బలవన్మరణం

హనుమాన్‌జంక్షన్ రూరల్(గన్నవరం): స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని శ్రీనివాస లాడ్జిలో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. హనుమాన్‌జంక్షన్ పోలీసుల కథనం మేరకు.. ఏలూరు జిల్లా పెదవేగి మండలం ముండూరుకు చెందిన అట్లూరి గోపాలకృష్ణ (53) రెండు నెలలుగా శ్రీనివాస లాడ్జిలో గది అద్దెకు తీసుకుని ఉంటున్నాడు. ఈ నేపథంలో గోపాలకృష్ణ మంగళవారం లాడ్జి గదిలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాలడ్డారు. రెండు రోజులుగా గది తలుపులు తెరవకపోవటంతో లాడ్జి సిబ్బంది అనుమానించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వచ్చి లాడ్జి గది తలుపులు తొలగించి లోనికి వెళ్లి చూడగా గోపాలకృష్ణ విగతజీవిగా పడి ఉన్నాడు. పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లుగా పోలీసులు గుర్తించారు. అప్పుల బాధలు భరించలేక రెండు నెలలుగా లాడ్జిలో ఉంటూ తల దాచుకుంటున్నాడని, ఆ ఇబ్బందులతోనే ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. గోపాలకృష్ణ మృతదేహానికి గన్నవరం ప్రభుత్వాస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. ఎస్ఐ ఎ.డి.ఎల్.జనార్దన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■ శ్రీనివాస బిజినెస్ ఎడ్యుకేషన్: 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc. ✆ 99493 08940

ADMISSIONS

■ Final Admission Into M.Com, M.A.English, M.A SW Online, P.L.N.M Degree College, opp: Acharya Nagarjuna University MQ too, Ladies Get Fee Discount ✆ 9177408565/ 9642656449

REAL ESTATE

PLOT FOR SALE

■ దీపావళి ఆఫర్: VJA దగ్గరలో (VJA–నూజివీడు) రోడ్డులో 1 సెంటు 3.50ల. మాత్రమే. ఇళ్ళ మధ్యలో ఇళ్ళు కట్టుకోవచ్చు. Nov 30 లోపు. రిజిస్ట్రేషన్ ఫ్రీ. ఉదయశ్రీ ✆ 88973 86624, 96422 50628

■ "లో కాస్ట్ ప్లాట్స్" దీపావళి ఆఫర్ 1 కేజీ వెండి ఫ్రీ. మల్లవల్లి ఇండస్ట్రియల్ జోన్కి, ఇన్వెస్ట్‌మెంట్‌కు ఇళ్లకు, 150 అ॥ & 60 అ॥ రోడ్డుకు ఆనుకొని. కరెంటు, వాటర్ 30 అ॥ రోడ్డు కాంపౌండ్ వాల్‌తో ప్లాట్స్. ఫోన్: 78427 58859

■ హైదరాబాద్ to షాద్‌నగర్ మధ్యలో బెంగళూర్ హైవేకి అతి దగ్గరలో HMDA, DTCP అప్రూవల్ అన్ని డెవలప్‌మెంట్స్‌తో ప్లాట్స్ తక్కువ ధరలో 10K to 17K. బ్యాంక్ లోన్ avlb. Ph : 9090886887

SERVICES

BUSINESS OFFER

■ స్త్రీ/పు॥ చిన్నపెట్టుబడితో మీ ఇంటివద్దే జాబు వర్క్ పద్ధతిలో రెడీమేడ్ మసాలా టీ తయారు చేస్తూ ప్రతీ నెల 50,000/- ఫిక్స్‌డ్ సంపాదన పొందండి. 7416064527, 7416067357

HOME CARE SERVICES

■ సిరి హోమ్ కేర్ సర్వీసెస్ ఆంధ్ర/తెలంగాణ/ రాయలసీమ లలో 24 గం.లు వృద్ధులకు, పేషంట్ల సేవకు, ఇంటి/వంటపని,బేబీ కేర్ కొరకు M/F మీ ఇంటికి పంపగలము. ✆ 8019 445 464, 9014 166 828

WANTED

■ ఆటోనగర్, సూరంపల్లి, బందర్‌రోడ్ లో సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. అర్హత : 10th P/F డ్యూటీ : 8 గం॥ జీతం: 12 వేలు ✆ 73865 52337, 97042 52837

■ నందిగామ దగ్గర కొణకంచి నందు మరియు మేళ్ళచెరువులో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను 8 గం॥డ్యూటీ, మంచి జీతం ✆ 86884 17132, 63008 79854

■ టీమ్ లీడర్స్ కావలెను. సొంత గ్రామం, మండలాల్లో ఫోన్, ఇంటర్నెట్ ద్వారా మంచి ఆదాయం. ఇన్సెంటివ్స్ + బోనస్. వ॥ 20. టీం వర్క్, కంపెనీ డెవలప్‌మెంట్కై ✆ 83418 68943

■ రామకృష్ణ గ్రూపు, (AP No.1) VJA, HYD, శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, వంట/ ఇంటిపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5వేలు కమీషన్. AP & TS అంతటా వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. ✆ 92814 52828, 62812 08656

■ గోడౌన్ వర్కర్స్ & ఆటోడ్రైవర్స్ (35 సం॥ల లోపు – మగవారు) కావలెను. డ్రిప్/ వ్యవసాయ ప్రొడక్ట్స్ మార్కెటింగ్ చేయు మార్కెటింగ్ స్టాఫ్ కావలెను. ✆ 93900 83900

■ విజయవాడ మొగల్రాజపురం లోని ప్రముఖ స్వీట్ షాప్ నందు పనిచేయుటకు సేల్స్ బాయ్స్ & సేల్స్ గర్ల్స్ పార్ట్ టైం ఫుల్ టైం కావలెను. ✆ 72075 82527

■ Wanted Maths Teacher & Office cum Computer Teacher for NBL Jain E.M. School, Padi Street, Near Amma Hotel, Vijayawada-1 ✆ 0866 - 2971116, 79890 05626

■ విజయవాడలో ఇంటి దగ్గరే వుండి పేషెంట్ని చూసుకొనుటకు మెడికల్ అనుభవం ఉన్న Female కేర్‌టేకర్ / నర్సులు కావలెను. రూమ్+భోజనం+మంచి జీతం ✆ 98853 99999

■ ఎలక్ట్రీషియన్స్ మరియు హెల్పర్స్ కావలెను. వయస్సు: 18-30 సం॥లోపు, హౌస్ వైరింగ్‌లో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. సంప్ర: ✆ 83329 45498

■ Wanted Hindi Teacher for 6th to 10th classes and Primary Teachers. Vowel School, Poranki, VJA. ✆ 93947 72624

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచైజ్ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్‌గా వర్క్ చేస్తూ 15 వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 9177736926

■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం, జీ: 18K. Ph: 9640468899, 9640258899

■ Tanmayee ఓల్డేజ్ హోమ్, YSR సర్కిల్ వద్ద, పైపుల రోడ్డు, విజయవాడ. RMPలు, ఆడ, మగ వర్కర్లు, వంట మనిషి కావలెను. వయస్సు: 20 నుండి 50 సం॥ Ph: 9652423559 / 7093911010 / 9573000987

■ Part Time Job at Sales Office. 10th/12th/Degree. Salary upto 6000/- Ph: 9440458512

■ మర్చంట్ నేవీలో ఖాళీలు పురుషుల కోసం డైరెక్ట్ షిప్పింగ్ కంపెనీ ఖాళీలు. విభాగం: ఇంజిన్, డెక్, కుక్. వయసు : 18–28. అర్హత:10వ తరగతి ఉత్తీర్ణత & అంతకంటే ఎక్కువ. Makira Marine Services Pvt. Ltd. Hyderabad (Telangana), Palakkad (Kerala) Ph: 6238686422.

■ ప్రముఖ ఆఫీసులో కాల్స్ మాట్లాడుటకు లేడి టెలికాలర్స్ కావలెను. విద్యార్హత: 10th - డిగ్రీ, Salary+Incentives: 20,000/- సింగిల్‌గర్ల్ వారికి ప్రాధాన్యత, Ph: 9052537386, 9959013764

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారులు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి క్లాసిఫైడ్స్ — విజయవాడ టౌన్ 7995092112 | విజయవాడ సెంట్రల్ 9010131135 | 9505507329 | ఉయ్యూరు, కంకిపాడు 9010577706 | గన్నవరం 9010210382 | ఎన్టీఆర్ జిల్లా + కృష్ణాజిల్లా రూ.600/- రూ.150/- + 5% GST

క్లుప్తంగా

పలువురికి జరిమానా



పటమట(విజయవాడతూర్పు): రోడ్లపైన చెత్త వేసిన వారికి, కార్పొరేషన్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి ప్రతి మంగళవారం జరిగే మొబైల్ కోర్టులో భాగంగా కార్పొరేషన్ కోర్టు న్యాయమూర్తి బి.విజయ్ కుమార్ రెడ్డి మంగళవారం పలువురికి జరిమానా విధించారు. సత్యనారాయణపురంలోని సర్కిల్-2 కార్యాలయంలో జరిగిన కేసుల విచారణలో 14 కేసులపై విచారణ చేసి వారికి రూ.5160 జరిమానా విధించారు. మరోసారి నిబంధనలను అతిక్రమిస్తే కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ హెల్త్ ఆఫీసర్-2, డాక్టర్ వి.రామకోటేశ్వరరావు, శానిటరీ సూపర్‌వైజర్-2 కె.ఆర్. నవకిషోర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

పటమట(విజయవాడతూర్పు): పారిశుద్ధ్య విషయంలో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తీసుకుంటామని వీఎంసీ కమిషనర్ స్వప్నిల్‌దినకర్‌పుండ్కర్ హెచ్చరించారు. ఆయన మంగళవారం ఉదయం సర్కిల్ -3 పరిధిలోని 8వ డివిజన్‌లో పారిశుద్ధ్య పనులను ఆకస్మిక తనిఖీ చేశారు. టిక్కిల్‌రోడ్డులో రహదారిపై చెత్త వేసినందుకు సమీపంలోని హోటల్‌కు రూ.12 వేల జరిమానా విధించారు. ఆయన మాట్లాడుతూ వీధి వ్యాపారులు రోడ్లను అపరిశుభ్రం చేస్తే వారి లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు. శానిటరీ సెక్రటరీలు, పారిశుద్ధ్య కార్మికుల హాజరు, ఎఫ్ఆర్ఎస్(ఫేస్ రికగ్నైజేషన్) ద్వారా వారు ఏ సమయానికి వచ్చారో చూశారు. తనిఖీల్లో అసిస్టెంట్ హెల్త్ ఆఫీసర్-3 ఇక్బాల్ హుస్సేన్, శానిటరీ సూపర్‌వైజర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి అభినందన



లబ్బీపేట(విజయవాడతూర్పు): నేషనల్ ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో శ్రీ చైతన్య ఒలింపియాడ్ విద్యార్థిని గాజుల ద్రోని శ్రీ వర్ష అత్యుత్తమ ప్రతిభ కనపరిచినట్లు స్కూల్ రీజినల్ ఇన్‌చార్జి పద్మ తెలిపారు. గుంటుపల్లిలోని రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో జరిగిన 22వ నేషనల్ ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో ఆరంజ్ క్యాటగిరిలో శ్రీవర్ష ప్రథమ బహుమతి సాధించినట్లు పేర్కొన్నారు. ద్రోని శ్రీవర్షతో పాటు, కోచ్ బ్రహ్మానందాన్ని ఈజీఎం మద్దినేని మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ జ్ఞానసుందరి, అకడమిక్ డీన్ వెంకటేశ్వర్లు, పీఈటీ విక్రమ్ రాజేశ్వరి తదితరులు అభినందించారు.

రైళ్లలో పేలుడు పదార్థాలు తీసుకెళ్తే కఠిన చర్యలు

రైల్వేస్టేషన్(విజయవాడపశ్చిమ): రైలు ప్రయాణంలో పేలుడు పదార్థాలు, బాణసంచా, మండే స్వభావం ఉన్న వస్తువులు తీసుకు వెళ్తే కఠిన చర్యలు తీసుకుంటామని రైల్వే అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. దీపావళి సమయంలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆర్‌పీఎఫ్ పోలీసులు, జీఆర్‌పీ పోలీసుల సహకారంతో విస్తృత తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రయాణికులు తమతో పాటు బాణసంచా, గ్యాస్ సిలిండర్లు, యాసిడ్, పెట్రోల్, కిరోసిన్, ఎండు గడ్డి, ఆకులు, థర్మిక్ వెల్డింగ్ తదితర వస్తువులు తీసుకెళ్లడం చట్టరీత్యా నేరమని తెలిపారు. అందుకు పాల్పడిన వారిపై రైల్వేచట్టం సెక్షన్ 164 ప్రకారం శిక్షార్హమైన నేరమన్నారు. అందుకు పాల్పడితే మూడేళ్ల జైలు శిక్ష లేదా వెయ్యి రూపాయల జరిమానా, లేదా రెండూ విధించే అవకాశం ఉందన్నారు. రైలులో ప్రయాణికులు ఇటువంటి వస్తువులను తమతో పాటు తీసుకువెళ్తున్నట్లు గుర్తిస్తే తోటి ప్రయాణికులు డయల్ 139 లేదా రైల్ మదద్ యాప్ ద్వారా ఫిర్యాదు చేస్తే పోలీసులు సకాలంలో స్పందిస్తారని తెలిపారు.

సీవీ రామన్ జయంతి





పాయకాపురం(విజయవాడరూరల్): భౌతిక శాస్త్ర శాస్త్రవేత్త సర్ సీవీ రామన్ జయంతి కార్యక్రమాన్ని శ్రీపుచ్చలపల్లి సుందరయ్య మున్సిపల్ హైస్కూల్లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మైనం హుస్సేన్ మాట్లాడుతూ రామన్ పేరుతో ఆయన కనుగొన్న రామన్ ఎఫెక్ట్‌ని గుర్తిస్తూ భారత ప్రభుత్వం సైన్స్‌డే నిర్వహిస్తోందన్నారు. సీవీ రామన్ భౌతికశాస్త్ర సాంకేతిక రంగానికి చేసిన సేవలకు గానూ నోబెల్ బహుమతి వచ్చిందని తెలిపారు.

స్కాట్రింగ్ ఆఫ్ లైట్ ద్వారా ఆయన చేసిన ప్రయోగాలను విద్యార్థులు, ఉపాధ్యాయులు తెలుసుకున్నామని హెచ్ఎం అన్నారు. తొలుత సీవీ రామన్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సీనియర్ సైన్స్ ఉపాధ్యాయులు రేణుక, రాధిక, శేఖర్, సత్యవతి, సునంద, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉలుకెందుకో..

- టీడీపీ కార్పొరేటర్‌కు రెండు చోట్ల ఓట్లు
- బోగస్ ఓట్లపై ఎన్నికల అధికారికి వైఎస్సార్ సీపీ ఫిర్యాదు
- 'తూర్పు'లో 20 వేలకు పైగా దొంగ ఓట్లు
- పెనమలూరు, గన్నవరంలో ఉన్న వారికి తూర్పులోనూ ఓట్లు
- దొంగ ఓట్లతోనే 2014, 2019లో 'గద్దె' గెలుపు!
- ఫిర్యాదుపై పచ్చపత్రికల్లో అసత్య కథనంపై ఆగ్రహం





రెండు చోట్ల ఓటు ఉన్న టీడీపీ కార్పొరేటర్ చెన్నుపాటి కాంతిశ్రీ

లబ్బీపేట(విజయవాడతూర్పు): వారికి సొంత గ్రామాల్లోనూ ఓటు ఉంది.. నగరంలోని 'తూర్పు' నియోజకవర్గంలోనూ ఓటు ఉంది. ఇలా టీడీపీకి చెందిన అనేక మంది బోగస్ ఓట్లు 'తూర్పు'లో ఉన్నాయి. వేర్వేరు నియోజకవర్గాల్లో ఓట్లు ఉన్న వారు సైతం ఇక్కడ ఓట్లు నమోదు చేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఏకంగా 20 వేలకు పైగా బోగస్ ఓట్లు ఉండటంతో వాటిపై విచారణ జరిపి, రెండు ప్రాంతాల్లో ఓట్లు కలిగిన వారివి తొలగించాలని ఎన్నికల అధికారికి వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ ఫిర్యాదు చేశారు. దీంతో 2014, 2019లో దొంగ ఓట్లుతో నెగ్గారనే ఆరోపణలను ఎదుర్కొంటున్న ఎమ్మెల్యే గద్దే రామ్మోహన్ ఉలిక్కిపడ్డారు. తమ పచ్చపత్రికలో ఓట్లు తొలగింపు అంటూ తప్పుడు కథనాలు రాయించడానికి బరితెగించారు.

వివరాలిలా...

తూర్పు నియోజకవర్గంలో 20 వేల వరకూ బోగస్ ఓట్లు ఉన్నట్లు అవినాష్ ఫిర్యాదు చేశారు. పెనమలూరు, గన్నవరం నియోజకవర్గాల్లోని గ్రామాలకు చెందిన పలువురికి వారి గ్రామాల్లో ఓట్లు ఉండగా, వారికి విజయవాడ తూర్పులో కూడా బోగస్ ఓట్లు ఉన్నాయి. కొందరికి హైదరాబాద్‌లో ఓట్లు ఉండగా, ఇక్కడ కూడా ఉన్నాయి. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల ప్రకారం ఏదైనా ఒకచోటే ఓటు హక్కు ఉండాలి. ఆయా ప్రాంతాల్లోనే వారు నివసిస్తున్నారని, కానీ ఇక్కడ చట్ట విరుద్ధంగా రెండో ఓటు కలిగి ఉన్నట్లు గుర్తించారు.

టీడీపీ కార్పొరేటర్‌కే రెండు ఓట్లు

పటమట ప్రాంతానికి చెందిన తొమ్మిదో డివిజన్ కార్పొరేటర్ చెన్నుపాటి కాంతిశ్రీకి రెండు ఓట్లు ఉన్నాయి. ఆమెకు 64-6-11ఎ చిరునామాలో ఒకచోట, 40-25-6లో మరో ఓటు కలిగి ఉన్నారు. ఇలా అనేక ఓట్లు ఉండటంతో అలాంటి వాటినే తొలగించాలని ఫిర్యాదు చేశారు. బోగస్ ఓట్లు టీడీపీకి చెందిన వారివే కావడం విశేషం. దీనిపై విచారణ చేయాలని ఫిర్యాదు చేశారు.

దొంగ ఓట్లతోనే గెలిచారు



'తూర్పు'లో 20 వేలకు పైగా బోగస్ ఓట్లు ఉన్నాయి. ఇక్కడి నుంచి గద్దె రామ్మోహన్ 2014, 2019లో ఆ దొంగ ఓట్లుతోనే గెలిచారు. పెనమలూరు, గన్నవరం నియోజకవర్గాల్లో గ్రామాల వారిని ఇక్కడ ఓటర్లుగా చేర్పించారు. దొంగఓట్ల అంశాన్ని ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. తూర్పులో దొంగ ఓట్ల ప్రక్షాళన చేస్తాం. దొంగే దొంగ దొంగ అని అరిచినట్లుంది వారి ప్రవర్తన. పచ్చ పత్రికల్లో అసత్య ప్రచారం చేస్తున్నారు. ఎమ్మెల్యేనే ఇలాంటి తప్పులకు పాల్పడుతున్నారు. అడ్డదారులతో తాము ఎన్నికలకు వెళ్లాల్సిన అవసరం లేదు. టీడీపీకి 60 చోట్ల ఇన్‌చార్జులు లేరు. ఆ విషయం లోకేష్ అన్నారు. ఇసుక, మద్యం పాలసీలో చంద్రబాబు ప్రభుత్వం జేబులు నింపుకుంది. 2024లో వైఎస్సార్ సీపీ 175 సీట్లూ గెలుస్తుంది.

–దేవినేని అవినాష్, వైఎస్సార్ సీపీ తూర్పు ఇన్‌చార్జి

ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యం

వైఎస్సార్ సీపీ 'తూర్పు' ఇన్‌చార్జి దేవినేని అవినాష్



జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్‌ను పరిశీలిస్తున్న దేవినేని అవినాష్

గుణదల(విజయవాడ తూర్పు): రాష్ట్రంలో విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అత్యధిక ప్రాధాన్యమిస్తున్నారని వైఎస్సార్ సీపీ తూర్పు ఇన్‌చార్జ్ దేవినేని అవినాష్ అన్నారు. మూడో డివిజన్ 14వ సచివాలయం పరిధిలోని కమ్యూనిటీ హాల్లో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని అవినాష్ ప్రారంభించి మాట్లాడారు. ప్రతి సచివాలయంలోనూ జగనన్న ప్రభుత్వం రూ.లక్షలు వెచ్చించి క్యాంపులు నిర్వహిస్తోందన్నారు. ప్రజలకు ఉచితంగా మెరుగైన వైద్యసేవలు అందజేస్తోందని తెలిపారు. అవసరమైన వారికి నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో ఉచితంగా ఆపరేషన్లు చేసి కళ్ల జోళ్లు అందిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి సీఎం జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం అండగా ఉంటోందని తెలిపారు. డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆరోగ్యశ్రీ ద్వారా ప్రజలకు ఉచిత వైద్యం అందించారని గుర్తు చేశారు. అదే బాటలో ఆయన తనయుడు సీఎం జగన్ మోహన్‌రెడ్డి పయనిస్తూ ఆరోగ్యశ్రీ పరిధి పెంచారని తెలిపారు. రూ. వెయ్యి ఖర్చు పైబడిన వైద్య సేవలను ఆరోగ్యశ్రీలో చేర్చిన ఘనత సీఎం జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతోందన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవమని చెప్పుకుంటూ తిరిగే చంద్రబాబు తన పాలనలో ఇలాంటి ఒక్క మంచి కార్యక్రమం చేశారా అని ప్రశ్నించారు. టీడీపీ అధికారంలో ఉన్నపుడు ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేసి బిల్లులు ఇవ్వకుండా రోగులను, వారి కుటుంబ సభ్యులను ఇబ్బందులు పెట్టిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. చేసిన అవినీతికి చంద్రబాబు శిక్ష అనుభవిస్తుంటే టీడీపీ నాయకులు మతిభ్రమించి చిల్లర రాజకీయాలు చేస్తున్నారని తెలిపారు. ఎల్లో మీడియా ద్వారా ఎన్ని దుష్ప్రచారాలు చేసినా వచ్చే ఎన్నికల్లో జగన్ ప్రభంజనాన్ని ఎవరూ ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీఎంఅండ్‌హెచ్‌వో సుహాసిని, డెప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, బత్రాజు కార్పొరేషన్ చైర్మన్ గీతాంజలి, మూడో డివిజన్ కార్పొరేటర్ భీమిశెట్టి ప్రవల్లిక, కో ఆప్షన్ సభ్యులు ముసునూరి సుబ్బారావు, డాక్టర్స్ సెల్ ఉపాధ్యక్షుడు మెహబూబ్, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యం

పటమట(విజయవాడతూర్పు): పటమట పరిధిలోని 12వ డివిజన్ 53వ సచివాలయంలో, 13వ డివిజన్ 54వ సచివాలయం కమ్యూనిటీ హాల్లో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను అవినాష్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మార్చడమే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యుడు ముసునూరి సుబ్బారావు, 12, 13 డివిజన్ల ఇన్‌చార్జులు మాగంటి నవీన్, రామాయణపు శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షుడు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు పాల్గొన్నారు.

పారదర్శక ఓటర్ల జాబితాపై సమీక్షా సమావేశం



రాజకీయ పార్టీల నేతలతో మాట్లాడుతున్న వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

పటమట(విజయవాడతూర్పు): విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, సెంట్రల్ నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తన చాంబర్‌లో పొలిటికల్ రివ్యూ మీటింగ్ మంగళవారం నిర్వహించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్ల జాబితా విషయంలో తమ అభ్యర్థనలు కమిషనర్‌కు చెప్పగా ఓటర్ల జాబితా పారదర్శకంగా జరగాలని ఎటువంటి తప్పులు ఉండకూడదని అధికారులను ఆదేశించారు. సెంట్రల్ నియోజకవర్గంలోని అన్ని కేంద్రాల ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి ఎటువంటి లోపాలు లేకుండా చూడాలని కమిషనర్ ఆదేశించారు. సమావేశంలో రాజకీయ పార్టీ ప్రతినిధులు వై సుందర్‌పాల్ (వైఎస్సార్ సీపీ), బి.ఉమామహేశ్వరరావు(టీడీపీ), ఎం.సాంబశివరావు(టీడీపీ), ఎం వినోద్‌కుమార్ (బహుజన్ సమాజ్ పార్టీ), సిటీ ప్లానర్ జీవీ జీఎస్‌వి ప్రసాద్, జెడ్ సి-2 మల్యాద్రి, తహసీల్దార్ సెంట్రల్ వెన్నెల శ్రీను, ఎస్ఈ (ప్రాజెక్ట్స్) కే రామ్మోహన్‌రావు, ఏసీపీ-2 ఎం జగదీష్, నార్త్ తహసీల్దార్ ఎం.మాధురి తదితరులు పాల్గొన్నారు.

బాలుడి అదృశ్యంపై కేసు నమోదు

పెనమలూరు: తాడిగడప గ్రామంలో బాలుడు అదృశ్యమైన ఘటనపై పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. పెనమలూరు సీఐ రామారావు తెలిపిన వివరాల ప్రకారం తాడిగడప రామానగర్‌కాలువ కట్టపై నాగిపోగు రాణి నివసిస్తోంది. ఆమెకు ఇద్దరు పిల్లలు. కుమారుడు బెన్ని తాడిగడప ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. అతను ఈ నెల 5న ఇంట్లో తన మాట వినకపోవటంతో తల్లి మందలించింది. కాగా తల్లి పనులకు వెళ్లిన తరువాత పాఠశాలకు వెళ్లాల్సిన బెన్నీ ఇంట్లో చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగి రాలేదు. బాలుడి కోసం కుటుంబ సభ్యులు అనేక ప్రాంతాల్లో వెతికిన, ఆచూకీ తెలియక పోవటంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.

కనుల పండువగా కాణిపాక వరసిద్ధి వినాయక కల్యాణం

సత్యనారాయణపురం(విజయవాడసెంట్రల్): శ్రీ కాణిపాక సిద్ధి, బుద్ధి సమేత వరసిద్ధి వినాయక స్వామి కళ్యాణ మహోత్సవం సత్యనారాయణపురంలోని గాయత్రీ కన్వెన్షన్ సెంటర్‌లో అత్యంత వైభవోపేతంగా మంగళవారం జరిగింది. అశేష భక్తజన సందోహం వీక్షిస్తుండగా మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ వినాయకుడితో పాటు సిద్ధి, బుద్ధి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువచ్చారు. అర్చకులు శాస్త్రోక్తంగా స్వామివారి కళ్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. కల్యాణ మహోత్సవంలో రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షుడు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు కుటుంబ సమేతంగా పాల్గొని స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. హిందూ ధర్మ పరిరక్షణకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృఢసంకల్పంతో కృషి చేస్తున్నారని తెలిపారు. మహా గణాధిపతి ఆశీస్సులు ప్రభుత్వంపై ఎల్లవేళలా ఉండాలని, ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

ఎన్టీటీపీఎస్‌లో ఆక్యుపంక్చర్ దినోత్సవం



ఇబ్రహీంపట్నం: ఎన్టీటీపీఎస్‌లో ప్రపంచ ఆక్యుపంక్చర్ చికిత్స దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆక్యుపంక్చర్ సైన్స్ ప్రాక్టీషనర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్టీటీపీఎస్ ఏర్పాటు చేసిన శిబిరాన్ని చీఫ్ ఇంజినీర్ నవీన్ గౌతమ్ ప్రారంభించారు. ఆక్యుపంక్చర్ చికిత్సతో ఎటువంటి దుష్ఫలితాలు, ఖర్చులు ఉండవన్నారు. ఈ విధానంలో చిన్నపాటి జాగ్రత్తలు తీసుకుంటే వ్యాధులు దరిచేరవన్నారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ తదితరులు ఆక్యుపంక్చర్ చికిత్స విధానం ప్రాక్టికల్‌గా తెలియజేశారు.

కేబీఎన్‌లో డిగ్రీ నాలుగో ఏడాది కోర్సులను వినియోగించుకోండి



డిగ్రీ నాలుగో ఏడాది కోర్సుల బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న తూనికుంట్ల శ్రీనివాసు

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): కాకరపర్తి భావనారాయణ కళాశాలలో కొత్తగా ప్రవేశపెట్టిన డిగ్రీ నాలుగో ఏడాది కోర్సులను విద్యార్థులు వినియోగించుకోవాలని ఆ కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు అన్నారు. ఆ కళాశాల ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన విద్యా విధానంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన నాలుగో సంవత్సరం డిగ్రీ కోర్సుకు సంబంధించి అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. బీఎస్సీ (కెమిస్ట్రీ), బీఎస్సీ (కంప్యూటర్ సైన్స్), బీఎస్సీ (స్టాటిస్టిక్స్), బీఎస్సీ (ఎలక్ట్రానిక్స్), బీఎస్సీ (డేటా సైన్స్), బీకాం (కంప్యూటర్ అప్లికేషన్స్, బీకాం (బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్), బీకాం (హెచ్ఆర్ అండ్ మార్కెటింగ్) కోర్సులకు సంబంధించి నాలుగో ఏడాది కోర్సుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ సంబంధిత కోర్సులో మూడు సంవత్సరాల డిగ్రీ పూర్తి చేసుకొని, అన్ని సబ్జెక్ట్‌లు ఉత్తీర్ణులైన విద్యార్థులు అర్హులన్నారు. కోర్సులో చేరే విద్యార్థులకు సాధారణ డిగ్రీ విద్యార్థులకు అందే ప్రభుత్వ పథకాలు వస్తాయని వివరించారు. నాలుగో సంవత్సరం డిగ్రీ పూర్తి చేసిన వారికి పీజీ ఒక సంవత్సరంలో పూర్తి చేసుకునే అవకాశముంటుందన్నారు. మరింత సమాచారానికి కళాశాల కార్యాలయం లోగానీ, 9182907747 నంబర్‌లోగానీ సంప్రదించాలని సూచించారు. సమావేశంలో వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ కృష్ణవేణి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పారాయణం

మధురానగర్(విజయవాడసెంట్రల్): దావు బుచ్చయ్యకాలనీ శ్రీ శ్యామలాంబదేవి అమ్మవారి దేవాలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు పారాయణం జరిగింది. భజన బృందం సభ్యులు, లచన్ ఇన్‌ఫ్రా మహిళలు భక్తిశ్రద్ధలతో శ్రీ లలితా సహస్రనామ పారాయణం చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తిచేయండి

- కలెక్టర్ ఢిల్లీరావు
- నిర్లక్ష్యం వహించే కాంట్రాక్టర్లపై చర్యలు



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఢిల్లీరావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల పథకం మూడో ఆప్షన్ కింద చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఢిల్లీరావు అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని లబ్ధిదారులకు మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణాల్లో పురోగతిపై కలెక్టర్ ఢిల్లీరావు.. విజయవాడ మునిసిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, సబ్ కలెక్టర్ అదితిసింగ్‌తో కలిసి హౌసింగ్ అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కాంట్రాక్టర్ల వారీగా మ్యాప్ చేసిన ఇళ్లు, పూర్తయిన ఇళ్లు, వివిధ దశల్లో ఉన్న ఇళ్ల వివరాలను పరిశీలించారు. పనులను వేగవంతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ సెంట్రల్ నియోజకవర్గానికి సంబంధించి 10,991, తూర్పుకు సంబంధించి 7,781, పశ్చిమకు సంబంధించి 9,608 ఇళ్ల నిర్మాణాల పురోగతిపై చర్చించారు. నిర్మాణాల్లో సరైన పురోగతి చూపని కాంట్రాక్టర్లపై సమగ్ర నివేదికలు అందజేయాలని ఆదేశించారు. నిర్లక్ష్యం వహించే కాంట్రాక్టర్లపై నిబంధనల మేరకు చర్యలు తప్పవని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను గుర్తించి.. తగిన పరిష్కారం చూపి ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలన్నారు. లక్ష్యాలకు అనుగుణంగా నిర్మాణాలు పూర్తయ్యేలా చూడాలని అధికారులను కలెక్టర్ ఢిల్లీరావు ఆదేశించారు. సమావేశంలో హౌసింగ్ పీడీ రజనీకుమారి, హౌసింగ్ ఇంజినీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన ఉండాలి



ర్యాలీ చేస్తున్న సిద్ధార్థ విద్యార్థులు

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): క్యాన్సర్‌పై అవగాహన పెంచుకోవాలని సిద్ధార్థ కళాశాల డైరెక్టర్ వేమూరి బాబూరావు తెలిపారు. జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా పీబీ సిద్ధార్థ కళాశాల గుడ్ హ్యాబిట్స్, సైకిల్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం కళాశాల పరిసర ప్రాంతాల్లోని రహదారులపై క్యాన్సర్ అవగాహన ర్యాలీ జరిగింది. విద్యార్థులు ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. ర్యాలీని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రమేష్, కళాశాల డైరెక్టర్ వేమూరి బాబూరావు ప్రారంభించి మాట్లాడారు. దేశమంతా ఏటా నవంబర్ 7న జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం జరుపుకుంటారని, క్యాన్సర్‌పై ప్రతి ఒక్కరికి అవగాహనా చాలా ముఖ్యమని చెప్పారు. క్యాన్సర్‌ను తొలి దశలోనే గుర్తించి చికిత్స చేయించుకోవాలని సూచించారు. ర్యాలీ అనంతరం కళాశాల ఆవరణలోని మైదానంలో క్యాన్సర్ రిబ్బన్ ఆకారంలో విద్యార్థులు నిల్చున్నారు.

ప్రాణాలను నిలబెట్టే పరిశోధనలు విస్తృతంగా జరగాలి



సదస్సులో పాల్గొన్న డాక్టర్ గౌరవ్ శుక్లా, డైరెక్టర్ జనరల్ డాక్టర్ నాగేశ్వరరావు, యాజమాన్యం, విద్యార్థులు

గన్నవరంరూరల్: అత్యవసర సమయంలో ప్రాణాలను నిలబెట్టేందుకు విస్కో ఎలాస్టిక్ టెస్ట్ ఎంతగానో ఉపయోగపడుతుందని న్యూఢిల్లీకి చెందిన వెర్ఫెన్ ఇండియా సైంటిఫిక్ మేనేజర్ డాక్టర్ గౌరవ్ శుక్లా చెప్పారు. గన్నవరం మండలం చిన అవుటపల్లి డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కళాశాలలో మెడికల్ ఎడ్యుకేషన్ యూనిట్ ఆధ్వర్యంలో రక్తదాతల నుంచి రక్తాన్ని సంగ్రహించే అధునాతన విధానంపై మంగళవారం ఒక్క రోజు వర్క్‌షాప్ జరిగింది. కళాశాల పాథాలజీ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డైరెక్టర్ జనరల్ డాక్టర్ సి.నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రమాదాలు జరిగినప్పుడు ఎమర్జెన్సీ సర్వీస్ అందించాల్సి ఉంటుందన్నారు. ఆ క్రమంలో ప్రమాదానికి గురైన వారికి నిర్వహించే టెస్టుల్లో ఆలస్యం లేకుండా వెంటనే ఫలితాలు వచ్చేందుకు విస్కో ఎలాస్టిక్ టెస్ట్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. దీనిపై నిపుణులు చర్చించటం ఎంతో అభినందనీయమని చెప్పారు. డైరెక్టర్ డాక్టర్ సీవీ రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రంగారావు, హెచ్‌వోడీ డాక్టర్ నవీన్ చంద్రరావు, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

210 మందికి కంటి పరీక్షలు



కళాశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం

నున్న(విజయవాడరూరల్): నున్న గ్రామంలోని వికాస్ కళాశాలలో జాతీయ సేవా సమితి, వాసవీ కంటి ఆస్పత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ ఎన్.సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ మానవ శరీరంలో కన్ను ముఖ్యమైందన్నారు. కళ్లను సున్నితంగా చూసుకుంటూ, ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకోవడం ద్వారా కంటిచూపులో లోపాలను తెలుసుకొని చికిత్స చేయించుకోవచ్చని చెప్పారు. వాసవి కంటి ఆస్పత్రి వారి సౌజన్యంతో ఉచిత వైద్యశిబిరం నిర్వహించామన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పీఎస్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. కళాశాలలోని అధ్యాపకులు, విద్యార్థులు మొత్తం 210 మందికి వైద్య పరీక్షలు చేయించుకున్నారన్నారు. కార్యక్రమంలో జాతీయసేవా సమితి కోఆర్డినేటర్ జి.శేఖర్‌రెడ్డి, డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

గుడ్ టచ్ - బ్యాడ్ టచ్‌పై అవగాహన ఉండాలి



పెనమలూరు: గుడ్ టచ్ - బ్యాడ్ టచ్‌పై విద్యార్థులకు అవగాహన ఉండాలని వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీ ఎన్ఎస్ఎస్ వలంటీర్లు తెలిపారు. తాడిగడప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం గుడ్ టచ్ - బ్యాడ్ టచ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ వలంటీర్లు మాట్లాడుతూ.. తప్పు జరగకుండా ఉండాలంటే గుడ్ టచ్ - బ్యాడ్ టచ్‌పై పూర్తి అవగాహన ఉండాలన్నారు. గుడ్ టచ్ అంటే షేక్ హ్యాండ్ ఇవ్వటమన్నారు. బ్యాడ్ టచ్ అంటే తాకకూడని చోట తగలటం, దేహంపై తడమటం, బుగ్గలు నిమరటం వంటివని తెలిపారు. బ్యాడ్‌టచ్‌తో ఎవరైనా ఇబ్బందులు పెడితే వెంటనే తల్లిదండ్రులకు చెప్పాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కొల్లా నరేంద్ర పాల్గొన్నారు.

డిజిటల్ ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

ఉంగుటూరు: కృష్ణా జిల్లా సహకార బ్యాంక్ ఆధ్వర్యంలో నాబార్డు సౌజన్యంతో వేంపాడులో డిజిటల్ ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. కిసాన్ క్రెడిట్ కార్డులు, ప్రధాన మంత్రి జీవన జ్యోతి యోజన, అటల్ పెన్షన్ యోజన, పశువుల బీమా, మత్స్య సంపద బీమాపై అవగాహన కల్పించారు. స్వయం సహాయ బృందాలకు తక్కువ వడ్డీరేటు రుణాలు, డిపాజిట్లు, బీమా భద్రత, ఖాతాదారులకు ఏటీఎం కార్డులు, రూపే కార్డుల ఉపయోగాలను వివరించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నాగన బోయిన సోమేశ్వరరావు, సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

IndusInd Bank - CFD
COMMERCIAL VEHICLES FOR SALE
1) TATA LPT 3118 2016 MODEL AP26 TD 4111
2) TATA LPT 2518 2014 MODEL AP16 TG 1357
3) TATA SIGNA 4018 TT 2018 MODEL AP16 TS 4959
Cell : 99594 47459
57-15-8/1, Plot No.12, Road No.1, New Postal Colony, Fun Times Club Road, Patamata, VIJAYAWADA - 10.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
విజయవాడ ఈస్ట్ :
99122 20539, 90101 31135
Office mail : sakshiads@gmail.com

'ఆసక్తి ఉంటే అనంత విశ్వాన్ని మథించవచ్చు' అనడానికి ప్రతీక శకుంతలాదేవి. అరవై దాటిన తర్వాత యూ ట్యూబర్‌గా ప్రపంచానికి పరిచయమయ్యారు. అంతకంటే ముందు ఆమె తనకంటూ ఓ ప్రపంచాన్ని సృష్టించుకున్నారు. ఆ ప్రపంచంలో సంగీతం, సాహిత్యం, మొక్కల పెంపకం ఉన్నాయి. ఇప్పుడు డిజిటల్ మీడియా వేదికగా సృజనాత్మకతను పంచుతున్నారు. భర్త బాటలో తాను కూడా మరణానంతరం దేహాన్ని డొనేట్ చేశారు.

అర్థవంతమైన జీవితం


శకుంతలాదేవి

శకుంతలాదేవి అత్యంత సాధారణ గృహిణి. నలుగురు పిల్లల్ని పెంచుతూ ఆమె తన అభిరుచులను కొనసాగించారు. సాహిత్యాన్ని ఆస్వాదించకుండా ఉట్టిగా పాటలు వినడంలో ఏదో అసంతృప్తి. అందుకే హిందీ పాటల సాహిత్యాన్ని అర్థం చేసుకోవడానికి హిందీ– తెలుగు డిక్షనరీలో అర్థాలు వెతుక్కున్నారు. స్మార్ట్‌ఫోన్, సోషల్ మీడియాలను ఉబుసుపోని పోస్టులకు పరిమితం చేయలేదామె. సాంకేతిక పాఠాలను స్మార్ట్‌ఫోన్‌తోనే నేర్చుకున్నారు. వీడియో రికార్డ్ చేయడం, ఎడిటింగ్, థంబ్‌నెయిల్ పెట్టడం, యూ ట్యూబ్‌లో అప్‌లోడ్ చేయడం వరకు అవసరమైనవి అన్నీ సొంతంగా నేర్చుకున్నారు. తనకు తెలిసిన మంచి విషయాలను డిజిటల్ మీడియా వేదికగా ప్రపంచంతో పంచుకుంటున్నారు. 'నన్ను ప్రపంచానికి తెలియ చేసిన యూట్యూబ్‌కి తొలుత కృతజ్ఞతలు' అంటూ తన వివరాలను 'సాక్షి'తో పంచుకున్నారు స్వర్ణ శకుంతలాదేవి.

ఆధ్యాత్మికం నుంచి అభ్యుదయం వరకు ...

''మాది తెనాలి దగ్గర మూల్పూరు గ్రామం. నాన్న వ్యవసాయంతోపాటు గుడిలో పూజలు చేసేవారు. ఏడుగురు సంతానం. ఐదుగురు అమ్మాయిల్లో ఎస్ఎస్ఎల్‌సీ వరకు చదివింది నేనే. మా వారు బీఏఎమ్ఎస్ చదువుతూ ఉండడంతో ఆయన చదువు పూర్తయ్యే వరకు, నాకూ చదువుకునే అవకాశం వచ్చింది. ఫిఫ్త్‌ఫారమ్‌లో ఉండగా పెళ్లయింది. తర్వాత పుట్టింట్లోనే ఉండి ఎస్ఎస్ఎల్‌సీ పూర్తి చేసి రిజల్ట్స్ వచ్చే నాటికి చీరాలలో అత్తగారింటిలో ఉన్నాను. అప్పట్లో ఆ చదువుకే సెకండరీ గ్రేడ్ టీచర్ ఉద్యోగం ఇచ్చేవారు. మా అత్తగారు 'ఉద్యోగం చేయాల్సిన అవసరం ఏముందిప్పుడు' అనడంతో ఇంటికే పరిమితమయ్యాను. టీచర్ అయ్యే అవకాశం అలా చేజారింది. కానీ మా వారి నుంచి ప్రోత్సాహం మాత్రం ఎప్పుడూ ఉండేది. ఆయన ఆయుర్వేద వైద్యులుగా ఒంగోలు దగ్గర అమ్మనబ్రోలులో ప్రాక్టీస్ చేసేవారు. అక్కడే 35 ఏళ్ల పాటు ఉన్నాం. ఇద్దరు పిల్లలు పుట్టిన తరవాత వీణ నేర్చుకున్నాను. ఆ తర్వాత మరో ఇద్దరు పిల్లలు. వాళ్లందరి ఆలనపాలన చూస్తూ నా అభిరుచులను కొనసాగించగలిగాను. ఆధ్యాత్మిక గ్రంథాల నుంచి రంగనాయకమ్మ రాసిన బలిపీఠం, కౌసల్యాదేవి– చక్రవాకం, రవీంద్రనాథుని గీతాంజలి, బాలగంగాధర తిలక్ అమృతం కురిసిన రాత్రి.. ఇలా అదీ ఇదీ అనే వర్గీకరణ లేకుండా చదివేదాన్ని. యద్దనపూడి, మాదిరెడ్డి, యండమూరి, శ్రీశ్రీ రచనలను, అబ్దుల్‌కలామ్ వంటి ప్రముఖుల జీవిత చరిత్రలను ఇష్టంగా చదివాను. కొన్ని రచనలు రేడియోలో నాటికలుగా వచ్చేవి. వాటి కోసం రేడియోకి అంకితమయ్యేదాన్ని. ఇలా సాగుతున్న జీవితంలో పిల్లలు నలుగురూ సెటిల్ అయిన తర్వాత మా వారు ప్రాక్టీస్ చాలించారు. 2005లో చీరాలకు వచ్చాం.

పెద్దబ్బాయి కొత్తదారిలో నడిపించాడు

మా పెద్దబ్బాయి నన్ను కొత్తగా ఆవిష్కరించాడు. తను మెకానికల్ ఇంజనీర్. తాను ఆసక్తి కొద్దీ జెమాలజీ కోర్సు చేశాడు. రత్నాల గురించిన కబుర్లు నాకు ఎక్కువ ఆసక్తినివ్వడంతో రత్నాలకు – రాళ్లకు మధ్య తేడాను గుర్తించడం నేర్పించాడు. ముత్యాలు, పగడాలతోపాటు రకరకాల బీడ్స్, జెమ్స్, సెమీ ప్రెషియస్ స్టోన్స్‌తో ఆర్నమెంట్ మేకింగ్ నేర్పించాడు. జీవితాన్ని మనం ఎంత ఉత్సాహవంతంగా, రాగరంజితంగా మార్చుకున్నప్పటికీ ఏదో ఒక వెలితిని సృష్టించి ప్రశ్నార్థకంగా మన ముందు పెడుతుంది. నా అభిరుచులు మాత్రమే నాతో మిగిలాయి, వాటిని ప్రోత్సహించిన మావారు మాకు దూరమయ్యారు. ఆయన కోరిక మేరకు దేహాన్ని వైద్య విద్యార్థుల అధ్యయనం కోసం ఒంగోలులో మెడికల్ కాలేజీకి ప్రదానం చేశాం. ఆయన బాటలో నేను కూడా మరణానంతరం నా దేహాన్ని డొనేట్ చేస్తూ సంతకం చేశాను. మనం జీవిస్తూ మరొకరికి ఉపయోగం కలిగించడమే జీవితానికి అసలైన అర్థం అని నమ్ముతాను. ఆయన జ్ఞాపకాలతో రోజులు సాగుతున్న సమయంలో కోవిడ్ ప్రపంచాన్ని కుదిపేసింది.

యూ ట్యూబ్ ఆత్మీయులనిచ్చింది

కోవిడ్ సమయంలో అగాధంలాంటి విరామం. ఆ విరామం ఎంత కాలమో కూడా తెలియదు. యూ ట్యూబ్ చానెల్స్ చూస్తూ, మా వారు సుబ్రహ్మణ్య కుమార్ రాసిన వైద్య గ్రంథాన్ని చదువుతూ గడిపాను. అప్పుడు నాక్కూడా నాకు తెలిసిన సంగతులు చెప్పాలనిపించింది. గూగుల్ లేని రోజుల్లోనే నిత్యాన్వేషిగా ఎన్నో విషయాలు తెలుసుకున్నాను. చేతిలోకి స్మార్ట్‌ఫోన్ వచ్చిన తర్వాత ఇక కష్టమేముంది? యూ ట్యూబ్‌కి సంబంధించిన పరిజ్ఞానమంతా 'హౌ టూ అప్‌లోడ్, హౌ టూ డూ ఎడిటింగ్, హౌ టూ డూ థంబ్‌నెయిల్' అంటూ 'హౌ టూ' అని అడుగుతూ నేర్చుకున్నాను. మొదట వంటలు, ఇంటి అలంకరణ, మా వారు రాసిన వైద్యగ్రంథంలోని విషయాలను చెప్పాలనుకుని 2021లో యూ ట్యూబ్ చానెల్ మొదలుపెట్టాను. కొంతకాలం తర్వాత యూ ట్యూబ్ గుర్తించాలంటే ఏదో ఒక టాపిక్ మీదనే దృష్టి పెట్టమని సూచించారు పిల్లలు. వంటలు చాలామంది చేస్తున్నారు. ముత్యాలు, పగడాల గురించి చాలామందికి తెలియని సంగతులు చాలా ఉన్నాయి. వాటి గురించి చెప్పమన్నారు మా పిల్లలు. ఆ తర్వాత నాకు సబ్‌స్క్రైబర్స్ రెండున్నర లక్షలకు పెరగడంతోపాటు ఫాన్ ఫాలోయింగ్ కూడా పెరిగింది. డాక్టర్‌లు, సైంటిస్టులు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌లు... సందేహాలడుగుతుంటే నాకు తెలిసినదెంత? ఇంత పెద్ద చదువులు చదువుకున్న వాళ్ల సందేహాలు నేను తీర్చడమేమిటని ఆశ్చర్యంగా ఉంటుంది కూడా. అసలు ముత్యాన్ని, నకిలీ ముత్యాన్ని ఎలా గుర్తించాలి, తైవాన్ పగడం ఎలా ఉంటుంది, ఇటాలియన్ పగడాలెలా ఉంటాయి, వేటిని క్యారట్‌లలో తూస్తారు, వేటిని గ్రాముల్లో తూస్తారు... వంటి విషయాలనెన్నో చెప్పాను. యూ ట్యూబర్‌గా నేను డబ్బుకంటే వెలకట్టలేని ఆత్మీయతను, అభిమానాన్ని సంపాదించుకున్నాను. ఆంటీ, అమ్మా అనే పిలుపులతోపాటు ఈ తరం యువతులు వాళ్ల సందేహాల కోసం ఫోన్ చేసి 'అమ్మమ్మా' అని పిలుస్తుంటే చాలా సంతోషంగా ఉంటోంది. మనిషి, మెదడు పని లేకుండా ఖాళీగా ఉండకూడదు. అలాగే ఎంటర్‌టైన్‌మెంట్ మన మైండ్‌ని చెడగొట్టకూడదని నమ్ముతాను. అందుకే టీవీ సీరియల్స్ నన్ను ఆకర్షించలేదు. నాకు నేనుగా సమయాన్ని ఇలా ఆనందంగా, ఉపయుక్తంగా మలుచుకున్నాను'' అన్నారు శకుంతలాదేవి.

– వాకా మంజులారెడ్డి,
సాక్షి ఫీచర్స్ ప్రతినిధి

ఆర్ట్ సైంటిస్ట్

ఆర్ట్, ఫ్యాషన్‌ను కలిపి తనదైన కళను ఆవిష్కరించింది ఢిల్లీకి చెందిన పాయల్ జైన్.

ఫ్యాషన్ రంగంలో పేరుగాంచిన పాయల్ జైన్ మంచి ఆర్టిస్ట్ కూడా.

ఆమె తాజా ఎగ్జిబిషన్....సోల్ ఆఫ్ ఏ ఉమెన్.

ఎగ్జిబిషన్‌లో కనిపించే 30 పీస్‌లలో ప్రతి దాంట్లో ఒక ప్రత్యేకత కనిపిస్తుంది. చరిత్ర నుంచి కవిత్వం వరకు ఏదో ఒక అంశ ధ్వనిస్తుంది.

'ఆర్ట్‌లో సైన్స్ ఉంటుంది. సైన్స్‌లో ఆర్ట్ ఉంటుంది' అనే పాయల్ జైన్‌ను ఆర్ట్ సైంటిస్ట్‌గా పిలువుకోవచ్చు.

ఫ్యాషన్ ఇండస్ట్రీలో తన మూడు దశాబ్దాల ప్రయాణానికి 'సోల్ ఆఫ్ ఏ ఉమెన్' ప్రతిబింబం అంటుంది పాయల్. ఈ ఎగ్జిబిషన్‌లోని ముప్పై పీస్‌లలో ప్రతి పీస్‌కు ఏదో ఒక ప్రత్యేకత ఉంది. మెక్సికన్ పెయింటర్ ఫ్రీదా ఖాలోను స్ఫూర్తిగా తీసుకొని 'ఫర్‌బిడెన్ లవ్' కలెక్షన్ రూపొందించింది. పాయల్ అభిమానించే ఖాలో పెయింటర్, మ్యాజికల్ సర్రియలిస్ట్, ఫెమినిస్ట్, రెవల్యూషనరీ.

పాయల్ ఆర్కిటెక్చర్ నుంచి ఫ్యాషన్ రంగంలోకి రావడానికి కారణం చిత్రకళ పట్ల తనకు ఉన్న అనురక్తి. స్కెచ్చింగ్ తనకు ఇష్టమైన పని. ఆమె తల్లి కూడా ఆర్టిస్టే. సితార్ అద్భుతంగా వాయించేది. తన కలల గురించి తల్లిదండ్రులకు చెప్పినప్పుడు ' ఏదో ఒక డిగ్రీ నీ చేతిలో కనిపించాలి. ఆ తరువాతే ఏదైనా' అన్నారు. అలా బీకామ్ పూర్తి చేసింది.



పాయల్ స్కెచ్చింగ్ నైపుణ్యాన్ని చూసి 'నువ్వు ఫ్యాషన్ ఇండస్ట్రీలో ప్రయత్నించవచ్చు' అని సలహా ఇచ్చారు సన్నిహితులు. మొదట ఫ్యాషన్ ఇండస్ట్రీకి సంబంధించి పుస్తకాలు, మ్యాగజైన్స్ విరివిగా చదివేది. అలా ఫ్యాషన్ కూడా తన ప్యాషన్‌గా మారింది. శాన్‌ఫ్రాన్సిస్కోలో ఫ్యాషన్ డిజైనింగ్ చేసింది.

'ఫ్యాషన్‌కు ఆర్ట్, సైన్స్ అనే రెండు కోణాలు ఉంటాయి. ఆర్ట్ అనేది సృజనాత్మకతకు సంబంధించిన కోణం, సైన్స్ అనేది సాంకేతిక నైపుణ్యానికి సంబంధించిన కోణం. ఫ్యాషన్ డిజైనింగ్ కోర్స్ నా దృష్టిని విశాలం చేసింది. ప్యాటర్న్‌మేకింగ్, డ్రాపింగ్, గ్రేడింగ్, ఇలస్ట్రేషన్, ఫ్యాషన్ మార్కెటింగ్...ఇలా ఎన్నో విషయాలను తెలుసుకున్నాను' అంటున్న పాయల్


సోల్ ఆఫ్ ఏ ఉమెన్

ఎన్నో కార్పొరేట్ హోటల్స్‌కు ఆకట్టుకునేలా 'హోటల్ యూనిఫామ్'ను డిజైన్ చేసి ఇచ్చింది.

'డిజైనర్స్ అంటే గొప్ప ఏమీ కాదు. గ్లోరిఫైడ్ టైలర్స్ మాత్రమే' అని చాలా మంది అనుకొని అపోహపడే కాలంలో డిజైనర్‌గా కెరీర్ ప్రారంభించింది పాయల్. ఆమె వెస్ట్రన్ క్లాతింగ్ మొదలుపెట్టినప్పుడు దానికి మార్కెట్ లేదు. అయితే ఆ తరువాత మాత్రం పరిస్థితిలో మార్పు వచ్చింది.

పాయల్ సక్సెస్ మంత్రా ఏమిటి?

ఆమె మాటల్లోనే చెప్పాలంటే...

'చేయాలి కాబట్టి చేస్తున్నాం అనే ధోరణిలో కాకుండా మనం చేస్తున్న పనిని మనసారా ప్రేమించాలి. నిద్ర, శ్వాస, కలలో మన లక్ష్యం కనిపించాలి. ఫెయిల్యూర్‌కు చోటివ్వకుండా సాంకేతిక జ్ఞానంపై గట్టి పట్టు సంపాదించాలి. ఎప్పటికప్పుడు మన ఆలోచనల్లో కొత్తదనం వచ్చేలా చూసుకోవాలి. ప్రశంసలు ఆస్వాదించడానికి మాత్రమే పరిమితమైపోకుండా అన్ని కోణాల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలి. మార్పులు చేర్పులు చేసుకోవాలి. సానుకూల శక్తి, సంకల్పబలం ఎప్పటికీ మనకు తోడుగా ఉండాలి'

కెరీర్ తొలి రోజుల్లో తాను ఎదుర్కొన్న ఆటుపోట్లను ఇప్పటికీ గుర్తు పెట్టుకుంటుంది పాయల్. చేదుజ్ఞాపకాలుగా కాదు...ఆ సమయంలోనూ తాను ఎంత ధైర్యంగా ఉందో మళ్లీ మళ్లీ గుర్తు తెచ్చుకోవడానికి.

'విజయం ధైర్యవంతులను వెదుక్కుంటూ వస్తుంది' అని చెప్పడానికి ఫ్యాషన్ ఇండస్ట్రీలో ఆమె తెచ్చుకున్న పేరే నిదర్శనం.

సినిమా

ప్రతి కణం కణం...


సల్మాన్ ఖాన్, కత్రినా కైఫ్

టైగర్, జోయాల ప్రేమ బలమైనది. ప్రేయసి మీద తనకున్న ప్రేమను వ్యక్తపరచడానికి 'మెరిసే నీ కనులే.. ముసిరే నీ కనులే..', 'ప్రతి కణం.. కణంలో...' అంటూ పాట అందుకున్నారు టైగర్. యశ్ రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో భాగంగా రూపొందిన 'టైగర్ జిందా హై'కి సీక్వెల్‌గా రూపొందిన 'టైగర్ 3'లోని పాట ఇది. టైగర్‌గా సల్మాన్ ఖాన్, జోయాగా కత్రినా కైఫ్ నటించగా మనీష్ శర్మ దర్శకత్వంలో ఆదిత్య చోప్రా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రంలోని రెండో పాట 'ప్రతి కణం కణం..'ను మంగళవారం రిలీజ్ చేశారు. ''ఈ పాట టైగర్, జోయాల అన్యోన్యతను ఆవిష్కరించే విధంగా ఉంటుంది. ఆ కెమిస్ట్రీని సిల్వర్ స్క్రీన్‌పై చూసి, అనుభూతి చెందాల్సిందే. అందుకే వీడియోను ముందుగా రిలీజ్ చేయలేదు'' అన్నారు ఆదిత్యా చోప్రా. ఈ చిత్రం ఈ నెల 12న రిలీజ్ కానుంది.

యాత్రలో జర్మనీ నటి సుజానే



'యాత్ర' ఫేమ్ మహి వి. రాఘవ్ దర్శకత్వం వహిస్తున్న తాజా చిత్రం 'యాత్ర 2'. ఇందులో దివంగత సీఎం వైఎస్ రాజశేఖర రెడ్డి పాత్రలో మలయాళ సూపర్ స్టార్ మమ్ముట్టి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాత్రలో హీరో జీవా నటిస్తున్నారు. త్రీ ఆటమ్ లీవ్స్, వీ సెల్యూలాయిడ్, శివ మేక నిర్మిస్తున్న 'యాత్ర 2' షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. కాగా ఈ సినిమాలో సోనియా గాంధీ పాత్రని జర్మనీ నటి సుజానే బెర్నెర్ట్ పోషిస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ మేరకు ఆమె పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మంగళవారం రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా మహి వి. రాఘవ్ మాట్లాడుతూ–''యాత్ర'కి కొనసాగింపుగా 'యాత్ర 2' రూపొందుతోంది. వైఎస్ జగన్‌గారు ప్రజా నాయకుడిగా ఎదిగిన తీరుని, 2009 నుంచి 2019 వరకు ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన రాజకీయ ఘటనలను ఈ చిత్రంలో చూపిస్తున్నాం. 'యాత్ర 2'ని 2024 ఫిబ్రవరి 8న రిలీజ్ చేస్తాం'' అన్నారు. ఈ చిత్రానికి కెమెరా: మధి, సంగీతం: సంతోష్ నారాయణన్.

నా తలరాతే రంగుల రంగోలి...


మహేశ్‌బాబు

మహేశ్‌బాబు అభిమానుల్లో దీపావళి పండగ సంబరం ఆరంభమైంది. జోష్‌గా పండగ చేసుకునేలా మహేశ్‌బాబు హీరోగా రూపొందుతున్న తాజా చిత్రం 'గుంటూరు కారం' నుంచి 'దమ్ మసాలా...' పూర్తి పాటను విడుదల చేశారు. ఈ చిత్రదర్శకుడు త్రివిక్రమ్ పుట్టినరోజు (నవంబర్ 7) సందర్భంగా మంగళవారం ఈ పాటను రిలీజ్ చేశారు. చిత్ర సంగీతదర్శకుడు తమన్ స్వరపరచిన ఈ పాటకు రామజోగయ్య శాస్త్రి సాహిత్యం అందించగా సంజిత్ హెగ్డే, జ్యోతి నూరన్ ఆలపించారు. ''నా తలరాతే రంగుల రంగోలి.. దిగులైనా చేస్తా దీవాలి.. నా నవ్వుల కోటని నేనే ఎందుకు పడగొట్టాలి', 'నేనో నిశ్శబ్దం.. అనునిత్యం నాతో నాకే యుద్ధం' అంటూ సాగే ఈ పాట హీరో పాత్ర తీరుని తెలియజేసే విధంగా ఉంటుంది'' అని యూనిట్ పేర్కొంది. మహేశ్ సరసన శ్రీలీల కథానాయికగా, మీనాక్షీ చౌదరి, జగపతిబాబు, జయరామ్, ప్రకాశ్‌రాజ్, రమ్యకృష్ణ తదితరులతో ఎస్. రాధాకృష్ణ నిర్మిస్తున్న ఈ చిత్రం వచ్చే సంక్రాంతికి విడుదల కానుంది.

దీపావళి మనసుని హత్తుకుంటుంది – 'స్రవంతి' రవికిశోర్



''ఇప్పుడు ప్రేక్షకులు పెద్ద చిత్రాలతో పాటు చిన్న సినిమాలు కూడా చూస్తున్నారు. మా 'దీపావళి' చిన్నదైనా అందమైన సినిమా. ఇందులోని భావోద్వేగాలు ప్రేక్షకుల మనసులను హత్తుకుంటాయి'' అని నిర్మాత 'స్రవంతి' రవికిశోర్ అన్నారు. పూ రాము, కాళీ వెంకట్ ప్రధాన పాత్రల్లో ఆర్ఏ వెంకట్ దర్శకత్వం వహించిన తమిళ చిత్రం 'కీడా' (తెలుగులో 'దీపావళి'). కృష్ణ చైతన్య సమర్పణలో 'స్రవంతి' రవికిశోర్ నిర్మించిన ఈ సినిమా ఈ నెల 11న తెలుగు, తమిళ భాషల్లో విడుదలవుతోంది. ఈ సందర్భంగా 'స్రవంతి' రవికిశోర్ మాట్లాడుతూ– ''నిర్మాతగా 38 ఏళ్ల జర్నీలో దాదాపుగా నేను చేసిన సినిమాలన్నీ సంతృప్తినిచ్చాయి. నేను డబ్బుల గురించి ఆలోచించను. ప్రేక్షకులకు సినిమా కనెక్ట్ అవుతుందా? లేదా అని మాత్రమే ఆలోచిస్తా. కథ పూర్తయ్యాకే సినిమాని సెట్స్ మీదకు తీసుకెళతాను. ఓ సినిమా పూర్తయ్యాకే మరొకటి చేస్తాను. నేను తక్కువ సినిమాలు చేయడానికి కారణం అదే. 'దీపావళి' కథని ప్రాణం పెట్టి రాశాడు వెంకట్. చెప్పిన కథను చెప్పినట్లు స్క్రీన్ మీదకు తీసుకొచ్చాడు. మా సినిమా ఇండియన్ పనోరమాకి ఎంపికవడం గొప్ప అనుభూతి. చెన్నై ఫిల్మ్ ఫెస్టివల్‌లోనూ ప్రదర్శించడం సంతోషంగా ఉంది. ఇక రామ్ హీరోగా ఓ సినిమా చేసేందుకు స్క్రిప్ట్ వర్క్ జరుగుతోంది. అలాగే రామ్ హీరోగా త్రివిక్రమ్ దర్శకత్వంలో ఓ సినిమా చేయాలని ఉంది. ఇందుకు సరైన కథ కుదరాలి'' అన్నారు.

జపాన్‌లో నటిగా కనిపిస్తాను


అనూ ఇమ్మాన్యుయేల్

''జపాన్' వైవిధ్యమైన చిత్రం. చాలా క్రేజీగా ఉంటుంది. ఈ దీపావళికి పర్ఫెక్ట్ ఫిల్మ్ ఇది. ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచుతుంది. తప్పకుండా అందరూ థియేటర్స్‌లోనే చూడాలి'' అని హీరోయిన్ అనూ ఇమ్మాన్యుయేల్ అన్నారు. కార్తీ, అనూ ఇమ్మాన్యుయేల్ జంటగా రాజు మురుగన్ దర్శకత్వం వహించిన చిత్రం 'జపాన్'. ఎస్ఆర్ ప్రకాశ్‌బాబు, ఎస్ఆర్ ప్రభు నిర్మించిన ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలో ఈ నెల 10న రిలీజవుతోంది. తెలుగులో అన్నపూర్ణ స్టూడియోస్ రిలీజ్ చేస్తోంది. ఈ సందర్భంగా అనూ ఇమ్మాన్యుయేల్ మాట్లాడుతూ– ''రాజు మురుగన్‌గారి సినిమాలు వైవిధ్యంగా ఉంటాయి. అలాగే 'జపాన్' కూడా. ఈ చిత్రంలో ఓ నటిగా కనిపిస్తా. నా పాత్ర జపాన్ (కార్తీ) లైఫ్‌లో కీలకంగా ఉంటుంది. ఇక ఫలానా పాత్ర చేయాలనే కలలు నాకు లేవు. ప్రేక్షకులు ఇష్టపడే పాత్రలు చేయాలని ఉంది'' అన్నారు.

వారి మాటలే నాలో స్ఫూర్తి నింపాయి – సురేష్ కొండేటి



''సంతోషం' సినీ వారపత్రిక ప్రారంభోత్సవం సందర్భంగా 'ఫిల్మ్ ఫేర్' అవార్డుల్లాగా సంతోషం అవార్డులు ఇస్తే బాగుంటుందని నాగార్జునగారు అన్నారు. దీంతో 'సంతోషం సౌత్ ఇండియన్ ఫిల్మ్ అవార్డ్స్'ని ప్రతి ఏటా ఇస్తున్నాను. అలాగే నన్ను నిర్మాతగా చూడాలని చిరంజీవిగారు అనడంతో నిర్మాత అయ్యాను. వారిద్దరి మాటలు నాలో స్ఫూర్తి నింపడంతో ఇప్పుడు ఈ స్థాయిలో ఉన్నాను'' అని నిర్మాత, 'సంతోషం' సినీ వారపత్రిక అధినేత సురేష్ కొండేటి అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ– ''ఈ నెల 18న హైదరాబాద్‌లో 'సంతోషం ఓటీటీ అవార్డ్స్'ని ఇస్తున్నాం. డిసెంబరు 2న గోవాలో 'సంతోషం సౌత్ ఇండియన్ ఫిల్మ్ అవార్డ్స్' వేడుకను ఘనంగా నిర్వహించనున్నాం. ఈ వేడుకకు తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ చిత్ర పరిశ్రమకు చెందిన నటీనటులు, సాంకేతిక నిపుణులు హాజరవుతారు. సంతోషం అవార్డ్స్‌ని 25ఏళ్ల పాటు కొనసాగించాలనుకున్నాను. ఇప్పటికి 22 ఏళ్లయింది. ఇంకో మూడేళ్లు కచ్చితంగా అవార్డ్స్ ఫంక్షన్ నిర్వహిస్తాను. మరోవైపు సినిమాలు నిర్మిస్తున్నాను. నటుడిగా ఐదారు సినిమాల్లో కీ రోల్స్ చేస్తున్నాను'' అన్నారు.

లవ్.. థ్రిల్...


హృతిక్ శౌర్య

హృతిక్ శౌర్య హీరోగా వరలక్ష్మీ శరత్‌కుమార్ కీలక పాత్రలో రూపొందుతోన్న చిత్రం 'అశ్వత్థామ'. 'హతః అశ్వత్థామ' అనేది ఉపశీర్షిక. చంద్రశేఖర్ ఆజాద్ పాటిబండ్ల దర్శకత్వంలో ఈ చిత్రాన్ని ఫ్లిక్‌నైన్ స్టూడియో సంస్థ నిర్మిస్తోంది. హృతిక్ శౌర్య బర్త్‌డే సందర్భంగా ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. చంద్రశేఖర్ ఆజాద్ మాట్లాడుతూ – ''ఓ టు'తో హృతిక్ హీరోగా కెరీర్ ప్రారంభించారు. అందులో సాఫ్ట్ కుర్రాడిగా కనిపించిన ఆయన 'అశ్వత్థామ'లో కమర్షియల్ హీరోగా కనిపించనున్నారు. ఈ సినిమా కోసం హృతిక్ చేసిన యాక్షన్ సీన్స్ అద్భుతంగా ఉంటాయి. రూరల్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే లవ్, క్రైమ్ థ్రిల్లర్ మూవీ ఇది'' అని అన్నారు.

పాటల్లో నవరసాలుంటాయి – సుభాష్ ఆనంద్



''అలా నిన్ను చేరి' సినిమాలోని ప్రతీ పాట అద్భుతంగా ఉంటుంది. ఒక్కో పాటను ఒక్కో శైలిలో కంపోజ్ చేసే చాన్స్ నాకు దొరికింది. నవరసాలను చూపించేలా ఇందులోని పాటలుంటాయి'' అని సంగీత దర్శకుడు సుభాష్ ఆనంద్ అన్నారు. దినేష్ తేజ్, హెబ్బా పటేల్, పాయల్ రాధాకృష్ణ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన చిత్రం 'అలా నిన్ను చేరి'. మారేష్ శివన్ దర్శకత్వం వహించారు. కొమ్మాలపాటి శ్రీధర్ సమర్పణలో కొమ్మాలపాటి సాయి సుధాకర్ నిర్మించిన ఈ సినిమా ఈ నెల 10న రిలీజవుతోంది. ఈ సందర్భంగా చిత్ర సంగీత దర్శకుడు సుభాష్ ఆనంద్ మాట్లాడుతూ– ''ఫీల్ గుడ్ లవ్ స్టోరీ చిత్రమిది. ప్రేమ కథా చిత్రాలకు సంగీతమే ప్రాణం. నేను చాలా సినిమాలకు సంగీతం అందించాను. అయితే 'అలా నిన్ను చేరి' నా కెరీర్‌కి గుడ్ టర్న్ అవుతుందనే నమ్మకం ఉంది'' అన్నారు.

ఆరుగురి కథ


'టెనెంట్'లో ఓ దృశ్యం

'సత్యం' రాజేశ్ హీరోగా నటిస్తున్న చిత్రం 'టెనెంట్'. ఇందులో మేఘా చౌదరి హీరోయిన్. వై. యుగంధర్ దర్శకత్వంలో మోగుళ్ళ చంద్రశేఖర్‌రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ సినిమా క్యారెక్టర్ ఇంట్రడక్షన్ గ్లింప్స్ వీడియోను విడుదల చేశారు. ఈ సందర్భంగా వై. యుగంధర్ మాట్లాడుతూ– ''జీవితం ఆడే వైకుంఠపాళిలో ఎంచుకున్న పాచికల్లాంటి ఆరు ముఖ్య పాత్రల మధ్య జరిగే కథే ఈ చిత్రం. ప్రస్తుత అర్బన్ లైఫ్ జీవన శైలిలో మహిళలు ఎంత అప్రమత్తంగా ఉండాలో చెబుతూ తయారు చేసిన ఈ కథ, కథనం ప్రేక్షకులను ఆకట్టుకుంటాయి'' అన్నారు. ఈ చిత్రానికి సంగీతం: సాహిత్య సాగర్, కెమెరా: జెమిన్ జోం అయ్యనీత్, సహనిర్మాత: ఎస్. రవీందర్ రెడ్డి.